ముకుందవిలాసము

కాణాదం పెద్దన సోమయాజి

Acc. No: 24198

సంపాదకుడు :

డా. ఆర్. శ్రీహరి, ఎమ్.ఏ; పిహెచ్.డి.

రీడర్; తెలుగుశాఖ

హైదరాబాదు విశ్వవిద్యాలయం

ప్రచురణ :

తెలుగు విజ్ఞానపీఠం

"కళాభవనం", సైఫాబాదు, హైదరాబాదు-500 004.

MUKUNDA VILASAMU - Telugu classic by Kanadam Peddana Somayaji of 18th Century A. D.

Edited by Dr. R. SRI HARI, M.A;Ph.D. Reader, Dept of Telugu, University of Hyderabad, Hyderabad, Andhra Pradesh.

తెలుగు విజ్ఞాన పీఠం
హైదరాబాదు - 500004.

ప్రచురణ : 368

ప్రథమముద్రణ 1985

ప్రతులు 2000

వెల రూ. **10-00**

ప్రతులకు :
తెలుగు విజ్ఞాన పీఠం
కళాభవనం, సైఫాబాదు,
హైదరాబాదు - 500 004.

ముద్రణ :
చార్మినార్ ఆర్ట్ ప్రింటర్స్,
సికిందరాబాదు - 500 003.

భూమిక

జాతి సాంస్కృతిక జీవనానికి లలితకళలు దర్పణం వంటివి. అటువంటి లలితకళలలో సాహిత్యం ప్రధానమైనది. సాహిత్యం రసప్రదాయిని, సౌందర్య దర్శిని కావడంతోపాటు సామాజిక ప్రయోజనకారి కావడమే ఇందుకు కారణం. వర్తమానం భూతభవిష్యత్తులకు వారధి. కనుక గతకాలం సాధించిన సత్ఫలితాలను పదిలపరిచి, వాటిని మరింత సుసంపన్నంచేసి భావితరాలకు అంద జేసే బాధ్యత నెరవేర్చాలి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ బాధ్యతను నిర్వర్తించడంలో ప్రాచీన కావ్యాలను పదిమందికి అందుబాటుచేసే నిమిత్తం వాటిని ముద్రించే, పునర్ముద్రించే పథకం చేపట్టింది. విద్వాంసులచేత చక్కగా అధ్యయనం చేయించి, కవి, కావ్యాలగూర్చి విపులమైన పీఠికలు రాయించి, అట్టి ముద్ర ణలో పొందుపరుస్తూ వచ్చింది. అదే విధంగా సంకలనాలు, ఆసక్తికరమైన అధ్యయనాలు కూడా ప్రకటిస్తూ వచ్చింది.

ఒక సాహిత్య రంగంలోనేగాక, తెలుగువారి సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ఇతర రంగాలలోకూడా జరుగుతూఉన్న కృషిని మరింత ముమ్మరం చేసి, ఏకీకృతంచేసి ఉదాత్త స్థాయికి కొనితెచ్చే సదుద్దేశంతో మాన్యశ్రీ నందమూరి తారక రామారావుగారి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం ఇటీవల తెలుగు విజ్ఞానపీఠం నెలకొల్పింది. తెలుగు సంస్కృతికి సంబంధించిన వివిధ రంగాలలో కృషిచేస్తూఉన్న భిన్న ప్రభుత్వ పోషిత సంస్థలను ప్రస్తుత రూపా లలో ఉపసంహరించి, అవి చేస్తూ వచ్చిన కృషినీ, లక్ష్యించిన ధ్యేయాలనూ విస్తృతంగా, పటిష్ఠంగా కొనసాగించవలసిన బాధ్యత తెలుగు విజ్ఞాన పీఠానికి అప్పగించారు. ఈ పరిణామ కాలంలో, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఇదివరకే ప్రారంభించిన ప్రచురణలను తెలుగు విజ్ఞానపీఠం స్వీకరించి ప్రక టిస్తున్నది. ప్రస్తుత గ్రంథం ఆ కోవలోనిదే.

"ముకుంద విలాసము" అనే ఈ ప్రబంధం పద్దెనిమిదో శతాబ్ది ఉత్త రార్ధానికి చెందిన పండితకవి కాణాదం పెద్దన సోమయాజి విరచితం. అష్ట

మహిషులలో ఒకరైన భద్రాదేవితో శ్రీకృష్ణునికి వివాహం జరగడం దీనిలోని ప్రధానేతివృత్తం. తన ప్రతిభా వ్యుత్పత్తులను జోడించి ఈ ప్రబంధాన్ని రసమందరంగా బంధకవితా బంధురంగా తీర్చిదిద్దాడు పెద్దన.

హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో రీడరుగా పనిచేస్తున్న డాక్టర్ రవ్వా శ్రీహరిగారు ఈ గ్రంథాన్ని సంపాదించి, సమగ్రమైన పీఠికను రూపొందించారు.

ఈ ప్రచురణ పాఠకుల ఆదరణకు నోచుకోగలదని మా విశ్వాసం.

తేది. 4-11-1985,
హైదరాబాదు.

తూమాటి దొణప్ప
ప్రత్యేకాధికారి

విషయ సూచిక

	పుట
ఆముఖం	1
ప్రథమాశ్వాసము	
అవతారిక	1
ద్వారకా వర్ణన	26
శ్రీకృష్ణుని వర్ణన	34
శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థ పురమునకు వెళ్ళి తిరిగి ద్వారకకు వచ్చుట	40
మయుడు శ్రీకృష్ణునికి రైవతక పర్వతముపై క్రీడారామమును నిర్మించి యిచ్చుట	45
క్రీడారామ వర్ణన	48
మయుడు నిర్మించిన క్రీడారామమున ఇంద్రుడు హరిచందనాది వస్తు సమితిని ఏర్పఱచుట	49
గదుడు కేకయ పురమునకు వెళ్ళి తిరిగి వచ్చుట	51
గదుడు భద్రా సౌందర్యమును శ్రీకృష్ణునికి తెలుపుట	52
వసంత వర్ణన	56
వనపాలకులు శ్రీకృష్ణునికి రైవతక పర్వతమందలి క్రీడారామ శోభను వివరించుట	62
శ్రీకృష్ణుడు రైవతక పర్వతమునకు వెళ్ళుట	64
వనపాలకులు శ్రీకృష్ణునికి రైవతక శోభను వివరించుట	64
ృష్ణుడు రైవతక పర్వతమందలి క్రీడావనమున విహరించుట	67

ద్వితీయాశ్వాసము

శ్రీకృష్ణుడు క్రీడావనమున విహరించుచు ఒక సురసాలముపై రాచిలుకను చూచి దానిని పట్టుకొనుట 73

చిలుక మనుజ భాషణములతో శ్రీకృష్ణునితో 77
పలుకుట 77

చిలుక శ్రీకృష్ణుని స్తుతించుట 79

చిలుక భద్రా వృత్తాంతమును శ్రీకృష్ణునికి తెలుపుట 82

చిలుక భద్రాదేవి సౌందర్యమును శ్రీకృష్ణునికి వివరించుట 92

చిలుక తెచ్చిన భద్ర చిత్రపటమును చూచి శ్రీకృష్ణు డామె సౌందర్యమును వర్ణించుట 116

చిలుక కృష్ణుని అంతఃపురమునకు వెళ్ళి హరి పట్టపు రాండ్రకు తన విద్యా మహత్త్వమును తెలిపి కేకయనగరమునకు తిరిగి పోవుట 124

కృష్ణుడు భద్రకై పరితపించుట 128

తృతీయాశ్వాసము

చిలుక కేకయ పురమునకు తిరిగివచ్చి భద్రకు శ్రీకృష్ణు డిచ్చిన పుష్పహారము నిచ్చుట 136

చిలుక భద్రకు శ్రీకృష్ణుని సౌందర్యమును వివరించుట 137

సాయంకాల వర్ణన 142

చంద్రోదయ వర్ణన 144

మన్మథాద్యుపాలంభము 147

భద్రాదేవి విరహతాపము 153

ప్రాతఃకాల వర్ణన 156

చెలికత్తెలు భద్రను ఉపవనమునకు తీసికొనిపోవుట 158

ఉపవన వర్ణన 158

జలక్రీడా వర్ణనము	160
కేకయరాజు భద్రకు స్వయంవరమును చాటుట	165
స్వయంవరమునకు వచ్చిన వివిధ రాజులను చిలుక భద్రకు పరిచయము చేయుట	172
భద్ర శ్రీకృష్ణుని వరించుట	178
తనపై కవిసిన రాజులను శ్రీకృష్ణుడెదుర్కొనుట	179
భద్రా శ్రీకృష్ణుల వివాహము	188
శ్రుతకీర్తి భద్రకు బుద్ధులు చెప్పుట	192
భద్రా శ్రీకృష్ణులు ద్వారకకు తిరిగివచ్చి సుఖసంతోషాలలో ఓలలాడుట	198

***

ఆముఖం

గద్వాలసంస్థానం

విద్వత్కవిపోషణకూ, సాహిత్యవ్యాప్తికీ విశేషఖ్యాతిగాంచిన గద్వాల సంస్థానం తెలంగాణంలోని సంస్థానాలలోకెల్లా అగ్రగణ్యమై 'విద్వద్గద్వాల'గా ప్రసిద్ధి పొందింది. "మా గద్వాలకు రాకయున్నఁ గలదే మాన్యత్వ మీనాటికిన్' అని ఒక కవి గర్వంగా చెప్పుకోదగ్గ గొప్పకీర్తికి పాత్రమైనది. గద్వాల ప్రభువులు పాకనాటిరెడ్లు. ఇంటిపేరు ముష్టిపల్లి వారు[1]. మి(డి)నిమిళ్ళగోత్రీయులు.[2] వీరి వంశానికి పెద్దారెడ్డి మూల పురుషుడు.[3] ఇతడు మొదట ఐజ, కందనూలు (కర్నూలు) సీమలపై నాడగౌడరికాన్ని సంపాదించినాడు. పూడూరుసీమకు నాడగౌడుగానుండిన వీరారెడ్డి కూతురైన బక్కమాంబికను వివాహమాడి ఆసీమకుకూడా అధిపతి ఐనాడు, ఇతనికి బక్కమాంబిక యందు పెదసోమ భూపాలుడు, సిరిగాధిపుడు అనే ఇద్దరు కుమారులు జన్మించినారు. పెద్దారెడ్డి తరువాత అతని పెద్దకుమారుడైన పెదసోమభూపాలుడు నాడగౌడరికాన్ని సంపాదించినాడు.[4] ఇతనికి శోభనాద్రి, సోమనాద్రి, సలసోమనాద్రి అని నామాంతరాలు. ఇతడు గొప్ప పరాక్రమవంతుడై యవనుల నోడించి ఎన్నోపరగణాలను ఆక్రమించి తన సామ్రాజ్యాన్ని విస్తృతిగావించినట్లుగా యథాశ్లోకతాత్పర్యరామాయణంలోని కిందిపద్యం వల్ల తెలుస్తుంది.

ఐజ దరూరుల కధిపుఁడై విలసిల్లి
　　బన్గానిపల్లె దోర్బలతఁ జెంది
సిరువెళ్ళ నంద్యాల సిద్ధాపురంబులు
　　ఖండాత్మకూరహోబలపు సీమ
సాధించి తురుకల సంహార మొనరించి
　　కందనూల్కుమ్మట్టడిగా నమర్చి

---

1. ము. వి 1-36,37　2. య, తా, రా; అవతారిక
3. ము. వి. 1-36.　4. అందే. 1-38, 42, 48

దుర్గంబు సాధించి తొలఁగగ.........
నృపరమాత్మవశత పెంపొందఁజేసి

విక్రమంబున సకలభూచక్రమెల్ల
నాక్రమించి దిగంతంబులందుఁగీర్తి
నించి గద్వాలపురమధిష్ఠించి వెలసె
నృపతిమాత్రుండె సోమావనీవిభుండు. (పుట. 8)

క్రీ. శ. 1698-1705 మధ్య ప్రాంతంలో పూడూరుకు ఐదుమైళ్ళ దూరంలో ఉన్న విశాలమైన మైదానంలో 'గద్వాల' నగరాన్ని నిర్మించి అక్కడికి తన రాజధానిని మార్చుకున్నాడు. గొప్ప భగవద్భక్తుడు. గద్వాలలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని నిర్మించి పూడూరు కేశవస్వామిని అందు ప్రతిష్ఠించినాడు. తన సర్వస్వాన్ని ఆ కేశవస్వామికే అర్పించి స్వామి ప్రతినిధిగ తాను రాజకార్యాలను నిర్వహించినాడు.[1] ప్రతిసంవత్సరం శరత్పూర్ణిమోత్సవాలను, శిశిరపూర్ణిమోత్సవాలను నిర్వహించి విద్వత్కవిగాయకులను సంభావించినాడు.[2] ఇతడు కవిపండిత పోషకుడే కాక స్వయంగా కవికూడా. జయదేవుడు రచించిన సంస్కృత గీతగోవింద కావ్యాన్ని తెలుగులో అనువదించినాడు.[3] సోదరుడైన సిరిగాధిపుడు యవనరాజుల నందరినీ నరిగావులుగా చేసి అన్నకు ఎంతో అండగా నిలిచినాడు.[4] పెదసోమభూపాలునికి అమ్మమాంబ, లింగాంబ, రామాంబ అని ముగ్గురు భార్యలు. వీరిలో లింగాంబవల్ల తిరుమలరాయలు, రామరాయలు అనే ఇద్దరు కుమారులు జన్మించినారు.[5] పెదసోమ భూపాలుని అధీనంలో ఉన్న కర్నూలు దుర్గాన్ని స్వాధీనం చేసుకోవటానికి నైజాముల్ముల్క్ పంపిన దిలీల్‌ఖాన్ అనే సర్దారుతో నిడుదూరు మిట్టల దగ్గర యుద్ధంచేసి పెదసోమ భూపాలుడు క్రీ. శ. 1712 (నందన సంవత్సర జ్యేష్ఠ శుద్ధ అష్టమినాడు)లో మరణించినాడు. క్రీ. శ. 1663-1712 మధ్యకాలం ఈతని పరిపాలనాకాలం.[6] పెదసోమభూపాలుని మరణానంతరం, ఆతని కుమారులైన తిరుమలరాయలు, రామరాయలు బాలురు కావటంవల్ల వెంకయ్య, రమణయ్య అనే ఉద్యోగులు, ఆ తరువాత సోమ భూపాలుని

1. ము. వి. 1-48, 49, 52. 2. అందే. 1-48. 3. కా. సం. 263 పు.
4. ము. వి. 1-54. 5. అందే 1-56, 57. 6. కా. సం. 263 పు.

భార్యలైన అమ్మాంబ, లింగాంబ రాజ్యకార్యాలను నిర్వహించినట్లుగ చారిత్రకుల కథనం[1]. ఆ తరువాత తిరుమలరాయలు, రామరాయలు క్రమంగా రాజ్యాధికారాన్ని పొందినారు. క్రీ.శ. 1761లో రామరాయలు మరణించగా అతని సోదరుడైన తిరుమలరాయలకు మంగాంబయందు జన్మించిన చినసోమభూపాలుడు అధికారానికి వచ్చినాడు.[2] ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి చినసోమభూపాలుని రాజ్యకాలం స్వర్ణయుగమని చెప్పవచ్చు. సమకాలికులచే ఇతడు అభినవ భోజుడుగా ప్రశంసింపబడినాడు. కవిపండిత పోషకుడే కాక స్వయంగా కవి. హరిభట్టు సంస్కృతంలో రచించిన రతిరహస్యాన్ని ఆంధ్రీకరించినాడు.[3] సోమభూపాలుని తెనుగు కృతికే హరిభట్టు రచన సంస్కృతీకరణమని గోలకొండ కవుల సంచిక తెలుపుతుంది కాని ఇది ప్రామాదికమని డా. దేవళ్ళ చిన్ని కృష్ణయ్యగారి అభిప్రాయం.[4] సుప్రసిద్ధులైన కాణాదం పెద్దన సోమయాజి, కిరీటి వేంకటాచార్యులు, కొత్తపల్లి రామాచార్యులు, గార్గ్యపురం సుబ్బశాస్త్రి, కామసముద్రం అప్పలాచార్యులు, తిరుమల కృష్ణమాచార్యులు, బోరవెల్లి శేషాచార్యులు, సోమనాథశాస్త్రి- అనే ఎనమండుగురు విద్వత్కవులు ఈతని ఆస్థానాన్ని అలంకరించిన వాళ్లలో మూర్ధన్యులు.

ముకుందవిలాసంలోని కింది పద్యాలవల్ల ఈతని కవిపండితపోషణ, దాతృత్వగుణం ఎట్టివో తెలుసుకోవచ్చు.

సుకవులకొకరొక్కరికి కొసంగె నే ఘనుం
డలరి వేనూటపదార్లు గాఁగ
బహుభక్ష్య సత్రముల్ వరగించె నే దాత
ద్విజులకర్థము పదివేలు గాఁగ
మాఘ:కార్తిక పూర్ణిమల నిచ్చె నే రాజు
విప్రకోటికి బహువేలు గాఁగ (1-74)
దయ పర్వ లీలచేఁదనరి విద్వాంసుండ
లమునకుఁ జంద్రహారము లొసంగె
శ్రుతిహితస్థితి సుదృక్తతికి రసికతాప్తి
మణికుండలాదిభూషణములిడియె

---

1. కా. సం. 263 పు   2. అందే. 264 పు.
3. అందే. 265 పు.   4. వ. పు. పీఠిక. 11 పు.

మతి మెచ్చి వరదుఁడై హితపండితాళికి
భూరికాంచీయుక్తి బొసఁగఁజేసె
సవరించెఁదగు నభిజ్ఞత సత్కృతి స్ఫూర్తి
కవిగాయకుల కలంకారపుష్టి (1-75)

1, కాణాదం పెద్దన :- ఇతడు వేదశాస్త్ర పురాణమర్మధురీణుడు. ఆశు, చిత్ర, బంధ, గర్భకవితా నిర్మాణదక్షుడు. సురపుర సంస్థాన ప్రభువైన రాజాబహిరి పామనాయకుని (ఇతని పేరు రాఘవభూపాలుడు) పోషణలో చంపూ రామాయణానికి వ్యాఖ్యను, ఆంధ్రమత్స్య పురాణాన్ని, శేషశైలేశ లీల ప్రబంధాన్ని రచించినాడు. తరువాత గద్వాల ప్రభువైన చినసోమ భూపాలుని పోషణలో ముకుందవిలాసం (భద్రాపరిణయం) అధ్యాత్మ రామాయణం, యథాశ్లోక తాత్పర్య రామాయణంలో బాలకాండ అనే కృతులను రచించి గద్వాల కేశవస్వామికి అంకితం చేసినాడు.

కిరీటి వెంకటాచార్యులు :- ఈతడు సర్వతంత్ర స్వతంత్ర, రాజాధిరాజగురు సార్వభౌమ, తర్కాలంకార వాచస్పతి, శ్లేషయమక చక్రవర్తి, ప్రతిదినప్రబంధ పరమేశ్వరేత్యాది బిరుద విరాజితుడు. తిరుమల బుక్కపట్టణ వంశీయుడు. కాశీ మొదలైనచోట్ల శాస్త్రవాదాల్లో పాల్గొని విద్వాంసులను గెలిచి ద్వైతాద్వైతమతాలనే పాదుకలను, స్వమతస్థాపన-పరమత ఖండనలనే చామరాలను, విశిష్టాద్వైతమనే కిరీటాన్ని ధరించటంవల్ల ఈ కవికి 'కిరీటి' అన్న బిరుదం వచ్చింది. వీరి అలంకారకౌస్తుభం, ఝంఝూ మారుతం (గదాధరీయఖండనం), శృంగార తరంగిణి, రసికమానసోల్లాసం. శుకాభిపతనం, ఉషాపరిణయ నాటకం, యతిరాజ దండకం, హయగ్రీవదండకం, దశావతార స్తోత్రం, భావశతకం, అచలాత్మజా పరిణయం (ద్వ్యర్థికావ్యం) గజసూత్రవాదం, శృంగారలహరి - ఇత్యాది సంస్కృతాంధ్ర గ్రంథాలు వీరి ఉభయ భాషా పాండిత్యాన్ని వ్యక్తం చేస్తాయి.[1] తొలుత సురపుర సంస్థానంలో ఉండి తరువాత గద్వాల సంస్థానానికి వచ్చి ఉంటాడు.

కొత్తపల్లి రామాచార్యులు :- యథాశ్లోకతాత్పర్య రామాయణం లోని అయోధ్యాకాండను రచించిన కవీంద్రుడు.

1. గో. క. సం. 411 పుట.

గార్గ్యపురం సుబ్బశాస్త్రి :- ఉభయ కవితా నిస్సహాయ సాహితీ ధురీణుడు. ఇతడు యథాశ్లోక తాత్పర్య రామాయణంలోని అరణ్యకాండను పూర్తిచేసినాడు.

కామసముద్రం అప్పలాచార్యులు :- విద్వత్కవికుంజర బిరుదాంచితుడు. యథాశ్లోక తాత్పర్య రామాయణ రచనకు ఆధ్వర్యవం వహించి అందులోని కిష్కింధాకాండను రచించినాడు. కృష్ణలీలా తరంగిణి (ఆంధ్రాష్టపది)ని సంతరించినాడు. ఇతని తండ్రి అష్టభాషాకవి కృష్ణార్యుడు.[1] యథా శ్లోక తాత్పర్య రామాయణావతారికలోని ఈ కింది పద్యంవల్ల అప్పలాచార్యులు సంస్కృత ప్రాకృతాలలోను, తెనుగులోను చిత్రకవితాప్రబంధాల నెన్నింటినో రచించిన ప్రౌఢకవీశ్వరుడని తెలియవస్తుంది.

"నను శ్రీవేంకటశైలరాట్ప్రద శరణ్యస్వాంతు సశ్రాంతసం
జనితస్వర్గ సరిత్తరంగలహరీ సందోహ సందేహ కృ
ద్ఘనవాగ్ధోరణి నాంధ్రసంస్కృత విచిత్ర ప్రౌఢ చాతుర్యక
ల్పను సద్విప్రుని వైష్ణవప్రవరుఁ బిల్వంబంచి పల్కెంగృపన్"
(పుట 5)

సకలవిద్వత్కవీశ్వరులెన్న సంస్కృత
కృతుల సరసచమత్కృతులఁగొన్ని
మాగధి శౌరసేనీ దాక్షిణాత్య? —

మాగధి ఖాండీరమాళవీ ప్రముఖ స
త్ప్రాకృతమ్ములఁ బ్రబంధములు కొన్ని
చక్రకకంకణ పద్మశంఖశా......గజాశ్వ
రథముఖాకృతులఁ జిత్రములు కొన్ని
మఱియు తద్భవతత్సమ ప్రభృతుల విశ్రు
తముగ నాంధ్రప్రబంధములు కొన్ని
రచనసేసి సమస్తరాజసభల
నెలమిఁ గీర్తి వహించితి విప్పుడాది
కావ్యమిది దివ్యమాంధ్రంబుగా నొనర్చి
శౌరి కర్పింపు మప్పలాచార్య సుకవి ! (పుట 5)

1. గో. శ. సం. 395 పుట.

తిరుమల కృష్ణమాచార్యులు :- అష్టభాషాకవితా ధురంధరుడు. యథాశ్లోకతాత్పర్యరామాయణంలోని సుందరకాండను రచించినాడు.

బోరవెల్లి శేషాచార్యులు :- ఇతడు యథాశ్లోకతాత్పర్యరామాయణంలోని యుద్ధకాండను రెండు భాగాలుగా రచించినాడు.

కాణాదం పెద్దనసోమయాజి

ఇక ప్రస్తుత ప్రబంధకర్తా, చినసోమ భూపాలుని ఆస్థానకవీ ఐన కాణాదం పెద్దన సోమయాజికి సంబంధించిన విశేషాలను తెలుసుకుందాం.

ఇతడు నందవర శాఖీయుడు, ఆశ్వలాయన సూత్రుడు. ఆత్రేయముని గోత్రుడు వేదశాస్త్ర పురాణాల మర్మాలను పుక్కిట బట్టినవాడు. చతుర్విధ కవితారచనలో ప్రవీణుడు. 'బాహట గ్రంథానుభావధుర్య' (ము. వి. 1-23) అని చెప్పుకొనుటచే ఆయుర్వేదంలో మంచి పండితుడై ఉండవచ్చు. ఇతని తండ్రి తిమ్మన. తాత వేదశాస్త్ర పురాణవేదీ, సుకవీ ఐన కృష్ణసోమయాజి. సోదరుడు లక్ష్మీపతి. ప్రౌఢ పండితుడు. బావ దూర్వాసి నాగార్యుడు. సరసకవితాలహరీ ధూర్వహుడు. ఈతని వంశీయులంతా ప్రబంధరచనా పారీణులే. కాని వారి రచనలమాట అటుంచి కనీసం వాటి పేర్లైనా తెలియరావటంలేదు. ఈ విధంగా నామ, రూపాలు లేకుండా కాల గర్భంలో కలిసిపోయిన ఉత్తమకృతులు ఎన్నో ? పెద్దన గురువు పిల్లే వంశీయుడైన మల్లేశ్వర దీక్షితులు. వేదశాస్త్ర యోగాన్వితులు.[1] ముకుందవిలాసాన్ని రచించిన తరువాత పెద్దన సోమయాగం చేసి సోమయాజి ఐనాడు.

పెద్దన తొలుత సురపుర సంస్థానాధీశుడైన పామ నృపాలుని ఆస్థానంలోనూ తరువాత గద్వాల చినసోమ భూపాలుని ఆస్థానంలోనూ వెలుగొందినాడు. పామనృపాలుడు 1752-1773 మధ్య కాలంలోనూ, చినసోమ భూపాలుడు క్రీ. శ. 1764-1794 మధ్య కాలంలోనూ రాజ్యాన్ని పరిపాలించినారు. అందువల్ల పెద్దన సోమయాజి 18వ శతాబ్దికి చెందిన కవిగా భావించవచ్చు.

---

1. ము. వి; పీఠిక.

7

పెద్దనసోమయాజి కృతులు

1. భోజవ్యాఖ్య :

ఇది సంస్కృతంలో భోజుడు వ్రాసిన రామాయణానికి పెద్దన వెలయించిన సంస్కృతవ్యాఖ్య. చంపూరీతిలో రచింపబడ్డ ఈ రామాయణాన్ని భోజచంపువు, రామాయణ చంపువు, చంపూరామాయణం అనే పేర్లతో వ్యవహరిస్తారు. దీనికి రామచంద్రపండితుడు సాహిత్య మంజూషికా వ్యాఖ్యను, నారాయణ పండితుడు పదయోజన వ్యాఖ్యను రచించినారు. వీళ్ళిద్దరూ తెలుగువాళ్లే. రామచంద్రుడు తెలుగువాడైన కొండుభట్టు కుమారుడు. నారాయణుడు వ్యాఖ్యాతృ చక్రవర్తి కోలాచల మల్లినాథసూరి వంశీయుడు. పెద్దన సంతరించిన భోజ చంపూటీకకు ఆంధ్రులైన ఈ వ్యాఖ్యాతల వ్యాఖ్యలే ప్రేరకాలు కావచ్చు. ఈ వ్యాఖ్యారచనవల్ల పెద్దనకున్న సంస్కృతభాషా పాండిత్యాన్ని ఊహించవచ్చు. కాని ఈ వాఖ్య లభ్యంకాలేదు.

2. శేషశైలేశలీల :

ఇది చిత్రకవితా రీతిలో నిర్మింపబడిన ప్రబంధం. క, చ, ట, త, ప అనే ఐదు వర్గాక్షరాలకు చెందిన ఇరవైఐదు అక్షరాలను వదలి కేవలం ఎనిమిది అంతఃస్థోష్మ వర్ణాలతో - అంటే య, ర, ల, వ, శ, ష, స, హ లతో మాత్రమే పద్యరచన సాగటం ఇందులోని చిత్రత. కావ్యనామంలో కూడా ఈ చిత్రత కానవస్తుంది. పెద్దన పాండిత్య ప్రకర్షకూ, చిత్రకవితా ప్రీతికీ ఈ కావ్యం చక్కటి నిదర్శనం. ఈ కావ్యం అలబ్ధం.

3. మత్స్యపురాణం :

పెద్దన రాజాబహిరి పామన్నపాలుని ఆస్థానంలో ఉన్నప్పుడు రచించిన కృతి. సంస్కృతమత్స్య పురాణానికి అనువాదం. "మత్స్యపురాణ మొనర్పవే, సారసుధా ప్రసార విలసత్కృతి సాంద్రవచశ్చమత్కృతిన్" (ము. వి. 1-25) అని చినసోమ భూపాలుని ముఖంగా పెద్దన తన మత్స్యపురాణాన్ని ప్రశంసించుకున్నాడు. ఈ కావ్యంకూడా లబ్ధంకాలేదు. పెద్దన గద్వాలకు రాకపూర్వం సురపురసంస్థానంలో ఉన్నప్పుడు రచించిన గ్రంథాలన్నీ లభ్యం కాకపోవటానికి కారణమేమిటో !

4. ముకుందవిలాసము :

అష్టమహిషులలో ఒకరైన భద్రాదేవితో శ్రీకృష్ణునికి జరిగిన వివాహ వృత్తాంతం ఇందులోని ప్రధానేతివృత్తం. భద్రాపరిణయం, భద్రాపరిణయోల్లాసం అని దీనికి నామాంతరాలు. చినసోమ భూపాలుని ఆస్థానంలో చేరిన తరువాత ఆతని ప్రేరణచే పెద్దన రచించిన మొదటి ప్రబంధం. ఇది గద్వాల కేశవస్వామికి అంకితం చేయబడింది. శ్లేష, శబ్దాలంకారాలు, బంధకవిత మొదలైన చిత్రకవితా విన్యాసాలు ఎన్నో ఈ కావ్యంలో కనిపిస్తాయి. ఈ కావ్యానికి సంబంధించిన ఇతర విశేషాలు తరువాత వివరింపబడతాయి.

5. అధ్యాత్మరామాయణము :

ముకుందవిలాసాన్ని రచించేనాటికి పెద్దన సోమయాజి కాలేదు. ముకుంద విలాసంలోని కింది ఆశ్వాసాంత గద్యమే దీనికి ప్రమాణం.

"ఇది శ్రీమదుభయకవితా నిస్సహాయ సాహితీవిహార కాణాదాన్వయ తిమ్మనార్యకుమార వినయగుణధుర్య పెద్దనార్య ప్రణీతంబైన భద్రాపరిణయోల్లాసంబగు ముకుందవిలాసంబను మహాప్రబంధంబునందు......

పై గద్యలో పెద్దనకు సోమయాజి బిరుదం లేదు. ముకుందవిలాసం తరువాత రచింపబడ్డ అధ్యాత్మరామాయణ, యథాశ్లోక తాత్పర్య రామాయణాల ఆశ్వాసాంత గద్యల్లో పెద్దనకు సోమయాజి బిరుదం కనిపిస్తున్నది.

> "ఇది శ్రీమదుభయ కవితానిస్సహాయ సాహితీ విహార
> కాణాదాన్వయతిమ్మనార్య కుమార వినయ విభ్రాజిత
> పెద్దన సోమయాజి ప్రణీతంబైన అధ్యాత్మరామాయణంబునందు
>
> (యథాశ్లోకతాత్పర్య రామాయణంబునందు)......

కనుక పెద్దన ముకుందవిలాసాన్ని రచించిన తరువాతనే సోమయాజియై అధ్యాత్మ రామాయణాన్ని రచించినాడని చెప్పవచ్చు. ఇది బ్రహ్మాండ పురాణంలోని ఉత్తరకాండంలో ఉన్న ఏడుకాండల అధ్యాత్మ రామాయణానికి అనువాదమనే విషయం పెద్దన అధ్యాత్మరామాయణావతారికలోని కింది పద్యం వల్ల తెలుస్తుంది.

"ధర బ్రహ్మాండపురాణరాజమున విస్తారస్థితింబొల్చు ను
త్తరఖండంబున కాండసప్తకముతో తత్త్వార్థ సారాంశమై
యరయన్ రామకథాసుధాకలితమై యధ్యాత్మరామాయణం
బరుదౌ మీరది కేశవాంకితముగా నాంధ్రోక్తిc జేయందగున్.

జాంబవత్పాదబంధం, రథబంధం, పాదభ్రమకం మొదలైన చిత్రకవితా రూపాలు ఇందులోకూడా కానవస్తవి. ఇందులోని కవిత్వశైలికి మాసరగా ఒకటి రెండు పద్యాలు.

పవసమనోజవంబులనుc బట్టుగ నిల్పగcజాలు నాత్మవై
భవములు బొల్చు సత్వరత భంగినెసంగి ఖలీనధావనా
ప్రవళగతి ప్రభావముల భాసిలు యోగ్యవతంసవృత్తిచే
నవిరళవైరి వర్గవిజయాహ్వయముల్ హయముల్ పురంబునన్
(బాలకాండం)

అతిసత్త్వంబళనిప్రభంబు నతివేగారూఢమౌ బాణమీ
గతిచే రాఘవుcడచ్యుతుండు వయివంగా సమ్మహాస్త్రంబును
గ్రత వక్షమ్మునుజొచ్చి ప్రచ్చి చనినంగంపించి యవ్వాలి య
ద్భుతశబ్దంబొనరించి బిట్టెగసి తోడ్తో ధాత్రి వ్రాలెన్వెసన్
(కిష్కింధాకాండం)

6. యథాశ్లోకతాత్పర్యరామాయణము (బాలకాండ)

ఈ రామాయణ రచనకు పూర్వం తెలుగులో వెలసిన భాస్కర రామాయణం, రంగనాథ రామాయణం మొదలైన రామాయణాలు ఉన్నాయి. అవి ప్రధానకథను వాల్మీకి రామాయణంనుండే గ్రహించినా పూర్తిగా మూల విధేయాలు కావు. ఎన్నో కొత్తకల్పనలు వీటిలో చోటు చేసుకున్నవి. వాల్మీకంలో ఉన్న అంశాలను యథాతథంగా తెలుసుకోదలచినవాళ్ళకు ఇవి ఉపయోగపడవు. అందువల్ల పెదసోమ భూపాలుడు తన ఆస్థానకవులచేత వాల్మీకంలో ఉన్న ప్రతిశ్లోకభావం వచ్చేట్లుగా ఒక రామాయణాన్ని రచింపింపదలచినాడు. కాని ఈ సంకల్పం ఆతని జీవిత కాలంలో నెరవేరలేదు. చినసోమన తన తాత సంకల్పాన్ని నెరవేర్చదలచి ఈ రామాయణరచనను కొనసాగించ

వలసిందిగా తన ఆస్థానకవులను కోరుతాడు కామసముద్రం అప్పలాచార్యుల వారి పర్యవేక్షణలో ఈ రచన సాగుతుంది. కాణాదం పెద్దన (బాలకాండం) కొత్తపల్లి రామాచార్యులు (అయోధ్యాకాండం) గార్గ్యపురం సుబ్బశాస్త్రి (అరణ్యకాండం) కామసముద్రం అప్పలాచార్యులు (కిష్కింధాకాండం) తిరుమల కృష్ణమాచార్యులు (సుందరకాండం) బోరవెల్లి శేషాచార్యులు(యుద్ధ కాండం) ఈ రామాయణాన్ని పూర్తి చేసినారు.

ఈ రామాయణంలోని పెద్దనశైలికి ఒక ఉదాహరణం.

గంగను సరయూనది నెసఁ
గంగను సంగమమగుచోఁ దగంగను దరిసా
గంగను గాంచిరి వారరు
గంగను దివ్యమగు త్రిపథగంగను వేడ్కన్ (2 ఆశ్వాసం)

పెద్దన రచించిన గ్రంథాలలో లభ్యమౌతున్న ముకుందవిలాసం, అధ్యాత్మ రామాయణం, యథాశ్లోక తాత్పర్య రామాయణం- ఈ మూడూ గద్వాల ప్రభువైన రాజారామ భూపాలరావు బహద్దర్ గారిచే తమ సాహిత్య విద్యా ముకురముద్రాక్షరశాలలో ముద్రింపబడినవి.

ఇంతవరకు ముకుందవిలాసకర్త కాణాదం పెద్దన విరాజిల్లిన గద్వాల సంస్థానాన్ని గురించీ, తత్ప్రభువుల గురించీ, ఆతని రచనలను గురించీ వివరింపబడింది. ఇక ముకుందవిలాస ప్రబంధాన్ని గురించి వివరంగా తెలుసుకుందాం.

కథాసంగ్రహం

ప్రథమాశ్వాసము :

శ్రీకృష్ణుడు ద్వారకలో ఉంటూ ప్రజలను ఈతిబాధలు లేకుండా పాలిస్తూ ఒకనాడు పాండవులను చూడగోరి ఇంద్రప్రస్థ పురానికి వెళ్ళి అక్కడ కొంతకాలం ధర్మజాదులతో కాలక్షేపం చేస్తూ ఉంటాడు. ఒకనాడు కృష్ణార్జులిద్దరు ఏవోముచ్చట లాడుతుండగా వారిదగ్గరికిఅగ్ని దేవుడు వచ్చిఖాండవవనాన్ని ఆహుతిగా వేడుకుంటాడు. కృష్ణార్జునులందుకు అంగీకరిస్తారు. అగ్ని దేవుడుఖాండవ వనాన్ని దహిస్తుండగా ఆ వనంలో ఉన్న మయుడు అగ్నిదాహాన్ని భరించలేక అర్జునుణ్ణి శరణు వేడుకుంటాడు. అర్జునుడు మయుణ్ణి రక్షిస్తాడు. మయుడు కృతజ్ఞుడై అర్జునునికి మయసభను సమర్పిస్తాడు. కొంతకాలం తరువాత శ్రీకృష్ణుడు ధర్మరాజాదుల సెలవు తీసుకొని ద్వారకకు తిరిగి వస్తాడు.

అర్జునుడు తనను రక్షించింది శ్రీకృష్ణుని మూలంగానే కదా అని మయుడు ఒక చిత్రసభను నిర్మించి దానిని శ్రీకృష్ణునికి సమర్పించాలని ద్వారకకు వెళ్ళి శ్రీకృష్ణుని భవనంలో ప్రవేశిస్తాడు. శ్రీకృష్ణుని మాయా ప్రభావం వల్ల ఆ సభాభవనమంతా ఆతనికి పలువింతలతో కనిపిస్తుంది. తానే మార్గంలో వచ్చింది, తిరిగి ఏ మార్గంలో వెళ్ళవలసింది తెలియక మయుడు అయోమయ పరిస్థితిలో పడి విశ్వమయుడైన అచ్యుతునికి తాను చిత్రసభను సమర్పింపబూనటం అవివేకమే అని భావించి శ్రీకృష్ణునితో ఇలా అంటాడు.

"స్వామీ! మీరు నన్ను అగ్నిజ్వాలలనుండి రక్షించినారు. ప్రత్యుపకారబుద్ధితో నేనేవస్తువులను మీకు సమర్పించదలచుకున్నాను. అదేమి చిత్రమోకాని ఆ వస్తువులన్నీ మీ నగరంలో ప్రత్యక్షమౌతున్నాయి. కనుక రైవతక పర్వత సానుతలంమీద మీకొక కేళీవనాన్ని నిర్మిస్తాను. దయతో అంగీకరించండి."

అందుకు శ్రీకృష్ణుడంగీకరిస్తాడు. ఇంద్రుని నందనవనంతోనూ, కుబేరుని చైత్రరథంతోనూ, వరుణుని ఋతుమంతంతోనూ దీటైన ఒక అందమైన ఆరామాన్ని రైవతకంపైన నిర్మించి శ్రీకృష్ణునికి సమర్పిస్తాడు.

ఖాండవవనదహన సమయంలో దర్పంతో తాను చేసిన చేష్టలకు పశ్చాత్తప్తుడై ఇంద్రుడు వింతైన దివ్యవస్తువుల నెన్నిటినో కానుకలుగా తెచ్చి శ్రీకృష్ణునికి సమర్పించదలచు కుంటాడు. కాని తాను కానుకలుగా తెచ్చిన దివ్యవస్తువులన్నీ ద్వారకలో ప్రతి ఇంటా కనబడటంతో ఇంద్రుడు శ్రీకృష్ణుని మహిమకు ఆశ్చర్య పడతాడు. చివరికి ఆతని అంగీకారంతో మయుడు రైవతక పర్వతంపైన నిర్మించిన కేళీవనంలో దివ్యహరిచందనాది లతాసంచయాన్ని నాటి స్వర్గలోకానికి వెళ్ళిపోతాడు. శ్రీకృష్ణుడా కేళీవనంలో విహరిస్తూ సుఖంగా ఉంటాడు.

ఒకనాడు వసుదేవుడు చెల్లెలైన శ్రుతకీర్తి (సాత్వతి) యోగక్షేమాలను తెలుసుకొని రావటానికి తన కుమారుడైన గదుణ్ణి పంపుతాడు. గదుడు కేకయపురానికి వెళ్ళి మేనత్త యోగక్షేమాలను తెలుసుకొని వచ్చి తన తండ్రికి తెలియజేస్తాడు. ఏకాంతంగా శ్రీకృష్ణునితో మేనత్త కూతురైన భద్రాదేవి సౌందర్యాతిశయాన్ని గూర్చి చెపుతాడు. శ్రీకృష్ణునికి భద్రపై ప్రేమ

అంకురిస్తుంది వసంతంలో ఒకనాడు శ్రీకృష్ణుడు రైవతక పర్వతానికి వెళ్లి తదారామశోభను తిలకిస్తూ ఆనందమగ్నుడౌతాడు.

ద్వితీయాశ్వాసము :

అప్పుడు శ్రీకృష్ణునికి ఆ ఆరామంలోని ఒక మామిడి చెట్టుపై జగన్మోహనాంగమైన ఒక రాచిలుక కనిపిస్తుంది. ఆకారంలోనూ, విలాసంలోనూ, వాగ్విలాసంలోనూ దీటులేని ఆ చిలుకను చూసి శ్రీకృష్ణుడు ఆశ్చర్యచకితుడై దాన్ని పట్టుకుంటాడు. అప్పుడా చిలుక మనుజ వాక్కులతో మృదు మధురరీతిలో శ్రీకృష్ణుణ్ణి స్తుతించి ఇలా అంటుంది.

"మహాత్మా ! ఒకనాడు నేను సరస్వతీదేవి ఆజ్ఞపై లక్ష్మీదేవి దగ్గరకు పోగా ఆదేవి తన అంశతో జన్మించిన భద్రాదేవిని సమస్త విద్యల్లో ప్రవీణురాలిగా చేయమని నన్నాజ్ఞాపించింది. నేను కేకయ నగరానికి పోయి భద్రాదేవిని సంగీతం, నాట్యం, కావ్యనాటకాలు, అలంకారశాస్త్రం, తర్కం, వ్యాకరణం, కవితారచన - వీటన్నింటిలో ప్రవీణురాలిగా చేసినాను. యౌవనవతియైన ఆ భద్ర సౌందర్యాన్ని వర్ణించటం అలవికాని పని. భద్రకు తగిన వరుణ్ణి అన్వేషిస్తూ పట్టణాలన్నీ తిరుగుతూ చివరికి ద్వారకా నగరం చేరుకున్నాను. ఈ రైవతకంపై మిమ్ముల చూసినాను. భద్రకు మీరే తగిన వరులు. దృష్టకేతువు (భద్ర తండ్రి) అనేకరాజకుమారుల చిత్రపటాలను తెప్పించి భద్రాదేవికి చూపగా ఆమె మీ పటాన్ని తప్ప తక్కిన పటాలను చూడనైనా చూడదు. పొద్దుపోకకై నేను ఆయా రాజకుమారుల కథలను కృతులుగా చేసి పాడేప్పుడు మీ చరిత్రనే కృతిగా పాడుమని నన్ను వేడుకుంటుంది. రహస్యంగా నేనొకనాడీ విషయాన్ని ప్రసక్తికి తేగా చిన్నతనం నుండే తనకు మీపై ఉన్న గాఢానురాగాన్ని వ్యక్తంచేసి మిమ్ము తప్ప ఇతరులను కోరనని తెలిపింది. సర్వదా మీ కోసమే పరితపిస్తున్న భద్రను మీరు అనుగ్రహించాలి."

చిలుక ఈ విధంగా పలికి భద్రాదేవి సౌందర్యాన్ని సుధామధురోక్తులతో వర్ణిస్తుంది. శ్రీకృష్ణునికి భద్రపై మోహం ప్రవృద్ధమౌతుంది. తన నెట్లైనా భద్రతో కూర్చుమని చిలుకను వేడుకుంటాడు. అప్పుడు చిలుక తన రెక్కల నడుమ భద్రపరచి తెచ్చిన భద్రాదేవి చిత్రపటాన్ని శ్రీకృష్ణునికి

చూపుతుంది. ఈ విధంగా చిలుక శ్రీకృష్ణునికి భద్రపై అనురాగాన్ని కలిగించి తిరిగి కేకయనగరానికి వెళ్ళిపోతుంది. శ్రీకృష్ణుడు భద్రాదేవినే స్మరిస్తూ ఆమెకై పరితపిస్తూ ఉంటాడు.

తృతీయాశ్వాసం :

చిలుక కేకయ నగరానికి వచ్చి శ్రీకృష్ణుడిచ్చిన పారిజాత సుమహారాన్ని భద్రకిచ్చి ద్వారకలో జరిగిన వృత్తాంతాన్ని తెలుపుతుంది. శ్రీకృష్ణుని సౌంద ర్యాన్ని వర్ణించి చెపుతుంది. శ్రీకృష్ణుడు వచ్చి తననెప్పుడు గ్రహిస్తాడో అని భద్ర పరితపిస్తుంది.

ధృష్టకేతువు తన కుమార్తెకు స్వయంవరాన్ని చాటిస్తాడు. ఆ స్వయం వరానికి రాజకుమారు లెందరో వస్తారు. శ్రీకృష్ణుడు కూడా వస్తాడు. చిలుక భద్రను రథంమీద కూర్చోబెట్టుకొని రాజకుమారుల నొక్కొక్కరినే చూపిస్తూ వాళ్ళ నామరూప విభవాది గుణాలను పేర్కొంటూ శ్రీకృష్ణుని దగ్గరకు వస్తుంది. భద్రమనస్సు శ్రీకృష్ణునిపై లగ్నమౌతుంది. చేతిలోని పుష్ప హారాన్ని ఆతని మెడలో వేసి సిగ్గుతో మరలిపోతుంది. శ్రీకృష్ణుడేదో మాయ పన్నినాడని కనలి తనపైకి వచ్చిన రాజులందరినీ శ్రీ కృష్ణుడెదుర్కొని వారిపై విజయం సాధిస్తాడు.

కేకయరాజైన ధృష్టకేతువు భద్రా శ్రీకృష్ణులకు శుభలగ్నంలో కల్యాణోత్సవం నిర్ణయిస్తాడు. కల్యాణం వైభవంగా జరుగుతుంది. బ్రహ్మాది దేవతలు వచ్చి వధూవరులను ఆశీర్వదిస్తారు. భద్రా శ్రీకృష్ణులు ద్వారకకు వచ్చి సుఖసంతోషాలలో ఓలలాడుతారు. కొంతకాలానికి వీరికి భద్రజయుడనే కుమారుడు జన్మిస్తాడు.

విష్ణుమూర్తి వివాహ సత్కథలను వినగోరిన జనకమహారాజుకు శుక మహర్షి పై కథను చెప్పినట్లుగా వర్ణింపబడింది.

కవితావిశేషాలు

శ్రీ కృష్ణుడు ధృష్టకేతువు కుమార్తెయైన భద్రాదేవిని వివాహమాడటం ముకుందవిలాసంలోని ఇతివృత్తం. సంస్కృత భాగవతంలో ఈ విషయమంతా ఒకే శ్లోకంలో చెప్పబడింది.

"శ్రుతకీర్తేః సుతాం భద్రాముపయేమే పితృష్వసుః
కైకయీం భ్రాతృభిర్దత్తాం కృష్ణః సంతర్దనాదిభిః" (X-58-56)

(శ్రీ కృష్ణుడు, తన మేనత్త శ్రుతకీర్తి కూతురు, కేకయ రాజకుమార్తె ఐన భద్రాదేవిని ఆమె సోదరులైన సంతర్దనాదులు సమర్పింపగా వివాహమాడినాడు.)

వేదవ్యాసుని వలెనే పోతనకూడా భద్రావివాహాన్ని ముక్తసరిగా ఒక్క పద్యంలోనే జరిపించినాడు.

"జనవంద్యన్ శ్రుతికీర్తి నందనఁ దరుణిన్ సందర్శనశ్రోణి పా
ద్యనుజన్ మేనమఱందలిన్ విమలలోలాపాంగఁ గైకేయ ని
ర్ధనయోన్నిద్రఁ బ్రపూర్ణ సద్గుణసముద్రన్ భద్ర నక్షుద్ర నా
వనజాతాక్షుఁడు పెండ్లియాడె నహితవ్రాతంబు భీతిల్లఁ గన్
(భాగవతం X-ఉత్తర. 145)

ఇతివృత్తం చిన్నదైనా పెద్దన తన కవితా శక్తితో ముకుందవిలాసాన్ని చక్కని ప్రబంధంగా తీర్చిదిద్దినాడు. ఆశ్వాసాంత గద్యల్లో దీనిని మహాప్రబంధమని పేర్కొన్నాడు. ప్రబంధాల్లో ఉండవలసిన నగరార్ణవాద్యష్టాదశవర్ణనల్లో ఏ కొన్నో తప్ప చాలావరకు ఇందులో చోటుచేసుకున్నాయి. "ఈతని కవనము రసవంతమయి కవిజనహృదయ రంజకముగా నుండును"- అని వీరేశలింగం పంతులుగారు పెద్దన ముకుందవిలాస కవిత్వాన్ని ప్రశంసించినారు. ముకుందవిలాసంలోని తన కవితాశైలిని గూర్చి పెద్దనసోమయాజి ఈ విధంగా చెప్పుకున్నాడు.

"ఇందు సకలహితమునిచ్చు మున్ విష్ణుచి
త్తీయతుల్యమౌ మదీయకవిత
యుదుట చేవదొలువ నులిఁబోలు నళిమోము
మృదువు గాదె విరులమీద వ్రాలి"

"కుందవిలాసము తావి ము
కుందవిలాసము సదాముకుందవిలాసం

బిందువిలాసమును సుధా
బిందువిలాసము హసించు పేశలఫణితిన్"

(ముకుందవిలాసం I-32, 33)

ముకుందవిలాసరచనకు పూర్వం పెద్దనకవిత విష్ణుచిత్తీయ తుల్యమట. విష్ణుచిత్తీయమనే నామాంతరం కలిగిన రాయల ఆముక్తమాల్యద అతి ప్రౌఢమైన ప్రబంధం. పెద్దన కవితకూడా అంత ప్రౌఢంగా ఉండేదన్నమాట. కాని ముకుందవిలాసంలోని కవిత మృదుమధురమైనది. ఇంత మార్పు ఆయన కవిత్వంలో ఎట్లా వచ్చింది ? కర్రను తొలిచేప్పుడు అతికఠినంగా ఉండే తుమ్మెద మోము పువ్వులమీద వాలినప్పుడు మార్దవాన్ని పొందదా ? అని దీనికి పెద్దన సమాధానం. ముకుందవిలాసంలోని రచన రసవంతమై సహృదయుల నాకర్షిస్తుందనటంలో సందేహం లేదు.

మూడాశ్వాసాలు గల ఈప్రబంధంలో పెద్దన తన కవితాశక్తిని ఎంతగానో ప్రదర్శించినాడు. చక్కని కల్పనలతో కూడిన వర్ణనలు ఈ కావ్య సౌంద ర్యాన్ని ఇనుమడింపజేస్తున్నాయి. కొన్ని ఉదాహరణలు పరిశీలించండి.

భద్రాదేవి మోము వర్ణన

"అనువై నెన్నుదురొంటుగాఁ బనుపొకండై కన్బొమల్ జంటగా
ఘనతం బోల్పఁగ రెండు తొమ్ములగునై కర్ణద్వయంబొప్ప గా
గన పూర్ణస్థితి బర్వ లీల నెసఁగంగా నింతయుంగూడఁదా
దినసంఖ్యందిలకింప నిండునెలగా దీపించు మోమింతికిన్"

(ముకుందవిలాసం II-98)

స్త్రీల ముఖాన్ని నిండు చంద్రునితో పోల్చటం కవిసమయం. పెద్దన పై పద్యంలో భద్రమోమును నిండు చంద్రునిగా కాక నిండు నెలగా ఉత్ప్రేక్షిస్తు న్నాడు. 'నిండునెల' అన్నది శ్లిష్టపదం. దీనికి నిండుచంద్రుడు, ముప్పైరోజులు గల నిండునెల అని రెండర్థాలు. భద్రమోము నిండు చంద్రుని మాదిరిగా దీపిస్తుందని చెప్పటంలో అంత విశేషమేమీ లేదు. కాని ఆమె ముఖం నిండునెల (ముప్పై రోజులుకల నిండునెల) గా భాసిస్తుందని చెప్పటంలో విశేషం ఉన్నది. ఇందుకు కవి చేసిన కల్పన చూడండి. భద్రనుదురు ఒంటు (౧) ఆకారంలోనూ,

కనుబొమలు రెండు పదకొండు (౧౧) ఆకారంలోనూ, రెండు చెవులు రెండు తొమ్మిదుల (౯౯) ఆకారంలోనూ ఉన్నాయట. ఈ సంఖ్యల నన్నింటినీ కూడితే ముప్పై అవుతుంది. నిండు నెలకు రోజులు ముప్పైకదా ! అందువల్ల భద్రాదేవిముఖం నిండునెలగా భాసిస్తున్నదట. ఎంత చక్కని కల్పన !

తాళాంకనందినీ పరిణయంలో కూడా సరిగ్గా ఇట్టి కల్పనే కనిపిస్తుంది. శశిరేఖ మోము వర్ణన.

"బాలికకా పితామహుఁడు ఫాలతలంబున నొంటు బెట్టియున్
మేలగు కర్ణయుగ్మ మెలమిన్నవకంబుల వ్రాసి భ్రూయుగం
బోలి గనంబడం బదునొకండిట ముప్పదిగా గణింపఁగా
నాలిమోము నిండునెల యామిని వర్ణనసేయు టబ్రమే (II-78)

తాళాంకనందినీపరిణయ కర్తయైన ఆసూరి మరింగంటి వేంకట నరసింహాచార్యులు కాణాదం పెద్దన కవికి అర్వాచీనులు.

భద్రాదేవి కపోలవర్ణనం

"భువనజాతంబు గెలిచి యా యువిదమోము
తనకెనగ వచ్చె వీడని కినిసి రెండు
భాగములఁజేయ భీతిఁదత్పూర్వములనుఁ
గొలుచు నెలతున్కలనఁగఁ జెక్కులు సెలంగు" (ము. వి. II-105)

సాంధ్యరాగవర్ణనం

సమయభిషగ్వరుండపర శైలపుకుప్పె దినేంద్రుఁడన్ రసేం
ద్రమునిడి పైఁదదూర్ధ్వ కరతామ్రశలాక ఘటించి వహ్నియో
గము నొనరింప సిందురముగాఁ బయికింబ్రసరించె నాఁ గనం
బమరెను సాంధ్యరాగము నభోంతరదంతురితాంశుభాగమై
(III-42)

శ్లేషచమత్కారమన్నా, శబ్దాలంకార చమత్కారమన్నా పెద్దనకు పెద్ద ప్రీతి. పెద్దన ప్రయోగించిన శ్లేషాంకారాలకు నిఘంటువుల అవసరం ఉండదు. శ్లేషాలంకార ఘటనలో ఈతడు చూపిన నైపుణ్యానికి ముకుంద విలాసంలోనుండి ఎన్ని ఉదాహృతులనైనా ఎత్తి చూపవచ్చు. ఒకటి రెండింటిని మాత్రం మనవి చేస్తాను.

ఒకయేటఁ జిక్కె మీనము
నొకనెలకేఁ జిక్కెఁ బద్మమొక పగటింటన్
వికలతఁ జిక్కెంగుముదము
సకి నయనసమంబులగునె జడగతులెపుడున్.

(I-219)

భద్రాదేవి కండ్లసొగసును వర్ణించే పద్యం ఇది. భద్ర నేత్రసామ్యాన్ని పొందటంకోసం చేప, తామర, కలువ-ఎంతగానో ప్రయత్నించినాయట. అట్లా ప్రయత్నించి చేప ఒక ఏట (సంవత్సరకాలంలో) కృశించి పోయింది. తామర ఒకనెలలోనే చిక్కిపోయింది. ఇక కలువ ఒక రోజులోనే కృశించి పోయింది. చేప ఒక ఏడు, తామరపువ్వు ఒకనెల, కలువ ఒకరోజు మాత్రమే ఉంటాయి, కనుక ఇవి భద్రాదేవి నేత్రాలతో సామ్యాన్ని పొందలేక పోయినాయని తాత్పర్యం. ఇక్కడ శ్లేషవల్ల 'ఏటఁజిక్కె' అనేచోట చేప ఏటిలో (నదిలో) చిక్కుకున్నదనీ, 'నెలకే చిక్కె' అనేచోట తామర ఒక వెన్నెలకే వాడిపోయిందనీ, ఒక పగటింటన్ చిక్కె అనే చోట ఒక పగటిపూటనే కలువ చిక్కి పోయిందనీ అర్థాంతరాలు స్ఫురిస్తున్నాయి. అంతేగాక చేప ఒక సంవత్సరంలో కృశిస్తే కమలం ఒక నెలలోనే, కలువ ఒక పగటిపూటనే-అని ఈ విధంగా ఒక్కొక్కదానిలో క్రామికమైన న్యూనతాభావం కూడా స్ఫురించి చమత్కారాన్ని కలిగిస్తుంది. జడగతులనే చోట 'లడయోర భేదః' అనే నియమం ప్రకారం జలగతులనే అర్థాంతరంకూడా. మీనాదులు జలగతులేకదా!

పైరీతిగా శ్లేషార్థం కలిగిన భిన్నభిన్న పదాలను కాకుండా ఒకే శ్లిష్ట పదాన్ని పునఃపునః ప్రయోగించి శ్లేషను ఎంత చమత్కారంగా నిబంధించి నాడో చూడండి.

"సారంగంబు హసించు మేచకరచాంచచ్చాకచక్యంబునన్
సారంగంబు హసించు నీక్షణరుచా సౌభాగ్యభాగ్యంబునన్
సారంగంబు హసించుఁ గంఠనినద స్వారస్య విస్ఫూర్తులన్
సారంగంబు హసించు యానగరిమం జంద్రాస్య సాంద్రస్థితిన్.

(I-224)

తుమ్మెద, లేడి, వానకోకిల, ఏనుగు అనే నానార్థాలుకల సారంగమనే ఒకేపదాన్ని ఆవృత్తంచేస్తూ క్రమంగా భద్రాదేవి కురులు, కండ్లు, కంఠస్వరం, నడక వర్ణింపబడ్డాయి.

ఒక పద్యంలో వాడబడ్డ శ్లిష్టపదాలన్నీ ప్రకృతార్థాన్ని బోధించటంతోపాటు అప్రకృతమైన విషయానికి సంబంధించిన ఆయా అంశాలనుగూడా తెలియజేయటం పెద్దన శ్లేష ప్రయోగంలోని ఒక లక్షణం. ఈ కింది పద్యాలు పరిశీలించండి.

"గతి మత్తేభము నాస చంపక మొగింగైశ్యంబు కందంబు సం
గత వాక్యంబులు మత్తకోకిలలు దృక్కాండిత్యమయ్యుత్పల
ద్యుతి మోమంబురుహంబు దేహరుచి విద్యున్మాలిగా మానినీ
తతవృత్తస్థితులెన్నఁగాఁదరమె తద్వాగ్జానికైనందగున్.
(I-225)

పైపద్యంలో భద్రాదేవి నడక మొదలైన వాటికి ఉపమానంగా చెప్పబడిన మత్తేభం, చంపకం, కందం మొదలైనవి ఛందస్సుకు సంబంధించిన మత్తేభాది వృత్తాలను కూడా స్ఫురింప జేస్తున్నాయి. ఇట్టివే మరికొన్ని ఉదాహృతులు.

"కుంభకుచ మీనలోచన గోనితంబ
యబ్జధామాస్య హరిమధ్య యళిశిరోజ
చాపసుభ్రూయుగళ నక్రజంఘ యతుల
కన్య సరసక్రియల రాశిగాదె జగతి". (I-226)

ఈ పద్యంలో కుంభం, మీనం, వృషభం (గో), కర్కటకం (అబ్జ), సింహం (హరి) వృశ్చికం (అళి) ధనుస్సు (చాప) మకరం (నక్ర) తుల, కన్య, మిథునం (సరస) మేషం (క్రియ) అనే జ్యోతిశ్శాస్త్రీయమైన రాశులు ధ్వనితము లౌతువ్నవి.

"లక్షణముల శుభరోహిణి
యక్షీణస్వాతి భూతి హస్తాంబుజధీ
లక్షితచిత్త సదుత్తర
నక్షత్రపు మొలకగాదె నాతివిభాష్టిన్" (I-227)

ఈ పద్యంలో ధ్వన్యమానమౌతున్న రోహిణి, స్వాతి, హస్త, చిత్త, ఉత్తర అనే నక్షత్రపరమైన అర్థం 'భద్ర నక్షత్రపు మొలక' అనే భావానికి ఎంతో పోషకంగా ఉన్నది.

> "ఆ మధ్వాకృతి యధరము
> నా మాయావాది రీతి యట మధ్యముగా
> భామామణి మోమా
> రామానుజ మండల స్ఫురణఁదనరారెన్" (II-210)

మధ్వాకృతి = (మధు + ఆకృతి = తేనెవంటిది; మాయావాది రీతి = శూన్యం; రామానుజ మండలం = (రామా + అనుజుడు = లక్ష్మీదేవి సోదరుడు-చంద్రుడు) చంద్రమండలం; భద్రాదేవి అధరాన్ని, మధ్యాన్ని, మోమును వర్ణించే ఈ మూడు పదాలచే క్రమంగా త్రిమతాచార్యులైన మధ్వాచార్యులు; శంకరాచార్యులు (మాయావాద స్థాపకుడు), రామానుజాచార్యులు పేర్కొనబడినారు.

> "పద్మదృశ, నీలకచ, మహాపద్మవదన
> శంఖగళ, కుందరదన, కచ్ఛపపదాగ్ర
> వరమకరజంఘ జెందనీ సిరి ముకుంద
> యట నవస్ఫూర్తి నిధిలాభమందినటుల" (I-223)

ఈ పద్యంలో భద్ర నేత్రాదులకు ఉపమానంగా చెప్పబడిన పద్మం, నీలం, మహాపద్మం, శంఖం, కుందం, కచ్ఛపం, మకరం అనే పదాలు; వర, ముకుంద శబ్దాలు శ్లేషవల్ల కుబేరుని నవనిధులైన పద్మం, మహాపద్మం మొదలైన వాటిని తెలుపుతూ ప్రకృతార్థానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయి. కింది పద్యంలో పెద్దన శ్లేషనెంత మనోహరంగా కూర్చినాడో చూడండి.

> "ముఖవైఖరికి మోడె మొదలనే శశిరేఖ
> యధరంపు రుచికి లోనయ్యె సుధయు
> నాసకు సరిరాక నలిగెఁదిలోత్తమ
> లోచనద్యుతులకు లోఁగె హరిణి

హాసలీల భ్రమించె నభినవ కౌముది
　　యసదయ్యెఁగుచవృద్ధి కద్రికయును
ఊరుద్వయ స్ఫూర్తికోడిగి రంభ చలించె
　　నట గోరునకుఁబోలదయ్యెఁదార

యారు తనుకాంతికినిఁదక్కువయ్యె హేమ
చిత్రరేఖలఁగొదవయ్యెఁ జిత్రరేఖ
యేనొకట నాకమునకేగి యీ శుభాంగి
యంగ[illegible]మలెన్న నప్సరలందు శౌరి" (II-123)

భద్రాదేవికి దీటైన సౌందర్యవతు లెవ్వరైనా స్వర్గంలో ఉన్నారా చూద్దామనే కోరికతో చిలుక స్వర్గానికి పోయిందట. స్వర్గస్త్రీ లెవ్వరూ భద్రాదేవి సౌందర్యానికి సాటిరాలేకపోయినారట. ఈ విషయాన్ని చిలుక శ్రీకృష్ణునికి తెలిపే సందర్భంలోనిది ఈ పద్యం. శశిరేఖ, సుధ, తిలోత్తమ, హారిణి మొదలైన అప్సరసలంతా ఆయా అవయవాల సౌందర్యం విషయంలో భద్రాదేవికి సరిరాలేక ఓడిపోయినారని చెప్పటం ప్రకృతాంశం. శశిరేఖ, సుధ, తిలోత్తమ, హారిణి, కౌముది, అద్రిక, రంభ, తార, హేమ, చిత్రరేఖ— ఈ అప్సరసల పేర్లలోని శ్లేషవల్ల క్రమంగా చంద్రరేఖ, అమృతం, నువ్వు పువ్వు, ఆడలేడి, వెన్నెల, పర్వతం, అరటి, నక్షత్రం, బంగారం, చిత్రమైన రేఖ అనే అర్థాలు కూడ స్ఫురిస్తున్నాయి. అందువల్ల శశిరేఖ = చంద్రుని రేఖ భద్ర ముఖవైఖరికి ఓడిపోవటం, అమృతం అధరరుచికి సరి రాకపోవటం. నువ్వు పువ్వు నాసకు ఓడిపోవటం మొదలైన అందమైన భావాలు ఏర్పడి ప్రకృతార్థాన్ని ఎంతగానో సముద్దీప్తం చేస్తున్నాయి.

ఆయా సందర్భాలలో ప్రయుక్తమైన శ్లేషల్లో శాస్త్ర విషయాలను ఎంతో సముచితంగానూ, మనోహరంగానూ నిబంధించటం కనిపిస్తుంది. ఇది పెద్దనకు వెన్నతో పెట్టిన విద్య. ఈ కింది పద్యాన్ని పరిశీలించండి.

"కందర్పరసముసఁ గలికి కూష్మము హెచ్చె
　　నష్టమూర్తిహితాప్తి నందరమ్మ
చంద్రోదయమటన్న సతికిఁగాఁక యెసంగె
　　మార్తాండయోగాళి మనుపరమ్మ

నవమాలినీ వసంతమున శాంతిలదింతి
మధుసూదననియుక్తి మనుపరమ్మ
శీతప్రభంజన స్థితి లతాంగి చలించె
వాత భంజినిఁగూర్చ వలవరమ్మ

సతియు భావ భవాతంక శంకఁబూన
స్నేహగతిఁగాఁచ నెవ్వారిచేతనోపు
నచ్యుతానంత గోవింద యని తలంచి
చేరి భవరోగవైద్యు భజింపరమ్మ" (III-95)

శ్రీకృష్ణుని విరహంతో బాధపడుతున్న భద్రాదేవి తాపాన్ని పోగొట్టటానికై ఆమె చెలికత్తెలు ప్రతీకారాన్ని చెప్పుకునే సందర్భంలోనిది ఈ పద్యం. ఇందులోని కందర్పరస మొదలైన శబ్దాలు ఆయుర్వేదంలో ప్రయుక్తమయ్యే ఔషధాల పేర్లను తెలియజేస్తున్నవి.

1. కందర్పరసం = మకరధ్వజం;
2. చంద్రోదయం = పూర్ణ చంద్రోదయం
3. మాలినీవసంతం = మాలినీవసంతం
4. శీతప్రభంజనం = శీత భంజనం
5. అష్టమూర్తిహితాప్తి = గంధక రసం*
6. మార్తాండయోగం = సూర్యావర్తి యోగం
7. మధుసూదనం = వైష్ణవీరసం
8. వాతభంజిని = వాతవిధ్వంసిని

పై రీతిగా ఆయుర్వేదౌషధాల పేర్లు ధ్వనించటమే కాక ఆయా ఔషధాలవల్ల కలిగే వికారాలను దూరంచేసే ఇతరౌషధాలను కూడా పేర్కొనటం విశేషం. పై వాటిలో కొన్ని ఔషధాలు వేడిని కలిగించేవి. మరికొన్ని శైత్యాన్ని కలిగించేవి. ఇక్కడ మరో విశేషం కూడా ఉంది. అది ఆయా ఔషధాలకూ, వాటికి విరుద్ధమైన ఔషధాలకూ ఉన్న వైరుద్ధ్యాన్ని సూచించే పదాలను కూడా ఆ ఔషధనామాలలో చేర్చటం.

---

*అష్టమూర్తి = శివుడు. శివునికి హిత = పార్వతి; పార్వతీదేవి రజస్సే గంధకం.

కందర్ప - అష్టమూర్తి; చంద్ర - మార్తాండ.
వసంత - మధుసూదన; శీతప్రభంజన - వాతభంజిని.

'బాహట గ్రంథాను భావధుర్య' (ముకుంద విలాసం I-23) అని పెద్దన తన ఆయుర్వేద శాస్త్రాభినివేశాన్ని గురించి చెప్పుకున్న విశేషణం ఎంత సార్థకమో పై పద్యం నిరూపిస్తుంది.

ఇట్టి చమత్కారాలు గల పద్యాలు పెద్దన కవిత్వంలో కొల్లలు. స్థాలీపులాకంగా కొన్నింటిని మాత్రమే ఉదాహరించినాను.

పద్యంలోని పూర్వార్ధాన్నే యథాతథంగానో, ఏ కొద్దిపాటి మార్పుతోనో శ్లేషఘటితంగా పునరుక్తంచేసి ఉత్తరార్ధంగా చెప్పటం ముకుంద విలాసంలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ పద్ధతికి మార్గదర్శకుడు నన్నెచోడు డనవచ్చు. కొన్ని ఉదాహృతులు.

"కాకవుల వాక్కులుండఁగ
నాకవుల మధూచితోక్తులభినుతి గనియెం
గాకవుల వాక్కులుండఁగ
నాకవుల మధూచితోక్తు లభినుతి గనవే. (ము. వి. I-19)

"తిరుమలరాయల భామిని
మరు నమ్మన సిరుల వెలయు మంగాంబ దగున్
తిరుమలరాయల భామిని
మరునమ్మన సిరులవెలయు మంగాంబ దగున్" (ము. వి. I-68)

"శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనోవ్యాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావనీ విభుండై మాధవుం డొప్పె నా
శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనోవ్యాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావని విభుండై మాధవుం డొప్పడే"
(ము. వి. I-238)

ఇట్టివే **I-272; III-24; III-47; III-123; III-237** సంఖ్యలు గల పద్యాలు.

ఆశు, మధుర, చిత్ర, విస్తరరూప చతుర్విధ కవితల్లో పెద్దన ఉద్దండుడని "వరచతుర్విధ కవిత్వ ప్రవీణు"— అన్న ముకుంద విలాసావతారికలోని వాక్యంవల్ల తెలుస్తుంది. పెద్దన ముకుంద విలాసంలో చూపిన చిత్ర కవితా విన్యాసాలు అనేకం. ద్వ్యక్షరి, త్ర్యక్షరి, తలకట్లు, గుడులు, కొమ్ములు, అక్షర గుణితం, ఓష్ఠ్యం, నిరోష్ఠ్యం, పాదభ్రమకం, పద్యభ్రమకం, పాదగోపనం, గర్భకవిత్వం, బంధకవిత్వం మొదలైనవి చిత్రకవితా భేదాలు. పెద్దన ఈ కింది చిత్రకవితా భేదాలను ముకుందవిలాసంలో ప్రయోగించినాడు.

అక్షరద్వయ కందం

"మిమ్మేమేమా రేమా
మమ్మోము మఱేమి మర్మమా మమ్మారా
ముమ్మారు రమారామా
రమ్మర మరమేర మేఱి రామ మురారీ !" (**III-318**)

"కోకిల కలకల లీలల
కేకుల కేకల కులాళి కిలకిలల కళా
కాకలి కేళాకూళుల
లోకాళులు కేళికళికె లోలాకులలై" (**I-250**)

సోష్ఠ్య కందం

"భూమావామాభవ్య
ప్రేమాను భవా భవాప్త పృథుభావి భవా
భామాభిగుప్త భామా
స్తోమ వివాహోపభావ్య సుమనోభావ్యా !" (ము.వి.**III-313**)

ఈ పద్యంలో ఓష్ఠ్య వర్ణాలతోపాటు నిరోష్ఠ్యాలైన న, థ, గ, స, హ అనే వర్ణాలు కూడా చోటు చేసుకున్నాయి. కనుకనే కవి దీన్ని సోష్ఠ్య కందం అని పేర్కొన్నాడు. ఓష్ఠ్య వర్ణాలే అధికంగా ఉన్న పద్యం సోష్ఠ్యం.

నిరోష్ఠ్య ద్వివిధ కందం

"కృష్ణా జయ సంరక్షిత
కృష్ణా జయ జలధరచయకృతఘన సశ్రీ
కృష్ణా జయనత హృన్నగ
కృష్ణా జయనరహరి హరి ధృతగిరి శార్ఙ్గి" (ము. వి. III-313)

పై పద్యంలో నిరోష్ఠ్యాలే కాక మరో కందపద్యం కూడా గర్భితంగా చెప్పబడటం రెండో చిత్రత. గర్భిత కందం ఈ విధంగా ఉన్నది.

"జయ సంరక్షిత కృష్ణా
జయ జలధరచయకృతఘన సశ్రీకృష్ణా
జయనత హృన్నగ కృష్ణా
జయ నరహరి హరి ధృతగిరి శార్ఙ్గి" (ము. వి. III-312)

నిరోష్ఠ్య సోష్ఠ్యకందం

"రామా రావణముఖ్యవి
రామా నిర్మలగుణాభిరామా శ్రీసు
త్రామా కంపితభార్గవ
రామా కమలాభిజన్మరామా రామా!" (ము. వి. III-314)

ముందొక నిరోష్ఠ్యం, తరువాత ఒక ఓష్ఠ్యవర్ణం - ఈ క్రమంలో నిరోష్ఠ్య ఓష్ఠ్యవర్ణాల సమ్మేళనంతో ఈ కందం రచించబడింది. ద్వితీయపాదంలోని గు, సు వర్ణాలలో అచ్చుల ఓష్ఠ్యత్వాన్ని గ్రహించవలసి ఉంటుంది.

అపంచవర్గీయముక్తపదగ్రస్తం

"సరసావంశీ సుర వా
సురవారాశింసి శౌర్య శూరా శరహా
శరహారి హారి స్వరయా
స్వర యావహాలీల యాస్యవశహాసరసా!" (ము. వి. III-315)

ఈ పద్యంలో పంచవర్గాక్షరాలు కాక కేవలం అంతఃస్థోష్మ వర్ణాలు మాత్రమే ప్రయోగింపబడ్డాయి. ముక్తపదగ్రస్తత కూడా జోడింపబడింది. అపంచ వర్గీయంగా 'శేషశైలేశలీల' కావ్యాన్నే రచించినవాడు పెద్దన.

శుద్ధపంచవర్గీయం

"పద్మాభపదచ్ఛందా
పద్మానందానుగత కృపాభ్యందపద
ఛద్మాత్త బింబకుందా
పద్మజ ముఖ కందధూతబంధ ముకుందా !" (ము. వి. III-316)

ఇందులో కేవల పంచవర్గాక్షరాలకే కాని అంతఃస్థోష్మ వర్ణాలకు ప్రయోగం లేదు.

అచలజిహ్వః

"ఆభోగ మహీభాగ మ
హాభాగ మహామహా మహాభోగ మహా
మా భామా వహ బహు మహి
మా భామా వహావిభావ మఘవముఖావా !"
(ము. వి. III-317)

పై పద్యంలో ప్రయోగింపబడ్డ ఆ, భ, గ, మ, హ, వ, ఘ, ఖ అనే వర్ణాలను ఉచ్చరించేప్పుడు జిహ్వ కదలదు.

పాదభ్రమకందం.

"మార సమరామ సరమా
సారావన రసవిభావి సరసవరాసా
హారియరిధారి యరిహా
భారత జయదవరధీర ఛదయజతరభా" (ము. వి. III-310)

పై పద్యంలోని ప్రతిపాదాన్ని విలోమంగా తిప్పి చదివినా అదే పద్య పాద మౌతుంది.

పై చిత్రకవితావిన్యాసాలుగల పద్యాలను అర్థం చేసుకొని ఆనందించాలంటే మేధకు పదును చాలా అవసరం.

గర్భ కవిత్వమూ, బంధకవిత్వమూ చిత్రకవితకు చెందిన శాఖలే. వీటిలో పాఠకులకు రసానుభూతిని కలిగించే గుణం అంతగా ఉండదనే చెప్ప వచ్చు. కాని కవి పాండిత్య ప్రకర్షను నిరూపించు కోవటానికి ఉపయోగ పడతాయి. ఒక్కొక్కప్పుడు బంధకవిత సాహిత్యంలోని కొన్ని నిగూఢాంశాలను బహిర్గతం చేయటానికి సహకరిస్తుంది. పెద్దన ముకుంద విలాసంలో గర్భ కవిత్వాన్నీ, బంధ కవిత్వాన్నీ నిబంధించి తన చిత్రకవితా రచనా ప్రీతిని చాటుకున్నాడు.

ముకుంద విలాసంలో గర్భిత పద్యాలు మూడు రచింప బడ్డాయి.

1. సమద భాస్వద్దనుజ......III-306
2. శ్రీరంజితాకార III-309
3. కృష్ణా జయ III-311

పై వాటిలో రెండవ పద్యమైన 'శ్రీరంజితాకార' అనే పద్యంలో ద్విపద, చౌపది, లాలి, శోభాన, మంగళహారతి, సువ్వాల, ధవళాది వివిధ భేదాలు గర్భితమై ఉన్నాయి.

పెదన ముకుంద విలాసంలో రచించిన బంధచిత్రత గలిగిన పద్యాలు ఏడు. వాటిని దిగువ పేర్కొంటాను.

1. చం. అతివిమలా I-291...శేషబంధం.
2. కం. శ్రీశా గరుడాంచత్ I-294...శైలబంధం.
3. పంచ. నరాదరా సురా I-295...పుష్పగుచ్ఛబంధం.
4. శా. సత్యోపేతసుకేళి II-279...చక్రబంధం.
5. కం. దారవతను II-280...ఛత్రబంధం.
6. సుగం. శ్రీరమారసా II-281...గోమూత్రికాబంధం.
7. రమావాస సవా III-319...సర్వతోభద్రబంధం

శేషబంధ పద్యంలో గర్భ చిత్రత కూడా ఉన్నది. ప్రాచీన కవుల్లో పెద్దన తప్ప శైలబంధాన్ని వ్రాసిన కవులు కానరారు. సుబ్రహ్మణ్య విజయ

మనే విద్వత్కర్ణామృతంలో శైలబంధం ఉన్నట్లుగా ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయ విలాస పీఠిక (పుట. 34) వల్ల తెలుస్తుంది.

సంగీత కళానిధియైన రామరాజ భూషణుని వసు చరిత్ర ప్రభావం పెద్దన సోమయాజి ముకుంద విలాసంపైన ఎంతగానో ఉన్నది. లయబద్ధంగా సంగీత శైలిలో రచింపబడిన "ఒక చాయ సనపాయ, ఏపారు పొదరిండ్ల" - మొదలైన వసుచరిత్ర పద్యాలను పోలిన పద్యాలు ముకుంద విలాసంలో ఎన్నో ఉన్నాయి. ఒక్క ఉదాహరణం.

"సురసాల సమశీల సురసాల తరుజాత
సరసాల వావాల పరిసరంబు
మలయాగ తటభాగ నిలయాగమా భోగ
వలయాగత సదాగతి లసితంబు
వనితాజన సమాజ జనితాజర మనోజ
జనతాజయ విరాజ దనునయంబు
సురతాంత సునితాంత పరితాంత సదుదంత
భరితాంత రసవాంత వరచయంబు

గహన సహచర సహచరావహిత మహిత
వికచ రుచికుల విచికిల సకల వకుళ
విసర మధురస మధురస దసమ కుసుమ
సముదయము పొల్చె మధుమాససముదయంబు" (ము. వి. I-236)

తన చిత్తమున (I-162), చమరీనికరవాల (I-270), ఈ దారిం బోరాదు (I-276) మొదలైన ముకుందవిలాస పద్యాలు లయబద్ధమైన సంగీతశైలిలో రచింపబడినవే.

ముకుంద విలాసంలో పెద్దన సోమయాజి చూపిన శబ్దాలంకార విలాసం అతివేలం. "ఈతని గ్రంథములో నున్నన్ని శబ్దాలంకారములు మఱియే గ్రంథములోను లేవు" - అని వీరేశలింగంగారు తమ కవుల చరిత్రలో తెలిపినారు. ఈ కవి చూపిన శబ్దాలంకార వైచిత్రికి కొన్నింటిని మాత్రం ఉదాహరిస్తాను.

అనుప్రాస :— 1 ఆశ్వాసం. 22, 59, 160, 162, 166, 167, 174, 217, 230, 236, 240, 250, 273, 275, 276.

2 ఆశ్వాసం. 45, 127, 173, 193.

3 ఆశ్వాసం. 10, 49, 50, 131, 171, 178, 181, 189, 191, 289.

యమకం :— 1 ఆశ్వాసం. 147, 158, 169, 203, 216, 251.

2 ఆశ్వాసం. 37, 158, 192, 163, 229.

3 ఆశ్వాసం. 48, 288, 304.

ముక్తపదగ్రస్తం :—1 ఆశ్వాసం. 5, 59, 105, 140 సంఖ్యలు గల పద్యాలు.

పూర్వకవుల అనుకరణలు

ఉక్తి చమత్కృతీ, భావ చమత్కృతీ కలిగిన ప్రసిద్ధ సంస్కృత శ్లోకాల నెన్నింటినో తెలుగు కవులు సందర్భాను గుణంగా అనువదించుకొని తమ కావ్యాలలో చొప్పించుకోవటం అసాధారణమేమీ కాదు. శ్రీనాథుడు కాశీ ఖండంలో వింధ్యపర్వత గర్వ నిర్వాపణ సందర్భంలో చేసిన మయూరుని సూర్య శతక శ్లోకానువాదాలు మొదలైనవి ఇందుకు నిదర్శనం. కాణాదం పెద్దన కూడా కొన్ని ప్రసిద్ధ సంస్కృత శ్లోకాలను అనువదించి సందర్భోచితంగా ముకుంద విలాసంలో చేర్చినాడు. ఈ అనువాద పద్యాలన్నీ చిలుక సంగీత సాహిత్యాలలో పనసున్న పాండిత్యాన్ని శ్రీకృష్ణునికి వివరించే సందర్భంలో నిబంధింపబడి ఎంతో సందర్భౌచిత్య శోభితాలుగా ఉన్నాయి. మూల శ్లోకాలను, పెద్దన సోమయాజి అనువాదపద్యాలను చూడండి.

(i) "సంగీతమథ సాహిత్యం సరస్వత్యాః కుచద్వయమ్
ఏకమాపాత మధుర మన్యదాలోచనామృతమ్"

"సరసస్ఫూర్తి సరస్వతీయువతికిన్ సంగీత సాహిత్యముల్
వరవక్షోజ యుగంబునాఁ బఱఁగు విద్వద్భావ వృద్ధిక్రియా
కరసంపజ్జనకంబులం దొకటి ద్రాక్షాగుచ్ఛ మాధుర్యమై
ఖరె వేఱొక్కటి నారికేళ ఫలపాకవ్యాప్తి సౌఖ్యం బిడున్"
(ము. వి. II-246)

(ii) శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ
సాహిత్యరసమాధుర్యం శంకరో వేత్తి వా నవా

"శిశువులకుం బశువులకున్
వశమై సొక్కించు గానవైఖరి మధురా
తిశయము సాహిత్య రుచిన్
భృశగతి సర్వజ్ఞుఁడైన నెఱుఁగంగలఁడే !" (ము. వి. II-247)

(iii) నైవ వ్యాకరణజ్ఞమేతి పితరం న భ్రాతరం తార్కికం
దూరాత్ సంకుచితైవ గచ్ఛతి పునశ్చండాలవచ్ఛాందసాత్
మీమాంసానిపుణం నపుంసకమితి జ్ఞాత్వా నిరస్తాదరా
కావ్యాలంకరణజ్ఞమేత్య కవితాకాంతా వృణీతే స్వయమ్.
(విశ్వగుణాదర్శచంపువు)

వనరన్ వ్యాకరణజ్ఞుఁ దండ్రి యనుచుం దర్కజ్ఞునిన్ భ్రాతయం
చును మీమాంసకుని న్నపుంసకుడటంచున్ వీడి దూరంబునం
గని యస్పృశ్యునిఁ బోలె ఛాందసుని వేడ్కం గావ్యలీలారస
జ్ఞు నిజేచ్ఛం గవితావధూమణి వరించున్ భావగర్భంబునన్.
(ము. వి. II-250)

పై విధంగా సంస్కృత కవుల ప్రభావమే కాక తెలుగు కవుల ప్రభావం కూడా కాణాదం పెద్దనపై ఉన్నది. పూర్వ తెలుగు కవుల రచనల్లోని పద్యాల అనుకరణలు, పోలికలు ఉన్న ముకుంద విలాసం పద్యాలను దిగువ ఉదాహరిస్తున్నాను.

1. తన భవ్యధామంబు తన భవ్యధామంబు (వ. చ. II-57)
తన మానసస్థితి తన మానసస్థితి. (ము. వి. I-71)

2. మెఱుఁగొప్పు నెఱిగొప్పు నెఱగప్పు (వ. చ. III-69)
తన చిత్తమునఁ గ్రొత్త నవలెత్త. (ము. వి. I-162)

3. ఈ జాలఁబోరాదు పేరాశము జవాది (వ. చ. II-57)
ఈ దాకఁబోరాదు కేదారకోదార (ము. వి. I-276)

4. ఒక చాయ ననపాయ పికగేయ (వ. చ. II-7)
సురసాల సమశీల సురసాల తరుజాల (ము. వి. II-236)

5. మందారమకరంద మాధుర్యమున (ఆం. మ. భాగ. VII-150)
మందార కుందారవిందా (ము. వి. II-160)

6. వచ్చినవాడు ఫల్గుణుడవశ్యము (మ. భా. IV-4-234)
వచ్చినవాడు మాధవుడవశ్యము (ము. వి. III-210)

7. అటఁజని కాంచె భూమిసురుఁడంబర (మ. చ. II-3)
అటఁజని కాంచెఁ గృష్ణుఁడు నంభోంతర (ము. వి. I-267)

తెలుగుకావ్యాలలో భద్రాపరిణయవృత్తాంతం

పోతన భాగవతంలో ఒకే ఒక పద్యంలోనూ, చిన్నన్న అష్టమహిషీ కల్యాణంలో అతి క్లుప్తంగానూ భద్రాపరిణయ వృత్తాంతం చెప్పబడింది. రెడ్డిపల్లె ముద్దమరాజు కూడా ఒక అష్ట మహిషీ కల్యాణాన్ని రచించినట్లు 'ఉదాహరణ పద్యము' అనే సంకలన గ్రంథంవల్ల తెలుస్తుంది.[1] ఈ కావ్యం అలబ్ధం రెండు పద్యాలు మాత్రమే దొరికినవి.

భద్రాదేవీ పరిణయ వృత్తాంతం ప్రబంధరీతిలో సంతరింపబడిన తెలుగు కృతులు మూడు మాత్రమే కానవస్తున్నాయి. ఒకటి పెద్దన ముకుందవిలాసం. రెండవది కాళ్లకూరి గౌరీనాథకవి పూర్వులెవ్వరో రచించిన భద్రాపరిణయం. ఇందులో గ్రంథకర్త పేరుకానీ, కృతిభర్త పేరుకానీ, లేవని ఆచార్య దొణప్పగారు తెలుపుతున్నారు.[2] మూడవది ఆధునికుడైన అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి రచించిన భద్రాపరిణయం. కాగా భద్రాపరిణయం ఇతివృత్తంగా రచితమైన ప్రబంధాలలో ముకుంద విలాసం మొట్ట మొదటిది. కాణాదం పెద్దన ఈ విషయాన్ని తన ముకుంద విలాసం అవతారికలో కృతిపతిముఖంగా స్పష్టపరచినాడు.

"పురుషోత్తమాష్ట మహిషీ
పరిణయములలోన మున్ను భద్రాదేవీ

1. ప్ర. ర. 77 పుట.
2. ఆం. సం. సా. 421 పుట.

పరిణయ మెవ్వరు తెనుఁగున
విరచించుట వినము పూర్వ విబుధులవలోన్ (I-27)

సుబ్రహ్మణ్యకవి భద్రాపరిణయం

సుబ్రహ్మణ్య కవి పందొమ్మిదో శతాబ్ది ఉత్తరార్ధానికి చెందిన కవి. ముకుందవిలాస కర్తవలె చిత్ర కవితా నిర్మాణంలో దిట్ట. శేషధర్మ కావ్యంలో చతురగర్భ నిరోష్ఠ్యోష్ఠ్య సరసబంధయమక కవితా విలాసుడననీ, శ్రీకృష్ణ కల్యాణంలో ఉభయభాషా కవిత్వ విలసితుడననీ చెప్పుకున్నాడు. ఎందువల్లనో కాని ఈయన తన భద్రా పరిణయంలో ముకుంద విలాసాన్ని మక్కికి మక్కిగా అనుసరించినాడు. "నాస్త్యచౌరః కవిః" - అని క్షేమేంద్రుడు చెప్పిన ప్రకారం అనంతర కవులు పూర్వకవుల కావ్యాల్లోని మనోహర భావాలను తమ కావ్యాలలో అక్కడక్కడా సకృత్తుగా చొప్పించటం న్యాయ్యమే. కాని కావ్యమంతా అదే రీతిగా పూర్వకావ్యాల్లోని భావాలను గ్రహించి రచనచేయటం భావ్యం కాదు. సుబ్రహ్మణ్య కవి పెక్కు రీతులుగా ముకుంద విలాసాన్ని అనుకరించినాడు. కొన్నిచోట్ల పద్యాలను యథాతథం గానూ, కొన్నిచోట్ల పద్యాలలోని ఒకటి రెండు పదాల మార్పుతోను గ్రహించినాడు. మరికొన్నిచోట్ల అనేక పద్యభావాలను యథాతథంగా గ్రహించినాడు. కొన్ని ఉదాహృతులు.

i) పద్యాలను ఏమాత్రం మార్పుచేయక గ్రహించటం.

"ఆ కుమారుని సంతర్దనాఖ్యుఁ జేసి
యా రమాంశను గన్న కుమారికకును
భద్ర గుణలక్షణములు సూపట్టుకతన
భద్రయను నామమొసఁగె భూపాలమౌళి

(ము. వి. II.61; భ.ప. II-30)

ii) ఒకటి రెండు పదాలను మాత్రం మార్చి పద్యాన్ని గ్రహించటం.

"కుంభకుచ మీనలోచన గోనితంబ
యబ్జధామాస్య హరిమధ్య యళిశిరోజ
చాపసుభ్రూయుగళ నక్రజంఘ యతుల
కన్య నరసక్రియల రాశిగాదె జగతి" (ము. వి. I-226)

పై పద్యంలోని 'జగతి' అనే పదాన్ని 'తలప' అని మార్చి అదే పద్యాన్ని భద్రాపరిణయకర్త వాడుకున్నాడు. (II-112)

ఈ విధంగానే ముకుంద విలాసంలోని కాంచి వ్రజాంగనా (II-6) ఈ రీతి నీతి (I-160) గతి మత్తేభము (I-225) ఇది యెయ్యదియో (II-7) ఆటలఁ బాటల (II-87) మొదలైన పద్యాలు కొద్ది శబ్దాల మార్పుతో సుబ్రహ్మణ్య కవి భద్రాపరిణయంలో చోటు చేసుకున్నాయి. (భ. ప. I-123; II-113; II-7; II-41 మొ॥)

iii) భావాన్ని గ్రహించటం.

ద్వారకలోని వైశ్యుల వర్ణనం.

> "మున్నిజ పూర్వులాకులలముల్ దినియుండఁగ నొక్కదిక్కుగా
> నెన్నిక కొన్ని తానె ఘటియించి యవిన్నవతన్ ఘటించనై
> యున్నఁగుబేరుఁబేరుకొనరూర నవాధికలాభ సిద్ధి మా
> ద్యన్నిధిమద్విహారులు బెహారులు ముత్తరముందిరంబుగన్"
> (ము. వి. I-120)

> "మును దన పూర్వులాకులలముల్ దిని కాలము పుచ్చుచుండ మై
> కొని యొక దిక్కునన్ నవతఁగొన్ని నిధుల్ సమకూర్చుకొంచు ని
> ట్లొనరు కుబేరుఁబేరుకొనకుందురు బేరులు పట్టణంబునం
> దనిశనవాధికార్థ నిధులంచితదానకళా కళానిధుల్" (భ. ప. I-108)

ముకుందవిలాసంలోని ఉత్పలమాల భద్రాపరిణయంలో చంపకమాలగా అవతరించింది. ఈ రీతిగా ముకుంద విలాసంలోని పద్యాల భావాలను గ్రహించి సుబ్రహ్మణ్య కవి చెప్పిన పద్యాలనన్నింటినీ పూర్తిగా పేర్కొంటే పెద్ద గ్రంథమే ఔతుంది. కొన్నింటిని మాత్రం పద్యారంభ భాగాలను మాత్రమే నిర్దేశిస్తూ ఉదాహరిస్తాను.

ముకుందవిలాసం		**భద్రాపరిణయం**	
శ్రుతిపదక్రమలీల	I-118	తగవున శేషునిన్	I-106
ధారారీతి సమీర	I-123	ఒదవెడునాత్మ	I-111

తారు సరత్న	I-124	లలితమణీ	I-112
వసుదేవ చిరభాగ్య	I-135	దేవకీవసుదేవ	I-117
అపరంజి వన్నె	I-136	కనకంపు వన్నె	I-118
సిరికి నరుండు	I-139	చెలువుగ మన్మథున్	I-119
ఒకయేటఁ జిక్కి	I-219	ఉవిద నేత్రము	II-107
భువన జాతంబు	II-105	చలమున మోము	II-103
అడ్డమేర్పడ పళియు	II-114	వళి యడ్డురేఖ	II-94

సర్వవిధాలా సమర్థుడైన సుబ్రహ్మణ్యకవి ఈ విధంగా కాణాదం పెద్దన ముకుంద విలాసాన్ని కాపీ చేయటంలోని చిదంబర రహస్య మేమిటో తెలియదు.

రచనా విషయంలో ఈ విధంగా సుబ్రహ్మణ్యకవి అనేక రీతులుగా అనుకరించినా కథావిషయంలో మాత్రం దిగువ పేర్కొన్న మార్పులు చేసినాడు.

i. శ్రీకృష్ణుడు మొదట ఇంద్రప్రస్థపురానికి వెళ్లి ఆ తరువాత రైవతక పర్వతానికి వెళ్లినట్లుగా ముకుందవిలాసంలో వర్ణింపబడింది. భద్రాపరిణయంలో ఇది వ్యత్యస్తంగా చెప్పబడింది.

ii. శ్రీకృష్ణునికి భద్రాదేవి ఉదంతాన్ని వివరించి వారిద్దరిమధ్యా చిలుక దౌత్యాన్ని నెరపినట్లుగా ముకుందవిలాసంలో ఉన్నది. భద్రా పరిణయంలో చిలుక యోగినిగా మార్చబడింది. తిర్యగ్జంతువు దౌత్యాన్ని నెరపటం అనుచితమని భావించి సుబ్రహ్మణ్యకవి ఈ మార్పు చేసి ఉండవచ్చు.

iii. ముకుందవిలాసంలోని ఖాండవ వన వృత్తాంతం, మయుని వృత్తాంతం మొదలైన అవాంతర కథలు భద్రాపరిణయంలో వదలి వేయ బడినవి. సుబ్రహ్మణ్య కవి కథను చాలా సంగ్రహించినాడు.

iv. భద్రాదేవి శ్రీకృష్ణుని తండ్రియైన వసుదేవుని తోబుట్టువు (శ్రుత కీర్తి - సాత్వతి) కూతురు. కనుక భద్రా శ్రీకృష్ణులిద్దరూ మేనత్త మేనమామ బిడ్డలు. ఇంతటి సమీప బాంధవ్యం ఉన్నా భద్రా శ్రీకృష్ణుల కీవిషయం తెలిసినట్లుగా సుబ్రహ్మణ్యకవి పేర్కొనక పోవటం వింతగానే ఉంది. అంతే కాక శ్రీకృష్ణుడొక రాజకుమారుడని భద్ర తెలుసుకున్నట్లు, అట్లే భద్ర

నొక రాజకుమార్తెగా శ్రీకృష్ణుడు విని ఉన్నట్లు చెప్పబడింది. కాని ముకుంద విలాసంలో భద్రా శ్రీకృష్ణులు సుభద్రార్జునులవలె, శశిరేఖాభిమన్యులవలె పరస్పరం పూర్వపరిచయం ఉన్నవాళ్లే అని సూచింపబడింది.

భాషాచ్ఛందోవిశేషాలు

ముకుందవిలాసంలోని భాషాచ్ఛందస్సులకు సంబంధించిన విశేషాలను కొన్నింటిని దిగువ పేర్కొంటాను.

క్త్వార్థకేకారసంధి : మఱచైన (II.72)

అసాధు శబ్దాలు : జాగ్రత (II-144)

వైరి సమాసాలు : (బహునాళ్లకు III-28), బహువేలు (II-74)

కువర్ణంపరంగా ఉన్నప్పుడు నగాగమాభావం : శ్రీమంతు కెక్కించేయుము (III-73)

వ్యావహారిక ప్రయోగాలు : ఐతే (III-26), ఐనా (II-242) నుంచి (II-242), తిరిగేటి (II-207), మఱీమఱి (II-82) పాడేటి (II-67) పెంచెటిదాని (II-68) లాలించినా (II-72), ఇటీవల (III-5)

అన్యదేశ్యాలు : (ప్రాణి) జాగ (II-140)

వింతక్రియలు : తళతళాయించు (III-198) తళతళ ప్రకాశించు అని అర్థం; వాచించెద (III-14) పచించెద అని అర్థం.

'కొని' కి బదులుగా 'క' : తోడుకరమ్ము (II-61)

కళను ద్రుతప్రకృతికంగా వాడటం : లేకన్ (II-202)

ర - ఱ ప్రాస

అప్పకవి ర-ఱ ల ప్రాసను ప్రాసవైరమని నిషేధించినాడు. కాణాదం పెద్దన దిగువ ఉదాహరించిన అనేక పద్యాలలో ర-ఱ ప్రాసను ధారాళంగా వాడినాడు.

సిరికి వరుడు	I-139
హరికరపాద	I-155

ఈరీతి నీతి	I-160
కరుణ సహాయ	I-178
నెటి తెక్కల	I-244
మురభంజన	II-78
సరియె కద	II-82
తరుణీ లావణ్యాంబుధి	II-171
హరపరమేష్ఠి	II-242
హరిపైఁ బంచాయుధములు	II-272
హరి యిపుడే	III-8
తెలవ పలుక్కనన్	III-22
పిఱుఁదుందీవి	II-118
మఱి జానువు	II-119
శారికమా	III-90
మెఱుఁగుసకు	III-160
అరయుము	III-193
కిరము సెప్పిన	III-204
మఱియును	III-222
తెలవంగని	III-257
ఆఱుగురిఁజెలుల	III-260

ద్విత్ర్యాది ప్రాసలు

శ్రావ్యతకోసమై ద్విత్రిప్రాసాదుల నెన్నింటినో పెద్దన సోమయాజి ముకుందవిలాసంలో ప్రయోగించినాడు. అప్పకవీయాదుల్లోని లక్ష్యాలను బట్టి ఈ ప్రాసలు నాలుగు పాదాల్లోనూ ఉండవలెనని తెలుస్తుంది. కాని రెండు, మూడు పాదాల్లో మాత్రమే ఉన్నా పద్యానికి శ్రావ్యత కలుగుతుంది. పెద్దన సోమయాజి ఈ ప్రాసలను ఎన్నిరీతులుగా, ఎంత బహుళంగా ప్రయోగించి పద్యాలలో శ్రావ్యత సాధించినాడో కింది ఉదాహృతులవల్ల తెలుస్తుంది.

ద్వి ప్రాస

i. నాలుగు పాదాల్లో

1 ఆశ్వాసం. 19, 37, 54, 82, 92, 117, 146, 150, 158, 167, 169, 174, 207, 232, 284.

2 ఆశ్వాసం. 9, 30, 87, 120, 127, 147, 151, 176, 186, 191, 192, 220, 221, 236, 237.

3 ఆశ్వాసం. 13, 52, 55, 57, 59, 65, 92, 126, 150, 175, 211, 212, 238, 243, 288.

ii. 1, 2, 3 పాదాల్లో

1 ఆశ్వాసం. 260, 261.

3 ఆశ్వాసం. 34, 208, 267.

iii. 1, 2 పాదాల్లో

1 ఆశ్వాసం. 116, 151, 160, 168, 193, 211, 213, 227, 230, 259, 264.

2 ఆశ్వాసం. 36, 54, 70, 94, 104, 107, 173, 206, 245, 248, 260, 276.

3 ఆశ్వాసం. 11, 33, 36, 41, 46, 94, 128, 162, 170, 204, 217, 224, 229, 236. 241, 242, 246, 248, 266, 272, 273.

iv. 2, 3, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 15, 156, 275,

2 ఆశ్వాసం. 73, 125, 142, 203.

v. 2, 3 పాదాల్లో

1 ఆశ్వాసం. 42, 258, 267.

2 ఆశ్వాసం. 101, 184, 255.

3 ఆశ్వాసం. 102, 145, 226.

vi. 1, 3 పాదాల్లో

2 ఆశ్వాసం. 81, 124, 140, 247.

3 ఆశ్వాసం. 86, 116, 159, 182.

vii. 1, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 14, 65, 278.

2 ఆశ్వాసం. 170, 209, 240, 252.

3 ఆశ్వాసం. 93, 146.

viii. 1, 2, 4 పాదాల్లో

2 ఆశ్వాసం. 80, 202.

ix. 1, 3, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 85, 273.

3 ఆశ్వాసం. 184.

x. 2, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 9, 119, 196.

2 ఆశ్వాసం. 122, 124, 246, 269.

3 ఆశ్వాసం. 158, 192.

xi. 3, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 8, 69, 83, 130, 132, 145, 170, 185, 187, 204, 213, 252, 259, 262, 274.

2 ఆశ్వాసం. 36, 110. 130, 200, 208, 260.

3 ఆశ్వాసం. 35, 45, 78, 94, 135, 136, 143, 216, 225, 247, 271, 272, 273, 294, 298.

త్రి ప్రా స

నాలుగు పాదాల్లో

1 ఆశ్వాసం. 51, 203, 251, 286.

2 ఆశ్వాసం. 32, 35, 52, 163, 204.

3 ఆశ్వాసం. 50, 51, 80, 81, 84, 90, 252, 264.

1, 2, 3 పాదాల్లో

1 ఆశ్వాసం. 165.

3 ఆశ్వాసం. 17.

1, 2 పాదాల్లో

1 ఆశ్వాసం. 103, 125, 170, 181, 204, 261.

2 ఆశ్వాసం. 58, 163, 173, 177, 207, 268.

3 ఆశ్వాసం. 7, 21, 25, 48, 140, 258.

1. 3, 4 పాదాల్లో

3 ఆశ్వాసం. 240.

2, 3, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 146.

2 ఆశ్వాసం. 8.

3 ఆశ్వాసం. 258.

2, 3 పాదాల్లో

1 ఆశ్వాసం. 25, 278.

3, 4 పాదాల్లో

1 ఆశ్వాసం. 103.

2 ఆశ్వాసం. 49, 54.

3 ఆశ్వాసం. 13, 244, 248.

చతుష్ప్రాస

నాలుగు పాదాల్లో

1 ఆశ్వాసం. 27, 109.

2 ఆశ్వాసం. 35.

3 ఆశ్వాసం. 118.

1, 2, 3 పాదాల్లో

1 ఆశ్వాసం. 51.

2 ఆశ్వాసం. 182.

1, 2 పాదాల్లో

1 ఆశ్వాసం. 84, 147.

2 ఆశ్వాసం. 37, 49.

3 ఆశ్వాసం. 122, 205, 257.

2, 3 పాదాల్లో
1 ఆశ్వాసం. 28.

2, 4 పాదాల్లో
3 ఆశ్వాసం. 47.

3, 4 పాదాల్లో
2 ఆశ్వాసం. 37.
3 ఆశ్వాసం. 122, 180, 261.

పంచప్రాస

నాలుగు పాదాల్లో I-33; II-156, 164.
1, 2 ,, II-31, III-244.
3, 4 ,, I-222, II-31.

షట్ప్రాస

నాలుగు పాదాల్లో I-222, II-234.

సప్తప్రాస

నాలుగు పాదాల్లో I-2.
1 ,, I-222.

అర్థాలంకారఘటన

ముకుంద విలాస కర్తకు శబ్దాలంకారాలపై ఎంత మక్కువో పైన వివరింపబడింది. అట్లని పెద్దన సోమయాజి అర్థ సౌందర్యా పాదకాలైన అర్థాలంకారాలను పరిహరించలేదు. ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకం, సమాసోక్తి, శ్లేష, దృష్టాంతం, అర్థాంతరన్యాసం మొదలైన అర్థాలంకారాలను మనోహర రీతిలో ప్రయోగించి శాబ్దిక సౌందర్యంతోపాటు ఆర్థిక సౌందర్యాన్ని కూడా ఘటించినాడు. ఆయా సందర్భాలలో పాఠకులు దీనిని గుర్తించవచ్చు.

ఉపసంహారం

ముకుందవిలాసం మొదటిసారి క్రి. శ. 1875 (శా. శ. 1797) లో గద్వాలలోని 'సాహిత్య విద్యా ముకుర'మనే సొంత ముద్రణాలయంలో గద్వాల ప్రభువు రామభూపాల రాయలవారిచే ముద్రింపబడింది. ఆ తరువాత

మళ్ళీ ఈ ప్రబంధం ముద్రణకు నోచుకోలేదు. పూర్వ ముద్రిత ప్రతులుకూడా ప్రస్తుతం ఎంతో గాలిస్తే కాని దొరకవు. ఎక్కడో ఒక ప్రతి దొరికినా "సంవృత ఏవ శోభతే" అన్నట్లుగా దాన్ని భద్రంగా రక్షించుకోవాలన్న అభిప్రాయమే కలుగుతుంది కాని చదువుకోవాలన్న కుతూహలం కలుగదు. అంతేకాక ముద్రణ దోషాలు వగైరా. ప్రస్తుత ముద్రణంలో ఈ దోషాలన్నీ సవరించబడినవి.

ఒక శతాబ్ది క్రితం ముద్రింపబడి ప్రస్తుతం అందుబాటులో లేని ఈ ప్రబంధాన్ని ముద్రించటానికి తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీని సాహితీప్రియులు అభినందించాలి.

గ్రంథ సంపాదన సందర్భంలో నాకు సహకరించిన ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు, డా॥ జి. ధర్మారావు, శ్రీ విఠల్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ గార్లకు నా కృతజ్ఞతలు

ముకుందవిలాస గ్రంథ పరిష్కరణకు, పీఠికా రచనకు అవకాశం కల్పించిన ఆం. ప్ర. సాహిత్య అకాడెమీ కార్యవర్గానికి ముఖ్యంగా తదధ్యక్షులైన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికి, కార్యదర్శులైన డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారికి నా హార్దిక కృతజ్ఞతాభివందనాలు.

"ఇద్దరు జోడు నన్నకవి యెఱ్ఱన, తిక్కన సోమయాజి దా
నుద్దగు వారికిన్ ముగురికొక్కఁడె దీటగు నల్లసాని మా
పెద్దన వారి తోడుగను బేరు వహించిన శ్రీ కణాదముం
బెద్దన సోమయాజి యను పెద్దనఁ బోల్చు కవిత్వసంపదన్"

హైదరాబాదు
26-5-1985

ఆర్. శ్రీహరి

శ్రీరస్తు

శ్రీ హయగ్రీవాయ నమః

శ్రీమతే శ్రీ భూచెన్నకేశవాయ నమః

ముకుందవిలాసము

ప్రథమాశ్వాసము

శ్రీ మేల్ గూర్చు భరింపుమీ సకల ధాత్రీరాజ్యము న్నీవ యం
చామోదాప్తి నొసంగు లీల వలనౌ హస్తంబునం దెల్పు నా
శ్రీమత్కేశవ శౌరి సాంద్ర కరుణాశ్రీ రంజిలన్ సద్గుణ
స్తోముం దిర్మలరాయ సోమనృపతిన్ సుశ్రీయుతుం జేయుతన్. ౧

ఉ. శ్రీలలనాంశజన్మపరిశీలను నీలసునంద గోపక
న్యాలసుతన్ వరించు తఱి సంగతమంగళఘోషచాతురీ
లీల ఘటించు లీల మురళీశ్రుతి వర్తిలు కృష్ణమూర్తి గో
పాలుఁడు భక్తపాలుఁడు కృపాళుఁడు సోమనృపాలు నేలుతన్. ౨

శా. శ్రీ మాంగల్యవతీనివాసత నురఃశ్రీ దెల్ప శేషాచల
గ్రామ గ్రామణినా నెసంగి త్రిజగత్కల్యాణ సంధాతయౌ
శ్రీమద్వేంకటనేత బ్రోచు శుభదృష్టిన్ ముష్టిపల్ల్యన్వయున్
సోమున్ రాజలలాము నూర్జితకళాస్తోమున్ జయస్థేమునిన్. ౩

సీ. ఏ నాతి యాకాశ భూనాథ సుతయౌటఁ
దెలుపు నంచిత మధ్యదేశ కలన
నే రామ ధరణీ కుమారియౌ టెఱిగించు
పృథు విడంబ నితంబ బింబ గరిమ

నే నీలవేణి కళానిధి సోదరి
యౌటఁ జాటు మనోహరాస్య లీల
నే యింతి శేషశైలేశ వాసిని యౌటఁ
జూపు రోమాళి వక్షోజ పాళి
నట్టి శ్రీశానుషంగ దయాంతరంగ
లాలితాపాంగ శ్రీ యలమేలు మంగ
యమ్మహాలక్ష్మి సుకుమారుఁ డని యనేక
భాగ్యము లొసంగు సోమభూపాలమణికి. ౪

సీ॥ దనుజభేదనధురంధరమౌ శరమును
శరమును వహియింపఁజాలు గరియు
గరిమేతలకు నాథగరిమ గాంచు గుణంబు
గుణముపై వసియింపఁగూర్చు రథము
రథవరాధారమై రంజిల్లు విల్లును
విల్లునిలుగనుండు వీరభటులు
భటకులజ్యేష్ఠుఁడై ప్రబలు సారథియును
సారథి ముఖవచస్తతులు హరులు
హరుల రక్కసిడాచిన యురవుపొదియు
పొదినిఁ జొరఁబాఱు చక్రవిస్ఫురణలెసఁగఁ
త్రిపురవిజయంబు గైకొన్న దేవమౌళి
సోమవిభు శాశ్వతైశ్వర్యధాముఁ జేయు. ౫

మ॥ హరికిన్ సోదరియౌటఁ దద్గుణమునన్ శ్యామాకృతింబొల్చి యీ
శ్వరు భామామణియౌటఁ దద్గుణమునంచన్మందహాసంబునం
దరయందాల్చి గజాస్యమాతయగుటన్ యానంబునందెల్పు నా
గిరిసంజాత యొసంగుఁగాత జయలక్ష్మిన్ సోమభూజానికిన్. ౬

మ॥ హరినాభీకమలంబునందు నిజవక్త్రశ్రుతిస్వానవి
స్తరతంగల్గుటఁ దత్సువర్ణరుచితోఁ దానున్ సువర్ణాకృతిన్
నెరయందాల్చి సువాణి వాణి నలివేణిం బ్రేమ రంజించు వా
గ్వరుఁడిచ్చున్ సుచిరాయురున్నతులు వేడ్కన్ సోమభూభర్తకున్. ౭

ఉ॥ విశ్వనుతశ్రుతిస్తవ నవీన సుధారస ధారలట్ల యా
శాశ్వత పూరుషార్థముల సజ్జనవత్సలయై వసించి యా
త్మేశ్వరు దేవతావృషభు నెప్పుడుఁ బాయని కామధేను వా
గీశ్వరి సోమభూవరున కిష్టపదార్థ సమృద్ధి గూర్చుతన్. ౮

చ॥ నిజభజనాభియోజనవినీత సుధీజన సూక్త సత్కృతి
వ్రజముల మాధురీగుణ మవశ్యము నిల్పనిరీక్ష నిక్షుసా
రజలధిమధ్యవాసతను రంజిలు బాహుదశాంచితున్ మహా
గజముఖు భక్తిమత్సుముఖు గణ్యగణప్రముఖున్ భజించెదన్. ౯

కం॥ అల భోగ సుకీర్తి బలో
జ్జ్వల యోగనిరూఢి సుప్రసక్తులు హరి భ
క్తులు వరముక్తులు మత్కృతి
వెలయింతు రనంతగరుడ విష్వక్సేనుల్. ౧౦

మ॥ సవిత్రుం డాదిగురుండుగాఁ జదివి తత్సాహిత్య విఖ్యాతికై
కవితామాధురి నాటకాకృతికృతిం గల్పించి రామాయణం
బవనిన్ వాగమృతంబు నించిన శుభస్వాంతున్ హనూమంతు స
త్కవికాంతున్ నుతియింతు మామకకవిత్వప్రౌఢి సాహాయ్యార్థమై. ౧౧

కం॥ వరధర్మయుక్తి నరిదర
కర జగదానందకముల కంపిత వికృత
స్మర పంచాయుధ గుణముల
హరి పంచాయుధగణముల నభినుతి సేతున్. ౧౨

కం॥ శ్రీకలితరామకృష్ణ
శ్లోక పతాకాయమాన శుభవాగమృత
స్వీకృతవిలాసులను వా
ల్మీకి వ్యాసుల నుతింతు మేదురభక్తిన్.

కం॥ వివరింతు నుతుల నతుల
వ్యవహారుం జోరు సుకృతి వైభవభూతిన్
భవభూతిన్ శివభద్రుం
గవిరుద్రున్ హేళిదాసు కాళిదాసున్.

ఉ॥ నన్నయభట్టు భీమన ననంతు నథర్వుణుఁ దిక్కహోత్రి నె
ఱ్ఱన్నను సోము భాస్కరుని నయ్యలు నైషధకావ్య కర్తఁ బో
తన్ననుఁ బిన్నవీరుని చినన్నను సూరప రామభద్రుఁ బె
ద్దన్ననుఁ దిమ్మనార్యు గరుడాంకుని మూర్తి సుకీర్తి నెంచెదన్.

కం॥ ఎల్లప్పుడు సేవించెద
నుల్లంబున వేదశాస్త్రయోగాన్వితులన్
బిల్లే వంశాంచితులన్
మల్లేశ్వరదీక్షితులను మద్గురు వరులన్.

కం॥ ఉర్వర వీరనృసింహ
శర్వ కృపాలబ్ధ సరస కవితాలహరీ
ధూర్వహా మద్భగినీధవు
దూర్వాసి నాగార్యు సుగుణధుర్యు నుతింతున్.

వ॥ అదియునుంగాక

కం॥ కాకవుల వాక్కులుండఁగ
నాకవుల మధూచితోక్తు లభినుతి గనియెం

గాకవుల వాక్కులుండఁగ
నాకవుల మధూచితోక్తు లభినుతి గనవే. ౧౯

వ॥ అని యిష్టదేవతానమస్కృతియును, సుకవిజన పురస్కృతియునుఁ, గుకవిప్రకారాంతర పరిష్కృతియునుంగావించి యే నొక్క ప్రబంధంబు రమారమణ పరిణయ ప్రసంగ సంగత శృంగార చమత్కార రసానుబంధముగా నొనరింపంబూనియున్న సమయంబున. ౨౦

సీ॥ భుజశౌర్యదీప్తు లుప్పొంగి నెల్గడిలీల
మౌళిసీమను హేమమకుట మమర
మనివికి కవిబుధమణులు వీనులఁజేరు
సరణి నొంటీలు పచ్చలు సెలంగ
తను సోముఁడని తార లనుసరించిన మాడ్కి
రమణీయ తారహారములు దనర
తమ వెచ్చపెట్టకుండ మణీసువర్ణాద్రు
లడిగెడునన కేలఁ గడెములలర

మంజు మంజీర మణిపుంజరంజనాప్తి
లలిత చరణారుణిమతోడఁ గలసిమెలఁగ
దివ్య భూషాంబరములతోఁ దేజరిల్లు
పాలితనృపాళి సోమభూపాలమౌళి. ౨౧

వ॥ వెండియుం దారాచల తారాబల హీరోపల హారోజ్జ్వల రాకాధిప లోకాధిప వరనందన హరిచందన బృందారక మందారక కుంద శరత్కుంద మరుత్సింధుర దరసుందరతర ప్రభానుభావ కీర్తిసుధాలేప దీపితదిశా ప్రదేశ ప్రసారుండును, హరిచరణ సంజాత సురవాహినీ సహోదరీభూత మహాన్వయ విశిష్టముష్టిపల్లి వంశాలంకారుండును, నిజ సంప్ర

దాయ పారంపరీ కల్పితాగ్రహార సమూహ మహిత మహీసుర మహా విభవ రక్షణ విచక్షణుండును, స్వకీయ సోమపౌత్రతా సార్థీకృత చక్రవర్తి లక్షణుండును, శ్రీమత్కేశవస్వామి చరణకమల యుగళ భక్తి నిష్ఠాగరిష్ఠుండును, షోడశమహాదాన చతుష్షష్టి విద్యాపటిష్ఠుండును, కేళాదిరాయ రాజవేశ్యా భుజంగ సంగ్రామ ధనంజయాదిగర్భేశ్వరాది బిరుద సార్థసమర్థన ధూర్వహ సాహసాంకుండును, తిరుమలరాయ మహీశ్వరార్ధాంగ లక్ష్మీవిడంబ మంగాంబా గర్భసుధార్ణవ పూర్ణిమా శశాంకుండును, శ్రీమద్విజయలక్ష్మీ సహాయుండును నగు సోమ భూపాలరాయుండు నొక్క శుభవాసరంబున సుధర్మా సమాన సభాంతరంబునం జింతామణివింత రాణించు మాణిక్య సింహాసనంబున నధ్యాసీనుండగుచు హీరతనుత్రాణహారంబుల నైరావతోచ్చైశ్శ్రవంబుల ననుకరించు కరితురంగంబులెసంగం గార్యచాతుర్య సుపర్వమంత్రులగు మంత్రులును, విద్యావిశేష ప్రసిద్ధకవి బుధులగు కవిబుధులును, నారద సదృశ గానచర్యులగు గాయక వర్యులును, నాసత్య గుణహృద్యులగు వైద్యులును, నప్సరస్సమానతావశ్యలగు వేశ్యలును నాదిగాఁగల పరివారంబు పరివేష్టింప సకలవైభవ సాంద్రుండగు దేవేంద్రుని సొంపున సంపదల నింపొందుచు. ౨౨

సీ॥ నను నందవరపురాన్వయ పయోనిధి చంద్రుఁ
గాణాదవంశ విఖ్యాతి సాంద్రు
నాశ్వలాయనసూత్రు నాత్రేయముని గోత్రు
సకల విద్వత్కవిప్రకర మిత్రుఁ
బ్రౌఢలక్ష్మీపతి పండిత సోదర్యు
బాహట గ్రంథానుభావధుర్యు
వేదశాస్త్ర పురాణ వివిధ మర్మధురీణు
వర చతుర్విధ కవిత్వ ప్రవీణు

భోజచంపూ ప్రబంధార్థ బోధనాను
బంధగీర్వాణ టీకా నిబంధనాది
పేశల వచో రచనచర్యుఁ బెద్దనార్యుఁ
గాంచి దయమించి పలికె సగౌరవముగ. ౨౩

గీ॥ కాదివర్ణంబు లిరువదియైదు విడిచి
చేసితి వపంచ వర్గీయ చిత్రకృతిని
'శేషశైలేశలీలా'ఖ్యచే నెసంగ
యాది మితవర్ణ నియతి శక్యంబె జగతి. ౨౪

ఉ॥ శ్రీరమణీయతన్ సుకపురీనగరీ సగరీయదేశ భూ
భారధురీణుఁడౌ బహిరిరామనృపాలు సభాంతరంబునన్
మారమణాంకితంబుగను మత్స్యపురాణ మొనర్చుఁబూనవే
సారసుధాప్రసార విలసత్కృతి సాంద్ర వచశ్చమత్కృతిన్. ౨౫

కం॥ మీ తాతయు మీ తండ్రియు
మీ తమ్ముఁడు మీరు మఱియు మీకులజులు వి
ఖ్యాత ప్రబంధరచనా
ప్రీతచరిత్రులు కణాదపెద్దన సుకవీ! ౨౬

కం॥ కృతిముఖమున సరసాలం
కృతిముఖమునఁ బేరుఁగాంచు నిల సుతవన సం
తతిముఖములగుట వాణీ
కృతముఖమణి మాకు నొక్క కృతి హితవందన్. ౨౭

కం॥ పురుషోత్తమాష్ట మహిషీ
పరిణయములలోన మున్ను భద్రాదేవీ
పరిణయ మెవ్వరు తెనుఁగున
విరచించుట వినము పూర్వవిబుధులలోనన్. ౨౮

కం॥ కావున మీరది తెనుఁగున
కోవిదు లౌననఁగ శ్రీముకుందవిలాసా
ఖ్యావిధిఁజేయుడు కేశవ
దేవున కంకితముగాఁగ ధీరవతంసా! ౨౯

కం॥ అని బహుమతి నొనరించిన
విని బహుమతి నేను సోమవిభు ననుమతిచే
ననుమతిమంతులు మేలన
ఘనకృతి రచియింతుఁ జతురకవితావిఖ్యాతిన్. ౩౦

కం॥ శ్రీకలితాంకుఁడు సోమ
క్ష్మాకాంతుఁడు దోడుగాఁగ సరసయగు కృతి
శ్రీకి నధిపతినిఁ జేసితి
శ్రీకేశవపతిని సుగుణసింధుఁడ నగుచున్. ౩౧

గీ॥ ఇందు సకలహితము నిచ్చు మున్ విష్ణుచి
త్తీయతుల్యమౌ మదీయకవిత
యుదుట చేవ దొలువ నులిఁ బోలు నళిమోము
మృదువు గాదె విరుల మీద బ్రాలి. ౩౨

కం॥ కుందవిలాసము తావి ము
కుందవిలాసము సదా ముకుందవిలాసం
బిందు విలాసమును సుధా
బిందువిలాసము హసించు పేశలఫణితిన్. ౩౩

వ॥ అని నిశ్చయానుసంధానంబున మదీయ ప్రబంధ సంధాయకుండగు సోమభూపాలరాయవతంసుని వంశాభ్యుదయం బభివర్ణించెద. ౩౪

కం॥ శ్రీదామోదరపాద
ప్రాదుర్భావమున సురతరంగిణి తనకున్

సోదరిగా మేదినిఁ దగు
నాదిని నేవంశ మట్టి యన్వయసరణిన్. ౩౫

కం॥ శ్రీ ముష్టిపల్లినామ
గ్రామప్రాముఖ్య నాదగౌడు కులమునం
బ్రేమను మాధవసేవా
శ్రీమంతుఁడు వెలసెఁ బెద్దనృపవరుఁ డవనిన్. ౩౬

ఉ॥ పెద్దనఁగా నెసంగి నృపబృందములోపల ముష్టిపల్లి మా
పెద్దన బొల్చు వామనుని పెద్దన గల్మిని బల్మిఁ గ్రీడికిం
బెద్దనవాడిచే నకులు పెద్దన పాడి సమీరసూతికిం
బెద్దన సత్కృపన్ గదుని పెద్దన నద్దిర యిద్ధరాస్థలిన్. ౩౭

గీ॥ అట్టి ముష్టిపల్లి యా పెద్దనృపుఁడు పూ
డూరినాద గౌడువీరఘనుని
తనయ బక్కమాంబికనుఁ బెండ్లియాడె న
వ్వీరవిభుని నెన్న నేరి వశము. ౩౮

సీ॥ తన శివావిర్భూతి దక్షభూసురమహా
ధ్వరముఖ్య కార్యవర్ధన మొనర్పఁ
దన మహాభ్యుదయ మెంతయు దంతిముఖ మహా
సేనాది సహజ ప్రసిద్ధి నెరపఁ
దనదు భద్రానువర్తనము ధర్మనిరూఢి
నఖిల విలాసయోగాప్తిఁ బెనుపఁ
దన శౌర్యమర్యాద యనివార్యచర్య సూ
ర్యాదితేజోభేద మావహింపఁ
దన బలస్ఫూర్తి సకలభూత ప్రపంచ
భైరవారూఢి ప్రతిరోధిబలము నణప

సాధుగణములు గణుతింప జగతి నలరె
వీరవిభుఁ డన దేశాయి వీరవిభుఁడు. ౩౯

కం॥ వీరప్రభునకుఁ దిమ్మాం
బారత్నమునందుఁ బొడమె బక్కాంబ సుధా
సారగుణాధార మహో
దార యగుచు వెలసెఁ బెద్దధరణిపు సతియై. ౪౦

సీ॥ తన కీర్తిపుత్రి దిగ్గవముగ్ధలకు శుద్ధ
ధర్మపద్ధతి కుపాధ్యాయి గాఁగఁ
దన శాసనవినీతి యనుశాసనమురీతి
జనధీసమున్నతి ననునయింపఁ
దనదు వాగ్వైఖరి తనరు వాగ్వైఖరి
సకలవాక్యములకు జననిగాఁగఁ
దనదు సంతానంబు ననఘసంతాన మ
ట్లఖిల శుభాభ్యుదయములఁ బెనుప
నలరు బుధకల్పవల్లి యర్థులకుఁ దల్లి
శిష్టకాంతాజనమతల్లి ముష్టిపల్లి
యన్వయము పెద్దవిభుని యర్ధాంగలక్ష్మి
దిక్కలిత సద్గుణకదంబ బక్కమాంబ. ౪౧

ఉ॥ కందనవోలు ముఖ్యముగఁ గల్గిన సీమల నాడగౌడు కీ
ర్తిందగి తుంగభద్రకును కృష్ణకు మధ్యమసీమ రాజ్యల
క్ష్మిందగి ముష్టిపల్లి కులసింహుఁడు పెద్దనభూవరుండు బే
రందె నిరూఢి వీరఘనునల్లుఁడు వైరిమృగాళి భిల్లుఁడై. ౪౨

గీ॥ పాకనాటి మేటి పరిపాటి కులకోటి
నేటి తండు పెద్ద నృపకిరీటి

గనియెఁ బెద్ద సోమఘను సిరిగాహ్వయు
నాత్మజులను బక్కమాంబయందు. ౪౩

సీ॥ అనురక్తి నుదయించినపుడ ప్రభావాప్తిఁ
గువలయపాలనప్రవణ మించి
మఱి నిజకృష్ణాంక మండలంబు వెలుంగ
నుదయాద్రి మొదలుగా నొగి గ్రహించి
తుంగభద్రోన్నతి దొడరి రా కందన
వోలి మిన్నగు దేశమేలఁబడిగ
కరకాండ విస్ఫూర్తి గల యవనాధుల
బలములఁ గడు భీతిఁ బాఱనణచి
తనరి విష్ణుపదాసక్తి దనకు నడియ
సత్పథముగాఁగఁ బ్రహ్లాదసరణి వెలసి
దిక్కులందెల్లఁ గీర్తి చంద్రికలు నించి
సోముఁ దలరారె శుభకళాస్తోముఁ డగుచు. ౪౪

సీ॥ పంకజోదరపాదభక్తిఁ బ్రహ్లాదుఁడె
శౌరికీర్తనమున నారదుండె
హరిసువ్రతముల రుక్మాంగదాధీశుఁడె
కృష్ణాభిరతి నంబరీషవిభుఁడె
విష్ణుగుణస్ఫూర్తి వినఁ బరీక్షిత్తుఁడె
నచ్యుతధ్యానచర్యను శుకుండె
మాధవబంధు సంపద ధర్మసూతియె
గరుడధ్వజాసక్తి నరుఁడెకాక
యతఁడు నృపమాత్రుఁడె దిగ్జయప్రభూత
భూరికేశవ సామ్రాజ్య పుణ్యగణ్య

విలసదిభవాజి విభవాది వివిధభాగ్య
ధీవిభుం డొప్పుఁ బెదసోమ భూవిభుండు. ౪౫

సీ॥ అమలిన దానధారామృత యుక్తిచే
భాగీరథీరీతిఁ బరిఢవించి
యవనశోణిత పూరితాసి సంక్షాళణ
నల సరస్వతిరీతి నతిశయించి
యరివధూటీ కజ్జలాశ్రు మిశ్రితలీల
యమునానదీరీతి నధిగమించి
యాత్మదేశంబున నలరెఁ గృష్ణానది
త్రివిధవర్ణముల సుస్థితి వహించి
యహహ పెదసోమ భూపాలుఁ డాహవముల
యవనుల జయించి భువనవిఖ్యాతిఁ గాంచి
యార్యజనములఁ బ్రోచి తద్వ్యాప్తి నెఱప
నతని దేశ మార్యావర్త మగుటఁజేసి. ౪౬

మ॥ గురు భూమీసుర మౌళికిం దన మహాగోత్రైక సామ్రాజ్యమిం
పరయన్ భార్గవుఁ డిచ్చినట్లు పెదసోమాధీశుఁ డౌరా యనన్
గురుభూమీసురమౌళికిం దన మహాగోత్రైక సామ్రాజ్యమిం
పరయన్ దానమొనర్చె నిట్టి నృపుఁ డాహా కల్గఁగా నేర్చునే. ౪౭

వ॥ వెండియుం దత్సోమ భూమండలాఖండలుండు హరిచరణ పరతంత్ర చర్యుండును, హరిపదాయత్త సామ్రాజ్య ధుర్యుండును, హరిగృహ సమ్మార్జన కరదీపికారోపణ వ్యజనాతపత్ర పల్యంకికా వహనాది కైంకర్యాలంకృత హర్ష పులకాంకుర సకలాంగుండును, నిరంతర క్రియమాణ మహాధ్వర దీక్షాదక్ష కమలాక్ష కరుణాకటాక్ష వీక్షణ కల్పిత దక్షిణాది ఫలోత్కృష్ట మృష్టాన్నసత్ర సంతుష్ట విశిష్టజన బహు సహస్రాశీర్వాదాపాదిత మహాభ్యుదయుండును, శరచ్ఛిశిర

పూర్ణిమా మహోత్సవ సముత్సాహ దిగంత విక్రాంత విక్రాణన ప్రీతా
సేతు కాశీతల పర్యంత భూతలాగత విద్వత్కవిగాయకాద్యర్థి సంతా
నుండును, చండతరదండయాత్రా సముద్దండ మండలాగ్ర ఖండితా
నేక ఖండనాగత యవన మహీనాథ సేనామండలుండును నగుచుం
బేరయ్యె నయ్యెడ. ౪౮

గీ॥ ఆద్ది పెదసోమభూజాని హర్షమూని
ప్రబలు గద్వాల యను మహారాజధాని
నతిశయించి ప్రతిష్ఠించి యందు మించి
ప్రేమఁ బూడూరి కేశవస్వామి నిలిపె. ౪౯

శా॥ సద్వర్యోపల రమ్య హర్మ్య పటలీ సంక్రీడనాసక్త భా
స్వద్వామా కచబంధ బంధుర సుమస్రగ్గంధ సంబంధ సం
పద్వాంఛాగత కల్పపుష్ప మధులిట్పాళీ సముద్వేలతన్
గద్వాలాఖ్య పురంబు భాసిలు రమాకాంతా వరావాసమై. ౫౦

క॥ ఆ పురమున నత్యున్నత
గోపురమున సాలరూప గురుతర ధరణీ
నూపురమున నధిపతియై
ప్రాపు రమావిభుఁడు కేశవస్వామి దగున్. ౫౧

సీ॥ శ్రీ ధారుణీ సతుల్ జెలఁగి పత్నులు గాఁగ
బరమేష్ఠి దగు మంత్రివరుఁడు గాఁగ
బ్రహ్మాండ భాండవర్గములు రాష్ట్రంబుగా
జత మహాదేవుండు సఖుఁడు గాఁగ
గాంచన శైలాదికంబు కోశంబుగా
వైకుంఠదుర్గ మావాసముగను
పరఁగ నింద్రాది దిక్పతులు బలంబుగా
బంచభూతములు ప్రకృతులుగను

సకలరాజ్యాంగముఁ బ్రోచు చక్రధరుఁడు
రక్షకుండును దేవుండు రాజునగుచు
నచటి సోమాన్వయుల దాస్యమాదరించి
చేరి గద్వాల కేశవశౌరి వెలయు. ౨౨

కం॥ ఆ దేవుఁడు చేదోడున్
వాదోడుగ ముష్టిపల్లి వరపెద సోమ
క్ష్మాదయితుఁడు వర్ధిల్లెన్
మేదిని సామ్రాజ్యజయ సమృద్ధి సెలంగన్. ౨౩

కం॥ సిరిగాధిపుఁడిల వెలసెన్
సిరిగా పెదసోమ నృపతిసింహు నసుజుఁడై
సరిగారే నృపు లతనికి
సరిగాపులఁజేసెఁ దనకు యవనాధిపులన్. ౨౪

గీ॥ అందుఁ బెదసోమభూమీశుఁ డమ్మమాంబఁ
బెర్మి లింగాంబ రామాంబఁ బెండ్లియాడె
నందు లింగాంబ సకలగుణావలంబ
కలిమి జగదంబ యన పేరుకలిమి నలరె. ౨౫

సీ॥ సంపూర్ణ సంపత్పరంపరావిస్ఫూర్తి
నిందిరాసుందరి నెఱుఁగఁజెసె
నిరతాన్నదాన మానిత సత్రవిఖ్యాతి
నిల నన్నపూర్ణాంబ నెఱుఁగఁజేసె
నమలిన బహువిధ వ్యవహార చాతురి
నెసఁగు సరస్వతి నెఱుఁగఁజేసెఁ
బ్రాజ్యసామ్రాజ్య వైభవ శుభావిర్భూతి
నింద్రచంద్రానన నెఱుఁగఁజేసెఁ

దనదు కోనేట నమృతఖేలన మొనర్చు
హరికిఁ గలశాబ్ధి సుఖకేళి నెఱుఁగఁజేసె
లీలఁ బెదసోమవిభుభార్య లింగమాంబ
తనకు లింగాంబపేరు సార్థంబుగాఁగ. ౪౬

గీ॥ అట్టి పెదసోమనృపతి లింగాంబవలనఁ
బ్రేమఁ దిరుమలరాయలు రామరాయ
లను సుతులఁ గాంచె భూమిజయందు రాముఁ
డలరఁ గుశలవులను గాంచు ననువు మీఱ. ౪౭

కం॥ ఆందగ్రజుండు జగతి ను
తిం దగియెను సోమనృపుని తిరుమలరాయం
డిందుధర కుంద శర శర
దిందుదరస్ఫూర్తి కీర్తి హితవిభవుఁ డనన్. ౪౮

సీ॥ సత్యభాషా హరిశ్చంద్రుండు చంద్రుండు
సకలాప్రపూర్తిని సుగుణవర్తి
మతి వివేకసనత్కుమారుండు మారుండు
రూపవిస్ఫూర్తిని రుచిరమూర్తి
తతవైభవాప్తి సుత్రాముండు రాముండు
గురుభక్తియుక్తిని సరసకీర్తి
భవ్యప్రభాచిత్రభానుండు భానుండు
పరతమోపహృతినిఁ బరుషహేతి

యతఁడు దగు కేశవప్రభావానుభూత
భూతలాధీశతాజాత పుణ్యజాత
గణ్య సౌభాగ్య సంతాన కౌశలాభి
రామశుభపాళి తిరుమలరాయమౌళి. ౪౯

సీ॥ అరిదరకర విశేషారూఢిని వహించి
ద్విజరాజ పక్షసుస్థితినిఁ గాంచి
యూర్జితాహీనగోత్రోన్నతి వర్తించి
జనులకు నభయహస్తము ఘటించి
యమల భాస్వత్సత్ప్రియాలోకత గ్రహించి
విజయ సాంగత్యంబు విస్తరించి
యనఘ మంగాఖ్యా ప్రియఖ్యాతి రాణించి
శ్రీనివాస సమాఖ్యచేత మించి

రమణ నీతఁడె తిరుమలరాయశౌరి
యనఁగ నుతిమీఱి వెలసె దయావిహారి
ముష్టిపల్లి కులోద్ధారి ముఖ్యకారి
రమ్యగుణహారి తిరుమలరాయశౌరి. ౬౦

గీ॥ అట్టి తిరుమలరాయేంద్రుననుజుఁడైన
రామరాయఁడు పేంద్రుని రహి నెసంగి
విక్రమస్ఫూర్తి స్వాధీన చక్రుఁడగుచు
నతని సామ్రాజ్యరక్షణం బాచరించె. ౬౧

సీ॥ కన నయోధ్యాంకమౌ దనపురి దగియంత
మహితనయోద్యోగ మహిమ నంది
ధృతిసహజప్రియాదృతిఁ జేరి యావన
వరయుక్తి దక్షిణాధ్వమున నరిగి
ఖరముఖావృత్తి నా ఖలులు వాజినడంగ
హరిముఖ్యసైన్య ప్రణుత్నమునను
పరవాహినీశాళిఁ బఱపి వచ్చి యనేక
ముఖమహోద్ధతి మాన్చి ముదము మించి

యవనిఁ బాలించె రామరాజ్యంబు గాఁగఁ
దన చరిత్ర రామాయణాదరత నెసఁగ
నసమధర్మాప్తిచే నగ్రజాన్వయావ
నాయతి విహారి దగు రామరాయశౌరి. ౬౨

ఉ॥ శ్రీమహనీయ ముష్టిపలిశేఖర రాజలలాముఁడైన యా
సోముని రామరాయనృపసోముని భోగము సత్యమున్ దృఢ
స్థైమము సత్త్వమున్ విజయశీలతయున్ హసియించు నందనా
రాముని రామునిం బరశురాముని రాము సుమాభిరామునిన్. ౬౩

వ॥ అందు ౬౪

క॥ శ్రీ తిరుమలరాయనికిన్
ఖ్యాతిగ లక్ష్మాంబ మంగమాంబయు ననఁగాఁ
జేతఃప్రియసతు లొలసిరి
శ్రీ తరుణియు భూతరుణియు శ్రీహరికి బలెన్. ౬౫

క॥ తిరుమలరాయల భామిని
మరు నమ్మన సిరుల వెలయు మంగాంబ దగున్
తిరుమలరాయల భామిని
మరునమ్మన సిరుల వెలయు మంగాంబ యనన్. ౬౬

సీ॥ తిరుమలరాయ భూవరుని సుందరి యౌట
ధర నహీనాచలస్థిరతఁ దనరి
భావింప లక్ష్మిసపత్నినా వెలయుట
సుస్థిరాంశసముద్భవస్థితిఁ దగి
వరుసతో సోమభూవరుతల్లి దానౌట
లసదనసూయాప్తి వెసనెసంగి
ప్రణుతపాతివ్రత్య గుణపవిత్రిత యౌటఁ
దులసీసహజలీల నలవరించి

యౌర చెలువందె రమణ క్షమాధిపాల
గర్భవారాశి రత్నవైఖరినిఁ గనుట
సుగుణనికురుంబ యన మించి శుభవిడంబ
మంజుల యశోవలంబ శ్రీమంగమాంబ. ౬౭

చ॥ రమణ సుఖప్రభూతి నల రంగకళానిధితోడఁ బుట్టి యీ
క్షమఁ గమలాకరస్థితినిఁగాంచి తనంత ననంతగోత్ర సౌ
ఖ్యమునను శ్రీయనాఁ దనరె నర్మిలిఁ దిర్మలరాయశౌరి గూ
ర్మిమహిషి మంగమాంబ యురరీకృత సంపదపద్మ పాణియై ౬౮

క॥ తిరుమలరాయ మహీవరుఁ
డరయన్ మంగాంబయందు ననురూపముగా
సరసీరుహాంబకాంచితు
స్మరసదృశుం బిన్నసోమజనవరుఁ గనియెన్. ౬౯

మ॥ హరికిన్ జాంబవతీసతీమణికి మున్సాంబుఁడై పుట్టి శం
కరుఁడీ తిర్మలరాయ శౌరికిని మంగానామక శ్రీకి నేఁ
డరయన్ సోమసమాఖ్యఁ గల్గె ననఘార్థావృత్తి గాదేని యీ
శ్వరతావాప్తియు రాజశేఖరత సర్వజ్ఞత్వమున్ గల్గునే. ౭౦

పంచరత్నాలు

సీ॥ తనమానసస్థితి తనమానసస్థితి
ఖ్యాతి శౌర్యాశ్రయప్రతిభఁ గాంచఁ
దన సమాఖ్యారూఢి తన సమాఖ్యారూఢి
యతుల సోమస్ఫూర్తి నతిశయించఁ
దనదు నాహవలీల తనదు నాహవలీల
నానావనీపకానంద మూన్చఁ
దనదు జన్యాయతి తనదు జన్యాయతి
రీతి శాంతనవప్రతీతి నించ

నమరు కరిగిరి కిరిహరి కమఠభరణ
కరణలఘుతా విధాయి దోఃకలితధరణి
వహన మహనీయతా కృతావార్య శౌర్య
పటువిజయశాలి సోమభూపాలమౌళి ౨౦

సీ॥ మతినీతి నల బృహస్పతి సమఁబౌనె కా
యఖిలవిద్య లెఱుంగ నతనిసమమె
హరిభక్తి నారదుఁడన సమంబౌనె కా
యసమగాన రసాప్తి నతని సమమె
శౌర్యచర్యను ధనంజయు సమబౌనె కా
యాకారరేఖచే నతనిసనుమె
గురునిష్ఠ రాఘవేశ్వరు సమంబౌనె కా
యతుల ప్రభుత్వాప్తి నతనిసమమె
కాక యితరుల సమమెన్నఁగాఁదరంబె
యతులితాంధ్రక్షమా మండలాంతరాళ
హృద్యగద్వాల పట్టణ శ్రీవిభాసి
పుణ్యవిఖ్యాతికిఁ జినసోమ భూమిపతికి. ౨౧

సీ॥ తన రథ్యహయచయంబును బట్టెనని భక్తి
ననురక్తి నా హరిహయముఁ బట్టి
తన కీర్తి వెలయించెననుచు నా హరికీర్తి
వెలయించుగతిఁ జుట్టు విరులఁ జల్లి
తన శౌర్య మలరించెననుచు నా హరిశౌర్య
మవని నించెటిలీల దివిటీ బూని
తనకు రాజ్యం బిచ్చెనవి యాత్మసామ్రాజ్య
రమకెల్ల నా హరి రాజుఁజేసి

నరుఁడు నరుఁడయి గద్వాల తిరుమలేంద్రు
సోమభూవరుఁ డనఁ బొల్చి ప్రేమ నిల్పి
హరికిఁ బరిచర్య లొనరింప హరియు మెచ్చి
యతని నరపతిఁ గావించె నతిశయముగ 23

సీ॥ సుకవుల కొకరొక్కరికి కొసంగె నే ఘనుం
డలరి వేనూటపదార్లు గాఁగ
బహుభక్ష్య సత్రముల్ బరగించె నే దాత
ద్విజుల కర్థము పదివేలుగాఁగ
మాఘకార్తిక పూర్ణిమల నిచ్చె నేరాజు
విప్రకోటికి బహువేలుగాఁగ
నాగిఁ గేశవస్వామి కొనరించె నే మేటి
లలితభూషాదులు లక్షగాఁగ

నతఁడు సామాన్యుఁడే యనేకాగ్రహార
భూసురాశీర్వచస్స్ఫార భూరిపూరి
తాయురారోగ్య భోగభాగ్యాత్మజాది
బహువిభవపాళి సోమభూపాలమౌళి. 24

సీ॥ దయ బర్వ లీలచేఁ దనరి విద్వన్మండ
లమునకుఁ జంద్రహారము లొసంగె
శ్రుతి హితస్థితి సుదృక్తతికి రసికతాప్తి
మణికుండలాది భూషణము లిడియె
మతి మెచ్చి వరదుఁడై హితపండితాళికి
భూరికాంచీయుక్తి బొసఁగఁజేసె
సవరించెఁ దగునభిజ్ఞత సత్కృతి స్ఫూర్తి
కవిగాయకుల కలంకారపుష్టి

హిత వొనర్చిన రాజునకేనిఁ దమిని
వసువులును తారహారాదు లొసఁగఁజాలు
తత్తదుచితార్థ సంధానతాధురీణ
బహుగుణవిహారి సోమభూపాలశౌరి ౨౫

మ॥ ఘటియించెం గటిసూత్రముల్ కటకముల్ కంటీలు నొంటీ మ్రణి
చ్ఛటలున్ హేమపటాళికీర్తి మహిళా సంధాన విస్ఫూర్తి కొ
క్కట నానాకవిపండితాళుల కిలన్ గద్వాల సోమేంద్రుఁ డ
క్కట తత్కీర్తివధూటి కెంతయొసఁగంగా నెంచినాడో కదా ! ౨౬

చ॥ తిరుమలరాయ సోమనరదేవ శిఖామణిరీతి భావసు
స్థిరత విభూషణాంబర విశేషధనాదులు భక్ష్యభోజ్యముల్
పెరదొర లియ్యలేరెకద పేర్మినతం డొకనాఁడె యింత యీ
వరిది యొసంగెనా యనకనందున మెచ్చినఁజాలు నెంతయున్. ౨౭

చ॥ వరకరుణాభిరామత నవార్య కళావిభవాను భావతన్
గురుతరశౌర్య ధుర్యత నకుంఠితభాగ్య సమగ్ర సంగతిం
దిరుమలరాయ సోమనరదేవ శిఖామణి లీడువత్తురొ
తిరుమలరాయ సోమనరదేవ శిఖామణికిం గ్రమంబునన్. ౨౮

ఉ॥ దాత దయావిశిష్టుఁడు స్వతంత్రుఁడు శాంతుఁ డనేక భాగ్య సం
ధాత యొకప్పుడున్ వెగటు దట్టని నిండుమనంబువాఁడు వా
క్చాతురి నీతియుం గలుగు జాణ భళీ హితగోష్ఠినుండు రా
జేతటి ముష్టిపల్లి ధరణీంద్రుఁడు సోముఁడె యెంచి చూచినన్. ౨౯

సీ॥ ఆదివిష్ణునకు శ్రీమేదినుల్ దగుమాడ్కి
ననురక్తి భక్తిచే నతిశయించి

శౌరికి రుక్మిణీ సత్యాంగనల లీల
సత్కళాభ్యున్నతి సంతసించి
రాజీవశరునకు రతిరుక్మవతులట్ల
యనురూపవైఖరి ఘనత గాంచి
శశికిని రోహిణీస్వాతీ సతులరీతి
సుప్రభావాప్తి విస్ఫూర్తి మించి
పూర్ణభాగ్యక్షమాశీల భోగరూప
ధనవిభాగుణరత్న సంతతులఁ దనరి
సోమవిభునకు భామినుల్ ప్రేమ వెలసి
రీ మహిని వెంకమాంబయు రామమాంబ. ౭౦

ఉ॥ దక్షత భర్త సోముఁడని తాను సతీస్థితి నొందియున్ దయా
వీక్షుఁడు పూరుషోత్తముఁ డధీశ్వరుఁ డంచు నిజాఖ్య వేంకటా
ధ్యక్షునిఁ జేసి ప్రాణవిభుఁ దా నలమేలు విధంబు గాంచె నౌ
నీక్షితి వేంకమాంబ హృదయేశ్వరు భవ్యగుణానువర్తనన్. ౭౧

శా॥ శ్రీరామామణిరీతి నాథహృదయశ్రీ రంజిలం గూర్చుచున్
భూరామామణిలీల వర్తిలుచు సంపూర్ణక్షమారూఢిచే
నా రామాంగనవైఖరిన్ జనకవంశానంద సంధానతన్
శ్రీరామాంబ దనర్చు సోమనృపతి ప్రేమాభిరామాకృతిన్. ౭౨

క॥ ఆ మానవతీమణు లిటు
ప్రేమాయతిచే భజింప శ్రీమత్సుస్థిపలీ
సోమాధిపుఁ డలరె గుణ
స్తోమాధికుఁడగుచుఁ దనదు శుభసంతతితోన్. ౭౩

క॥ సోమునకును దిరుమలనృప
స్తోమునకును రామునకును సోమునకొసఁగెన్

భూమీసామ్రాజ్యము హరి
యామేటికి సోమకులనరావన మరుదే. ౧౪

శా॥ భూదారుండును చక్రి పద్మియును నాభూభృత్తునై శౌరి యీ
భూదేవిన్ ధరియించి సోమకులులన్ బూనించినన్ వారలున్
భూదారత్వము చక్రిపద్మితల నా భూభృత్త్వముం గాంచ లో
భూదారంబును చక్రిపద్మలును నా భూభృత్తులున్ నిల్పవే. ౧౫

వ॥ ఇవ్విధంబున ౧౬

కం॥ ఈ ముష్టిపల్లి సోమ
క్ష్మామండలనాథ విభవ సంరక్షణచే
శ్రీమంతుఁ డగుచు లక్ష్మి
వామాదృతి కామికేశవస్వామి దగున్. ౧౭

సీ॥ సిరిగుఱించినయాలు నరిధరించినకేలు
నరి హరించినవాలు నమరుసామి
నుడుగునేలినచూలు నడుగుదేలినజాలు
వడుగుబోలినమేలు నడరుసామి
నీటనింపగుప్రోలు హాటకంబగుశాలు
నాటకంబగుచాలు నడుపుసామి
సగము మ్రోచినవ్రేలు జగము బ్రోచినదీలు
ఖగముదాచినడాలు దగినసామి
వారినిధిఁబారి గిరిదూరి వసుధఁ జేరి
వైరిఁ దెగఁజీరి ధరగోరి వరకుఠారి
దారికుముదారి కులుపేరిసీరి నెనరు
మీఱి హయదారి కేశవశౌరి వెలయు. ౧౮

సీ॥ సురలువేఁడఁగ నాలదొరలు గూడ వనాలఁ
దరులజారఁ జరించి తగమెరించి
సతుల వేలకుమించి యతులలీల వరించి
సుతులఁ జాలఁగఁగాంచి శుభము మించి
పలువిధంబుల దానవులవధంబుల మాన
వుల పదంబులఁ గాడ యిలనుఁ బ్రోచి
నరునిచేత సుభక్తవరునిచేత విముక్త
శరునిచేతన యుక్తవరుల నణచి

భారతరణంబునను ధరాభారతరణ
మావహించి జయోత్సాహ మావహించి
యా విరించి ముఖార్థనం బాదరించి
శ్రీ రహించిన కేశవశౌరి వెలయు. ౮౯

సీ॥ కరిశిరోర్పిత హేమఘటపయః స్నానంబు
హాటకాంబర భూషణాంచలంబు
చందనకుసుమోపచారాది రచనంబు
వివిధమృష్టాన్న నివేదనంబు
బ్రాహ్మణోత్తమ వేదపఠనాది ఘోషంబు
వారాంగనానాట్య వైభవంబు
భేరీపటహఘంటికారవాకలనంబు
పంచమహావాద్య పరికరంబు

ఘోరు కలుగంగఁ జెలగంగ భూరిమహిమ
ప్రతిదివసవాసరక్షపాపక్షమాస
వత్సరోత్సవముఖోత్సవముల సిరుల
మీఱి గద్వాలకేశవశౌరి వెలయు. ౯౦

షష్ఠ్యంతాలు

కం॥ ఏతాదృశగుణ జాత
ఖ్యాతాలంకరణునకును గరిశరణునకున్
పూతభవాబ్జాత భవా
నీత నవాపచితి ఖచిత నిజచరణునకున్. ౬౧

కం॥ శరణాగత రక్షునకున్
శరణాయిత విమలకమల సఖవక్షునకున్
కరుణారస పరిణాహస
దరుణాభ సమీక్షణాంతికాలక్షునకున్. ౬౨

కం॥ హేళినుతా కేళికృతా
ళ్ణాళివృతాభరణునకు దయాభరణునకున్
నీలాముఖ బాలాసుఖ
హేలాదిక యోగభోగ హితకరణునకున్. ౬౩

కం॥ ఆలోలక నీలాలక
జాలాళిక ఫలకరుచివిశాలునకును గ
ద్వాలపురీ శ్రీలహరీ
పాలనరీతి ప్రమోదపరిఖేలునకున్. ౬౪

కం॥ శ్రీమహిళా శ్రీమదిలా
ప్రేమకళాలోలరతికి శ్రీముష్టిపలీ
సోమాధిప సామోద
క్షేమాదరమతికిఁ జెన్నకేశవపతికిన్. ౬౫

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా సమర్పింపం బూనిన భద్రా పరిణ యోల్లాసంబగు ముకుందవిలాసంబను మహాప్రబంధంబునకుఁ గథా క్రమం బెట్టిదనిన. ౬౬

చ॥ అనఘ విదేహదేశ వసుధాధిపుఁడై మిథిలాపురంబునన్
మనుజనక క్ష్మమాధవుని మాధవునిన్ భజియింపుచుం గనుం
గొన నిగమాగమా గమశుకుండు శుకుండరుదేఱ వేడెఁ బూ
జన మొనరించి మౌని మహిజాని మురారి వివాహసత్కథల్. ౯౭

వ॥ ఇట్లమ్మహీభుజుండు శుభసంప్రశ్నం బొనరించిన ౯౮

కం॥ ఒకపరి రుక్మిణి మొదలగు
సకియలకార్గురికి పెండ్లిసవరణ వినఁబొం
దికపఱచి యవలిసతికథ
శుకముని యా జనకనృపతిసోమున కనియెన్. ౯౯

ఉ॥ శ్రీరమణీయమై సరసశీతకరోపల సౌధవీథికా
వారిచరద్వధూమధుర వాక్కలనాకలనాద సంకుల
స్వైరకుల స్వరభ్రమదశా వివశత్రిదశద్రు కీరమై
ద్వారవతీపురంబు దనరారు ధరారుచిరావతంసమై. ౧౦౦

మ॥ తనలోనుండు ముకుందుఁ డందు నిలువందానంతునందోన ని
ల్చిన చండద్యుతి మండలంబొ యన నక్షీణప్రతాపోగ్రమున్
జనదృక్చిత్రకరం బనంతమణియుం జంచత్ప్రభాపూర్ణమై
యనువొందుం బురి రత్నహేమవరణం బభ్రంకషప్రౌఢిమన్. ౧౦౧

కం॥ హరిధర్మాశ్రయము గదా
కరవాసము సకలనందకము శంఖనిధి
స్ఫురితంబగుటనుఁ దత్పురి
వరణంబున్ జక్రిరీతి వర్తిలుటరుదే. ౧౦౨

కం॥ నూత్నముగఁ బరిఘ యొప్పెఁ బ్ర
యత్నముగా నచటఁ దటయుగాబద్ధ మహా

రత్నాకర ఘనసంపద
రత్నాకరమనఁ గభీరరచితాంతరమై. ౧౦౩

చ॥ అనిమిషకోటి దైత్యవధ మాత్మను మర్వకయుండఁ దెల్పఁగా
వెనుకొని కోటతంతియల వెంబడిగా డిగివచ్చి నందనం
దనుఁ గనునన్నచోఁ బిదప దాని సమున్నతిఁ జెప్పనేటికిం
దనర నగర్త వారిధియె దాని గభీరతఁ జెప్పనేటికిన్. ౧౦౪

సీ॥ ఏ వీధిఁ జూచిన శ్రీవిష్ణుకల్యాణ
కల్యాణవైభవాకర్ణనములు
నే సీమఁ జూచినఁ బ్రాసాద శృంగార
శృంగారలీలా నిరీక్షణములు
నే వాడఁ జూచిన నావాసకల్పాగ
కల్పాగ సుమరసాఘ్రాణనములు
నే నాటఁ జూచిన నానారసారాల
సారాలసానిల స్పర్శనములు
ఎందుఁ జూచిన సంతతానందజాత
నంద జాతగుణాస్వాదనములు గలిగి
యారె సకలేంద్రియప్రీతి నావహించు
కాపురంబున నా ద్వారకాపురంబు ౧౦౫

గీ॥ రాజహంసల సద్విహారములు గలిగి
యశ్వముఖ భావితస్ఫూర్తి నతిశయిల్లి
వివిధ ఘనమార్గములచేత విస్తరిల్లి
యల నగరి సోమసూర్యవీథులు దనర్చు ౧౦౬

కం॥ ఆ పురి పరిసరసీమలఁ
బ్రాపిత కరినికర ఘంటికా రావములన్

దీపించుట వీథులు ఘం
టాపథనామముల నెసఁగె నాటంగోలెన్. ౧౦౭

గీ॥ చంద్రశాలల యున్నతి సంఘటించు
చంద్రశాలలయున్నతి శౌరినగరి
నింద్రశాలల సంపద లెసఁగు నప్పు
రీంద్రశాలల సంపదలింపు నింప. ౧౦౮

కం॥ అందలరు మేరురోహణ
కందరములునాఁ దనర్చు గాంగేయమణీ
మందిరములు తత్త్రుచి
సుందరములునగుచు దము వసుంధరనెన్నన్. ౧౦౯

ఉ॥ అందుల హర్మ్యబృందము తమందిలి కుందనపుందళంబులిం
పొందంగఁ జందురుఁడొరయ నొందిన సాంద్రతరంబుగా సుధా
స్యందముఁ జింద నందునను సౌధము లయ్యెను గాకయున్న నా
చందురుశాల లేమిటికి సౌధసమాఖ్యలుగాంచు నెంచఁగన్. ౧౧౦

ఉ॥ చందురు రేకడంచు నిడఁజాలియు తారలతారహారపుం
జందముగాఁగఁగ్రైకొనియు సౌరములంచును మేఘబృందముం
బొందికఁ గొప్పులందురుమఁ బూనియుఁ బొధలు మాన్పనుందురా
ముందుగ సౌధవీథులను ముగ్ధవధూటులు రాజధానికన్. ౧౧౧

ఉ॥ పూఁటలఁ బూటల న్నగరిబోటుక లాటలు నేర్పు జాళువా
నాటకశాలలం బొదవునం బొదకట్టెడి కూటవాటముల్
హాటకశైలకూటములటం చని యచ్చట వచ్చు నచ్చరల్
చీటికిమాటి కచ్చెరువుచేఁ గననౌ ననిమేషభావముల్. ౧౧౨

చ॥ ముడిచిన ద్వారబంధముల ముత్తెపుఁజాలు మెఱుంగురంగులుం
గడపలఁ బచ్చరాసిరులు గప్పి పరస్పర బింబితంబులై
ముడిగొను పచ్చతోరణము ముచ్చట ముంగిటిమ్రుగ్గునిగ్గులై
గడువడి నిచ్చ మంగళముగాఁ గనుపట్టును పట్టణంబునన్. ౧౧౩

ఉ॥ ముత్తెపు పాలగచ్చునునుపుల్ జిగికెంపుమెఱుంగుటోరులుం
గ్రొత్తగు కప్రపుంజికిలి మ్రుగ్గులు నిగ్గులుదేరు భావపుం
జిత్తరువ్రాతలుం గలికిచెక్కడపున్ మగఱాల తావులుం
బుత్తడియిండ్ల తీర్పులును బొందులవిందులొనర్పు నప్పురిన్. ౧౧౪

చ॥ విలసితహర్మ్య వాటికల వేల్పుమిటారులఁ బేరటాండ్రఁగాఁ
బిలిచిన వచ్చి బాలికలు బెట్టిన గుజ్జనబువ్వపున్ రుచిన్
వలచుచు నందె నిల్వఁగని వారిప్రియుల్ సరిప్రొద్దుగాఁ దమిన్
సొలసి తదాగమం బెదురుచూతురు స్వర్గపుటూరవాకిటన్. ౧౧౫

కం॥ అప్పురిఁ గల యుప్పరిగల
నెప్పరులగు మగువలెక్కి నిక్కి తమ నెఱిం
గొప్పులఁ గల కల్పకముల
గొప్పసుమము లేరికోరి కోయుదు రదనన్. ౧౧౬

ఉ॥ ఆటలు పాటలుం గలుగు నందపుగందపుఁ గూటవాటముల్
కోటలు పేటలుం బసిఁడిగోడలు మేడలు గల్వవిందు రా
చోటుల నీటులం గులుకు చుక్కను చుక్కను నిండుఁ జెల్వపుం
బోటుల మేటులం దగిన పొన్నలు చెన్నలువొందు వీటిలోన్. ౧౧౭

సీ॥ శ్రుతిపదక్రమలీలఁ జూపనేరదటంచు
శేషునిఁ గ్రిందుగాఁ జేయఁగలరు

కావ్యసంపద నించుకయు నెఱుంగదటంచు
గురు నాదివికృతిగా నెఱపఁగలరు
పంచశిరోమణిప్రౌఢిఁ జాలఁదటంచు
బ్రహ్మను మాటలోఁ బట్టఁగలరు
కడుప్రభాకరయుక్తిగని యదంగునటంచు
ద్విజరాజునొకటఁ గుందింపఁగలరు
సాంగవేదంబు సాహితీ సంగతియును
తర్కమీమాంసలెల్ల సాంతముగఁ దెలిసి
వెలయుదురు కల్పతరుపరిమళము మీఱఁగి
భూమిసురలన నవ్వీటిభూమిసురులు. ౧౧౮

ఉ॥ శత్రుబలచ్ఛిదాచణులు శౌర్యవరప్రభవత్వ భూతికిం
బాత్రులు దివ్యకల్పులు సమగ్రమహాహవ భాగసద్యముల్
మిత్రశుభోదయాశయ సమీహితసుస్థితిచేఁ బవిత్ర స
ద్గోత్రులు దూరితాహితభయకోటులు బొల్తు రిలేంద్రులప్పురిన్. ౧౧౯

ఉ॥ మున్నిజపూర్వ లాకులలముల్ దినియుండఁగ నొక్కదిక్కుగా
నెన్నిక కొన్ని తానెఘటియించియ విన్నవతం ఘటించనై
యున్నఁ గుబేరుఁబేరు కొన నూర నవాధికలాభసిద్ధి మా
ద్యన్నిధి మద్విహారులు బెహారులు ముత్తరముందిరంబుగన్. ౧౨౦

సీ॥ హరిపదావిర్భూతి నావహించుటఁజేసి
హరిపదావిర్భూతి నావహించి
హలధరారూఢిచే నతిశయించుటఁజేసి
హలధరారూఢిచే నతిశయించి
ప్రద్యుమ్న విస్ఫూర్తి పరిఢవించుటఁ జేసి
ప్రద్యుమ్న విస్ఫూర్తి పరిఢవించి

సఫలతుర్యోదయాంశత గ్రహించుటఁజేసి
సఫలతుర్యోదయాంశత గ్రహించి
అమరసింధువు తోడుగా నలరి మనుట
నమరసింధువు తోడుగా నలరి మనుచుఁ
దనరు వర్ణత్రయప్రీతిఁ గనుచు దాన
సార్థవిఖ్యాతి నచటఁ జతుర్థజాతి. ౧౨౧

మ॥ తగు శృంగంబులఁ జిత్రగైరిక ముఖోత్కర్షంబులం గుంజర
త్వగతిం బద్మకవృత్తి గండఫలకోద్యద్వైఖరిన్ మేఘయు
క్తిగణింపంబడి యున్నతోన్నతములై కృష్ణప్రభావాప్తిచే
నగముల్ మున్నుగ వృద్ధిగాంచి నగరిన్ నాగంబులయ్యెంగడున్ ౧౨౨

శా॥ ధారారీతి సమీరపంచకము పాదశ్రేణికం బట్టగా
నారాచంబులునోడి పార్శ్వముల నంటంగొల్వఁగా నాత్మవే
గారూఢింగనుతేవ దేవమణి మాద్యత్కాంత భూషాద్యలం
కారంబుల్ బిరుదుల్ ధరించి పురిలోఁ గన్పట్టు ఘోట్టాణముల్. ౧౨౩

ఉ॥ దారున రత్నకుట్టిమశతంబుబు దోప శతాంగరీతులన్
హారిమణీ శిరోగృహములందు ఫలింప విమానలీలలన్
హీరపురాలజారి చనవిచ్చుఁ దనంతట స్యందనస్థితిన్
దీరులుమీఱ నూరఁ దగుఁ దేరులు పేరులు సార్థకంబుగన్. ౧౨౪

కం॥ తోరంబున సారంబున
బీరంబున నోడిపార చేతిడై నా
నూర నటులు సారభటులు
పీరభటులు గలరు వేనవేలకు మీఱన్. ౧౨౫

కం॥ రతి వలచు నచటి పురుషుల
నతనుండే వలచు నచటి యతివల నౌరా
క్షితినెంతనఁ బురిఁ బురుషుల
చతురవిలాసములు సతుల సౌందర్యంబుల్. ౧౨౬

గీ॥ కులుకుఁజెక్కులు పసిఁడియాకుల దిసింప
చిన్నికుచములు పోఁకల చెన్ను మీఱ
కలికిలేనవ్వు సుధగూడఁ గన్నె లాట
పాటలను జాటుదురు మేటిపీటిసిరుల ౧౨౭

సీ॥ ఏ రాజవరునేని యీ తారకానళి
భ్రమియింపఁజేయదే తమి ఘటించి
యే మహాఘనునేని యీ చంచలాభాంగి
కళలఁ దేలింపదే క్షణములోనె
యే ధనేశకుమారునేని యీ రంభోరు
వొలసి లోఁజేయదే యుత్తరమున
నే పురుషోత్తమునేని యీ పద్మాస్య
మదిఁ గరగింపదే యెద వసించి

యెట్టి చతురాస్యునేని మోహించుకొనదె
మాటలోననె కూడి యీ మధురవాణి
యని తము గణింపఁబోల్తురు హావభావ
వైభవోన్నతు లయ్యార వారసతులు. ౧౨౮

మ॥ చెలి యీబంతులు రెండు వ్రట్టువలు మాచేగూర్పు నీవిచ్చునా
వెలఁబొందింపుము పొన్నపూవురుచి తీవిన్మించు బంధూకమీ
గలవే యాననటన్ విటాళి దమివేడ్కంగూడఁ గైకొందు రా
ఱులు మీరల్ వసువీరె యంచు సొలయించున్ బుష్పలావీతతుల్. ౧౨౯

క॥ చెంగలువతమ్మికొలనులు
చెంగట రాజనపుచేలు చెఱుకుందోటల్
బొంగారు విరులతోటలు
శృంగారమొనర్పు నప్పురిందిలకింపన్. ౧౩౦

ఉ॥ అందుల నందమౌ నుపవనాళి సమున్నతి సూనబృందని
ష్యందమరందధార నదనందఁ బురందరు వీటితోట నిం
పొందఁగ సోకి వీకఁ దమయొంటుల నంటులనాటి యెప్పుడున్
నందనునట్లు పెంచుటను నందనసంజ్ఞ ఘటిల్లె దానికిన్ ౧౩౧

చ॥ సిరుల గభీరభావముల శీతలతాలలితాశయంబులం
బరమవినిర్మలస్థితుల భవ్యవయశ్శుభరూపలీలలన్
వరసుమనస్సమృద్ధి తమవారిల సద్గుణరీతి నెంచుచున్
సరసులచాలు బొల్చునట సారసరాగముఖాద్యలంకృతిన్. ౧౩౨

సీ॥ మల్లికావల్లీ మతల్లికా శ్రేణితోఁ
దఱిసి దండాదండిఁ దఱుములాడి
శీతలతరవాహినీతరంగములతో
నెనసి హోరాహోరిఁ బెనఁగులాడి
గురువధూవక్షోజ కుసుమగుచ్ఛములతోఁ
గుమిసి బాహాబాహిఁ గుమ్ములాడి
రసవద్వనాంతర ప్రసవ సంఘములతో
వెరసి ముష్టాముష్టి వ్రేటులాడి
కేళికాసారనాళీకపాళితోడఁ
బోక నొరసి కచాకచిఁ బీకులాడి

శౌరి చనవరినాసరా సరిఁ జరించు
నందు చందనశైలమందానిలంబు ౧౩౩

క౦॥ అందుల వీరును వారన
కందఱు కులశేఖరులు మహాత్ములు సరసుల్
సుందరకవిముఖ్యులు గో
విందపదారాధనమున వెలసినకతనన్. ౧౩౪

సీ॥ వసుదేవచిరభాగ్యవాసనాసారంబు
దేవకీకృత పుణ్యజీవనంబు
నందయశోదాజననసంచితఫలంబు
బలదేవసుకృత సంబంధసీమ
రమ్యబృందావనా రామకేళిపికంబు
కంసాదిఖలతమఃఖరమరీచి
రుక్మిణీముఖవయోరూప సరోహంస
శుకవాక్యమాణిక్యసూత్రసరణి
యా నగరమేలు మేలున యానగరము
భూజనమునకు బహుసౌఖ్యభాజనముగ
మదనశతమూర్తి వల్లవీమానవస్తు
చౌర్యవిస్ఫూర్తి యదువంశచక్రవర్తి. ౧౩౫

సీ॥ అపరంజివన్నె చొక్కపు రెక్కపులుగు రా
బలుగురాని వయాళి బఱపువాఁడు
వనజగేహకు మోహవనరాశి బొంగార
సింగారమొలయు మైచెలువువాఁడు

తెలిదీవి నమృతలీలల లీవివాడలో
　　మేడలో సుఖకేళి మెలఁగువాఁడు
తొలుపల్కుకొనల పొందులు గాంచి గడిదేఱు
　　జడదారు లెన్నఁగా నడరువాఁడు
జాళువాళాలువాఁ డెల్లజగము నేలఁ
జాలువాఁ డంఘ్రిగననైన జాలువాఁడు
నమరవరుల పూజనమ్మించి యమరుశౌరి
యవని జన్మించి విహరించె యదుకులమున. ౧౩౬

కం॥ నళినదళాక్షుని నిచ్చలు
గొలుచుచు హితబంధురాజగురుభావనలన్
దలఁచుచు భక్తి నొనర్చిరి
యిలలో యాదవుల భాగ్య మేమనవచ్చున్. ౧౩౭

ఉ॥ గొల్లమిటారిగుబ్బెతల కోర్కెలపంట తదీయమానముల్
గొల్లలుబెట్టు దంటమరుకూరిమి గాంచినమేటి రాధికా
పల్లవపాణిభాగ్యపరిపాకము నందుని ముద్దు నిందిరా
వల్లభుఁడైన శౌరిచెలువంబు లవంబు గణింప శక్యమే. ౧౩౮

చ॥ సిరికి వరుండు భాగ్యమునఁ జెల్వమునన్ మరుఁగన్నమేటి ధీ
సరణి విరించికిన్ గురుఁడు శౌర్యమునం బుఁభేది నోటమిం
బఱపినయట్టి జోదు శితభానుని వియ్యము సత్కళాప్తి సు
స్థిరకృప శౌరి యే మతి నుతింపఁగ శక్యమె తద్గుణావళుల్. ౧౩౯

సీ॥ అతిరమ్యత నెసంగు హరినీలకాంతులు
　　హరినీలకాంతుల నతిశయించు

నామోదగతి నించు హరిసమ్ముఖస్థితి
హరిసమ్ముఖస్థితి నతిశయించు
నరిఘనోద్ధతి మాన్చు హరివేగవిస్ఫూర్తి
హరివేగవిస్ఫూర్తి నతిశయించు
నాహవోద్యతి మించు హరిపరాక్రమలీల
హరిపరాక్రమలీల నతిశయించు
నహహ యెంతన హరివచోవిహృతి రీతి
హరివచోవిహృతుల రీతి నతిశయించు
హరిప్రభావాప్తి హరిధర్మ సరణియుక్తి
హరిహరి గణించి చూడనే హరికిఁ గలదు. ౧౪౦

గీ॥ కేశవుండగు నా హృషీకేశుఁ డలరుఁ
గొనలు నిగుడ గుడాకేశుఁడను నిరూఢి
కేశినొక నరుమరి గుడాకేశుఁజేయు
నీశునొందదె తాదృశకౌశలంబు. ౧౪౧

కం॥ హృదయమున మును జనించితి
నదనన్ ద్విజరాజునయ్యు నది గాదని యం
దుదయించు చంద్రుఁడో యన
వదనము దనరారు వికచవనజాక్షునకున్. ౧౪౨

గీ॥ అలర సస్మితతను సుధామాప్తి నెసఁగు
హరివిలోచనములు కమలానుకృతియు
కువలయాదృతి గాంచెను నవని నటుల
యొౌటరుదె శ్రీమహీభర్తయగు విభునకు. ౧౪౩

కం॥ వనజము వదనంబగుటను
మునుకొని రదనములు కుందముకుళములగుటన్
నునునగవు జాజులగుటను
కనకసుమము నాసయయ్యెఁ గమలాక్షునకున్. ౧౪౪

కం॥ హరి కులుకు తళుకుఁ జెక్కులు
హరినీలపు దర్పణములె యవుఁ దెలిసెను నం
దరియున్ దరముందోచిన
నరయం దద్రేఖలందు రార్యు లెఱుఁగమిన్. ౧౪౫

కం॥ మధురిపు నధరముఁ గనుఁగొని
సుధరమ విధురిమము గాంచె శుచిరుచికరమై
మధురమ యప్పులఁబడి చెడె
మధురిమ సద్వంశరతికి మాఱెవ్వరిలన్. ౧౪౬

కం॥ కంఠమునకు మధురరవో
త్కంఠమునకు సమముగాక దరగతిచే వై
కుంఠునకుఁ జిక్కె శంఖమ
కుంఠతచేఁ జిక్కె రేల కూతల మాఱుల్. ౧౪౭

ఉ॥ ఆ నెలయందుఁ గల్గు పదియాఱుకళల్ మఱిరెండు హెచ్చుగా
నాననసీమఁ గల్గు కళ లా హరికిం బదునెన్మిదంచుఁ దా
మాని మఱుంగుగా గుఱుతులుంచె విరించియు లేక రెండుగా
వీనులపేరి తొమ్మిదులు వేడ్క ఘటించునె పార్శ్వసీమలన్. ౧౪౮

మ॥ సరి రాకన్ హరిదానరేఖ కమితైశ్వర్య ప్రదంబౌటచే
సురశాఖల్ సురలోకవాసమున కచ్చో నొక్కటిన్ నిల్పిత

త్కరశాఖాకృతిఁబొల్చి నిల్చి వచతుష్కంబుం దళశ్రీలచే
మఱిగాకన్ సుమనఃప్రియస్థితుల నేమంబొప్పనీ జాలునే. ౧౪౯

కం॥ శ్రీకాంత కొలువుకూటము
పాకాంతకుభీతి డాఁగు పటునీలగిరి
శ్రీకాంతసానువో నా
శ్రీకాంతు నురఃస్థలంబు సెలఁగు వితతమై ౧౫౦

కం॥ సరసిజయుతమగు నాభీ
సరసియు నందొదవు నూర్మికై వాలములై
తరులను రోమావళియును
నిరవగు నుదరప్రదేశ మిరవగు హరికిన్. ౧౫౧

కం॥ నరహరి రూపముఁ దాలిచి
హరి యాకృతిదాల్చి ముఖము నందట తిరుగా
హరినరరూపము దాలిచి
హరియాకృతిఁ దాల్చె కౌఁదయై మధ్యమునన్. ౧౫౨

కం॥ కదళీలలగద లీలలఁ
బొదలీలలి నూరుకటులు బొదలీ జంఘల్
పదలీలలు కిసలయసం
పదలీ యదులోకపతికి భవ్యాకృతికిన్. ౧౫౩

సీ॥ ఇవిగదా దుక్కికై దువ సంకురవతమ్మి
కంటివాల్గెరల బొక్కసములయ్యె
నివిగదా మువ్వేల్పుటిక్కనౌ కరెవాక
ధరిరేకరంగ పాత్రంబులయ్యె

నివిగదా నాలనెల్ఁతవర రాజవరాంధ్ర
గడుసుగుబ్బలకుఁ గెందొడవులయ్యె
నివిగదా తెలిమావురవుతు సంతుపిసాళి
దొడసజ్జఁ బవళించు నొడయలయ్యె
నివిగదా యంటి తెఱఁగంటి యింటివింటి
దంటదలనంటి పలిగుంటి గెంటుమింటి
జల్లులకుఁ దల్లులుగ నుల్లసిల్లెఁ దొల్లి
యనఁగనగు శౌరి చిన్నారియడుగు లమరు ౧౩౪

చ॥ హరికరపాదశేఖరనఖాళులు తారలసప్తవింశతిన్
మఱి యభిజిత్తునున్ శుచిసమన్వితులౌట సురార్యశుక్రులం
దిరము సమస్థితిన్ గనఁగఁ ద్రింశతియై కనుపట్టె నౌఁగదా
సరియె రమేశునంగముల సంగతిచే ననురక్తి మించుచున్. ౧౩౫

ఉ॥ ఆ హరిదేహరోచులకు నా హరినీలము లోడుటం దృణ
గ్రాహులుగాఁగఁ గాంచి సమరంబులనోడి విరోధులుం దృణ
గ్రాహులునై గుణగ్రహణకౌశల మందిరి యౌఁగదా గుణ
గ్రాహులు గారె చిక్కినను కాలగతిం బ్రతిపక్షు లెంతయున్. ౧౩౬

కం॥ దానవమానవతీబృం
దానవ మానవదురోజహారిమకరికా
దానవిధి విహితమే కద
దానవదళనునకు మకరదళనుండగుటన్. ౧౩౭

కం॥ రాజుల సమస్తదేశవి
రాజుల నింద్రాదిదిగధిరాజుల నతిఘో

రాజుల గెలిచె నతులుగా
రాజిల హరి యావిభుండె రాజిలనన(గన్, ౧౪౮

సీ॥ తను దేవతాభావమున(గొల్వ వాంఛించు
భూపాలు ధర్మస్వరూపి(జేసి
తను నెల్లవేళ మిత్రత(గూడి వర్తించు
విమలశీలుని సదావిజయు(జేసి
తను భక్తితో(డ వేడిన దీను నైశ్వర్య
మెనయించి ధరణీసురేంద్రు(జేసి
తను నాత్మమూర్తిగా మనసున నీక్షించు
విజ్ఞాననిధి మహావిదురు(జేసి
యాశ్రితశ్రీ సముద్వహనాప్తి నెఱప(
గంకణముగట్టి ఖలజిహ్మగ ప్రశస్తి(
జెఱుప ధ్వజమెత్తి ద్వారకాపురి వసించి
యేలె జగముల హరిలీల లెన్న(దరమె, ౧౪౯

కం॥ ఈరీతి నీతిదైతే
యారాతిని రీతిగా జనావనభూతిన్
మీఱి సుఖస్థితి నొకనా(
డారూఢప్రీతిమతి సమాదృతి నెఱయన్. ౧౫౦

కం॥ ఇంద్రప్రస్థపురంబున
కింద్రప్రస్తరనిభుండు పేంద్రుడు(డు కరుణా
సాంద్రత నింద్రతనయు ని
స్తంద్రనయున్ విజయు(జేయ(దా(జనువాంఛన్. ౧౫౧

సీ॥ తన చిత్తమునఁ గ్రొత్తనసలెత్త నెనరొత్త
ధర్మజాదులఁజూడఁ దలఁపుదలఁచి
తన సొంపుఁదనమింపుగను పెంపునొనరింపు
గతినంగరాగ శృంగార మెనసి
తన డాలుననడాలుగొనఁజాలు ననఁజాలు
లలితభూషాంబరావళులు దొడఁగి
తన కేల ననుకూలతన క్రేల ఘనలీల
నరిదరాసిశరాసనాదు లూని
యూరడించినవారల నూఱడించి
యలవరించిన చెలులదోనలవరించి
వీటివారాది యుడిగెముల్ వీటివారు
శూరకులులంటిరాగ నా శూరకులుఁడు. ౧౬౨

మ॥ ప్రమదోద్యద్బలమైన సైన్యమును ధారాధూఢి నుల్లంఘితా
క్రమముగాఁబొల్చు బలాహకంబు మఱియున్ రమ్యోర్మికావర్తసం
క్రమలీలందగు మేఘపుష్పమభిరామస్ఫూర్తినొ సూర్యతే
జము సుగ్రీవమునాఁ దనర్చు హయరాజశ్రీలఁ బెంపొందుచున్. ౧౬౩

కం॥ మాతంబూఁతగ నాతటి
నేతెంచెను సుధకు నేటి కేటికని సురల్
భీతిల భుజగారాతిని
కేతనముగఁ దనరు తనదు కేతనము దగన్. ౧౬౪

సీ॥ హీరసారసరాగ పూరితద్యుతితమో
నుదముతో చక్రసంపదలు దిరుగ

భూరిమహాచలస్ఫూర్తి నఖిలభార
　　భరణాఢ్యమైన కూబరము దెలుఁ
దన మణిప్రభలనెంతయు ననంతవిభూతి
　　మెఱుఁగొప్పగొప్ప చప్పరము దొఱయ
శ్రుతిహిత సంఖ్యాత గతిపదక్రమసిద్ధ
　　హరులును ఖగవృషభాంక మలర
చారుతారూఢి విపులాప్తి మీఱు సౌరు
దేరు గడిదేరు వడిదేరు తేరుదేర
ననఘువిధి దారకుండు దా ననుపమగతి
నలరెనచటఁ బురారినా నమ్మురారి. ౧౬౫

కం॥ ఈరీతిఁ దేరు జేరి ము
రారాతి సనన్ హృతామరారాతి యఙా
తారాతి యూరిదారిన్
భేరులు భోరుకొనె రిపులు భీరులు గాఁగన్. ౧౬౬

మ॥ పురముల్ గోపురముల్ సరఃబులు ఝరఃబుల్ ప్రాంతరంబుల్ వనాం
తరముల్ ఘోషములాత్తఘోషములు గానల్గోనలున్ రత్నసుం
దరముల్ కందరముల్ నదుల్ నిధులు గొండల్ దండలందత్తదా
కరమార్గంబులు దుర్గముల్ గనుచు మార్గశ్రీలలో శౌరియున్. ౧౬౭

కం॥ కానుక లేనిక లాదిగఁ
బూనుక మానక యనేకభూనాథులు రా
వానిఁ గటాక్షింపుచుఁ బ్రభు
వాని కటాక్షణపదవి నధుగుచ్చుఁ బదవిన్. ౧౬౮

చ॥ యమున నఘవ్యపాయమున నభ్రగమోచిత వీచికానికా
యమున వినీలతోయమున నాతతపత్రి కులావళీకులా
యమునఁ దటీసహాయమున నంబునిమజ్జనసిద్ధముక్త్యుపా
యమున నెసంగుదానిఁ గని యానదిఁ జేరె మురారి యంతటన్. ౧౬౯

కం॥ ఆ కాళిందీపతి దా
నా కాళిందీపయోవిహారస్నాన
స్వీకృతి దానికిఁ బ్రతిభా
శ్రీకృతి నతిశయముగాఁగఁజేసి చని యటన్. ౧౭౦

కం॥ ఇంద్రప్రస్థ పురస్థలి
నింద్రప్రస్థితి వసించి శ్రీశుఁ డలరిచెం
జంద్రాగతిబలెఁ దన శుభ
సాంద్రాగతిఁబొంగు బంధుజనసింధువులన్. ౧౭౧

వ॥ అంత ౧౭౨

సీ॥ తన గౌరవావృత్తిననురక్తి దగుటచేఁ
గుంతి నార్యాదృతిఁ గొంత నెఱపి
తన వీక్షణముల సంతతికిఁ బాత్రంబౌట
ధర్మజు రాజవర్తనలఁ గాంచి
తన గుణఖ్యాతికి ననుమోదపరుఁడౌట
భీము సదాగతి ప్రేమఁ సేసి
తన సహజాప్తత దనరారి యుండుట
నర్జును సంబంధతాప్తిఁ గలసి

తనదు నాసత్యగతి నెన్నఁదలపు గనుటఁ
గవల నియమస్థితికిఁ జాల గారవించి
తనదుపేరన గణియింపఁ దనరియుంట
నపుడు కృష్ణుండు ద్రౌపది నాదరించి ౧౨౩

కం॥ హితులఁ బురోహితుల ధరా
పతుల సుతుల నతులగతులఁ బతిదేవతలన్
సతుల గుణవతులఁ దగుసం
స్తుతులఁ నతులఁ దేల్చె బహుమతుల బహుమతులన్. ౧౨౪

చ॥ సనయ తనంతవారలు వెసం దనువిందను ప్రీతి నిల్పగా
నెనరునఁ గొన్నినాళ్ళచటనే హరి దా వసియింప నొక్కనాఁ
డనలుఁడు నొక్కచో హరియు నర్జునుఁడుండఁగఁ గాంచి వారలం
దన కమరేంద్రు ఖాండవ వనంబును నాహుతివేఁడు వేడుకన్. ౧౨౫

సీ॥ అసమప్రభావృత్తి నలరి సప్తవ్యాప్తి
వితతమై తగు శిఖావితతితోడ
మూడుమూర్తులు జోడుగూడి వచ్చినలీల
బహువేదిరీతి రూపంబుతోడ
పటుసదాగతిమైత్రిఁ బ్రబలి పంకవనాళి
బొరినేర్చు నిజతపఃస్ఫురణతోడ
నటఁ బూర్వమెన్న రెండవదేవుఁడో యనఁ
బొలుపుమీఱు మహావిభూతితోడ
నధ్వరముల విహారయోగ్యప్రసిద్ధి
యాజకులకెల్ల ముఖ్యపూజ్యత వహించి

స్రుక్స్రువవ్యజనాదులు చే గ్రహించి
వెలయు శుచిమూర్తి శుచిమూర్తి విప్రుఁడగుచు. ౧౭౬

కం॥ ఆ కృష్ణులఁ బ్రార్థించి ని
జాకాంక్షిత మెఱుఁగఁజేయ నా సుశ్లోకుల్
లోకనుత జాతవేద
స్వీకృతవాంఛాప్రదాన సిద్ధాశయులై. ౧౭౭

చ॥ కరుణ సహాయమూన్ప హరి గాండివి ఖాండవ మప్పురందరుం
దురమున లెక్కఁగాఁగొనక దుర్జయుఁడై హుతభోక్తకాహుతిం
బఱపఁగ నవ్వనిన్మయుఁడు పావకదాహము నోర్వకెంతయే
భరమున వేఁడ బ్రోచె మయుఁ బార్థుఁడు శౌరి యనుజ్ఞనంతటన్. ౧౭౮

కం॥ నియతి ధనంజయుఁడు ధనం
జయునకుఁ దగుపస్తువొసఁగి జనహృతదహనా
మయుఁడగు మయుఁ దన్నరునకు
మయసభ యనుపేరి దివ్యమయసభ నిచ్చెన్. ౧౭౯

కం॥ అంతఁ దనంత మురాంతకుఁ
డంతకసుతుఁడనుప ననుపమైశ్వర్యముతో
నెంతయు నిజనగరికిఁ జన
నంతట నమ్మయుఁడు చింతితాంతరుఁడగుచున్. ౧౮౦

కం॥ నరుఁడుండ నేమి వైశ్వా
నరుఁడుండఁగ నేమి మీద నను బ్రోచుటకా
హరికరుణాపరిణాహ
స్ఫురణాదరణాప్తి గాదె సూచకమనుచున్. ౧౮౧

ఉ॥ చేరి మయుండు వేఱయొక చిత్రసభన్ హరికిచ్చుబుద్ధిచే
ద్వారకకేఁగి యందు దనుజాంతకు నొక్క సభాంతరంబునం
దారయఁజొచ్చి యచ్చట మహాద్భుతసూత్రవిహారి శౌరి మా
యారచితప్రభావమున నాత్మగమాగమదుర్గమస్థితిన్. ౧౮౨

సీ॥ ఒకయెడఁ గాసారనికరారచనఁ గాన
కూరక చని వాని వారి దడియు
నొకజాడ నతిగూఢనికటగాఢాగ్ర భి
త్తిక ద్వారమని దూరుమొకము గాడ
నొకచెంతఁ దెలివింతటికి వింత యని కొంతఁ
జొచ్చి చీకటి హెచ్చ ఱిచ్చనుండు
నొకచోట బహుకవాటకవాటమని దాట
గమకించి తెరు వెఱుంగక భ్రమించు
నొకటఁ గనిపించు జనమంచు నొగిఁ జలించు
నంచుఁ బాంచాలికలఁగాంచు ననుసరించు
తన సభ నొరుఁడు భ్రమియించు దారిదిరుగు
హరిసభను విభ్రమముగప్పి యసురశిల్పి ౧౮౩

వ॥ ఇవ్విధంబున నివ్వెఱం జరింపుచు మఱియును ౧౮౪

చ॥ వెడలుతెఱుంగెఱుంగ కతివిస్మయముని భయమంది సిగ్గు పెం
పడర మయుండు విశ్వమయుఁ డచ్యుతుఁ డవ్విభుమాయ బ్రహ్మయుం
గడవఁగలేఁడు మాదృశులకా కనఁబోలుట యంచు నెంతయేఁ
దడవుచుఁ దాను దేఁదలచు తత్సభమాటయ వీడి యంతటన్. ౧౮౫

కం॥ ఒకదిన మా సభలోఁ దన
కొకయేఁడ్తె తనర వనరుహోదరుఁ గరుణా

మకరాలయు హరి నయ్యహి
మకరాలయునెన్న నతని మన్నన గలుగన్. ౧౮౬

కం॥ ఆ దివ్యసఖాంతరమున
శ్రీదయితునిఁగాంచి దనుజశిల్పి యనల్పా
మోదరమ నిట్టులను దా
మోదరునకు వినుతిసంభ్రమోదయమతియై. ౧౮౭

కం॥ నేనేమి యొసఁగఁదలచిన
నానాచిత్రతఁ గనుంగొనఁగ నవియెల్లన్
నీనగరిఁ గలిగియున్నవి
దాన న్నేనొసఁగు చేది దానవభేదీ ! ౧౮౮

కం॥ పావకశిఖ ననుఁ బ్రోచితి
కావున నే మీకు భక్తిగావించెద నీ
రైవతకాచలసానుత
లావని నొక కేళివని దయారత్నఖనీ. ౧౮౯

గీ॥ అనుచు విజయసఖుని యనుమతి గైకొని
ద్వారకాసమీపధరణియందు
హరికిఁ గేళిశైలమగునట్టి రైవత
శిఖరిశిఖరసానుసీమఁ జేరి ౧౯౦

సీ॥ సుమనస్స్థితి నభీష్టసుఫలపూర్తి నెసంగు
సురసాలపాళి భాసురమునగుచుఁ
గిన్నరప్రముఖవిశ్వోన్నతక్రీడలఁ
బటుశివామోద సాఫల్యమగుచుఁ

గమలాకరవిభూతికలితపయస్సింధు
వృతనగాంచితరీతి వితతమగుచు
నజరతాహేతుభవ్యామృతరసయుక్త
వస్తుసంగతి దివ్యవసతియగుచు
శక్రునందన మర్కేశు చైత్రరథము
వరుణు బుతుమంతమును దేవ వనచయంబు
సమముగ నొనర్చె రైవతశైలసీమ
నంచితారామమొక్కటి హరికి మయుఁడు. ౧౯౦

సీ॥ రతిమనోహరకేళిరచనానుకూలమై
దట్టంపుఁదమి నింపు దంపతులకు
సకలేంద్రియానందసంధానహేతువై
యపుడ తాపముఁబాపు నధ్వగులకు
బహుదివ్యపరిపక్వఫలపుష్పసులభమై
వలయుకోర్కెలు గూర్చు వాంఛకులకుఁ
జిత్రరమ్యనికుంజసీమాభిరామమై
లీల ముచ్చటలిచ్చు ఖేచకులకుఁ
గనకకమలము రత్నసైకతము రజత
కైరవము దివ్యహంసమై కనినమాత్రఁ
దృప్తినొసఁగు నా సుధాసరోదేశమునను
నంద మొనరించు జనమున కవ్వనంబు. ౧౯౧

కం॥ చలువయు వేడిమి తమముం
దెలివియు దలఁచినవె కలుగు దివ్యతరులతా

వశిమహిమ వెలుఁగుచుం గన
నలరుం దద్వనము సుఖవహనజీవనమై. ౧౯౩

కం॥ ఆ వనరాజోదరమున
కా వనజోదరుఁడు దక్క నన్యులు జేరం
గా వెఱతురు భయగతులై
దేవవితతులైన వాసుదేవుని యాజ్ఞన్. ౧౯౪

వ॥ ఇట్లతివిస్మయంబుగా మయుండయ్యుపవనంబు నిర్మించి చనుటయు. ౧౯౫

ఉ॥ అంత బలారి ఖాండవవనావనదక్షుఁడు గాఁక నాకలో
కాంతరసీమఁజేరి మునుపవ్వననిర్మితివేళ గాంచి తా
నెంతయు విశ్వకర్మ శిఖి కివ్వనజాతుఁ డిచ్చుఁ గా
లాంతరమైన నంచుఁ దనకప్పుడె చెప్పుట లోఁదలంచుచున్. ౧౯౬

కం॥ అపరాధినైతి హరికే
నపరాధమబుద్ధి నకట యని సురపతి నా
కుపకారి శౌరి యతనికిఁ
గృప రా నుపహార మిచ్చి హెచ్చెద ననుచున్ ౧౯౭

కం॥ తనకుఁగల దివ్యవస్తువు
లనేకములు వింతవింత లగునవి భువిలోఁ
గనుఁగొన నెయ్యెడ లేనివి
గొని యనిమిషభర్త నరసఖునిఁ గనుఁగొనఁగన్. ౧౯౮

గీ॥ ద్వారకప్రవేశ మొనరించి తత్పురంబు
నందు నింటింటఁ దాఁ దెచ్చినట్టి వస్తు

చయములన్నియుఁ గాంచి విస్మయముఁ బెంచి
శౌరిశుద్ధాంత మటుఁ జేరి శైలవైరి. ౧౯౯

కం॥ హరినగరివస్తువితతికి
నరయ సహస్రాంశమైన యాత్మార్థంబుల్
సరిగామి నగారియు మది
సురగాధిపశయనుమహిమ కోహో యనుచున్. ౨౦౦

ఉ॥ అన్నియు మాని దేవపతి యచ్యుతుఁగాంచి తదంఘ్రిపాళికిన్
నెన్నుదురాన మ్రొక్కి హరి! నేనపరాధిని ఖాండవంబు మీ
రున్నరుఁడున్ హుతాశనున కాహుతి గూర్పగ దర్పమూని నేఁ
బన్నిన దుష్టచేష్ట నగు పాపముఁబాపు కృపాపయోనిధీ! ౨౦౧

గీ॥ అనుచు విన్నప మొనరించి యనుసరించి
సన్నుతించినఁ జాలఁ బ్రసన్నుఁడగుచు
నముచిదమనున కనియె నా నందసూతి
సముచితమృదూక్తిమాధురి సాధురీతి. ౨౦౨

కం॥ సోదరుఁడవు భయభక్తిర
సోదరుఁడవు నీవటంచు నురుకరుణ విలా
సోదరుఁడగుచునుఁ దామర
సోదరుఁ డవ్వజ్రి హర్షయుతుఁజేసి తగన్. ౨౦౩

కం॥ నీ కోరిక నే నెఱుగుదుఁ
బాకారిక కొదవయే యుపాయనములకున్
నాకమునఁగల పదార్థ మ
నేకము గలదిచట నివియు నీయవి గావే! ౨౦౪

వ॥ అనిన నింద్రుం డుపేంద్రునకుఁ బునఃప్రణామం బాచరించి స్వామీ ! నే మీకు సభక్తికంబుగా యథోచితోపచారం బొనరించెద ననుగ్రహింపవే యని యిట్లనియె. ౨౦౫

కం॥ మయవిరచితవనమున వి
స్మయకరములుగాఁగ దివ్యమయములగు లతా
చయముల నునిచెదనని ఫణి
శయనుని వేఁడుకొని యతని సమ్మతి నంతన్. ౨౦౬

కం॥ నందనవనమునఁగల హరి
చందనముఖనిఖిలవస్తుసమితి యశోదా
నందను క్రీడారామము
నం దనరిచి నగరి కపుడ నగరిపుఁ డరిగెన్. ౨౦౭

వ॥ అంత నవ్వనాంతరంబు దొంటికంటె నాహ్లాదప్రదం బగుటయు. ౨౦౮

గీ॥ అది మొదలుగాఁ దనంత మురాంతకుండు
ప్రియవధూటులు వెంటరా రెంట మూట
వచ్చిపోవుచు నయ్యుపవనమునందు
నుచితకేళి సుఖింపుచు నుండునంత. ౨౦౯

గీ॥ అప్పుడొకనాఁడు వసుదేవుఁ డాత్మభగిని
యైన శ్రుతకీర్తి సాత్వతి నరయుటకునుఁ
గేకయుని పట్టణంబున కేకతమునఁ
బ్రియకుమారుని గదునిఁ బంపిన నతండు. ౨౧౦

కం॥ ఆ యూరం గాంచనమణి
కేయూరాంచితుని దృష్టకేతుని జనతా

గేయునిఁ గైకేయుని శుభ
కాయుని గుణమణినికాయుఁ గనుఁగొని యంతన్. ౨౧౧

మ॥ తమ మేనత్తను నత్తజిన్ విమలచిత్తన్ సాత్వతిం గేకయో
త్తమభూభృత్తమమత్తకాశిని నుదాత్తం జూచి తా వచ్చి వే
గమ రత్నాంగదుఁ దగ్గఱం దచటి వేడ్కల్ దండ్రికింజెప్పి య
క్కమలాక్షుం గని యేకతంబ తగు యోగక్షేమముల్ సెప్పుచున్. ౨౧౨

కం॥ ఆ కైకయపురమునఁ గల
లోకైకవిలాసవతులలో నృపతనయా
లోకములోపలఁ దనయా
లోకమునకు నతివిచిత్రలోలత దోపన్. ౨౧౩

గీ॥ భద్రనాగగమన భద్రనాలగమన
మేనయత్తతనయ భూసుతనయ
కేకయేంద్రుకన్నె కే కన్నియలు సాటి
కోటివారు భువనకోటివారు. ౨౧౪

పంచచామరము:— వినంగనంగ భద్రకున్నవీనమైన మేని తీ
వి నంగనం గణింపలేరు వేఱుగాఁగ మాఱుదే
వినంగ రంగదుజ్జ్వలాప్తిపీడు జేతురేమొ తె
ల్వి నంగరంగవైభవాప్తి విద్వదాళి దా వినన్. ౨౧౫

కం॥ అమ్మమ్మ తావి యమ్మరు
నమ్మమ్మగఁజాలు మోవి యమ్మధురసపా
కమ్ము వెడబలుకులీవి ఁబి
కమ్ము కురుల సిరులు తేటికమ్ము గణింపన్. ౨౧౬

గీ॥ మిన్నుచెన్నుఁ దన్ను నన్నువసతికాను
మించుమించు మించు మెలఁత మేను
తూపురూపుఁబాపు నేపునఁ జెలిచూపు
మావిమోవిఠీవి మగువమోవి. ౨౧౭

కం॥ అమ్ములకుం జెలిచూపు చ
యమ్ములకుం జలిమివాడి యందమ్ములకుం
దమ్ములకుఁ దమ్ములకుం
దమ్ములకదరదపదములు తరుణీమణికిన్. ౨౧౮

కం॥ ఒకయేటఁ జిక్కె మీనము
నొకనెలచేఁ జిక్కెఁ బద్మమొకపగటింటన్
వికలతఁ జిక్కెం గుముదము
సకి నయనసమంబులగునె జడగతు లెపుడున్. ౨౧౯

కం॥ పలుకులు సిలుకల నేలుం
గలకలమను నవ్వుమోముకళ లద్దంపుం
దళుకుల నేలుం గపురపు
పలుకుల నేలుం గపోలఫలకము లహహా! ౨౨౦

చ॥ కలికికి పొంబసింబెసరి గాయలు వ్రేళ్ళు మిటారిగుబ్బలా
చెలువగు నిమ్మపండ్లు రుచిఁజిక్కెడు వాతెర దొండపండు మె
చ్చుల చుబుకంబుదంబు నునుసొంపుల మామిడిపండు పల్కులా
యలరెడి తేనెపండ్లగుట నంగము కల్పకవల్లి గావలెన్. ౨౨౧

కం॥ దాని సొగసునడకలు నల

దానిజిగిఁ జూపు సిరిగల
దాని జిగింజూపు జిలుకు తళుకుం గలిమిన్. ౨౨౨

కం॥ చతురాస్యపంచభూతా
యతసృష్టిన్ మేలుజూడ నాద్యంతము లా
సతి కటిమధ్యములే కద
సతత మనంతానుభావ సంగతిఁ గనుటన్. ౨౨౩

శా॥ సారంగంబు హసించు మేచకకచాంచచ్చాకచక్యంబునన్
సారంగంబు హసించు నీక్షణరుచాసౌభాగ్యభాగ్యంబునన్
సారంగంబు హసించుఁ గంఠనినదస్వారస్యవిస్ఫూర్తులన్
సారంగంబు హసించు యానగరిమం జంద్రాస్య సాంద్రస్థితిన్. ౨౨౪

మ॥ గతి మత్తేభము నాస చంపకముగిం గ్రైశ్యంబు కందంబు సం
గతవాక్యంబులు మత్తకోకిలలు దృక్ప్రాండిత్య మయ్యుత్పల
ద్యుతి మో మంబురహంబు దేహరుచి విద్యున్మాలిగా మానినీ
తతవృత్తస్థితు లెన్నఁగాఁ దరమె తద్వాగ్జానికైనం దగన్. ౨౨౫

గీ॥ కుంభకుచ మీనలోచన గోనితంబ
యబ్జధామాస్య హరిమధ్య యళిశిరోజ
చాపసుభ్రూయుగళ నక్రజంఘ యతుల
కన్య సరసక్రియలరాశి గాదె జగతి. ౨౨౬

కం॥ లక్షణముల శుభరోహిణి
యక్షీణస్వాతిభూతి హస్తాంబుజ ధీ
లక్షితచిత్త సదుత్తర
నక్షత్రపుమొలక గాదె నాతి విభాప్తిన్. ౨౨౭

వ॥ మఱియును ౨౨౮

చ॥ అళిరుచికొప్పుఁ గొప్పు శశియందుర మందిరమోము మోము చం
చలసమమేను మేను లకుచమ్ములలీలకుచమ్ములింపు సొం
పలరెడుమోవి మోవిగడునన్నువ మిన్నువ గౌనుగౌను నా
వెలఁదికయౌరె యౌరెదగు వేమఱు నా మరుచేతిహేతిగన్. ౨౨౯

కం॥ రతనాలదొంతి వింతగు
రతినాయకుదంతి కడునెఱాకుందనపుం
బ్రతిమే కద కాంతి భళీ
యతివలమేల్బంతి యింతి యభివర్ణింపన్. ౨౩౦

వ॥ కావున ౨౩౧

కం॥ మేనత్త కన్నె మించున
మేనత్తగణాలువన్నె మీకది చెలియై
మేనత్తం గాఁజాలిన
మేనత్తంగాని వానిమేకొను గెలువన్. ౨౩౨

గీ॥ పద్మదృశ నీలకచ మహాపద్మవదన
శంఖగళ కుందరదన కచ్ఛపపదాగ్ర
వరమకరజంఘ జెందనీసిరి ముకుంద
యట నవస్ఫూర్తి నిధిలాభ మందినటుల. ౨౩౩

గీ॥ వసుధ శృంగారసారప్రవాహసరణి
నతను తుంగాయతశ్రీల నధిగమించి
వెలయునది భద్ర యా కృష్ణవేణిఁ గలయఁ
గలుఁగు నీకు విలాసస్సాగరత శౌరి. ౨౩౪

కం॥ అని చూపి చూపి చెప్పిన
యనుజుని వచనములు విని గదాగ్రజుఁ డా జి
వ్వని నెపుడు జూడఁగలుగునొ
యని యువ్విళులూరుచుండె నా సమయమునన్. ౨౩౫

సీ॥ సురసాలసమశీల సురసాల తరుజాల
సరసాలవాలపరిసరంబు
మలయాగతటభాగనిలయాగమాభోగ
వలయాగతసదాగతిలసితంబు
వనితాజనసమాజజనితాజరమనోజ
జనతాజయవిరాజదనునయంబు
సురతాంత సునితాంత పరితాంత సదుదంత
భరితాంతరసకాంతవరచయంబు
గహనసహచర సహచరావహిత మహిత
పికచరుచికుల విచికల సకలవకుళ
విసరమధురస మధురసదసమకుసుమ
సముదయము బొల్చె మధుమాససముదయంబు. ౨౩౬

సీ॥ పరపర్వవిస్ఫూర్తి వనరాసు లుప్పొంగె
దగువిధిఁ జంద్రుఁ డుత్కర్ష మించె
ధర్మాశఁ గనె జగత్ప్రాణధారారూఢి
యతనువైభవలీల లతిశయించె
సుమనస్సమూహముల్ సొంపుచే నింపారె
జగతి సాఫల్యంబు సంగ్రహించె
శుకముఖద్విజరాజసూక్తులు విలసిల్లె
సారసస్థితి హంసచయము లమరె

యోగవితతికి నానంద ముదయమందె
వేడ్క దనుజాతి హరణప్రవృత్తి యనుచు
సకలజగములు గణుతింప సరసరీతి
భూరిగతిఁ బొల్చు మాధవాభ్యుదయమహిమ. ౨౩౭

శా॥ శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనోవ్యాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావనివిభుండై మాధవుండొప్పె నౌ
శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనోవ్యాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావని విభుండై మాధవుం డొప్పడే ! ౨౩౮

కం॥ పేరు వహించి వసంతుఁడు
సౌరభ్యము గాంచఁ దత్ప్రసవసంతతియున్
సౌరభ్యము గాంచెను భళి
యారయ సత్పురుషకులము లట్టివె కావే ! ౨౩౯

సీ॥ కలరవంబుల రకంబులఁ బికంబులు గేరె
రమణఁ గీరములు బేరములు బారె
పొదలు పూఁబొదలు సంపదల సొంపలరారె
జాతభీతిని జాతిరీతిదారె
పొలుపొంద సుమబృందముల మరందము లూరెఁ
దద్బిందువుల మిళిందములు సేరె
మరుహేతి విరహిమర్మములు బిమ్మర దూఱె
శమనదిగ్వాతపోతములు వాఱె
రవి రవళిదేరె పథికధైర్యములు జాఱెఁ
దాప మేపారె జనము శీతలము గోరె
సుమరజము గూరె వనవిహారములు మీఱె
మాఱె శిశిరంబు బెంపారె మధుదినంబు. ౨౪౦

ఉ॥ చందనశైలసానువుల సందులఁ జల్లని మల్లికాలతా
మందిరసీమలన్ రతిసుమాళములం బయికొన్న దేవతా
మందమరాళగామినుల మైవలపుంజెమటల్ హరింపఁగాఁ
బొందుగ వీచు వీవనలఁ బొల్చి చరించె సమీర మత్తఱిన్. ౨౪౧

కం॥ హెచ్చిన కూర్మి వసంతుఁడు
నెచ్చెలియై రా విరాన నెమ్మి నకీలుల్
హెచ్చరికఁ దెలుప మదనుఁడు
వచ్చెం జయమంద విరహవచ్చయమందన్. ౨౪౨

కం॥ మాకంద మాకరందర
సాకరసీకరపరంపరామోదపరీ
పాకవశోన్మదమధుకర
పాకము లమ్మరుని నల్ల బిజయనఁ దిరిగెన్. ౨౪౩

కం॥ నెఱితెక్కకొనలు మొనలుగ
సరదళికులకములు నాయసపు ములుకులుగా
శరముల సరులగు విరులన్
మరుతూణములనఁగఁ దనరె మధువనవనముల్. ౨౪౪

కం॥ ఆ వనములఁ గీరావళి
యావళితగతిన్ భ్రమించునందం బలరెం
గావా తిరిగెడు మారుని
మావా లన నపుడు వికటమండలగతులన్. ౨౪౫

కం॥ ఆ విరులు గళ్ళెములుగాఁ
బావనచలనంబు గమనభావముగాఁ బ
త్త్రావళి పల్యాణములుగ
మావు లమరె నపుడు మరుని మావులలీలన్. ౨౪౬

సీ॥ పద్మినులాసవపరిపూర్తిచే మించి
మధుపాళికేళికై మలయుచుండ
ఘనతరుల్ విటపసంగతులఁ జాల నెసంగి
పరలతాతనుయుక్తిఁ బరిఢవిల్ల
బహుసుమనస్తతుల్ పల్లవావళిఁ గూడి
గడకైనకొమ్మలఁ గలసిమెలఁగఁ
గూత పంచమవృత్తి గొని వనప్రియరాజి
గణికాప్తి పత్రభంగము లొనర్పఁ

గృతరజోవ్యాప్తి మంచి వారినిఁ గలంచి
జాతిహీనతఁ బెంచి కుజాతి నించి
యతిశయించి తపఃస్ఫూర్తి నపహరించి
మధువిభుం డాత్మవిభవైకమహిమఁ దెలిపె. ౨౪౭

సీ॥ నిండుచల్వలుదేఱు పండువెన్నెలనీరు
చండాంశురుచితీరు సంఘటించెఁ
గలయ మెల్లనఁ బాఱు మలయానిలము సౌరు
విలయానలముతీరు వెగటునించె
కలకలమ్ములఁజేరు నళికులమ్ముల చేరు
చిలుకుటమ్ములు తీరుగలేక మించె
మిసమిసమ్ములమీఱు కిసలయమ్ములమారు
నసిచయమ్ములతీరు నావహించె

సంతతామోదలహరీ నిశాంతమగు వ
సంతము దురంతకల్పాంతసమయమయ్యె
నంత రతికాంతలతికాంత కాంతకుంత
తాంతహృదయాంతలై యున్న కాంతలకును, ౨౪౮

పారిజాతహరణశ్లేష :—

చ॥ ధర మధుహారిలీలగొనఁ దా సురసాలముపై మరుద్వరుం
డురుసుమనోదశోద్గతుల నూన్పఁగఁ గృష్ణశిలీముఖావళుల్
మెఱసె దివిం దదీయజవలీల సనంగ నపూర్వవైఖరిం
బురిగొని వచ్చి తత్తరువుబూన్చె నటం బ్రమదాలయంబునన్. ౨౪౯

అక్షరద్వయ కందము :-

కం॥ కోకిల కలకలలీలలఁ
గేకుల కేకలఁగులాళికిలకిలలకళా
కాకలికేళాకూళుల
లోకాళులు కేళికళికె లోలాకులలై. ౨౫౦

కం॥ సవములు భూసురులకు నా
సవములు నళివిసరములకు సరసవసంతో
త్సవములు జనులకు సతతో
త్సవములుగా నమరెఁ గుసుమసమయముల మహిన్. ౨౫౧

కం॥ ఆ మధుదినమున నొకనాఁ
డా మధుకులనేత ప్రాతరారంభమునన్
నేమంబు దీర్చి యిష్ట
స్తోమంబులతో భుజించి సుఖమున నంతన్. ౨౫౨

సీ॥ పసిఁడితాయెతల సొంపెసఁగ రుక్మిణి బూన్చు
సిగదండ విరిదండ సొగసుబాఱ
ముద్దుమోమునఁజొక్కముగ సత్య మునిగోటఁ
దీర్చిన కస్తూరితిలక మమరఁ

జనుదోయి పస పంటుకొని ఘుమ్మురన జాంబ
వతి సవర్చిన వల్లెవాటు మెఱయ
వలఁతిగాఁ గాళింది యలఁదిన పచ్చక
ప్పురపుగంధము మేనఁ బరిమళింప

గంధవొడి సొంపుగా మిత్రవింద పూయ
గళమున సుదంత హారసంఘములు గూర్ప
రాధ చేదండఁ జుట్టఁ బైరమణులెల్ల
నింపు సవరింప హరి యలంకృతుఁడు నగుచు. ౨౫౩

వ॥ మఱియును ౨౫౪

సీ॥ చిన్నారి చెలువంపు చికిలియొంటీల పొం
కము తీవగా భుజాగ్రముల నెరయఁ
గొఁదమచుక్కల సిగ్గుగొను ముత్తెములు కంఠ
సరణి బంగరుగుండ్లసరుల దొరయ
నుదయారుణద్యుతు లుప్పొంగ నురమునఁ
గౌస్తుభమణిపతకంబు మెఱయ
రాజ్యభారధురంధరంబౌ కరంబున
నమితరత్నాంగుళీయకము లొరయ

రాజకోటీర రత్న నీరాజితాంఘ్రి
కళలు దులకించు పరభయంకరశుభాంక
గండపెండెరదాకచక్యములు బెరయ
ధారుణి మహేంద్రుఁడన మీఱి దానవారి. ౨౫౫

గీ॥ చలువ చెలువారు నెలరాల చప్పరాలఁ
గుప్పఁగారాలఁ గ్రొవ్విరుల్ కుసుమశరుని

తగిన కూటంబనాఁ బొల్చు నగరితోట
లోపలిహజారమునఁ గొల్వుఁ జూపె శౌరి ౨౫౬

వ॥ అయ్యవసరంబున ౨౫౭

కం॥ వనమాలికడకు రైవత
వనపాలురు వచ్చి ప్రీతి వచియించిరి త
ద్వనపాళీసునగాళీ
ఘనకేళీమేళనేచ్ఛ గలుగఁగ నిటులన్, ౨౫౮

కం॥ దైవతవరదైవతగిరి
భావితమయరచితమగుచు భాసిలుఁ రుచి నిం
పావనగతి పావనగతి
పావనవృతి నలరు జగతి ప్రాణపదముగాన్. ౨౫౯

ఉ॥ అచ్చటి మాధవోద్గమము లచ్చటి హంసగమప్రవర్తనం
బచ్చటి నీలకంఠగతి యచ్చటి పుష్పవదాగమోచ్ఛ్రయం
బచ్చటి శక్రయక్షవరుణాదిక దివ్యతరుల్ వసించుటల్
నిచ్చలు నే వనిం గలవు నీదు మహావనలీల దక్కఁగన్. ౨౬౦

కం॥ మహితరసంబుల సుమనో
వహితరజంబులనుఁ గాలువలు గనిమలుఁగా
విహితగతి నెఱపి మాకున్
సహచరములు నయ్యె నచటి సహచరచయముల్. ౨౬౧

కం॥ అలివేణులఁ బికవాణులఁ
బులినశ్రోణులఁ బ్రవాళపుటపాణుల న
య్యలరుంబోణుల మాధవ
యలరున్ వనరమ భవత్సమాగమవాంఛన్. ౨౬౨

సీ॥ బహువిహితాభీష్టఫలపాళిఁ నీఁజాలి
యది మధూదయముల ముదముఁ జేయు
సుమనోవిశేషాత్తహిమవారిపూరమై
యవి వేసవులఁ బ్రేమ నలవరించు
బలునింపుగల జొంపములు మేడలై కూడ
నది తొల్కరుల హర్ష మావహించు
లలితాగ్నిశిఖలయం దలరువేడిమితోడ
నది శీతులను బ్రీతు లతిశయించు

నెరయు సురకుంజములఁ బగ లిరులొనర్చు
వెలయు జ్యోతిర్లతల రేలఁ దెలివిగూర్చుఁ
దలఁచుకోర్కె లొసంగు వింతల నెసంగు
నగమసంతానసంగతి నా వనంబు. ౨౬౩

కం॥ ఈ విధి వివిధవినోద
శ్రీవిధమున రక్తిగనుటచే నెన్నంగా
నేవారి వశము మాధవ
నీవె తగుదువిలఁ దద్వనిశ్రీలఁ గనన్. ౨౬౪

గీ॥ అనుచు వనపాలకులు పల్క నెనరు జిల్కఁ
తన వనశ్రీల దర్శింప దయ జనింప
మెచ్చువగఁ గట్టి సారథి దెచ్చినట్టి
రథముపైఁ జేరి మురవైరి రయము మీఱి. ౨౬౫

కం॥ తన దివ్యచిత్త మెట్టిదొ
యనుగతి నొక వనజనయననయినం బిలువన్
బనుచక వనజేక్షణుఁ డా
వనవీక్షణవాంఛ నపుడు వనపాలురతోన్. ౨౬౬

చ॥ అటఁ జని కాంచెఁ గృష్ణుఁడు నభోంతరటత్తటకూటవాటికా
చటులవనాటినీ ఘటితసౌరనగర్యుపకారికామరీ
పటలపటుభ్రమీభ్రమదుపాంత విమానమరుత్సమాజమున్
రటదళిసీవలత్సుమధరాజము రైవతకాద్రిరాజమున్. ౨౬౭

గీ॥ ఆ నగవిశేషలీల లిట్లరసి ప్రేమ
నా నగవిశేషలీలలనలరు నలిన
నాభు వనపాలకులు సూచి యతులగతుల
నా భువనపాలకునితోడ ననిరి భక్తి. ౨౬౮

కం॥ స్వామీ ! యీ మీ కేళీ
భూమీధర మెన్నఁదరమె భువనస్తవన
శ్రీ మీఱు దైవతంబని
సామోదరసాప్తిఁ దత్ప్రశంసాపరులై. ౨౬౯

సీ॥ చమరీనికరవాల సమరీతిరతిఖేల
దమరీగళితవాలసమితిలీల
మతికాంతమణికూట తతికాంతి కృతఖేట
గతికాంతరుచి ఝూటగగనవాట
మబరీణఘనభవ్యశబరీఘటితనవ్య
కబరీభరితదివ్యకాంత్యభావ్య
మసమానసురగానరసమానసుసమాన
లసమానతరుసూన రసదశీన

మలఘుతరశీతకర శిలాఫలకఫలిత
కలితపరిసర శశికరావళితలలిత
తతబిసాళయ నానటత్తటతటాక
జాలజాలపదాళి యీ శైలమౌళి. ౨౭౦

కం॥ అన్నియు నారోహణగతు
లన్నియును గిరీశవసతులన్నియు సురవా
సోన్నతు లిన్నగ శృంగము
లన్నియు మణిరజతకాంచనాద్రులు సుమ్మా ౨౭౧

గీ॥ కలితరుచి నిందురాజితగ్రావసీమ
లందుఁ దగు నీలకంఠ నృత్యంబులమరుఁ
గలితరుచి నిందురాజిత గ్రావసీమ
లందుఁ దగు నీలకంఠనృత్యంబులరుదే. ౨౭౨

కం॥ అంచున నంచ నటించఁగ
నంచితచతురాస్యగతుల నలరుచు నచటం
గాంచనఘనశిల గననగు
కాంచనగర్భునివిధమునఁ గమలజజనకా! ౨౭౩

కం॥ చంచత్సహస్ర శిఖరా
భ్యంచితమగుచున్ సుపర్వవంశావృతమై
కాంచనగు నీ నగంబా
కాంచననగవసతి యనఁగఁ గాంచనవసనా! ౨౭౪

కం॥ హరి యీ గిరులన్వీరులం
దరులం గురులంబమానతరులం దరులన్
హరులన్ హరులంగిరులం
గరులం గల సిరులదొరల గనుమని మఱియున్. ౨౭౫

సీ॥ ఈ దారిఁ బోరాదు కేదారకోదార
శాదారతముఁ? వేఱె చనగవలయు

నీ సారువులసారెసా సారకాసార
ఘూసారతటగతుల్ బూనవలయు
నీ వాకలో వీఁక హేవాకయావాక
నావాకలనలెక్కఁ బోవవలయు
నీకేరినిటఁజేరి శ్రీకారికోకారి
పాకారిశిలలెల్లఁ బ్రాకవలయు
కేళినగమిది పళితకంగేళినగము
కూటపాళిక యిది రత్నకూటపాళి
యనుచు ననుచరు లెఱిగించిరపుడు హరికిఁ
గేళివనపాళిమార్గాళిహాళి దేలి. ౨౭౬

అంత నయ్యాదవేంద్రుఁ డత్యంతవిభవ
సాంద్రుఁడై సురసాలని స్తంద్రమైన
నందనవనంబుఁ జేరి యానందపూరి
తముగ నేత్రసహస్రపత్రములఁ గాంచి. ౨౭౭

కం॥ హృద్యానవద్యచరణల
సద్యానములొలయఁజొచ్చి చని తనదు విలా
సోద్యానము మనమునఁ గడు
సోద్యానంబొదలి దనుజసూదనుఁడచటన్. ౨౭౮

సీ॥ ఇవి పారిజాతంబులివి వారిజాతంబు
లివి శారజాతంబు లిందువదన
యివి కుంజభాగంబులివి వంజులాగంబు
లివి మంజునాగంబు లిభశరణ్య

యివి మాతులుంగంబులివి జాతిలుంగంబు
లివి జాతిరంగంబు లీశ్వరేశ
యివి గంధసారంబులివి సింధువారంబు
లివి కుందవారంబు లీడితాంగ
యివి విశాలరసాలంబు లీశమిత్ర
యివి సరాగసురాగంబు లింద్రవిభవ
యివి కదంబకదంబంబు లినసమాన
యనుచు వనపాలకులు దెల్ప నరిగి శౌరి.

కం॥ ఆందొక యిందుమణీతట
సందీప్తవసుధాంబుసరసి సరసంజలావల్
చిందు నొక ద్రాక్షపందిటి
క్రింద ముకుందుఁడు వసించి కృతవిశ్రముఁడై.

కం॥ ఆ సవఫలభోక్త విభుం
డాసవఫలభోక్తయయ్యె నంత నచటఁ దా
నాసవఫలదుండగు హరి
యాసవఫలదుఁడయి హితుల కభిహితరీతిన్.

సీ॥ ఆట దేవవల్లభుండరసెఁ గేసరములఁ
బొన్నల విహరించెఁ బురుషవరుఁడు
తిలకించెఁ దిలకపంక్తులను శ్రీమంతుండు
మన్నించె వాసంతి మాధవుండు
కాంచనవాసముల్ గాంచెఁ గాంచనవాసుఁ
డల కృష్ణమూర్తి శ్యామాళి నెనసెఁ
దనరె గంధవిశేషతరుల ముకుందుండు
సరస గోరంట శ్రీసహచరుండు

సాధుసంతానములలోన సంచరించె
సాధుసంతాన మీరీతి సరసభాతి
నా వనంబునఁ గ్రీడించె నాదిత్రిభువ
నావనంబునఁ గ్రీడించు నఖిలభర్త. ౨౮

శా॥ ఆమోదాన్వితపల్లవైకగణికాశ్యామాంకముం బ్రస్ఫుర
ద్దామోద్యద్దళముం బ్రఫుల్లకురువిందప్రోజ్జ్వలత్సాల జా
లామేయోన్నతమున్ శ్రుతిప్రియదశద్ధాంచద్ద్విజంబున్ వర
శ్రీమంతంబుగ శౌరికవ్వనము వాల్చెన్ బట్టణశ్రీ యనన్. ౨౮

ఉ॥ పూవులతీవులం జెలఁగు పొన్నలగున్నల నెన్నికైన పెన్
మావుల మోవులంగలసి మల్లికలల్లిన గొప్పకప్రపుం
దీవుల తావులం జలువతెమ్మెర గ్రమ్మ రహించు సమ్మద
శ్రీవలమానమానసముచే హరి యవ్వనకేళి సల్పుచున్. ౨౮౪

ఉ॥ పుప్పొడితావులన్ వలచు పూవులనుం బొదరిండ్లదారులం
గప్పురపుంబిడారులనుఁ గమ్మని క్రొన్ననతేనెసోనలం
జొప్పగు చల్వసోనలను జొచ్చి ముదంబు హృదంబుజంబునం
దుప్పతిలంగఁ జూచె వనజోదరుఁ డెంతయు సాదరంబుగన్. ౨౮౫

కం॥ చిలుకల కంఠములను రా
చిలుకల కంఠముల నింపుఁజిలుకు పలుకులం
గలకలరవముల సొంపగు
గలకలరవములఁ బ్రియంబు గని హరి మఱియున్. ౨౮౬

సీ॥ పొదలు దూరఁగ మేనఁ బొదలు పుప్పొడిరంగు
పసనెసంగు నలుంగుపసపు గాఁగఁ

దిరుగుచో శిరముపై నొఱయు సంపెగగుంపు
సుకరంపు శిఖికంపు సొంపు గాఁగ
విరుల నంటిన నంటు గురుమరందరసంబు
కరపంకజమునఁ గంకణము గాఁగఁ
బరిపక్వమై రాలు ప్రసవంపుగమి చాలు
బటువులౌ ముత్తేల ప్రాలు గాఁగ

గుత్తులై యున్న కిసలయకుట్మలములు
రతనములఁ గూర్చి తివియు హారతులు గాఁగ
నపుడు వనలక్ష్మి నెనయు పీతాంబరుండు
క్రొత్త పెండ్లికుమారుని కొమరు దెలిపె. ౨౮౭

కం॥ సప్తదశీఘనసార
వ్యాప్తతనుండగుచు నలుగు నలఁదినగతిచే
నాప్తులకుఁ దెలిపె యదుపతి
సప్తమమహిషీవివాహ సంభ్రమలీలల్. ౨౮౮

వ॥ అంత ౨౮౯

కం॥ ఈలీల నచట బాళిం
గేళీలసమానలీలఁ గీలించి శర
న్నాళీకాక్షుఁడు మఱియు వ
నాళీపాళీవిలోకనాదృతి నుండెన్. ౨౯౦

కందద్వయగర్భితచంపకమాలికావృత్త శేషబంధచిత్రము

అతివిమలా యనంతసుకరా కమనీయ యశోవిహారక
ల్పితసుమహారరీతిక నవీనమిలజ్జయతావధాని నం
ద్యతరవిభాతమాతత సదాసవవద్వరధామ జాలసం
గతనవనాయ జాతవరగౌరవరక్షిత సోమభూవరా ! ౨౬౧

గర్భగత ప్రథమకందము

విమలా యనంతసుకరా
కమనీయయశోవిహార కల్పితసుమహా
సుమహారరీతికనవీ
నమిలజ్జయతావధాని నంద్యతరవిభా ! ౨౬౨

ద్వితీయకందము

రవిభాతమాతతసదా
సవవద్వరధామజాల సంగతనవనా
నవనాయజాత వరగౌ
రవరక్షితసోమభూవరా యతివిమలా ! ౨౬౩

ఆశ్వాసపూర్ణ నియతశైలబంధ చిత్రకందము

శ్రీశా గరుడాంచద్వా
హా ! శివసఖ ! లలితశీలి ! యాదృతకేళీ
దాశరథీ ! కనకరశన ! ద
యాశరధి శ్రితాంబుజభవ యంచితవిభవా ! ౨౬౪

పుష్పగుచ్ఛ బంధచిత్ర పంచచామరవృత్తము

నరాదరా! సురవనా! సనాతనా! ఘనాకృతీ
వరావరా! కరాహృతాశ్రితపాదపా! కృపామతీ
ధరామరాత్మరాజితా! సదాప్రదా! చిదాదృతీ
స్మరాభిరామ! రాధికాసమాగమా! రమాపతీ ౨౬౫

గద్యము. ఇది శ్రీమదుభయకవితా నిస్సహాయది
సాహితీవిహార కాణాదాన్వయ తిమ్మనార్య
కుమార వినయగుణధుర్య పెద్దనార్య
ప్రణీతంబైన భద్రాపరిణయోల్లా
సంబగు ముకుందవిలాసంబను
మహాప్రబంధంబునందు
ప్రథమాశ్వాసము
సమాప్తము.

—o—

ముకుందవిలాసము

ద్వితీయాశ్వాసము

కం॥ శ్రీముష్టిపల్లిసోమ
క్ష్మామండలనాథ హృదయసారసవర్తీ
శ్రీమయగద్వాలపుర
క్షేమంకరకీర్తి చెన్నకేశవమూర్తీ !

గీ॥ అవధరింపుము హరికథాశ్రవణవిభవ
లోలుఁడగునట్టి జనకభూపాలునకును
శ్రీహరిస్తవనామృత శ్రీవిశేష
హితరచనయోగి శుకయోగి యిట్టులనియె.

కం॥ ఈ చందంబున నవ్వన
వైచిత్రిం గనుచు యాదవప్రభు వాకచో
లోచనచకోరసమ్మద
సూచనమగు నిందుకాంతసుందరవేదిన్.

చ॥ సుకృతరసోదయాధిగతసుస్థిర దివ్యఫలాతివేలమున్
సుకరమరుత్కిశోరపరిశోభితకేళి సుధాలవాలముం
బ్రకటితభూరిశైలవన భాసితశీలమునై విశాలమౌ
నొక సురసాలముం గని యదూత్తముఁ డత్తరురాజశాఖికన్.

సీ॥ అపరంజి మెఱుఁగుటందపు ముఖద్యుతినంచు
జలజరాగచ్ఛాయ నెలవుసేయఁ
గలికి చిన్నారి చొక్కపురెక్కల బెడంగు
మరకతాళిచ్ఛాయ నెఱకసే
నాకంఠహృదయ పర్యంత కాంతిచ్ఛటల్
పుష్యరాగచ్ఛాయపొందుసేయ
నలుదిక్కులీక్షించి నయనమరీచికల్
శక్రనీలచ్ఛాయ చనువుసేయ

దివ్యమణిమయమోయనాఁ దేజరిల్లు
సుందరస్ఫూర్తి గనుగొన్నఁ జూచువార
లౌననంగ జగన్మోహనాంగమైన
యొక్క రాచిల్కఁ గనియె దామోదరుండు. ౫

ఉ॥ కాంచి వ్రజాంగనాహృదయ గౌరవచౌర్యధురీణమౌ కటా
క్షాంచలపాళి జాలిఁబడి యా శుకలోకశిఖామణిన్ విమ
ర్శించి యపూర్వవిస్మయవిశేషము చిత్తమునందు సంభ్రమో
దంచితమై పెనంగ హరి దాని విలాసమునెంచి యిట్లనున్. ౬

కం॥ ఇది యెయ్యదియో దీనికి
సదనం బెయ్యదియొ దీని జననస్థలమె
య్యదియో హృదయోత్సవగతి
నిది వింతకు వింత యగుచు నింపు ఘటించెన్. ౭

కం॥ ఎన్నడు రామో పోమో
యిన్నగవనరాజపాళికి కీరంబుం
గన్నారమె మున్నొకచో
విన్నారమె దీనివంటి విహగమునెందున్. ౮

సీ॥ రమణీయ మణిపంజరములతోఁ బౌలోమి
చెలువుఁ డిచ్చిన జాతిచిలుకలైన
ద్వీపాంతరములలోఁ దెప్పించి జలనిధీ
శ్వరుఁడు దెచ్చిన శుకోత్కరములైనఁ
గనకాంగదాది శృంగారంబులిడి రాజ
రాజు పంచిన కీరరాజియైన
మును విశ్వకర్మ తీవిని వినిర్మించిన
పురముచక్కరతిండిపులుగులైన

మఱియుఁ దగురాజులెందఱే మత్రిప్రియార్థ
మెలమి నొసఁగిన కలికిరాచిలుకలైన
నీ శుకముతోడ సరియౌనె యాశుకలిత
లలితవాచాలలీలావిలాసములను. ౯

కం॥ భారతి చేఁగల శుకమో
యా రతిచేఁగల శుకంబొ యన్యమునకుఁ దా
నీ రుచి యీ శుచి యీయుచి
తారచితవచోవిచిత్రితాకృతి గలదే ? ౧౦

వ॥ అదియునుంగాక ౧౧

సీ॥ వైకుంఠనగరోపవన నికుంజములలో
వేడ్క సల్పుచునుండు విహగమొక్కొ
సత్యలోకోద్యాన సంతానపంక్తిలోఁ
గ్రీడ సేయుచునుండు కీరమొక్కొ
కైలాసశైల సంగత వృక్షవాటిలో
నిలిచి వినోదించు చిలుక యొక్కొ

పాలావారాశిలోపలి తెల్లదీవిలో
సతతమామోదించు పతగమొక్కొ
లేక భూలోకమునకల్ల లేఖశాఖి
విడిచి వచ్చి మదారామవిటపిసీమఁ
గానఁబడినట్టి యమరశుకంబొ కాక
మనుజఖగమాత్రమున కిట్టి మహిమ గలదె ! ౧౨

ఉ॥ మారుని ఘోటకంబగుట మాటికిఁ గూర్చి ఖలీనవైఖరిం
బేరు శుకోన్నతిం దగుట బెంపుగఁ గాంచి సదాగమాంత స
త్కారము పక్షమల్ల హరితత్త్వము నందుట రామసంస్కృతిం
దారిచి కీర మీ సుముఖతాస్థితి మాకనురక్తిఁ దెల్పెడిన్. ౧౩

గీ॥ అనుచుఁ బ్రీతి వొడమ నా విహంగమమున్న
చిన్ని మావిగుములు సేర నరిగి
వెసఁ దదీయవదన విగళిత ఫలరసం
బాని సొక్కి యిట్టు లనియెఁ జక్రి. ౧౪

కం॥ ఈ చిలుక ఫలముఖంబున
సూచింపంబోలు మనకు శోభనఫలలా
భాచరణమునని కరశా
ఖాచతురిమఁ బూని దానిఁ గైకొనువాఁడై ౧౫

సీ॥ ఘనదివ్యమంగళాంగము గానఁబడకుండఁ
బొదల మాటు నొకింత యొదిగి యొదిగి
చరణాంబుజయుగంబు చప్పుడు గాకుండఁ
బొంచి పొంచి యొకింత పోయి పోయి

యోరగా భుజపీఠిఁ జాఱు బంగరుశాటి
వలెవాటుగ నొకింత వైచి వైచి
యివురు లద్దము గాఁగ నింతంతటికి డాయ
సారె శ్రీహస్తంబు సాచి దాచి
కన్నుసన్నల నందఱఁ గదల నుంచి
మౌనముద్ర వహించి యంతైనఁ దొలఁగఁ
దివురునో యని దానిపై దృష్టిఁ బూన్చి
ప్రమదమునఁ గేరి కీరంబుఁ బట్టె శౌరి. ౧౬

కం॥ అదియును హరిఁ గనవచ్చిన
యది గావున జాతిచేష్ట కట్టిటు ఱెక్కల్
విదిలింపుచుఁ గొంత తడవు
బెదరినయట్టుండి నిలిచి ప్రీతాంతరమై. ౧౭

సీ॥ కరకల్పశాఖానుగత సుఖానుభవంబు
నెంతయేఁ జింతించుఁ గొంతతడవు
సొగసువిసాళివాల్జూపుఁదేనియసోనఁ
గ్రోలి యువ్విళులూరుఁ గొంతదడవు
చిలుకు తీయనిపల్కుచీని చక్కెరలాని
గ్రుక్కగ్రుక్కకు సొక్కుఁ గొంతతడవు
వదనచంద్రామృతాస్వాద ప్రసాదంబు
గూర్చి నివ్వెఱ నుండుఁ గొంతతడవు
కాంతదేహ ప్రభానంత గాహనమునఁ
గోర్కె లీదేరఁ గ్రీడించుఁ గొంతతడవు
దివ్యకీరంబు హరిగుణాధీనమగుచు
నాంతర నితాంత సంతృప్తి నంతనంత. ౧౮

ఉ॥ ఆ జలజాతసంభవునకైనఁ గనుంగొనఁగాని యమ్మహా
తేజుని మూర్తి గాంచియుఁ దదీయసమాదృతి నంది తత్కరాం
భోజమునన్ వసించె హరి పూర్ణదయారస దృష్టిఁజూడఁగా
రాజశుకంబు తత్కృతపురాతన భాగ్యమహత్త్వ మెట్టిదో ! ౧౯

వ॥ అంత నక్కీరపురందరంబు గోవిందకరారవిందంబునం జెంది సనంద నాదులకు నందరాని పరమానందంబునుం బొంది తదీయ స్వరూప దర్శనదివ్య సుఖావేశంబునం బరవశంబగు నెమ్మనంబు నెట్టకేలకుం గ్రమ్మఱ మఱలించి యమ్మహానుభావునకు నిజానుభావంబుఁ దెలుపం దలచి యతండు వెఱఁగంద నమృతస్యందంబుగా శ్రవణభూషణంబు లగు మనుజభాషణంబుల నిట్లనియె. ౨౦

సీ॥ సనకాదియోగీంద్ర జనమనః కంజాత
కలితనిత్యధ్యాన కారణము
కలశాబ్ధికన్యకా కమనీయకుచకుంభ
కుంకుమపంకారుణాంకితములు
బ్రహ్మేంద్రముఖ్యగీర్వాణ కోటికిరీట
లలితరత్న ప్రభాలాంఛితములు
సముదగ్రకైవల్య సౌధాంతరాళవి
న్యాససౌఖ్యవిశేష భాసురములు
దివ్యలక్షణసౌందర్య దీపితములు
నైన భవదీయ శ్రీచరణారవింద
ములనుఁ గనుగొంటిఁ జిరపుణ్య మొలయఁ గంటి
భక్తరక్షణకృతదీక్ష ! పంకజాక్ష ! ౨౧

వ॥ అని మఱియు నక్కీరోత్తమంబు మదీయవృత్తాంతంబు విన నవధరింపు మని యిట్లనియె. ౨౨

సీ॥ అపునరావృత్తి నిత్యానంద కందమై
చను సితద్వీపంబు జననసీమ
యశ్రాంత సత్యవ్రతాశ్రమస్థానమౌ
మేరుశృంగంబు విహారభూమి
సుకృతిగమ్యము విరించికులాంగనాపాణి
పంకజాతవరంబు టెంకిపట్టు
చిరజరామరణవర్జితమైన మందార
ఫలరసామృతధార పారణంబు
పంకజాక్షపితామహ శంకరాల
యాదికంబులు గమనయోగ్యస్థలములు
సహచరులు దివ్యమౌనులు సహజగోష్ఠి
హరికథావళి మాకు లోకైకనాథ ! ౨౩

కం॥ ఏకదినంబ చతుర్దశ
లోకంబులు దిరిగి సత్యలోకము జేరం
బ్రాకుదు నాలోకింపని
లోకంబులు లేవు నాకు లోకాధీశా ! ౨౪

సీ॥ ఒకవేళ నుర్విపై నుండి చివ్వునఁ బ్రాఁకి
తారకాలోకంబుఁ జేరఁ జనుదు
నొకవేళ వాయుమార్గోపాత్తవృత్తినై
సూర్యచంద్రులజాడఁ జొచ్చి పోదు
నొకవేళఁ గాలచక్రోపరిస్థలినుండి
చక్రవాళముఁ జుట్టి సంచరింతు
నొకవేళ నవలీల నుదయశైల శిఖాగ్ర
మున నుండి యస్తాగమున వసింతు

నొక్కవేళల బ్రహ్మదియోగ్యమైన
దివ్యలోక విశేషప్రదేశముల వి
హారములు సల్పి చయ్యన మేరుశిఖర
వాసినై యుందు నీయాన వాసుదేవ ! ౨౫

గీ॥ ఇది మదీయవిధము విదితంబుగా మీకు
విన్నవింపఁగంటి వినుము నాకు
దివ్యబోధలబ్ధి దేవ తావకమైన
మహిమ గొంత యెఱుకమాత్ర గలదు. ౨౬

తోటకము :- మదయుక్తుల నిమ్మహిమండలమున్
వదలింపఁగ యాదవవంశమునం
దుదయించిన విష్ణుఁడవో కమలా
హృదయేశ్వర శౌరి పరేశ హరి ! ౨౭

దశావతార కందములు

కం॥ తొలిమినుకుల నల దనుకులుఁ
దలుకనుఁ గొన వానిఁ దునిమి యవి సేర్చి విధిన్
వలగొను కృప నల మను నృప
తిలకున కుపదేశ మీవె తిమివై కృష్ణా ! ౨౮

కం॥ తామేటి దొరందరువన
దామేటి సుపర్వకోటి తద్గిరిభరముం
దామేటి కనుచుఁ బూనవె
దామేటివ యగుచు సూటి దైవకిరీటీ ! ౨౯

కం॥ నా కార్యాహృతిఁజేయఁగ
నా కార్యాదృతికి జగములన్నియుఁ బ్రీతిన్

సౌకర్యస్ఫూర్తి గనన్
సౌకర్యస్ఫూర్తి గనవె జగతి మురారీ ! ౩౦

కం॥ లోకావనమును దితిసుత
పాకావనమును ఘటించి పౌరుషగతినౌ
నీకేసరి చిత్రాకృతి
నీకేసరిశౌరి దనుజనికరవిదారీ ! ౩౧

కం॥ నాకజనీనైకధునీ
శ్రీకి జనిస్థానమైన శ్రీపదిమది ర
త్నాకరునకుఁ గూకుదముగ
వీఁకఁ దగంజేయవే త్రివిక్రమమూర్తీ ! ౩౨

కం॥ నిజశౌర్యానలరసనా
వ్రజతృప్తిఁ ద్రిశుద్ధి నెఱపు వైఖరి సరగా
భజియింపవె యాహవముల
ద్విజరాజాకృతిని భృగుపతిస్థితి శ్రీశా ! ౩౩

కం॥ లోకవులనేర్చు రక్షో
లోకవులందునిమి మనుజలోకవులీలన్
నాకవులఁ బ్రోవవే ము
న్నాకవులం గూడి రాఘవాకృతిశార్ఙ్గీ ! ౩౪

కం॥ సీరమునను యమునానది
నీరమునను భేదపఱచి నిరతిశయతనూ
సారమున నసితవసనా
కారమునను వెలయు యదునికరకుశలకరా ! ౩౫

కం॥ ఆగమ ఖాగమతంబుల
నాగమతం బొలయ విలసదసురీచేత
స్సౌగతహరణముఁ బూనవె
సౌగతత నుభరణముననుసర్వేశ హరీ ! ౩౬

కం॥ సాదివిహారత నిల హిం
సాదివిహారకులఁ దునుమనలరి గెలుచు నా
సాదివిదారి దిరుగుతర
సాదివిదారివి గదా గదారిదరాంకా ! ౩౭

వ॥ కావున ౩౮

సీ॥ శుభమైన విధి నుండు శ్రుతిహితస్థితి వీవ
క్షితిఁ బూను శ్రీకూర్మపతివి నీవ
జగతి నీడేర్చిన సౌకర్యగతి వీవ
యరుదైన పురుషసింహంబ వీవ
బలి దైన్యహృతికైన పటుతరాకృతి వీవ
గురుహితంబూన్చు ధైర్యరతి వీవ
హరిసూను నేలినయట్టి రాజవు నీవ
యదువంశమునఁ బుట్టినయ్య వీవ
యనఘ సర్వజ్ఞమూర్తివౌ ఘనుఁడ వీవ
పరుషజనహారివగు ఖడ్గపాణి వీవ
నేఁడు వసుదేవునింట జన్మించినట్టి
కీర్తినిధి వీవ కంసారి కృష్ణ శౌరి ! ౩౯

గీ॥ స్వామి మీ దర్శనంబెట్లు సంఘటించు
ననుచు వచ్చితి నేఁ జేయునట్టి పూర్వ

భాగ్యవశమునఁ దనయంతఁ బ్రాప్త మయ్యె
సులభమున నాకు నిదె శుభసూచకంబు ౪౦

కం॥ ఏ నొక తిర్యగ్జంతువు
నైనను నాపయి దయారసామృత దృష్టిం
బూనితి కావున నీ కిదె
దీనావన యొక హితోపదేశ మొనర్తున్. ౪౧

గీ॥ అదియు నల్పమైన నధికంబ యైననుఁ
గృప వహించి చిత్తగింపవలయు
నఖిలలోకభర్తవైన నీకెందున
నుపకరింతు భక్తి యొకటె కాక ౪౨

వ॥ అని శుకవతంసంబు దనవచ్చిన ప్రయోజనంబుఁ బ్రశంసించునదియై
కంసభేది కిట్లనియె. ౪౩

ఉ॥ శ్రీకృతసన్నివేశము పరీవహదిక్షుమతీనదీయురా
స్తోకసరోజహారచయశోభన భాగుపకంఠదేశముం
బ్రాకటనైజవస్తుగతి భాసితసర్వదిశావకాశమో
కేకయదేశ మింపెసఁగుఁగీర్తిఁ దదీయధరిత్రి నెంతయున్. ౪౪

సీ॥ శ్రీకరంబు రమావశీకరంబు శుభప్ర
జాకరంబనఁగఁ బెంపావహించి
సుందరంబు సువర్ణమందిరంబు శుభాద్రి
కందరంబనఁగఁ బ్రఖ్యాతి గాంచి
పావనంబు మహార్థభావనంబు జనాళి
జీవనంబనఁగఁ బ్రసిద్ధి మించి

భాసురంబు విశిష్టభూసురంబు హృతాబ్జి
నీసరంబనఁగ వన్నియ ఘటించి
పీఁక నతిలోకహృత పాకవిభవ పాక
నైకనృపలోకసుశ్రీకసౌకరీక
శాకలితనాక సమసంపదాకరంబు
కైకయపురంబు దనరు భోగైకపరము. ౪౫

కం॥ ఆ కేకయపురిఁ బుణ్య
శ్లోకయుతుఁడు సకలసుజనలోకనుతుఁడు సు
శ్రీకలితుఁడగుచు సుమతిం
గేకయపతి యలరు దృష్టకేతుఁ డనంగన్. ౪౬

గీ॥ ఆద్రుశేక్షుమాధుర్యమై యా నదియును
నతిశుభప్రశ్నగణితమై యా పురంబు
నభిహితశుభాంకభావ్యుఁడై యా విభుండు
నలరె నన్వర్థనామవిఖ్యాతి జగతి. ౪౭

గీ॥ ఆ నరేంద్రుఁడు దనకు సంతానమునకు
సాధనముగా రమాసమారాధనంబు
సేయుచుండునేవేళ నజేయుఁ డాతఁ
డీగతి ఘటింపుచు విశేషహితమనీషా ! ౪౮

కం॥ పద్మనిలయ నిజచేతః
పద్మనిలయ గాఁగఁ దలఁచి పద్మనయనుతో
సద్మమునం దొక కాంచన
పద్మమునం జేసి యునిచి భక్తిస్ఫూర్తిన్. ౪౯

కం॥ లక్ష్మీహృదయాదికముల
లక్ష్మీధవహృదయపుటితలలిత జపార్చల్

లక్ష్మిసతికినిఁ ద్రిజగ
ల్లక్ష్మీవసతికి నొనర్చు లక్షణములచేన్. ౨౦

సీ॥ హరివత్సరతికి ధ్యానావాహనంబులు
పీఠంబు హేమాబ్జపీఠగతకుఁ
బాద్యార్ఘ్యములు తీర్థపాదుని దేవికి
స్నానంబు క్షీరాబ్ధి సంభవకును
అంబరంబాద్య విద్యాడంబరకు దివ్య
మంగళాకారకు మండనములు
గంధధూపములు సుగంధికి సురభికి
దీపంబు విజ్ఞానదీపకళకు

నఖిలభోక్త్రికి మృష్టాన్న మాచమనము
నమృతకరకునుఁ దాంబూల మా సుపర్ణ
గమనకుళలకు నీరాజనములు దైన్య
తిమిరహృతికిఁ బద్మకు మంత్రసుమము లొసఁగి. ౨౧

సంస్కృతవిభక్తికందము

కమలాయై నిలయీకృత
కమలాయై కరగృహీతకమలాయై తే
విమలాయై చ నమో నత
విమలాయై సవిభవేనవిభవే యనుచున్. ౨౨

కం॥ అ జననికి రాజు నిటులఁ
బూజనములు సోపచారములు విప్రయుగీ
భోజనములు తత్కరుణా
భాజనములు గాఁగ నిడు సభాజన మెన్నన్. ౨౩

కం॥ ఈ రీతి నాతఁడా హరి
నారీతిలకంబు గూర్చి నయభక్తిసుధా
ధారాధనార్పణముల స
దారాధనఁ జేయ మెచ్చి యంతఁ దనంతన్. ౫౪

గీ॥ ఒక శుభదినంబునందు నా సుకృతనిధికి
జలజవాసిని కరుణ సాక్షాత్కరించి
యొక కుమారుని సద్గుణయుతు నిజాంశ
నుదితయగునట్టి యొక కూఁతు నొసఁగి చనిన. ౫౫

కం॥ శ్రీవిభునిదేవి దయ వసు
దేవునిసోదరి నృపాలుదేవి దగియె గ
ర్భావేశవశత శశిగ
ర్భావేశత నెసఁగు నుదయయగు దిశ యనఁగన్. ౫౬

వ॥ అంత ౫౭

కం॥ శ్రుతకీర్తిపేరఁ దగు వి
శ్రుతకీర్తి తదీయమహిషి శుభలగ్నమునన్
వితతనయు నొక్క తనయున్
గుతనువిలాసయుత నొక్క సుతనుం గనియెన్. ౫౮

గీ॥ అపుడు ద్విరాజకృతశుభమైన వసతి
భూరిమతి బొల్చె గురుకవిబుధులరీతి
తోన లోకేంద్రహిత సముత్తుంగగతులు
దారిచె నను గ్రహస్థితి తదుదయమున. ౫౯

కం॥ సుముఖత శుభవీక్షణతం
గమలకుముద విహితగతివికాసము లెసఁగన్

రమణి కపుడు కనుతారక
లమరెం గోరుగతి సంపదనుగతి నంతన్. ౬౦

గీ॥ ఆ కుమారుని సంతర్దనాఖ్యఁ జేసి
యా రమాంశను గన్న కుమారికను
భద్రగుణలక్షణములు సూపట్టుకతన
భద్ర యను నామమొసఁగె భూపాలమౌళి. ౬౧

వ॥ అయ్యెడ నియ్యెడకు మదీయాగమనవిధంబు వివరించెద నవధ
రింపుము. ౬౨

ఉ॥ ఆ సమయంబునందొక శుభావసరంబున వాణి వైనతే
యాసనురాణి యున్నయెడ కంచినచో నను నా సరోరుహా
ధ్యాసినిఁ జూచి కీరమ ! మదంశనుఁ గేకయరాజపుత్రియై
భాసురగాత్రి యొక్కతె విభాసిలు నాసతి యున్నధాత్రికిన్. ౬౩

వ॥ నీవునుంజని యక్కిరవాణిం దత్తత్కాలోపదేశంబులం బ్రవీణం
గావింపుమనిన మహాప్రసాదంబని తదీయప్రాసాదంబు గదలి మదీయ
స్వామినియగు కమలభవభామిని యనుజ్ఞఁ బడసి యెడసేయక నాక
లోకనికాశంబగు కేకయనగరనివేశంబుఁ బ్రవేశించి సుమనస్సమాదర
ణీయ గుణారాముఁడగు నా రాజలలాము నొక్క విప్రవర ముఖంబునం
గనిపించుకొని తత్సంతానంబగు నక్కుమారి కావతంసంబునకు నుచిత
ప్రశంస లొనరింపుచుంటి నయ్యవసరంబున. ౬౪

కం॥ కానక కన్న కుమారిక
గానం బై నా రమాంశఁ గనినకతన న
మ్మానిని తలిదండ్రులు దయఁ
బూని దినము వింతవింత ప్రోది యొనర్పన్. ౬౫

శా॥ జోలల్ వాడుదు నేను సొంపు గన నించుంబోటికిన్ డోలికాం
దోళక్రీడ ఘటింతు వింతలను బ్రొద్దుల్ బుత్తు నాడింతుఁ గేల్
గేలంబూని యొకింత చిన్నినడకం గీలింతు నత్తత్త నాఁ
జాలంజేయుదు ముద్దుమాటల సుధాస్యందంబుగా బాలికన్.

సీ॥ శ్రుతకీర్తిసుత గాన సుదతులు బాడేటి
తనమీది పాటలు వినఁగడంగు
దృష్టకేతుని కుమారిక గాన దృక్పాళి
కేళికావృతుల నీక్షింపఁదొడఁగు
భద్రాఖ్యయగుఁ గాన బాలికాతతితోడ
సమముగా మందయానములు నెఱపు
నిందిరాంశజ గాన యందంద సుకృతఖే
లనులఁ గటాక్షించి చనఁదలంచు
నయపదోన్నతిఁ గేకయాన్వయజ గాన
సర్వముఖ్యాప్తగణవిశేషప్రసక్తి
నెలఁగ బహువచనస్ఫూర్తిఁ బలుకఁ దివురు
ప్రథమశైశవవేళ నబ్బాల కృష్ణ ॥

గీ॥ నాటఁ బెంచెటిదాని నేపూటఁ బెంచి
తల్లిదండ్రులు పోషింపఁ దత్కుమారి
యఖిలజనమున కానంద మావహిల్లఁ
బ్రీతి నల్లారుముద్దుగాఁ బెరుగుచుండ.

కం॥ ఒసపరి మొలకై తళుకై
పసిమొగ్గై నిగ్గు బొదమి బటువై యటపై
రససౌరభములు గననగు
కుసుమమువలెఁ దోచె నపుడు కోమలి కృష్ణా ॥

చ॥ ఒనరుముఖంబునన్ శశిసహోదరభావము దెల్పఁ బాణులన్
వనరుహలక్ష్మిఁ దెల్పఁ జెలువంపు వచోరచనన్ సుధానువ
ర్తన జననంబుఁ దెల్పఁ గని తద్రమణీమణి యిందిరాంశ జే
యని మది నిశ్చయించితి సుమా కుసుమాయుధజన్మకారణా. ౨౦

వ॥ అంత నయ్యింతి ప్రతిదినప్రవర్ధమానయై ౨౧

సీ॥ తిలకించి తల్లిదండ్రుల నేమి సూచనో
తలయెత్తి చూడదన్యుల నెవరిని
భ్రాతతోనైన మేరకు మేరయే కాని
లాలించినా పెక్కు పేలదెపుడు
బంధులఁగన్న మున్పడఁ బ్రియోక్తియ కాని
తమకైన కలిమి గర్వమనలేదు
చెలి తోడరాకున్న నిలిచి పిల్చుటె కాని
మఱచైనఁ బల్లంతమాట యనదు

నవ్వె నాతోడనైన మందస్మితంబె
కాని ప్రహసించు దేవేళనైనఁ గాన
నాటప్రాయంబునాఁడె యయ్యంబుజాక్షి
తద్గుణంబులు వర్ణింపఁ దరమె కృష్ణ ! ౨౨

కం॥ ఈ లీల సకలగుణముల
పాలికయగు నా తృతీయవరదినశశిబిం
బాశిక బాలిక కేళిం
బాశికలిమి కెదుగఁదగిన ప్రాయం బనుచున్. ౨౩

గీ॥ ఏను తిర్యక్కులీన విద్యానిరూఢ
నగుట శుద్ధాంతమున కేగ నర్హమనుచు

సకలవిద్యలఁ బ్రౌఢగాఁ జలుపు మనుచు
నప్పుడఁతితండ్రి తనయ నా కప్పగింప. ౨౪

శా॥ తూచా తప్పక యుండ నేర్పితిని హిందోళాదిరాగావళీ
వైచిత్ర్యంబును నాట్యకౌశలముఁ గావ్యప్రౌఢియున్ నాటక
ప్రాచుర్యంబు నలంకృతిప్రతిభ శబ్దజ్ఞానముం దర్కవి
ద్యాచాతుర్యము సత్కవిత్వరచనాధౌరంధరీరేఖయున్. ౨౫

కం॥ ఈ విధిని వయోవిద్యా
భావంబులు రా విలాసభావంబులు సం
భావింపఁగ భావంబున
భావజకళ యనఁదనర్చె భామిని యంతన్. ౨౬

సీ॥ ఇనుఁడు వచ్చునటన్న మునుమున్న కుముదంబు
గా నుండు కనుదోయి కమలమయ్యెఁ
బ్రాణనాథస్పర్శ యన గ్రహింపని వీను
లాగుణశ్రుతిహితశ్రీ గణించె
సత్ప్రియుండని యన్న చట్టుబావలె నుండు
కలికిడెందము చంద్రకాంతమయ్యె
వరజాతి యన్న నివ్వెఱ లజ్జఁగను భావ
మట సుమనస్స్ఫూర్తి నతిశయించెఁ
బురుషసంగతి యన్నను పొన్నలరయుఁ
గన్నె పున్నాగయోగంబు గాఁగఁ దెలిసె
శైశవముఁ బాసి సుమశరావేశ మెనయు
మధ్యభావంబునను వధూమణి రమేశ ! ౨౭

కం॥ మురభంజన హృదయాం
తరరంజన యగుచుఁ జిన్నఁదనముననే చూ

పఱులకు పరిపరివిధముగ
నరుదొనరించంగఁ గంటి నా కలకంఠిన్. ౨౮

కం॥ సోగమెఱుంగు కనుంగవ
రాగలవంబులకుఁ బెంపు రాగల సొంపుం
బాఁగు గల మోవి బంగరుఁ
దీఁగె మిటారించు మేను తెఱవకుఁ బొల్చున్. ౨౯

కం॥ మధురసము మీఱు పలుకుల
మధురిమమును రుచిలవంబు మధుకరములకున్
మధుకరమిడు చికురములన్
మధురాధరయందె కలదు మధుమదమథనా! ౩౦

కం॥ చిరురాకు జిగిపరాకుం
దెగడుఁ గడున్ మృదువులైన తిన్ననిపదముల్
మగఱాల నగు సరాలన్
నగుఁబోతగఁ బొల్చు నఖరనఖరమ చెలికిన్. ౩౧

కం॥ సరియెకద పిఱుఁదుబలువునఁ
దరుణినడక మందమగుట తరువాత మఱి
మఱి విఱ్ఱవీఁగు కుచకచ
భరమునఁ జెలి దాళియుంట ప్రౌఢిమమె కదా! ౩౨

గీ॥ అతివ మున్ను నాశిక్షచే నాక్షణమున
నతనుశాస్త్రానుభావాప్తి నధిగమించె
నిపుడు నిజభావదీక్షచే నీక్షణమున
నతనుశాస్త్రానుభావాప్తి నతిశయించె ౩౩

వ॥ అయ్యెడ ౧౪

సీ॥ కటితటుల్ గమనసంఘటిత చక్రములుగాఁ
దగు నూరుయుగళంబు నొగలు గాఁగ
లలితబాహులు ప్రవాళస్తంభయుగముగాఁ
గంఠంబు విజయశంఖంబు గాఁగఁ
గలికిపాలిండ్లు చొక్కపుగుండుగిండ్లు గాఁ
బసిడిమైసిరి పట్టుపఱపుగాఁగ
నేత్రమీనములు వన్నెలటెక్కియములుగా
నెఱిగొప్పు నీలిచప్పరము గాఁగఁ

ప్రవచనశుకాశ్వములు ప్రేమపాశములును
కాటుక గుణంబు బొమవిల్లు కళుకుచూపు
తూపుగా నాత్మరథముగా నేపుఁజూపు
చెలువతనువున రథికుఁడై వెలసె మరుఁడు. ౧౫

కం॥ ఈరీతినిఁ దారుణ్య
శ్రీరమ్యతఁ జెట్టుగట్టి శృంగారఫల
స్వారస్యములం గనుపడె
నా రామ మదీయదృష్టి కామని యగుచున్. ౧౬

కం॥ ఆటలఁ బాటల సొగసుం
దేటల రూపవిభవమునఁ ద్రిభువనములలో
బోటులలోపల నీచెలి
బోఁటులు లేరనుచుఁ దోచెఁ బురుషవరేణ్యా ! ౧౭

వ॥ అదియునుంగాక ౧౮

సీ॥ నలుపెక్కి దట్టమై నెలకొను చికురముల్
వీఁకఁ గ్రొమ్ముడి కందరాకమున్న
యమృతంబుఁ జిల్కెడు నధరభాగమునకు
రాగవైఖరి కొంత రాకమున్న
కుదు రేరుపడి పొడుకొను కుచాంకూరముల్
పోఁకలతో దీటురాకమున్న
దినదినమొకట వర్ధిలు నితంబమునకు
ప్రేకఁదనం బింత రాకమున్న

చూపులందునుఁ జారువచోనిరూఢిఁ
ప్రౌఢభావ మొకించుక రాకమున్న
చెలువచెలువంబు వచియింప నలవికాదు
నేఁడు వచియింప శక్యమౌనే ముకుంద ! ౭౯

కం॥ ఐనను నా నేర్చినగతి
మానిని తగువృత్తరూపమహిమ వచింతుం
గాన విన నవధరింపుము
నేనిట్లా యువతిమైత్రి నెఱపఁగనంతన్. ౮౦

సీ॥ నెఱిమీఱు నధరశోణిమ ముక్కున నత్తు చొ
క్కపుముత్తెముల కెంపుకళ లొసంగె
నింపారు నయనపాండిమ తళుక్కనిచెక్కు
వ్రాత కస్తురికప్పురంబుఁ దెలిపె
భ్రమయు ముంగురుల నీలిమకుంకుమపురావి
రేకకస్తురిచుక్కరేక నెఱపె
రుచులీను కరతలారుణిమకేళికిఁ ద్రిప్పు
తెలిదమ్మి కెందమ్మి చెలువొసంగె

నౌర తనకాంతతనుకాంతి యాస్వకాంతి
కాంతరనిశాంతముల హాటకాంతరముల
నెంతయేఁ జేయు సిరికిది వింతయేమి
యనఁగ నింతికిఁ బ్రాయంపుటంద మొదవె. ౯౧

వ॥ అంత ౯౨

సీ॥ నవనవస్యందసుందర మందహాసంబు
నయనపాండిమతోడ నవ్వులాడఁ
బ్రకటమనోహరభ్రుకుటి కౌటిల్యంబు
నికటకటాక్షముల్ నేర్చుకొనఁగ
నరుణతారుచిమైత్రి నధరబింబమునకుఁ
గరపల్లవము వీటికల నొసంగ
నేకాశ్రయములౌట నాకటీతటి సాటి
కుచవాటియును వృద్ధికోటి గాఁగ
ముంగురులరంగు చెలిమి మీఱంగ రంగ
దళిసమూహాంగ వీక్షాంగకళ లెసంగ
నంగనామణి కలరెఁ బూర్ణాధికార
యౌవనశ్రీవిహార మయ్యవసరమున. ౯౩

కం॥ ఆ కలికి సకలతనురే
ఖాకలన వచింపలేరెకా శేషుఁడు వా
ల్మీకియును శక్తులా లల
నాకచబంధము గభీరనాభి నుతింపన్. ౯౪

చం॥ అమృతరసంబులో మిసిమి యాఱని మీఁగడఁ దీసి దానిలో
సమముగ జాళువామెఱుఁగు సన్నరవల్ సమకూర్చి వెన్నెలం

గమిచి మెఱుంగునన్ మెదిచి కాంచనసూనపరాగపాళిఁజి
త్రమముగ మేళవించి యొనరింపఁగఁబోలు విధాత యా సనతిన్. ౯౫

చం॥ సుమముల కేను వోవుటలు చుల్కన యంచుఁ ద్విరేఫముల్ నగా
గ్రముల వ్రతస్థితిం గనుటఁ గాంతశిరోరుహ పంక్తియై ద్విరే
ఫములగుచున్ సుమాశ్రయవిధం గనె నౌ ఘనశేఖరాదృతిం
దము భజియింపరారె మును దాము భజించినవారలందఱున్. ౯౬

కం॥ అడుగుల మీఱిన నిడుపుం
బిడౌజమణిమీఱునిగ్గు ప్రియసఖి సొగసున్
వెడసందిటఁ గ్రిక్కిఱిసెడు
కడు తఱచుంగురుల సిరులు గలుగుం జెలికిన్. ౯౭

మ॥ అనువై నెన్నుదురొంటుగా పదునొకండై కన్బొమల్ జంటగా
ఘనతం బోల్పఁగ రెండు తొమ్మిదులునై కర్ణద్వయం బొప్పగా
గనపూర్ణస్థితి బర్వలీల నెసఁగంగా నింతయుంగూడ దా
దినసంఖ్యం దిలకింప నిండునెలగా దీపించు మోమింతికిన్ ౯౮

కం॥ అల విదియనాటి చంద్రుఁడు
నెలఁత నుదుటి కెనయె వారుణీసంగతిచేఁ
దలఁచినమాత్రనె దాకొ
మ్మలు వెళ్ళినవాడె మిన్నుముట్టిన హెచ్చే ! ౯౯

గీ॥ విదియచందురుఁ డతికృశాస్పదతనుండు
చవితిచంద్రుఁడు గడుదోషసంగతాత్ముఁ
డష్టమీశశి శ్రుతికయోగ్యవృత్తి
చెలియ ఫాలంబునకు దీటు సేయుటెట్లు. ౧౦౦

ఉ॥ పంకభవాప్తిమోడ్చెఁ దమిపద్మములున్ మఱియున్ సదారుణా
తంకమునంది కుందెఁ గుముదస్థితి నుత్పలముల్ గడున్విసా
రాంకములై సభంగగతి నవ్వలఁ జిక్కఁగసాగె మీనముల్
సొంకవగంధినేత్రముల సామ్యము నొందఁగలేమి వేమఱున్. ౧౦౧

గీ॥ బెళుకుఁదళుకులు గలుగుట బేడిసలగు
నినునిఁ గన వికసించుట వనజములగు
రెంటి సరసమార్గస్థితిఁ గంటదగుట
నతివ రాజీవలోచన యనుట మేలు ౧౦౨

గీ॥ విధి లిఖించి నవద్వయద్వీపభర్త
యీ లలనభర్త యని బాల ఫాలసీమ
నందుకై కురులూన్చె మర్మాప్తిననఁగ
శ్రవణనవరేఖ లిరుదెసనువిద కలరు. ౧౦౩

చ॥ తిలకుసుమంబు మంగళగతిన్ శుభగంధములందు నాసచేఁ
జిలుకలకొల్కి నాస యయి చెందె ననేక సుగంధ యుక్తిఁ బై
మలినతయుం దొలంగి యసమాన సువర్ణసమృద్ధి గాంచె ని
చ్చలు శుభావాసనాన్వితుల సంగతి సౌఖ్య మొసంగునే కదా! ౧౦౪

గీ॥ భువనజాతంబు గెలిచి యీ యువిదమోము
తన కెనగ వచ్చె పీడని కినిసి రెండు
భాగములఁ జేయ భీతిఁ దత్పార్శ్వములనుఁ
గొలుచు నెలతున్క లనఁగఁ జెక్కులు సెలంగు. ౧౦౫

సీ॥ అమృత మీడందమా యట రుచి సరివచ్చుఁ
గాని కాంతిని సరిగాక నిలిచెఁ
బగడ మీడందమా ప్రతిభచే సరివచ్చుఁ
గాని యారుచి సరిగాక నిలిచెఁ

గెంపు నీడందమా సొంపుచే సరివచ్చుఁ
గాని మెత్తన సరిగాక నిలిచె
బింబ మీడందమా దంబున సరివచ్చుఁ
గాని బుద్ధిని సరిగాక నిలిచె
ప్రుక్కచను ద్రాక్షగడుపులు సెకుక్కతేనె
చక్కెరయు ఖండమగుగంట్ల జిక్కు చెఱకు
నగునె తగుదీటు జిగిబిగిసొగసు మృదువు
మధురమునునైన యా చాన యధరమునకు. ౧౦౬

కం॥ మానిని వాతెరలతపై
నానిన పరిపక్వబింబమని శుకములు రా
నేను మదీయకులోక్తుల
వానికిఁ దెలియంగఁ జెప్పి వారింతు హరీ ! ౧౦౭

కం॥ రదనంబులు ముత్తెపుఁ జ
క్కఁదనంబులతోడఁ జేయుఁ గదనమ్ములొగిన్
సుధనైనంగేరు విధుం
తుదవేణి మృదూక్తి సరణిఁదుద వేమాఱున్. ౧౦౮

చ॥ ప్రయతి నగాగ్రవాసతఁ దపఃస్థితి మీఱి రసాలసత్ఫలం
బయగతి నా లతాంగి చుబుకాకృతియై సుముఖాప్తి నంతటం
బ్రియకరయోగ్యవృత్తిఁ దలపింపుచు ముచ్చట లిచ్చె నెచ్చటం
బ్రియకరయోగ్యవృత్తిఁ దలపింపవె సత్సహకారసంపదల్. ౧౦౯

చ॥ అరయఁ బసిండికట్లు మొదలౌ బిరుదుల్ ఘటియించి దోర్యుగో
పరితలరమ్యవీథి నిడి భవ్యసుగంధములందలంద నౌ
మరు విజయాంశంఖమగు మానినికంఠము గాకయున్న చో
సురవకళల్ సువృత్తతయు శోభనరేఖలు గల్గియుండునే. ౧౧౦

కం॥ ఆరామ విలాసకర
శ్రీరమ్యశుభాంగ మది హరిప్రియమగు నం
దారసి విధి పూన్చిన త
త్సారకుసుమమంజరులు గదా భుజలతికల్. ౧౧౧

సీ॥ ఘనవయఃస్ఫురణంబు గలిగెయుండుటఁజేసి
జక్కవకవ కొంత సాటివచ్చుఁ
బ్రియపుణ్యఫలలీలఁ బెంపు మీఱుటఁజేసి
జంబీరములు కొంత సవతు వచ్చు
నతివ వక్షఃస్థితి నందమొందుటఁజేసి
వీణెకాయలు కొంత నీడువచ్చుఁ
గంచుకావరణసంగతులు గాంచుటఁజేసి
ద్రాక్షగుత్తులు కొంత ప్రతినవచ్చుఁ
గాక వృత్తిస్థితిని సరిగావు సిరుల
నెఱసి ప్రక్కల నొరసి క్రిక్కిఱిసి గిరుల
దొరసి మొగమునకెగసి సొంపరసి మెఱసి
తగిన మృగనేత్ర వక్షోజయుగమునకును ౧౧౨

కం॥ తరుణీతనురుచి పటముగ
హరినీలపుకేతుయష్టి నారుగ నాభీ
సరణి నిదె మరుఁడు లేకే
కరణినటం దుదలఁ దగు మకరలేఖనముల్ ౧౧౩

గీ॥ అడ్డమేర్పడ వళియు రోమాళినిడుపుఁ
బడగరేఖాయుగళి హంసపాది వ్రాసె
లేని నడుమునకొక శంకగా నజుండు
జనము లెందున్నదో యని సంశయింప. ౧౧౪

(7)

కం॥ చంచ్చంచల కాంచన
కాంచీసంఛన్నఘంటికాళద్గుణ
ప్రాంచితమై చంచలదృశ
కాంచీదేశంబు దగియె గగనంబనఁగన్. ౧౧౩

కం॥ తనకన్న వెనుక వచ్చిన
వనితాకుచయుగము చక్రవైఖరి గాంచన్
విన నెన్నికగా నతిఖా
వనతనితంబమును చక్రవైఖరిఁ గాంచెన్. ౧౧౬

కం॥ సరి రాక నడకు కరి గిరి
తరుణీసాయుజ్యకాంక్షఁ దపమొనరింపన్
శిరము కటిఁ గలసెఁ గలసెం
గరమూరున గమనముననె గమనము గలసెన్. ౧౧౭

కం॥ పిఱుఁదుందీవి జనించిన
యరఁటులుబో యూరుయుగళ మటఁ దన్మకుళ
స్ఫురణంగనుఁబో జంఘలు
వరవర్ణినికిన్ సువర్ణవరవర్ణినికిన్. ౧౧౮

కం॥ మఱి జానువులడుగులుగా
మరు నమ్ములపొదులు సుమ్ము మగువకుఁ బిక్కల్
చరణములాయోగంబున
నరయన్నాళీకసమత నందునె కాకన్. ౧౧౯

కం॥ తమ్ములలేఁజివురులమొ
త్తమ్ములఁ జెలి నయనపాణితలములు దరమం
దమ్ములవేఁడఁ బదాబ్జా
తమ్ములు రాగరమగలవె తమలోఁ గొనియెన్. ౧౨౦

కం॥ చెలి నఖములు సితతారా
వళిసఖములు గాకయున్న వానిం బలెనే
యిలఁ బుష్కరపదసంగతి
కలనన్ సత్కాంతి నొందఁగారణమేమో ! ౧౨౧

కం॥ ఈ మాడ్కి వెలయు లేమన్
వేమాఱులు గొలిచి యామె విభవ మఱహరి
శ్రీమణులకుఁ దెలుపఁజనుదు
వేమఱు నావేళ నొక్క వింత వినఁగదే ! ౧౨౨

సీ॥ ముఖవైఖరికి మోడె మొదలనే శశిరేఖ
యధరంపురుచికి లోనయ్యె సుధయు
నాసకు సరిరాక నలిగెఁదిలోత్తమ
లోచనద్యుతులకు లోగె హరిణి
హాసలీల భ్రమించె నభినవకౌముది
యసదయ్యెఁ గుచవృద్ధి కద్రికయును
ఊరుద్వయస్ఫూర్తి కొదిగి రంభ చలించె
నట గోరునకుఁ బోలదయ్యెఁ దార

యౌర తనుకాంతికినిఁ దక్కువయ్యె హేమ
చిత్రరేఖలఁ గొదవయ్యెఁ జిత్రరేఖ
యేనొకట నాకమునకేగి యీ శుభాంగి
యంగరమలెన్న నప్సరలందు శౌరి ! ౧౨౩

కం॥ చిన్నారి చూడ్కి వేలుపుఁ
గన్నెల సొబగు నగు భోగికన్నెల నవ్వున్

మున్నారు తీరులిలఁగల
కన్నెల సరిబోల్ప సిగ్గుగాదే కృష్ణా ! ౧౨౪

ఉ॥ బేడిసమీలు ముద్దుకనుబెళ్కులు చెక్కుల తళ్కులద్దపు
న్నీడల నేలు గుబ్బగవనిగ్గు లనంగుని గుండు ఝంగరున్
మేడలఁబోలు నీ చెలువ మేదినిఁ గల్గిన చిన్నికన్నెరా
చేడెల మేలుబాల నుతిసేయఁగ నా తరమా రమాధవా ! ౧౨౫

సీ॥ కృష్ణప్రభావాప్తి కేశవేశంబున
విధువిలాసము ముఖావేశమునను
గమలోదరవికాసకలన నేత్రంబుల
మధుజిత్త్వ మధరబింబంబునందు
శంఖసుకరలీల సరసకంఠంబున
రుచిరాచ్యుతస్ఫూర్తి కుచసమృద్ధి
హరిభావసంపద యవలగ్నసీమను
గనదనంతారూఢి కటితటమున

గాంచనాంశుకసౌభాగ్యగరిమ నెల్ల
నతులతను కాంతిఁ దెలిపె నీ యతివగాన
రూఢి నీ పేరునకు సమరూపముగను
దొరయ నిది సకలాంగవైఖరి మురారి. ౧౨౬

కం॥ ఈ యందంబీ చందం
బేయందునుఁ గానఁ గాన నీ యిందుముఖిన్
నీయందఁ జెందఁజేకొను
శ్రీయందనరాదు దీని చెలువము శ్రీశా ! ౧౨౭

వ॥ అదియునుంగాక ౧౨౮

చ॥ గళమున శంఖరేఖయు ముఖంబునఁ గన్నులఁ జేతులం బద
స్థలములఁ బద్మరేఖలును చారుకుచంబులఁ జక్రరేఖలుం
గలుగుట చిత్రవైఖరి దగంగఁ గనుంగొని యీ శుభాంగ యీ
సులలితగాత్రి కెట్టి సరసుండగునో విభుఁడంచు నెంచుచున్. ౧౨౯

మ॥ వినుమో మాధవ తన్నుఁ దానెఱుఁగకావిర్భూత సంపూర్ణయౌ
వనగర్వోన్నతి గన్న మత్ప్రియసఖిన్ భద్రన్నిరీక్షించి నే
నమవందన్ ధరఁ గల్గు పట్టణములందం దున్విలోకింపుచున్
వినువీథిం దగునట్టి సుందరవరాన్వేషార్థినై వచ్చుచున్. ౧౩౦

కం॥ ఎల్లెడఁ బేర్కొను నగరము
తల్లులలోఁ గలుగు రాజతనయులలోనం
దెల్ల సరిలేమి మదిఁ జిం
తిల్లుచు నొకచో రహస్యదేశము గాఁగన్. ౧౩౧

కం॥ ఆకడ నేనొక యుద్యా
నాకరమున నూహ సేయునటఁ గనకసుమ
శ్రీకాంతాలోకమునా
శ్రీకాంతాలోక మెఱుకజేసిన దానన్. ౧౩౨

కం॥ శ్రీరమణి మదంశజ యని
యా రమణిన్ మున్ను చెప్పినది మదిఁ దోఁపన్
మీరున్నకతన నే నీ
ద్వారకమార్గంబు బట్టి వచ్చి రమేశా ! ౧౩౩

కం॥ ఈ రైవతకాద్రిపయిం
జేరి మిముం గంటిఁ గార్యసిద్ధియుఁ గనఁజే

కూరెను మీవలన బుధా
ధార ! సుధాధారవంటి దయ నేఁ గంటిన్. ౧౩౪

కం॥ మీ రేఖాసౌభాగ్యము
మీరేకాసురలకైన మేదిని లేదే
మీరేకాని మఱెవ్వరు
మా రాకాబ్జముఖి తుల్యమారాకొమరుల్. ౧౩౫

వ॥ దేవా ! యింతయుం జెప్పవలసి చెప్పితింగాని యింక నొక్కఁ విన్న
పంబు గల దవధరింపుము. ౧౩౬

కం॥ జనకుఁడు భువిఁగల ప్రాయపు
జనపతులం బటములందు సవరిచి యనుగుం
దనయకడ కనుప నితరము
గననొల్లదు నీ పటంబె కాని మురారీ ! ౧౩౭

చం॥ విను మొకవింత తండ్రికడ వేడుక వందిజనంబులెల్ల రా
జనుతు లొనర్పఁగా విన నసహ్యపడున్ భవదీయసన్నుతుల్
వినినఁ గను న్వికాసరమ వేమఱు నా కమలాక్షి యక్షిరం
జనత ముఖాబ్జమొప్పఁ గుచచక్రములుబ్బ నినాన్వితస్థితిన్. ౧౩౮

గీ॥ ఏను ప్రొద్దుపోక కెల్లరాజతనూజ
కథలు కృతులొనర్చి గానసరణిఁ
బాడుచుండు నన్నుఁ బ్రార్థించు హరిచరి
త్రంబె పాడుమనుచు నంబుజాక్షి. ౧౩౯

కం॥ మీ చిత్రపటముతో సరి
దోచఁగ నద్దమిడి చూడఁదోచెఁ దన తనూ

వైచిత్రి మీకు సరిగాఁ
జూచుకొనెడి దారిభువనసుందరి శౌరీ ! ౧౪౦

వ॥ ఇవ్విధంబున ౧౪౧

కం॥ యుక్తులనన్నిట మీ యను
రక్తియు తేటపడఁ జూచి రాజాననకున్
భక్తియు మీపైఁ దమి నా
సక్తియు యని నేను మది విచారంబొదవన్. ౧౪౨

కం॥ ఆ సూక్ష్మము దెలియుటకై
యా సతి మదిఁ గ్రుచ్చి క్రుచ్చి యడిగి రహస్యా
వాసంబున మీయందుల
నాసఁ గలుగుమాట గొంత యరసితి నీశా ! ౧౪౩

సీ॥ ఉస్సని మదిలోన నుడుకుతాపాగ్నిచే
నొకకొంత వేడినిట్టూర్పుఁ బుచ్చు
నెలకొన్న కూర్మి మున్నీరుబ్బి పొంగారు
చెలువున సాత్త్వికస్వేద మూన్చు
మీ గుణామృతరుచిమీది చింతనఁజేసి
యఖిలపదార్థంబు లరుచిఁబూను
విరహంబు పేరిటి వేదురు పైకొన్న
నొకట నుండినచోట నుండకుండు
హృదయగోప్యార్థ మొకరి యధీనమైన
బైలుపుచ్చక లోఁగొన్న జాలి మాలి
జాగ్రతయ కాని నిద్దుర జాలియుండు
మిమ్ముఁ జింతించునప్పు డమ్మెలఁత శౌరి. ౧౪౪

చ॥ పిలిచిన నేమి పల్కదటపేర్చితటాన మిటారికత్తియల్
నిలిచినఁ గూర్మిఁ జిల్క దగణేయమణీమయ భూషణాదులం
దలచిన బ్రీతిఁ గుల్కదట దాన సదా నలినాక్షి మీపయిన్
వలచినప్రేమ దొల్క మరువంచనకల్క మరుల్గొనన్ హరీ! ౧౪౫

సీ॥ పనివారిపై నల్గి పజ్జ గొజ్జగినీట
మజ్జనంబాడదు మంజుచర్య
తను వంటవలదని తత్తజ్జనులఁ బంచి
గుజ్జనల్ గూర్పదు కుంభిగమన
తగుననగాదని తలిరుబోణి లోసంగు
సుమముల నందదు శుభలతాంగి
యొకరీతి కినుకచే సకులపై ముడిబెట్టి
బొమ్మలాడించ దంభోజనయన
నిచ్చ చలువలు గోరదు నెఱివిరాళి
నిచ్చ చలువలు గోరు నమ్మెచ్చెకంటి
సాపరాధీనగతినెంచు జగతి చెలుల
నీ పరాధీనయగునట్టి నెలఁత దేవ. ౧౪౬

కం॥ పాటలు నేర్పదు తేఁటుల
కాటలు గూర్పదఁట రాజహంసకు నలుగుం
బోటులఁ దేర్పదు పలుకుం
దేటలఁ జేర్ప దల శుకతతిన్ సతి సామీ! ౧౪౭

వ॥ మఱియును ౧౪౮

సీ॥ చెలువైన కీచకమ్ముల రవమ్ములు విన్న
మురళీస్వన మటంచు మోహముంచుఁ

దీ॥గెయెమ్ముల నెమ్మిసోగ లింపకఁ గన్న
మౌళిపింఛ మటంచు మమతఁ బెంచు
సరసులఁ గమ్మ తమ్మిరజమ్ము తెరలున్న
స్వర్ణాంబర మటంచు సంభ్రమించుఁ
బలువింత చిఱుతమొగ్గలు చాలుకొనియున్న
వనమాలిక లటంచు వలపు నించు
మిమ్ము వినియుంట మీ స్వరూపమ్మె యనుచుఁ
గదియఁజనుఁ గానిచో వేఁజె కప్పిపుచ్చుఁ
దలఁచుఁ దపియించుఁ జెలులతోఁ దాను నేను
వనవిహారం బొనర్చుచో వనిత కృష్ణ ! ౧౪౯

గీ॥ ఎవ్వరెఱుఁగనికతన నీ యిందువదన
కెన్నడును లేని యీ తాపమేలఁ గలిగె
ననుచుఁ జింతింప నా కాంతలటకుమున్న
కొమ్మ విధమంత నే నెఱుంగుదునె కాన! ౧౫౦

కం॥ ఏమమ్మా మేమిట లే
మమ్మా చెప్పరానిదీమర్మమనే
నేమమ్మా పెఱవారల
మేమమ్మా మాకుఁ జెప్పవే మాయమ్మా ! ౧౫౧

కం॥ తగదమ్మా యిది యొక విం
త గదమ్మా నీవిటుండఁ దగనివిధమునన్
మృగరాజమధ్య నినుఁ గని
నగరా నగరాంతరమున నగరాజకుచల్. ౧౫౨

వ॥ అని యేకాంతంబునం బుజ్జగించినం జంచలాక్షి నిలువరించలేక నాకుం దన వాంఛితంబు వచియించునదియై యిట్లనియె. ౧౫౩

సీ॥ సురమణీహితలీల సురమణీహితలీల
వలఁపుఠీవిని మోవి దెలుపుననుచు
ఘనకళాతిశయంబు ఘనకళాతిశయంబు
తనుభాతి ననుభూతి ననుపు ననుచు
భావభవస్ఫూర్తి భావభవస్ఫూర్తి
సొంపుననింపునఁ బెంపు ననుచు
సొగసుఁజూపున యాప్తి సొగసుఁజూపునయాప్తి
చెలువున నలువున మెలవుననుచుఁ
దమ్మిగుణ మోము మోము నదళులు నళులు
ననఁగ హాసంబు మీసంబుఁ బెనుచు ననుచు
మధురిపువిలాసములు సుధామధురిమముగ
విందు నేనెందు వీనులవిందుగాఁగ. ౧౫౪

గీ॥ ద్వారవతినుండి మా తలిదండ్రి కడకు
వచ్చువారలవలన శ్రీవరుని చెలువుఁ
బిన్నతనముననే నేను విన్నకతన
నాటియున్నది మదిలోన నాఁటనుండి. ౧౫౫

చం॥ పలికినఁ జాలు వీనులకుఁ బండువుగాఁగఁ గటాక్షలేశముల్
చిలికినఁజాలువానిదమిఁ జిప్పిలుఁ గూరిమిలోన నించుకం
దొలికినఁజాలు సౌఖ్యరసతోయధిఁ దేలుదు నంచు నెంచు నా
కలికి నిజాలుగా మఱియుఁ గామిని స్వామి నినున్ గణించుచున్. ౧౫౬

కం॥ నా కలలో వచ్చినగతి
నాకన్నులఁ గట్టినటుల నాటిన మదిలో
నాకుఁ బ్రియుం డతఁడే యని
శ్రీకృష్ణునియందు నాదు చిత్తము నిలిచెన్. ౧౫౭

సీ॥ ఏ దివ్యతరమూర్తి నీక్షింప వాంఛాప్తి
చూడ్కి సాఫల్యంపు సొంపు నింపు
నే దయాంబుధి గుణామృతకణాంశము గ్రోల
నెలమి వీనులు నిత్యతృప్తి నెసఁగు
నే ఘను సరససత్కృతి నందఁజాలిన
స్థిరమహాతాపశాంతిని ఘటించు
నే దేవవరుకల్కి నెనయు పుణ్యముగన్నఁ
జిరవైభవస్ఫూర్తిఁ జెందఁ దనరు

నే పురుషవర్యు తనుయోగ మించుకేనిఁ
దలఁపఁ బురుషాంతర భ్రాంతిఁ గలుగనీయ
దట్టి శౌరిదివ్యలీల నా యంతరంగ
పరమఖేలనమునకు నాస్పదము గాదె. ౧౩౮

గీ॥ అనుచుఁ జెప్పి కీరమా యారమాధీశుఁ
జేరి విన్నపంబు సేయు మనియె
మఱియు స్వామితోడ నెఱిఁ దన మాటగా
నామె యన్న మాట లవియు వినుము. ౧౩౯

సీ॥ మందారకుందారవిందారత మిళింద
బృందంబు సనునె కోరెందపొదకు
నా మానసామాన సీమానటదనూన
మానసౌకము వోనె వానపడకు
సహకారసహకార బహువారసుఖవార
కీరంబు గనునె దుత్తూరవిస్ఫూర్తి
నూతనద్యోతజీమూతనీతజలత
చాతకం బేగునే నూతికడకు

దేవ తావకసౌందర్యదివ్యమంగ
ళాంగశృంగారసార సుధాంబురాశి
నలముకొనియున్న నాదు చేతోంబుజాత
మిచ్ఛయించునె మఱి యన్య మిందిరేశ ! ౧౬౦

గీ॥ అతనుతాపానలజ్వాల నలము నన్నుఁ
జేరి శౌరిదయామృత సేచనమున
నలరఁ జేకొని మీ చరణాంబుజాత
కింకరీభావ మొసఁగి రక్షింపఁగదవె ! ౧౬౧

కం॥ అని మీతో నను మని యో
వనజాతోదర స్వకీయవాక్యముగ మఱిం
దన చేతోగతి వలపుల్
గన నాతో నిట్టులనియెఁ గామిని ప్రేమన్. ౧౬౨

కం॥ రమ్మనుమా తనకే భా
రమ్మనుమా మరుఁడు బెడుగరమ్మనుమా దూ
ర మ్మనుమానింపక పా
రమ్మనుమా విరహ మాదరమ్మున శౌరిన్. ౧౬౩

కం॥ మ్రొక్కుతి ననుమా చక్రికిఁ
దక్కుతి ననుమా తలంచి తన గుణములకున్
సొక్కుతి ననుమా వలపులఁ
జిక్కుతి ననుమా యటంచుఁజెప్పె న్వినుమా. ౧౬౪

కం॥ నీ పదములె వినఁదలఁచున్
నీపదమున నుండఁదలఁచు నెలఁతగల తమిన్

నీ పదములె కనఁదలచున్
నీ పదపద్మముల యాన నీరజనయనా ! ౧౬౫

వ॥ కావున ౧౬౬

క౦॥ శ్రీకల్యాణోత్సవమున
మాకుఁ బ్రమోదం బిగుర్ప మాధవ ప్రీతిం
గైకొనుమా లతకూనన్
నీకా ప్రాయంపుటామనిం గ్రీడ దగున్. ౧౬౭

క౦॥ ఆ హరిణాక్షికి విద్యల్
సాహిత్యము గలుగఁ దెలుపఁ జాలనయితి నే
నోహరి నేటికి సద్య
స్సాహిత్యము గలుగ నీదు సంగతివలనన్. ౧౬౮

గీ॥ నేను సాంగశాస్త్రనిపుణగాఁ జేసియు
బాలమౌగ్ధ్య ముడుపఁజాలనైతి
నీ వనంగశాస్త్రనియతిని రతినైనఁ
జేరి శౌరి ప్రౌఢఁ జేయగలవు. ౧౬౯

చ౦॥ లలితముఖేందువుం గుచవిలాసనగం బధరామృతంబునుం
గళశుభశంఖమున్ విహితకైశ్యపయోదము నాభిసంభ్రమం
బలరుఁ బిఱుందుదీవియుఁ గరాంఘ్రిమహాంబుజమైన కామినీ
కలితవయస్సుధాంబునిధిఁ గల్గు విహారమొనర్పఁగా హరీ ! ౧౭౦

క౦॥ తరుణీలావణ్యాంబుధి
వళులు వళీవీచిరోమవల్లీఫణిపై
మఱి నీవు పవ్వళించిన
హరి తొల్లిటి భోగిశాయి వౌదువు సుమ్మీ ! ౧౭౧

సీ॥ ఆ గుణవతినిఁ జేనందఁగూర్చితివేని
 నీ రమ్యగుణమణుల్ బేరుగాంచు
నా రామ మదిఁ బ్రేమ నలవరించితివేని
 నీ యశోలతికలు నెఱయఁగలుగు
నా హంసగమనఁ గ్రీడార్హఁ జేసితివేని
 నీ మానసము రసోన్నిద్రమగును
నా రమాంశజ నొంది యతిశయించితివేని
 నీ మహాభాగ్యంబు నింపు నింపుఁ

గాన సంపూర్ణసౌందర్యమానితార్థ
మదన సామ్రాజ్యసర్వస్వమహిమ యనఁగ
నందమగు నిందుముఖిఁ బెండ్లియాడితేని
నీవు భద్రాన్వితుఁడ వౌదు శ్రీవరేణ్యా! ౧౭౨

కం॥ రమ్మా మా నగరికిఁ గై
కొమ్మా మా చిన్ని ముద్దుగుమ్మను రతియే
సుమ్మా రూపమ్మున లే
లెమ్మా వేగమ్మ యువతిలీలామదనా! ౧౭౩

సీ॥ పలుమాఱు చలముచేఁ బడఁతి నేలకయున్నఁ
 బలుమాఱు చలముచే బడలు సుమ్ము
సతి నిందుకళలంటి రతులఁ దేల్పకయున్న
 జత నిందుకళలంటి జడియు సుమ్ము
కొమ్మపై నఱలేని కూర్మి నిల్పకయున్నఁ
 గమ్మ పయ్యరనాని కందు సుమ్ము
మధురాధర మొసంగి మగువఁ బ్రోవకయున్న
 మధురాధరచితాప్తి మసలు సుమ్ము

చెలువ బహుళపుఁదమి శాంతిఁజేయకున్న
విరహబహుళపుఁదమిఁ జిక్కి వెఱచు సుమ్ము
మీరు రాకున్నఁ దాపంబు మీఱు సుమ్ము
రమ్ము సకి కూరిమి దిరమ్ము సుమ్ము శౌరి. ౧౨౪

వ॥ అదియునుంగాక యింక నొక్క విశేషంబు వివరించెద. ౧౨౫

కం॥ నీ విందటిఁ బెండ్లాడితి
తీవిం దగ నవియుఁ బెడ్లితేవలె వినుమో
గోవింద యందునందున్
నేవిందున్ ముందుఁ దగునె నీ పేరునకున్. ౧౨౬

ఉ॥ బంధువులొప్పి చైద్యునకు బాలిక నీయగఁబిల్వకేగియున్
బంధువులఁ దోలి రుక్మిణిని బైటనె తెచ్చితి మ్రుచ్చిలించి యో
బంధురశీల నీ మొదలిభార్య గదా యది యవ్వివాహ మ
బ్బాంధవసమ్మతంబె తగుపాడియె దేవర! వారెఱుంగరే! ౧౨౭

కం॥ ముందా శమంతకమణీ
నిందాహృతికొఱకు నరుగ నీ వొకగుహలో
నందా భల్లుక మొసఁగదె
వందారుని గతినిం జాంబవతి నది సమమే. ౧౨౮

ఉ॥ ఆ జనవార్తమానమణి నంపిన మీపయి లేనిమాట దా
నోజ ఘటించితంచు నొకయూరనె మిమ్ము భజించియుండ స
త్రాజితుఁ డిచ్చె సత్య నుదరస్థితి వేఱొక రా జొసంగెనో
రాజులఁ గెల్చి తెచ్చితివొ రాజనుతా యిది యెంతఁ సెప్పుమా. ౧౨౯

కం॥ కాళిందిత్రోవఁ జను నొక
బాలిక నాప్రొద్దు బట్టి భవనోచితఁగా

నేలితి వెలుఁగుదు నాగతిఁ
గాళిందిని మీఁరు పెండ్లిగావించుటలున్. ౧౮౦

కం॥ సోదరసమ్మతగా కని
వేదితయగునట్టి మిత్రవిందను మును రా
జాదేవి మీ పితృష్వస
గాదిలిసుత నియ్యకొనుట గౌరవమేమీ! ౧౮౧

చం॥ వృషములఁ గాచు గోపతతి వీనినిఁ గట్టుట యెంతనాక తా
వృషములఁ గట్టు మంచనియె వెట్టి నృపాగ్రణి నగ్నజిత్తు నా
వృషములఁ గూడఁగట్టినను విశ్రుతి నీకును నెంత యయ్యెఁ ద
న్మిషత సుదంతఁ గైకొనితి మెచ్చులు దెచ్చెనె రాజకోటిలోన్. ౧౮౨

ఉ॥ వారక నేనొకొక్కతటి వచ్చి వనాళిధరం జరింపుచున్
వారల రూపశీలగుణవైఖరులెల్ల నెఱుంగుదున్ గదా
వారలు సామికిన్ వలచువారలు వారల నెన్నఁనేల న
వ్వారిజలోచనాచయ వివాహములున్ విదితంబులే కదా! ౧౮౩

ఉ॥ బంధువిరోధమీదు వనపాళిమృగాళితోఁగొల్చువారితో
బంధుత గాదు త్రోవఁ జను భామినిఁ దెచ్చుట లేదు దేహసం
బంధులప్రీతి వోదు వనిమాలినయుంకువ రాదు మంచిదౌ
బాంధవ మో యదూత్తమ! కృపామతి మా సతిఁ బెండ్లియాడినన్ ౧౮౪

గీ॥ అయ్య! నీ వెంత దేవుఁడవైనఁగాని
చెలువ నిలువెడు ధనముఁ బోసిననుఁగాని
వనిత మీ యూరి కంపించువారు గారు
వారి యూరనె పెండ్లాడవలయు మీరు. ౧౮౫

కం॥ భూవరవైరములాదిగ
నా వరవర్ణినులఁ బరిణయంబుల నయ్యేన్

దేవరవారికిఁ దెలియఁగ
శ్రీవర ! మావారివిధముఁ జెప్పెద వినుమీ ! ౧౮౬

సీ॥ వెలలేని మీ గుణంబులు ననంతావృత్తి
వేనోళ్ళఁ గొనియాడు వెలఁదితండ్రి
దలఁచు మిమ్మన్న నిర్మలహర్షపాకాప్తి
మీ మేనయత్త యా మెలఁతతల్లి
శివయుక్తి మీ సూక్తి శిరసావహించుఁ దా
నతిభక్తిఁ బద్మాన్వయగ్రజన్ముఁ
డెపుడు దేవునిఁగాఁ నెంతు రాత్మల మిమ్ముఁ
బ్రమదంబుతో దేవిబంధుజనులు
సేరి మీ సేమమేమైనఁ జెప్పఁ బ్రేమ
వారి కన్నులు గప్పు నవ్వారిజాక్షి
గాన మీకు మా వనితపైఁ గరుణ యున్న
సులభమగు వెంటనే వివాహకలన దేవ ! ౧౮౭

గీ॥ ఇంతయును విన్నవించితే నింతమీఁద
వారి భాగ్యంబు దేవరవారి చిత్త
మెక్కువలు దెల్ప మీకు నేనెంత సుమ్మ
సర్వలోకైకభావజ్ఞ ! సార్వభౌమ ! ౧౮౮

కం॥ అనుచు సుధామధురోక్తుల
వినిచినఁ జపలాంగి రూపవిభవం బెల్లన్
విని వివశుఁ డగుచు యదుపతి
తనలోపల వలపుసొలపుఁ దలకొని కూర్మిన్. ౧౮౯

సీ॥ అంతఁ దచ్చిరసూక్తికాంతాభిరుచిగురు
శ్రవణంబునను జాల సంభ్రమించి

యా యర్థమెల్ల నాద్యంతంబు నేకాగ్ర
మననంబు గాఁగ నెమ్మది ఘటించి
యా భావనావృత్తి నంతయు నిశ్చయ
ధ్యానంబునకుఁగూడ నధిగమించి
యా స్వరూపస్ఫూర్తి నటమీఁద భావైక
దర్శనంబునకు నందఁగఁదలంచి

యావిధంబున శుకబోధితానురూప
వస్తువాంఛాప్తిచే నన్యవాంఛ లెడలి
యటఁ దదీయసాక్షాత్కృతి నలవరింప
నతనుబోధైకరతి నుండె నచ్యుతుండు. ౧౯౦

కం॥ హరి మానసమున నీగతి
పరమాణువలగ్నుఁ దలఁచి భావభవకళా
పరమానందము నందుచుఁ
గరమాసురసికము శుకముఁ గని యిట్లనియెన్. ౧౯౧

కం॥ శుకమా వదనసదృశ కిం
శుకమా హితబోధతులితశుకమా గరుదం
శుకమా తనురుచిరత్నాం
శుకమా మామకమనోజ్ఞ సూర్యాంశుకమా ! ౧౯౨

చ॥ సరసతమక్రమారచనఁ జాటితి విట్లు లతాంగిరీతి నీ
విరచితసూక్తి పీషులకు విందు లొనర్చెనుఁ జిత్తమందునం
బరవశమయ్యె నన్నెటుల బాలికఁ గూర్చెదవో విచారసుం
దరగుణసారమా ! మృదుసుధాసమగీరమ ! ముద్దుకీరమా ! ౧౯౩

సీ॥ మాధవైకాశ్రయమహిమఁ గైకొని వన
ప్రియసహవాసాప్తిఁ బెంపుఁగనుటఁ

గమలాంబకాధీనకలనఁ దత్సన్నిధి
వెలయు నెక్కుడులీల వేడ్కఁ గనుట
హరిపేరు వహియించి యారీతి నవనిలో
విఖ్యాతిఁ గాంచినవిధముఁ గనుట
విష్ణుపదావృత్తి విహరింపుచును సాధు
సుముఖరక్తి నెసంగు శుభముఁ గనుట

సతత మారామధామసంగతినిఁ గనుట
సతత మా రామ నామసంస్మృతినిఁ గనుట
నెలమి మా కాప్తతరులలో నెన్ననైతి
వీవు మిక్కిలి శుకసంతతీంద్ర! వింటె! ౧౬౪

నీ సత్పథసంచారత
నీ సకలాగమశిఖార్థనీయఫలవిలా
సాసక్తి నీకె తగునొ
భూసురలోకాభిముఖ్యముగ శుకముఖ్యా! ౧౬౫

చిలుకలు లేవె! యీవిధి విచిత్రరుచిం దగియున్నె యుండెఁబో
చెలువుగ మర్త్యభాషలు వచించునె కొన్ని వచించెఁబో మితో
క్తుల ననుఁగాక యుక్తు లనఁదోచునె తోచెనుఁబో నినుంబలెం
దెలివి నపూర్వవస్తువులఁ దెల్పునె యో శుకలోకశేఖరా! ౧౬౬

మును నినుఁ గని వెఱగందెను
మనసున కత్యద్భుతముగ మగువ చెలువముం
గనుఁగొనినయట్ల యనఁగా
నొనఁగూర్చితి ప్రియ మొనర్చితో శుకతిలకా! ౧౬౭

అని మఱియు మురియుచుం దమిఁ
బొనిచిన వచనముల శౌరి ప్రియ మంగనపైఁ

గనఁ బల్కిన విని చిల్కయుఁ
గనికర మింతిపయి నిలిచెఁగా హరి కనుచున్. ౧౯౭

క॥ తెక్కల సందున నిమిడిచి
తక్కవగాకుండ నెలఁత తనువిభవంబు
మ్మక్క యన వ్రాసి తెచ్చిన
యక్కాంచన చిత్రపటము హరికిం జూపెన్. ౧౯౯

ఉ॥ చూచిటుచూపినం బటము సుందరిరూపము మున్ను కీరవా
క్సూచితమౌటకన్నఁ గడుసోద్య మొనర్ప మదిన్ గదాగ్రజుం
డాచని కూర్మి నిట్టులను నా చెలియందము గాంచి వెల్లిగా
లోచనసమ్మదాశ్రువులు లోలహృదంతరుఁడై తనంతటన్. ౨౦౦

క॥ ఔరా ! యీ రాజానన
సౌరా సౌరాంగనలకు సౌరుచ్యంబుం
గూరుచుఁ దనుఁ గొల్చుటకై
చేరిన తనుకాంతి నొసఁగి చేరువనుంటన్.. ౨౦౧

క॥ నెలకున్ వెన్నెలకున్ గి
న్నెలకున్ దిన్నెలకు సొగసునెలవులు దిద్దున్
నెలఁత నగుమొగము నగవుం
గులుకునురోజములుఁ గటియుఁ గుటిలత లేకన్. ౨౦౨

క॥ ఈసతి కౌనునకే సరి
కేసరి నెమ్మోము కల్మికిం గల్వల సా
మే సరి మేసరిగెకు మిం
చే సరి చేససిజమురుచే సరి సిరులన్. ౨౦౩

ఉ॥ ఖంబు గదే నఖవ్రజ మిఖంబు గదే గమనోన్నతుల్ ద్విరే
ఖంబు గదే కదాళి కరభంబు గదే తొడ బాగు హేమకుం
ఖంబు గదే కుచద్వయి నఖంబు గదే యల కౌను దర్పణా
ఖంబు గదే ముఖం బతిశుభంబు గదే తగురీతి నాతికిన్. ౨౦౪

కం॥ మృగమదము మదముఁ గదుమున్
నిగనిగమను కురుల సిరులు నెలఁత కయారే
తొగలగమిమగని జిగిబిగి
నగనగు నగుమొగము సొగసు నగకుచకె తగున్. ౨౦౫

కం॥ తమ్ముల యుదరమ్ముల రుచి
రమ్ముల నగు మగువమేని రమ నిమిషములోఁ
గ్రొమ్మించుఁ జూపుబంగరు
నన్ మించున్ పీఢిఁ బెట్టి యట్టిట్టనినన్. ౨౦౬

కం॥ తామరసంబులు గాఁగల
తామరసము లింతి నయనతౌల్యము గనునే
తామసపుదరినఁ దిరిగెడి
సోముని మోమునకుఁబోల్చుచోఁ జేరువయే. ౨౦౭

కం॥ జవరాలి నెఱుల సిరివా
సవురాలో నిగ్గుదేఱు సౌరాలోకా
సువయోమణి చనుఁగవ జ
క్కవయో బంగారుకుండకవయో తెలియన్. ౨౦౮

కం॥ ఆనన మిల రాజే లే
వేనలి ఘనవిభవలీల వీనులు శ్రీలే
మేను పసిఁడిలో మేలే
మానిని భాగ్యంబు శక్యమా నుతికాలే. ౨౦౯

కం॥ ఆ మధ్యాకృతి యధరము
నా మాయావాదిరీతి యట మధ్యముగా
ఖామామణి మో మా శ్రీ
రామానుజమండలస్ఫురణఁ దనరారెన్. ౨౦౦

సీ॥ కమలంబు చెలిమోముసమము గాఁ జని వ్రీళ
వారిమధ్యమరీతి వాడఁదొడఁగె
భ్రమరముల్ దొయ్యలి భ్రమరకంబుల లీలఁ
గనఁ బోయి కాంతఁ గనక తిరిగె
వెలఁది వాక్యామృతవృష్టి నోడియు వచ్చి
యల కోకిల కుచద్వయాప్తి జడిసె
సతి నితంబమునకు సరిగాక విపుల దాఁ
బ్రకృతి నాదివికారపటిమ నిలిచె
కొమ్మ కెమ్మోవి దీటుఁ గై కొను నియుక్తి
రక్తికై ద్రాక్ష మును రూపయుక్తిఁ గనియుఁ
గఱకు నలుపెక్కి నీరసకలన నందెఁ
గాన నిబ్బోటికిని సాటి గలరె జగతి. ౨౦౧

కం॥ ఏ వగలఁ జిక్కెఁ గుముదం
బే విధిఁ బూనెఁ దమిఁ బద్మమిట జడగతి మీ
నావళి యేటికి లోఁబడె
నీ వనిత విలోచనముల కెన దామగునే. ౨౦౨

కం॥ దీని కుచాలింగనసం
ధానతసుఖమంది దీని తనుశృంగార
శ్రీ నెల్లఁ గొల్లలాడని
యీ నా దుర్గంబు లేల యీ ధనమేలా। ౨౦౩

కం॥ అని యా వనజేక్షణుఁడా
వనజేక్షణ రూపవిభవవైఖరులెల్లం
దన కనురూపం బనుచుం
దనరుచుఁ దలయూచుఁ జూచుఁ దలఁచున్ వలచున్. ౨౧౪

కం॥ తిలకించి యటుల బాలిక
నల కాంచనవసనలసితుఁ డప్పుడు చంచ
త్పులకాంచితుఁడై తమి ని
మ్మెలఁ గాంచి శుకంబుతోడ ముదమున ననియెన్. ౨౧౫

కం॥ ఒకటిగ మాకు లతాంగిన్
సకలాద్భుతి గూర్చి ప్రోవఁ జాలితివేనిన్
సుకృతఫల మబ్బు నీకును
శుకవిప్రవరా రసోక్తి సుకవిప్రవరా! ౨౧౬

కం॥ భావపుఁజిత్తరు బొమ్మకు
జీవకళల్ గూర్చి దీని చెల్వము గనఁగా
భావింతు నిపుడయైనా
నా వనజాననకుఁ దుల్య మౌనో కాదో! ౨౧౭

కం॥ ఈ వనితామణిఁ గూఱిచి
జీవము సుఖగతి నొవర్చు చెప్పెడిదేమీ
నీవే హరివై యుండెద
వావల నా రాజ్యవిభవ మంతయు నిత్తున్. ౨౧౮

గీ॥ అనిన శుకవతంస మా యదూత్తంసున
కిట్లు లనియె వినయ మినుమడింప
నింతఁ జేప్పవలెనె యింతిపైఁ బలుమాఱు
మారుజనక మిగుల మమత జనక. ౨౧౯

కం॥ మా కన్నియకుం గూరిమి
నీకన్నన్ మున్న కలదు నీవార్తల మే
లూకొన్నదాఁక సమ్మతి
గైకొన్నదొ లేదొ సుదతిఁ గనఁ జనవలయున్. ౨౨౦

కం॥ చెలి నాతోఁ గూరుచుమని
లలి నాతోఁ జెప్పి చెప్పి లంచం బియ్య
న్వలె నాదేవకి సూతీ !
లలనాసుమహేతి నాతి లాఁతియె చెపుమా ! ౨౨౧

కం॥ చంచత్కువలయముఖి తో
గాంచదసమసాధనంబులన్నియు మిమ్ముం
గాంచినపు డున్నవే కద
పంచాయుధజనక మీ కృపయె చాలునికన్. ౨౨౨

వ॥ అదియునుంగాక ౨౨౩

గీ॥ అకలుషపువస్తు విచ్చెద వంటివేని
నీకుఁ గామార్థదౌత్యంబు నెఱపినాఁడ
సరికి సరిజేయుటే చాలు శౌరి ! నాకు
నీవు మోక్షార్థదౌత్యంబు నెఱపవయ్య. ౨౨౪

కం॥ ఏ పరమేశుకరాదృతి
నా పరమేష్ఠియును గోరు నది గని ముక్తి
వ్యాపారమె కోరెద మది
మా పక్షుల ధర్మ మిది సుమా పరమాత్మా ! ౨౨౫

గీ॥ అనుచు నయము నయము వినయంబు నెనరు
దోపఁ బల్కి భక్తితోడ మ్రొక్కి

చేరియున్నఁ జూచి శౌరి హాసరుచిఁజూచి
తాననమున శశమును నాదరించి. ౨౨౬

గీ॥ అంత నారామసందర్శనాభిలాషఁ
దిరుగు శౌరి మనంబునం దిరవు పారి
తనరు ఘనతాపభరమునఁ దన పురమున
కరిగె నా రామ సందర్శనాభిలాష ౨౨౭

గీ॥ అటులఁ జనుచు రమ్మటంచుఁ దన్నుఁ బ్రియంబు
నానతీయ మాట నానతీయ
హర్షలహరితోడ హరితోడ ద్వారక
కేఁగునపుడు చిలుక హితవుఁ జిలుక. ౨౨౮

కం॥ యాదవులన్ హరికెదురై
యా దవులన్ వచ్చువారి నారయుచు విలా
సాదరణమ్ముల వారి ప్ర
సాదరమం జనుచు శౌరిసౌరుం గనుచున్. ౨౨౯

కం॥ ఈ యాదరణం బీ గుణ
మీ యాదృతమందహసన మీ విలసనమున్
మాయాదవహృతి కరుఁడగు
మా యాదవపతికిఁ దగు సుమా యని మఱియున్. ౨౩౦

సీ॥ ఎల్లలోకనికాయ మేలువాఁ డజుఁ గన్న
మేలువాఁ డడభవు సామేలువాఁడు
మేని దువ్వలువ క్రొమ్మించువాఁ డమరుల
మించువాఁ డసురబొమ్మించువాఁడు

నల తమ్మిసూడుదోడాలువాఁ డహినొంపు
డాలువా డసితంపు డాలువాఁడు
నిజభక్తకోటి మన్నింపువాఁ డల ప్రేమ
నింపువాఁ డట్టిలోనింపువాఁడు
నామదారివి దారిగదారిధారి
యదుకులోద్ధారిదారిదయావిహారి
సిరిసహచారి యయ్యె నీసిరిమురారిఁ
జేరి యీ శౌరి నెన్న నెవ్వారి వశము. ౨౩౧

మ॥ పదముల్ జంఘలు జాను లూరులు కటీభాగంబు మధ్యంబు నా
భి దరుల్ కుక్షి యురంబు హస్తభుజముల్ వీపున్ గళం బోష్ఠముల్
వదనం బక్షులు నాస చెంపలు శ్రుతుల్ ఫాలంబును న్మౌళి సొం
పొదవన్ సుక్రమలీలఁ జెన్నగుఁ గదే యూహింప నీ శౌరికిన్. ౨౩౨

మ॥ అసమానశ్రుతికల్పశాఖికిఁ జిగుళ్లౌగా పదాబ్జంబు ల
య్యసదౌ కౌనుబెడంగు సింగములు నుద్ఘాటించు మించున్ భుజో
ల్లసనం బబ్ధితరంగరేఖ శశి నుల్లంఘించు మోముం గటా
క్షసుధాసేచనముల్ విలోచనము లాకర్ణాంతముల్ సామికిన్. ౨౩౩

ఉ॥ చేరలఁ గొల్వవచ్చు దయ చిప్పిలు గొప్పకు గొప్పకన్నులున్
మూరలఁ గొల్వవచ్చుఁ గడు ముచ్చటలిచ్చు వెడందవక్షమున్
బారలఁ గొల్వవచ్చుఁ గచపాళి భళీ హరికిన్ సమీపపున్
మేరలఁ గొల్వవచ్చు నిఁక మేలితఁ డీగతిఁ బ్రీతిఁ జేసినన్. ౨౩౪

కం॥ రసికాగ్రేసరుఁ డౌరా
రస నీ వసుదేవసుతుఁడు రమణీయగుణో
ల్లసితుఁ డితని రూపము దా
న సదృశ మాయబ్జసదృశ కనురూప మగున్. ౨౩౫

కం॥ అని యీగతి నుతియింపుచుఁ
జని యా కీరంబు శౌరి సాంగత్యంబుం
గని యా వనరాశితటాం
తనియామకుశస్థలాఖ్య ధరణీసరణిన్. ౨౩౬

ఉ॥ ద్వారక ద్వారకాంతయదుదారక శౌరికటాక్షసీతబృం
దారక ఘోరకల్మషవిదారక భూరికళాంక భూమిబృం
దారక సారకీర్తిమహిదారకవైరి కుటన్నటోరుభూ
దారకఁ జేరి కాంచె సముదారకకీరకులేంద్ర మంతటన్. ౨౩౭

ఉ॥ హీరసుధానులేపములు నింద్రమణీరుచిధూపముల్ ప్రవా
ళారుణధాతువల్లికలు నంచితమౌక్తికరంగవల్లిక
ల్గారుడరత్నతోరణకలాపము లంబుజరాగదీపముల్
దారిచి భూరిచిత్రమగు ద్వారవతీపురిఁ గీర మేఁగుచున్. ౨౩౮

సీ॥ ఇది వసుదేవునిల్లెదుట ముక్తాబద్ధ
మిది యుద్ధవుం డుండు హేమధామ
మిది బలు నిలయేంద్ర మింద్రనీలవిశాల
మిది సాత్యకివిహారహీరగేహ
మిదియ ప్రద్యుమ్నుఁడున్నది విదూరాగార
మిది గదు మరకతాదృతనివేశ
మిదియు నక్రూరుని యిందుకాంతనిశాంత
మిది యాదవుల చిత్రసదనవీథి

గిరుల నడుమనుఁ దగు మేరుగిరియ పోలె
మహితమణి హేమదీప్తుల మహి వెలుంగు
నది మురాంతకు దివ్యశుద్ధాంత మనుచుఁ
బౌరులు వచింపఁ గనుచు నక్కీర మచట. ౨౩౯

కం॥ పలువింతలు గల చెంతలు
బలుకాంతులు మణిశిలాంతఫలకాంతలస
త్కళ లెంతయుఁ దొలకం బురి
చెలువంతయుఁ జూచెఁ జిలుక చిత్రత చిలుకన్. ౨౪౦

కం॥ ఈ రీతిం ద్వారవతిం
గిరవతంసంబు దిరిగి కీలితకద్రూ
జారిధ్వజారమగు దను
జారిహజారంబుఁ జేరి యచ్చటనచటన్. ౨౪౧

చ॥ హరపరమేష్ఠి వాసవముఖామరలోకములందునుంచి
హరిఁ గొలువంగ వచ్చి మును పచ్చటనచ్చటఁ దన్ను బుంగు వా
రెఱిఁగి సఖా! శుకాగ్రణి యటెన్నఁడు రా వెటు వచ్చితన్న నీ
హరినిఁ గనంగ వచ్చితి నటంచుఁ బ్రియోక్తి నెఱుంగఁ జెప్పుచున్ ౨౪౨

వ॥ అప్పుడా సుర్ణపవర్ణనీయంబగు దివ్యవిహంగరాజంబు విష్వక్సేనాభి పాలితంబును, విరాజితానంతభోగవిభవంబును, విజయ ముఖ్యవిశిష్ట జనాధిష్ఠిత ద్వారనివహంబును, సనందనాది సుకృతి సందోహ విహారంబును, నతిలోకప్రకాశంబునునై వైకుంఠప్రదేశంబు ననుకరింపనగు నగధరు నగరుఁ జొచ్చి హెచ్చిన నిజామోదంబున నా దేవు సదయ ప్రసాదంబున ననిరోధగతిం దదీయావరోధనివేశంబుఁ బ్రవేశించి యంత. ౨౪౩

ఉ॥ అచ్చట భోజకన్య మొదలౌ హరిపట్టపురాంధ్ర నార్వురం
బొచ్చెము లేని కూర్మి నొక పొందికగా మఱుమాట బెట్టిరా
వచ్చినవార్తఁ జెప్పి కనవచ్చితి మిమ్మని చేరి వారు తో
నచ్చెరువంది తన్నుఁ గన నందఱ నన్నిట మెచ్చఁజేయుచున్. ౨౪౪

కం॥ ఆ హరిణాక్షులకును మఱి
యా హరికినిఁ దనకుఁ గల్గు నతిశయవిద్యా
సాహిత్యము గానకళా
సాహిత్యము దెలుపఁదలఁచి చని శుక మనియెన్. ౨౪౫

మ॥ సరసస్ఫూర్తి సరస్వతీయువతికిన్ సంగీతసాహిత్యముల్
వరవక్షోజయుగంబ నాఁబఱగు విద్వద్బాలవృద్ధిక్రియా
కరసంపజ్జనకంబు లందొకటి ద్రాక్షాగుచ్ఛమాధుర్యమై
ఖరి వేఱొక్కటి నారికేళఫలపాకవ్యాప్తిసౌఖ్యం బిడున్. ౨౪౬

కం॥ శిశువులకుం బశువులకున్
వశమై సొక్కించు గానవై ఖరి మధురా
తిశయము సాహిత్యరుచిన్
భృశగతి సర్వజ్ఞుఁడైన నెఱుఁగంగలఁడే ! ౨౪౭

మ॥ సరసాలంకృతిబోధ సేకఱుఁ గళాచాతుర్యముల్ దోచు వా
క్యరసజ్ఞత్వము గల్గు భావగతి నాహ్లాదం బిడుం జిత్రమై
ఖరి కావ్యంబు లొనర్పు నేర్పు గలుగుం గల్పించు రాజప్రియం
బిరమై దుర్వ్యసనం బడంచు భువి సాహిత్యంబు సామాన్యమే. ౨౪౮

కం॥ ఆ సాహిత్యశ్రీకిన్
భాసురకవితావిలాసపాండిత్యము ను
ల్లాసింప సువర్ణమునకు
నా సౌరభ మెనసినట్టులగు నని మఱియున్. ౨౪౯

ఉ॥ తనరన్ వ్యాకరణజ్ఞుఁ దంద్రి యనుచుం దర్కజ్ఞునిం భ్రాతయం
చును మీమాంసకుని న్నపుంసకుఁ డటంచున్వీడి దూరంబునం

గని యస్పృశ్యునిఁబోలె ఛాందసుని వేడ్కం గావ్యలీలారస
జ్ఞు నిజేచ్ఛం గవితామధూమణి వరించున్ భావగర్భంబునన్. ౨౫౦

వ॥ కావున ౨౫౧

చ॥ పలుకులరీతి యర్థములభంగి రసంబుల పెంపు భావపుం
జెలువము లాశయంపురుచి శీతలవైఖరి ప్రౌఢమార్గమున్
లలితచమత్కృతుల్ దగు నలంకృతులుంగని సత్కవీంద్రులన్
మెలఁకువఁ గాంచి భూవరులు మెచ్చిన విద్యలు విద్యలౌ గదా! ౨౫౨

కం॥ అని తన కవితాచాతురి
వనజాక్షుని భార్యలైన వనజాక్షులపై
వినుతప్రబంధరీతుల
నొనరించుచు మఱియు గీతయోగ్యస్ఫూర్తిన్. ౨౫౩

సీ॥ శ్రీరాగరంజన శ్రీరమ్యతరరీతి
యారతానేకముఖారిలీల
సారంగపోషణ స్వారస్య విభవంబు
పున్నాగశయ్యా సమున్నతియును
నమృతసంగతి మోహనార్థవైఖరి
నిఖిలనాటకసూత్ర నిరతిరచన
నియతిలోకాంభోజిసీవరాళిస్థితి
భూపాలి సరసానుభూతికలన

లాదిగాఁ దాళ సద్గతిప్రాణపదము
గాఁగ ననురాగగతి మిత్రగరిమ దనర
వరకవిత మీఱ కీర మా పురుషమౌళి
మీఁద బహుపదపాళి నమ్మెయి రచించి. ౨౫౪

కం॥ అంగనలకు హరికినిఁ దన
సంగీతము వినఁగఁజేసి చాన లిడు మణీ
సంగతభూషలు గొని ది
వ్యాంగద మచ్యుతుఁ డొసంగి యంఘ్రి ఘటింపన్. ౨౫౫

గీ॥ దానిఁ గైకొని యంత సౌందర్యదర్ప
మేర్పడఁగ శౌరి పట్టపుటింతు లొక్క
మాటనెపమున నెవ్వారు దీటు మాకు
సుందరత సన్న వారి కా శుకము వలికె. ౨౫౬

కం॥ కలుగుదు రొకతతి తమకొ
తలఁ జక్కనివారు తాడుదన్నెడివారిం
దలఁదన్నువారు లేరే
వలదీ గర్వంబు లెంతవారలకైనన్. ౨౫౭

గీ॥ అనుచు నర్మోక్తిగాఁ బల్క నా శుకోక్తి
వారు విస్మయపడియుండ వీరికన్న
కన్య లావణ్య మెక్కుడౌగా యటంచు
హరియు సన్నకు సన్నలో నెఱిగె నంత. ౨౫౮

వ॥ మఱియు నత్తఱి నా కీరసత్తమంబు తమ మత్తకాశినిం దలంచి పురుషోత్తమపదాయత్తంబగు చిత్తంబు మెత్తమెత్తన మఱలించి యందరిచేత ననుజ్ఞాతంబై యా నందనందను నభినందింపుచుంజనియె నవ్విధంబున. ౨౫౯

ఉ॥ కీరము శౌరి వీడుకొని కేకయరాట్పురమార్గచారమై
దూరము బోవ దాని వెను దూకొనుచూడ్కులు నెట్టకేలకుం

జేరఁగఁదీసి యయ్యమరసేవితుఁ డయ్యెడఁ గాంత లెంతయేఁ
జీరఁగ భోజనాదికము సేసి యొకానొకరీతి నంతటన్. ౨౬౦

సీ॥ సతి నితంబము నెంచి చక్రంబు మఱచెఁబో
గళ మెన్నికొనుచు శంఖమును మఱచెఁ
గలికి నూగారెంచి ఖడ్గంబు మఱచెఁబో
బొమ లెన్నికొనుచు శార్ఙ్గమును మఱచె
నతివ వాక్సుధ నెంచి యశనంబు మఱచెఁబో
ప్రభ నెన్నికొనుచుఁ బైపటము మఱచె
భామ మధ్యం బెంచి భావంబు మఱచెఁబో
నెఱులెన్నికొనుచు దేహరము మఱచెఁ
బడఁతి ముఖ మెంచి రాజసంపదలు మఱచెఁ
దరుణి సురతాప్తి నెంచి భూస్థిరత మఱచె
మఱచె నారామ మదిఁజేఱ మఱియు నన్ని
హరియుఁ గీరార్పితోపదేశాభిరతిని. ౨౬౧

కం॥ శుకబోధితార్థమననే
చ్ఛకు హరి సనఁడయ్యె నొక్కసతి గృహమునకున్
శుకబోధితార్థమననే
చ్ఛకుఁడగు నతఁ డిచ్చఁ జనునె సతిగృహములకున్. ౨౬౨

సీ॥ సుందరీద్యుతి రుక్మసోదరమై మించ
భోజకన్యాసక్తిఁ బూనఁడయ్యె
సతి హాసరమ ఋక్షజాతాప్తి నిరసింప
జాంబవతీప్రీతి సలుపఁడయ్యె
నతివ గుణాళి సత్యౌచిత్యగతి హెచ్చఁ
దలఁచి సాత్రాజితిఁ దలఁచఁడయ్యె

నాతి నడక హంసజాతివృత్తిని మీఱఁ
ప్రేమ కాళిందిపైఁ బెనుచఁడయ్యె
సఖిముఖస్ఫూర్తి కరవిందసహజరేఖ
కడమగుట మిత్రవింద లెక్కఁగొనఁడయ్యె
వనిత మాట సుదంత యెంతనుటఁజేసి
నాగ్నజితిఁ జెందడయ్యె నా నందసుతుఁడు. ౨౬౩

మఱియును ౨౬౪

తలఁచిన వస్తువుల్ గలిగియుఁ జెలిమోవి
ఖండచక్కెరలకై కోరుచుండు
నఖిలదుర్గములు చేనందియుఁ గామినీ
స్తనదుర్గములకై యత్నంబు దలఁచుఁ
దఱుచైన నిలువుటద్దములు గాంచియు నింతి
చెక్కుటద్దముల నీక్షింపఁగోరు
బహుమూలధనము సంపద విఱ్ఱవీఁగియు
నతివ నీవీప్రాప్తి కాసఁజేయు

నప్పురలకన్నఁ గడు సుందరాంగులెంద
రేనిఁ గల్గియు నువిదతో నెనయఁ దివురు
చెలియ శృంగార మెంతయో తెలియరాదు
కంతుజనకుఁడు మదినిరా భ్రాంతిజెందు. ౨౬౫

ఈ లీలం బాలికపై
బాళికలిమి నంది నందబాలకుఁ డంతన్
వాలాయము వలరాయని
వాలాయము సోకి ధైర్యవప్రం బగలన్. ౨౬౬

సీ॥ పాలవారాశిలోఁ దేలియుండిన మేటి
ప్రేమాంబురాశిలోఁ బేర్చి లేచు
చెరలాడి వచ్చు కార్చిచ్చు మ్రింగిన దంట
విరహాగ్నివెచ్చన వెచ్చనూర్చు
మాయాంధకారంబు మాయఁజేసిన భర్త
కామాంధకారమగ్నత వహించుఁ
దఱుచైన భవపరితాప మార్చిన ప్రోడ
మదనతాపంబున మది గదించుఁ

ప్రకృతిబోధంబు నెల్లవారల కొసంగుఁ
దాపసగురుండు బోధంబు దక్కనుండు
నచ్యుతుఁడు కైకయీ వియోగార్తిఁ గనుట
నకట సతిఁబాయు టభవునకైనఁ దరమె. ౨౬౭

కం॥ ఒక హరి నిలిచెన్ మోమున
నొక హరి మధ్యమున నొదిగె నొక హరి వాచా
నికరగతి నరిగె ననఁగా
నిఁక నీ హరి చిక్కఁడదె యీ చెలిచూడ్కిన్. ౨౬౮

కం॥ మనుజుల సంవత్సరమొక
దినముగ లీలలు ఘటించు దేవాగ్రణికిన్
వనితాధరసుధ నానమి
దిన మొక యేఁడయ్యె మఱచె దేవత్వంబున్. ౨౬౯

కం॥ హరిణాక్షి నెంచు మధ్యము
హరియంచుఁ దలంచు మఱియు నానన మెంచున్

హరియించుఁ గాని తన్నున్
హరియించుఁ దలంచ దయ్యె హరి యించుకయున్. ౨౭౦

కం॥ జనని నొక సవతిఁ గూఱుచు
పనిగా నితఁ డనుచు మరుఁడు పగచేఁబోలెన్
జనకుఁడనక నిగుడించెన్
వనజోదరు మదిని గాఢ వాడిశరంబుల్. ౨౭౧

కం॥ హరిపైఁ బంచాయుధములు
మరుఁ డురువడిఁ బఱప సమయమహిమముగొలఁదీ
హరిపంచాయుధములలో
గుఱిగా నొకటైన మాఱుకొనలేవయ్యెన్. ౨౭౨

వ॥ అయ్యెడ ౨౭౩

కం॥ చెలిఁ దలఁచుఁ దలఁచి యేవిధిఁ
గలుగునొ తల్లాభ మనుచుఁ గడుఁ దర్కించుం
జిలుకదె భారంబని ని
శ్చలపడు హరి మఱియుఁ భోగసంగతులెంచున్. ౨౭౪

గీ॥ ఇటులఁ బటులక్ష్యమెద దాని నెన్న దేని
తమ గృహములన్న మదినైనఁ దలఁచకున్న
వెన్నుని విహారములు గాంచి వెలఁదు లెంచి
తలఁచి రిట్లని మదిలోనఁ దమకమూన. ౨౭౫

ఉ॥ ఎక్కడనుండి వచ్చెనొ కదే యల కీరము మేటిదాయ మా
కక్కడ కన్నుసన్నలు రహస్యములన్ హరితోడఁజేసెఁ దా

నిక్కువ మెన్ని పోకడలు నేర్చినదా పలువన్నెలాడి మా
చక్కని సామి కెయ్యదియొ జాలిఘటించెఁ గదే మనంబునన్. ౨౭౬

కం॥ నే మున్నే సడిఁ దెలిసితిఁ
జామరొ! మనతోడ నెక్కసక్కెములాడెం
గా మాయలఱుక మప్పుడు
దామోదరుఁడల్ల నవ్వి దానింజూచెన్. ౨౭౭

కం॥ ఔనౌనని యొకరికొకరు
మానిను లిటు దలఁచి తమదు మనసులఁ దార్కా
ణైనం గని నిచ్చలు న
చ్చో నాథుని శుభము లరయుచుం దగి రెలమిన్. ౨౭౮

చక్రబంధ చిత్రశార్దూలవృత్తము

సత్యోపేతసుకేళి సోత్కరశమీ సంవిద్విచార్య ప్రధీ
నిత్యోదంచిత శర్మమందిర సుపాణీనుత్యఖా కష్టమా
సత్యానాథ నవస్వభూతిరసలక్ష్యాతీర్థ రీతిఖనీ
నీత్యులాస విధానికల్ప సమకంధీపశ్య మాఖామినీ. ౨౭౯

ఛత్రబంధ చిత్రకందము

దారవతనువఖ జయజయ
సారశమ సమగ్రమహిమ శరహాసరసా
సారసహారసుకరఖా
ఖారకసురసాయ జయజ ఖవనుతవరదా! ౨౮౦

గోమూత్రికాబంధచిత్రసుగంధివృత్తము

శ్రీరమారసాత్యగత్య సేవ్యభావ్యలక్షణా
సారదీప్త సారసాప్త సారసారి వీక్షణా
ధీరవారనుత్య సత్య దివ్యభవ్యరక్షణా
వైరదృప్త నీరగుప్త వారణారిశిక్షణా. ౨౮౧

ఇది శ్రీమదుభయకవితా నిస్సహాయసాహితీవిహార
కాణాదాన్వయ తిమ్మనార్య కుమార వినయ
గుణధుర్య పెద్దనార్యప్రణీతంబైన
భద్రాపరిణయోల్లాసంబగు
ముకుంద విలాసంబను
మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము
సమాప్తము.

—o—

ముకుందవిలాసము

తృతీయాశ్వాసము

శ్రీకరకృష్ణాతుంగా
శీకరకృత రంగవల్లి చిత్రాంగణదే
శాకరసోమాధిపల
క్ష్మీకరసుసహాయ చెన్నకేశవరాయా ! ౧

గీ॥ అవధరింపుము హరికథాశ్రవణవిభవ
లోలుఁ డగునట్టి జనకభూపాలునకును
శ్రీహరిస్తవనామృత శ్రీవిశేష
హితరచనయోగి శుకయోగి యిట్టులనియె ౨

కం॥ ఈ రీతి శౌరిదయ గని
కీరము ఖేచరతఁ గాంచి కేకయనగరిం
జేరఁ జని చెంగట శృం
గారవనిన్ విశ్రమించి గళితశ్రమమై. ౩

కం॥ అంతఁ దన కెదురుజను శుక
కాంతులనఁ గ భవనమణులఁ గాంతులెనయఁగా
నంతంత ఖగము నగరా
భ్యంతరమున నరుగునప్పు డయ్యెయెడలన్. ౪

కం॥ చిలుకా ! చెలికాడ యిటీ
వలని నుఁ గనమెన్నఁడనుచుఁ బలికెదు తన నె

చ్చెలుల కౌకానొకరీతిం
దెలుపుచుఁ దనరాకఁ జని మణీసౌధమునన్. ౫

సీ॥ వలపు రెట్టింపఁ నిల్వఁగరాని సౌఖ్యచే
నరమోడ్పుఁగనుదోయి నమరుదానిఁ
గమలాక్షుఁ డెదుట సాక్షాత్కరించినట్లైన
నులికిపాటున లేచి యొదుగుదాని
నాథుఁ డిచ్చటికి నెన్నడు వచ్చునో యను
చింతచేఁ జెక్కు చేఁ జేర్చుదానిఁ
బ్రియసఖుల్ బలిమిఁ బ్రార్థించి పిల్చినఁగాని
యొక్కమాఱునుఁ బల్కకుండుదానిఁ

గీర మేటికి రాదొకో యా రమేశుఁ
గాంచినదొ లేదొ యనుచు నూహించుదానిఁ
జేరి హరి చిత్రఫలక మీక్షించుదాని
ననుఁగుఁజెలి భద్రఁ గనియె విహంగ మటుల. ౬

కం॥ ప్రియమునఁ గని రయమునఁ జని
శయమున నది వ్రాలుటయును సంతసిలి మృగీ
నయన వరానయనభ్రమ
నయనప్రమదాశ్రువులఁ గనన్ శుక మంతన్. ౭

కం॥ హరి యిపుడే రాలే దనఁ
బరవశయై మఱియు నిన్నుఁ బరిణయమగునో
తరుణీ ! యాలో ననగాఁ
దెలిపి గనియెఁ జెలియవలపుఁ దెలియ వశంబే ౮

వ॥ అంత నా శుకశకుంతం బా కాంతం గొంతఁ బ్రశాంతం గావించు
నంతరంగంబున.

కం॥ కొమ్మా కొమ్మని కమ్మని
క్రొమ్మావిచిగుళ్ళఁ బొదిగికొని హరిసతికై
యిమ్మనిన పారిజాతసు
మమ్ముల హార మ్మొసఁగి మానినితోడన్. ౧౦

కం॥ నీ చెలువు డిచ్చె నీ కన
నాచెలి యా విరులసరము నామోదకళా
గోచరముగ నళిచయరుచి
సూచనలోచనమరీచిఁ జూచి శుభరుచిన్. ౧౧

సీ॥ వనరుహాలోకభావము నీకుఁ గలదని
యొకకొంతఁ గన్నుల నొత్తి యొత్తి
శంఖసుకరకాంతి సవరింప నీకని
వేడ్కతో గళపీఠి వ్రేసి వ్రేసి
ఘనసుమనోమాలికా ముఖ్యగతి నీకుఁ
గలదని భుజవల్లిఁ గమిచి కమిచి
యచ్యుతస్థితి నీకు నామోదరతి గల్గు
నని యురోజములపై నునిచి యునిచి
కౌస్తుభస్ఫూర్తియును నీకుఁ గలదటంచుఁ
దన విభుని పేరుగా దానిఁ దలఁచి తలఁచి
పడఁతి పతి పంపినట్టి యా పారిజాత
హారమును శౌరిఁ గనునట్లు యరసి యరసి. ౧౨

కం॥ ఆహా రమేశుఁ డంపిన
యా హారంబిదియు సంతతానందిత హ

వ్యాహారము గనుఁగొన నమృ
తాహారముఁ బోని తృప్తి నలరిచె ననుచున్. ౧౩

కం॥ ఆ చెలువంబున నది గని
యా చెలువ ప్రియంబునంద నది గని వనితా!
నే చనినవార్త విను మిదె
వాచించెదననుచుఁ గిరవర మిట్లనియెన్. ౧౪

కం॥ నిను వీడ్కొని యటఁ జనిచని
జనపదములు మునిపదములు సరముల్ పురముల్
ఘననిగమములగమములున్
మునుఁ గనుచుఁ బ్రభాసతీర్థపుంబ్రాంతమునన్. ౧౫

కం॥ వారినిధిన్ భూరినిధిన్
హరివిధిన్ విశ్వకర్మ యలరించిన వి
స్తారవతిన్ సారవతిన్
ద్వారవతిం గంటిఁ గని తదంతికసీమన్. ౧౬

కం॥ పారావతవారాహత
పారేవతగళిత సారభారవదవనిన్
శ్రీరైవతకాచలశృం
గారవనిన్ మత్పురాధిగతసుకృతమునన్. ౧౭

కం॥ ముద మొదవఁ బొదలు నొక పూఁ
బొద మొదలంగదలి మ్రొక్కఁబోయిన దేవుం
డెదురైనరీతి దోఁచిన
యదుకులపవిహేతిఁ గంటి నసురారాతిన్. ౧౮

సీ॥ చిఱుతప్రాయమువాఁడు చిఱునవ్వువెన్నెలల్
మొలకలెత్తెడి ముద్దుమోమువాఁడు

వలపుఁ జిల్కెడువాడు చెలువమౌ నమృతంపుఁ
దావి కిమ్మైన కెమ్మోవివాఁడు
కలికికన్నులవాఁడు మలఁచి తీర్చినఠీవి
గననైన తొమ్మువొంకమ్మువాఁడు
మరుని మీఱినవాఁడు మరకతమ్ములకన్న
మిసమిసల్గను మేనిమెఱుఁగువాఁడు

సొంపుగలవాఁడు చల్లనిచూడ్కివాఁడు
నెనరుగలవాఁడు నేర్పులఁ దనరువాఁడు
మేలుగలవాఁడు ముజ్జగ మేలువాఁడు
మాధవుండు సమాశ్రితోమాధవుండు. ౧౯

కం॥ అతని గుణంబులు నేనా
స్తుతి జేయగ నురగపతియు సురపతియు నహ
ర్పతియునుఁ దగరన నియమ
వ్రతులై వర్ణించి కాంచి వ్రాసి గణింపన్. ౨౦

కం॥ పలుకులు గమ్మని కపురపుఁ
బలుకులు మానసము సుగుణపరికరహంసా
వళిమానసంబు నయనము
లలరుఁ గృపానయనములు మురారికి సకియా! ౨౧

చం॥ తెలువ! తళుక్కనన్మెఱుఁగుదేఱెడు చెక్కులు చక్కనైన పే
రురము గనం బదాఱుకళ లుట్టిపడందగు మోము వట్రువల్
దిరిగి చొకాటపున్సొగసు దెల్పెడి బాహువు లింద్రనీలపున్
వెరవులఁ గేరడించు నెఱవెండ్రుక లయ్యదుభర్తకే తగున్. ౨౨

గీ॥ అడుగులు పంకజాతముల కొజ్జలిడంజను గొనటంటిమా
పిడికిటఁ బట్టనౌను కడుపెద్ద యురంబు మరుండు కొల్వుకై
పదయఁగవచ్చు ముచ్చటగు పాణియుగమ్ము విలోచనమ్ములా
బుడిబుడి నేగి వీనులకు బుద్ధులు సెప్పు సుమీ మురారికిన్. ౨౩

గీ॥ వాని కన్నులు సొగసుమేల్బూనుటఁ గని
వాని కన్నులు సొగసుమేల్ బూనుదు రిల
వాని చెలువంపుదొరతీవి వరుసనాథ
వాని చెలువంపుదొరతీవినైన మలఁచు. ౨౪

కం॥ సల్లపనంబును హాసల
సల్లపనము దోఁప నాప్తజనములమీఁదం
జల్లగఁ గరుణామృత మెదఁ
జల్లగల కటాక్షలహరి సహజము హరికిన్. ౨౫

కం॥ నుదురైతే రాజౌలే
నదురై తేరాజు భువననాథుం డౌతే
యదురాజున కెవరైనా
యెదురా యరవిందనయన ! యెందుననైనన్. ౨౬

గీ॥ అక్క వైదర్భియును భల్లుకాత్మజయును
నిమ్నపౌత్రియు మఱి తాపనియునుఁ గోస
లాత్మజయు నాగ్నజితి యఁట హరివధూటు
లతని కొకరైన సరి రా రొకందునైన. ౨౭

కం॥ ఆ బంగరయ్యతో ని
న్నో పాలామణిరొ కూర్ప నొగి భూషణమౌ

యాళగతి చైత్రవిధులకు నలికి కలికి
యాళగతి చైత్రవిధులకు నాకరముగ. ౩౮

కం॥ ఆయెడ నీగతిఁ గాయజ
తోయజశరహతి లతాంగి దూలుచు హరిపైఁ
బాయనిమతి డాయని ధృతి
హా యని మితిలేని కూర్మియర్మిలి బెట్టన్. ౩౯

సీ॥ చిలుక చెప్పిననైనఁ జెలువుండు రాఁడాయె
నే డాయఁగలనె ప్రాణేశుకడకు
నినుఁ డిట్లు రానిచో దిన మొక్కయేఁడాయె
నేఁడాయెడకుఁ బోవనేర్తు రెవరు
పద్మినీరిపుఁడు ప్రభంజనుతోడాయెఁ
దోడాయె వారికెంతో వసంతుఁ
డిట మారునకు నాదు హృదయంబు వీడాయె
వీఁ డాయములెఱుంగు విరహులందుఁ

గాన నేనెట్లు నోర్వఁగాఁగా దటంచు
నా హరిఁ దలంచు నూహించుఁ దా హసించు
సాహసించు వసించు లో జాలిమాలి
నటుల యా భద్ర నిర్నిద్ర యగుచునుండ. ౪౦

మ॥ భవదంశోద్భవభద్రపద్మముఖి నీ పద్మాక్షిఁ బద్మాక్షుఁడున్
భవదుద్యద్దయచే వరించు నిఁక నన్ భవ్యోక్తిమిత్రత్వమై
భవతం బద్మకు వార్ధిసంభవకుఁ జెప్పంబోయె నాఁ బద్మబాం
ధవుఁ డంతం జనె వార్ధిచెంతకుఁ బ్రచేతస్సంగతిస్ఫూర్తిచేన్. ౪౧

చ॥ సమయభిషగ్వరుం డపరశైలపుకుప్పె దినేంద్రుఁడన్ రసేం
ద్రము నిడి పైఁ దదూర్ధ్వకరతామ్రశలాక ఘటించి వహ్నియో

గము నొనరింప సిందురముగాఁ బయికిం బ్రసరించె నాఁ గరం
బమరెను సాంధ్యరాగము నభోంతరదంతురితాంశుభాగమై. ౪౨

చ॥ ద్యుమణి వడంగ విచ్చు చరమోదధి బైల్పడ వచ్చు బాడబో
ద్గమితశిఖానికాయ ఘనకాంతి యనం దనరారె సంధ్య త
త్సముదితధూమజాల మనఁజాలె నిరుల్ రవి దుంక లేచు తో
యముననుఁ జిందు బిందువులయట్లు నభంబున భంబు లేర్పడెన్ ౪౩

చ॥ దిన మను గ్రీష్మమేగ జగతి న్నిశ నాఁగ ఘనాగమంబు దా
ర్కొనఁ గొనసాంధ్యరాగపుమెఱుంగు మెఱుంగుగ మబ్బు మబ్బుగాఁ
దనరఁ దదంబుదాంతరగతస్ఫుటమౌక్తికముల్ గ్రహించి య
య్యనిమిషరాశి రాశినిడి రా దివినాఁ దనరారెఁ దారకల్. ౪౪

కం॥ మఱియును దినపురుషుఁడు రే
విరిబోడింగూడ ముడికి విడుదురుముసిరుల్
దొరయ నిరుల్ నెరియుచునం
దొరయ విరుల్పోలెఁ దారకోత్కర మలరెన్. ౪౫

కం॥ తారకములు గగనద్రుమ
సారకుసుమ సముదయ ప్రసారకములుగాఁ
దోరముగాఁ దచ్ఛాయా
కారముగాఁ దనరె నంధకారము ధరణిన్. ౪౬

కం॥ ఇనుఁ డపరాశం జనఁ గని
పని యేమని ముడిచెఁ గన్నె పద్మిని యట న
య్యినుఁ డపరాశం జనఁ గని
పని యేమని ముడుచకున్నె పద్మిని యెచటన్. ౪౭

కం॥ దీపములు ప్రమితభావో
ద్దీపములు దనర్చె వసువుదే నినునకుఁగా

దేవల నల భువననిధిం
గేపులఁజను నల్ల తరణికిరణము లనఁగన్. ౪౮

చం॥ కలువలవిందు పాల్కడలికందు సుధారుచిచిందు కామికిన్
వలపులమందు బుట్టునను వారిధికన్యకు ముందు తోమ్మునం
గలిగినకందు తెల్లజిగి గట్టినబొందు కరాళిక్రందుగా
చలువలపొందు ముందొదవెఁ జందురుఁ డందు సురేంద్రుదిక్కుగన్ ౪౯

కం॥ తుంగంబన సుధ దివియు సు
రంగంబన హృద్గతాభ్రరంగంబన సా
రంగంబన శశమన శశి
యంగంబున నంక మెనఁగె నసితాంకంబై ౫౦

కం॥ చదలీ కదళీదళముగ
బొదలీశశిశిగ దాని బ్రోదిసలుపు సం
పదలీను తండులమరీ
చదళీగతతారకాంకసంగతు లలరెన్. ౫౧

కం॥ బిరుసుందెలి పువ్వులనన్
సరసం దారకలు నెఱిసెఁ జంద్రజ్యోతిం
దొరసెం జం దజ్యోతియు
వరుసం దివి దివిజులుత్సవము సల్పిరనన్. ౫౨

వ॥ మఱియును ౫౩

సీ॥ విరహం పై వచ్చు మరుఁడు వట్టించిన
జయసమున్నతసితచ్ఛత్రమనఁగఁ

ప్రియుఁడుబ్బ నుబ్బిన వియదాపగాపయః
కల్లోలభవఫేనఖండమనఁగ
వెన్నెలయనుపేరి వెలిగుడారంబుపై
నిలిపిన వజ్రాల కలశమనఁగ
రేమానినీమణి సీమంతసీమపైఁ
జూపట్టు ముత్తెలచక్కి యనఁగ
నంచితకళంక సంచరచ్చంచరీక
తారకాకారకైరవోత్కరపరీత
గగనకాసారపుండరీకంబనంగ
సాంద్రరుచితోడ నడురేయిఁ జంద్రుఁ డమరె. ౧౪

క్రొన్నెల జాడఁబుట్టి తెలిక్రొన్ననకాంతుల తోడఁదొట్టి రే
వెన్నెలగూడ పెట్టి జలువన్నెలరాలసరాల జాలురా
జిన్నెలఁజూడ ముట్టియల జిమ్మనజీకటిజూడ మొట్టియా
వెన్నెలలాడ మెట్టినటు విన్నలమెన్ మునుమన్నిలాస్థలిన్. ౧౫

దివియను సురగవి నమృతాం
శువనుంబొదుగుననుఁ బిదుక సొరిది నజాండం
బవుకుండ నిండు నవవిధ
సవిధపయఃపూర మనఁగఁ జంద్రికలలరెన్. ౧౬

క్రొన్నెలప్రముచ్చు జగంబుల
వన్నెల హరియింప నింపువగదెలిమచ్చుం
జిన్నెల నించిన సంచున
వెన్నెల రోదోంతరాళవీథుల నొలసెన్. ౧౭

వ॥ వెండియు నిజాధరసుధాదానవిధానాదుల సుమనోధనుఃకేళినారాధింప నధీనులగు మనోధవులచేత వివిధవిధంబులం బ్రసాధితలగు స్వాధీన పతికల ధమ్మిల్లమల్లికామాలికా ధావళ్యధాళధళ్యంబు ననుసంధింపు నిశాసమయంబులగుట నిజేశసమాగమాశల నావాసాదులకు విలాసంబు లొసంగు వాసకసజ్జికల సాలంకృతవిశదశయ్యావిసరంబు ననుస రింపుచు సంకేతనిశాంతంబులకుఁ గాంతులురామిం జింతింపం దెల్లనగు విరహోత్కంఠితల కపోలకాంతులతో మంతనంబొనర్పుచుఁ బతుల నవమతింబొమ్మని పదరి పిదపం బరితప్తలగు కలహాంతరితలను పచరించు నుచితోపచార చందనాదులరుచిం గోచరింపుచు సంకేత కుంజంబులకుంజని నాథవంచితలై స్తబ్ధచేతలగు విప్రలబ్ధలంగని లతాలతాంగులు నవ్వు నవ్వుగతి నివ్వటిల్లు పువ్వులతోఁ జివ్వసేయుచుఁ బ్రాణేశులు దేశాంతర వాసులుగా సూనశరసంతప్తలగు ప్రోషితభర్తృ కల శరీరంబులకుఁ దాపశమనకరంబులగు బిసాదికంబులసిరులఁ గరంబొలయుచుఁ బరాంగనాపదాలక్త సక్తంబులగు వక్త్రంబులతోడం బఱతెంచు పతులం బ్రతీక్షించి ఖండితగతుల ఖండితసతులాదుండగంబు వారలకుందెలియఁజూపు హీరముకుర నికరంబు ననుకరింపుచు సఖీ సూచితలై యధీశుల నభిసరణంబుసలుపు శ్వేతాభిసారికల వసన భూషణాదివేషంబులఁ బోషణంబు గావింపుచు నఖండంబుగా నొండొండ మెండుకొను పండువెన్నెల లజాండభాండంబునఁ బాండుర తరంబులై ప్రసరించె నయ్యవసరంబున. ౨౮

అవ్వారిజారితోడుత
నవ్వారిజశరుఁడు పవనుఁ డవ్వల జైత్రుం
డవ్వారిగఁ దమిరేఁపఁగ
నవ్వారిజవదన తాళ కటఁగని నగుటన్. ౨౯

తనకును సమ్ముఖగతి నగు
చనవున హరికిని మనోనుసారి యగునటం
చనియును గువలయబాంధవుఁ
దనియును మృగనయన యా మృగాంకునకనియెన్ ౯౦

తెలుపవే యిట నాదు వలతేని చెలునుందు
చంద మా యాశుతోఁ జందమామ
చక్రిదోడుకరమ్ము సహియింపఁగారాదు
మందమారుతధాటి చందమామ
మరుఁడు సాపత్న్యంబు నెఱపి నా మానాథు
పొందు మానఁగఁజాల చందమామ
విరహాంబునిధి గ్రాగ వెన్నెలల్ జమరింప
నందమా యిది నీకుఁ జందమామ

యమృతవారాశిగర్భంబునందుఁ బొడమి
రమణఁ దగు నిన్ను భక్తిఁ బున్నమల నోచు
నా చకోరేక్షణల నేఁతువంట గుణము
మందమా నీకు హిమధామ చందమామ. ౯౧

వ॥ అని యిట్లు చంద్రాదులం బ్రార్థింపుచుం బరితపించు చంచలాక్షి
నీక్షించి ప్రియవయస్య లయ్యెడ. ౯౨

సీ॥ అంతరంగికుఁడ వీవని నమ్మియుండితే
దర్పక ! నీకింత దాడి తగునె
మును మోమెఱుంగుదీవని నమ్మియుండితే
సోమ ! నీకింత హెచ్చుటలు దగునె

ప్రాణబంధుండ వీవని నమ్మియుండితే
పవన ! నీకింత తీవ్రంబు దగునె
అనురాగతరుడ వీవని నమ్మియుండితే
చైత్ర ! నీకింత పక్షంబు దగునె

రతిసమాంగి చకోరాక్షి రంజితాంబు
నాభవేణి పికివాణి యైనయట్టి
యిట్టి సుకుమారిఁ బ్రోచక యేఁచఁదగునె
మీ రనుచుఁ జేరి నెచ్చెలుల్ పేరువాఱి ౮౩

కం॥ మారా ! యిది మేరా తగ
వేరాజనయితి నేఁచనిల నుదయంబౌ
మా రామామణియగు సుమా
మా రామామణి సుమాస్త్ర మాఱనకు మిఁకన్. ౮౪

కం॥ మారుండ ! నీకు నెవరు
న్మారుండరె నీదు మే మామ యొకండే
వీరుండె హరుఁడు హరియును
వీరుండరె మిమ్ము నడుప వెస మది నణపన్. ౮౫

కం॥ ఇంచుక యాశుగమునకే
కొంచుచుఁ జని చలతనందు కుసుమాంగిపయిం
బంచాశుగములు బఱతురె
పంచాశుగభీతిఁ జెందఁ బంచాశుగముల్. ౮౬

గీ॥ అకట నీ మేనమామ గ్రహంబ యగుట
నగు నొకట నేఁచుట రతీశ ! యతనిఁ బోలి

నిధనగతి మారకుఁడవౌట నీకుఁ దగునె
తండ్రిఁ బోలి రక్షించుట దగునుఁగాక. ౬౭

కం॥ సితిగళుఁడు హరించినయెడఁ
బతి వేఁడ్కొని సతియ నిన్ను బ్రతికించినచో
సతులనె వేధించెద వీ
జతకుఁ గృతఘ్నుఁడవు కావె శంబరవైరీ! ౬౮

కం॥ క్షితి మును హతునిగఁ జేసియు
బ్రతుకంగాఁ జేసె నేలఁ బశుపతిసతికై
రతివర! కృతాఘు నిన్నున్
సతివశులు నీశులగుట సహజము జగతిన్. ౬౯

చం॥ మలినతనంది నీ గుణము మాలల పాలగు నీ విజాతియౌ
బలమును నెక్కు డయ్యెడవిపాలగు నీదగు గంట్లవర్మమౌ
పెలుచకొనామొదల్ సెడియుఁ బిప్పికిఁబాలగు నీ జయాంకమా.
పలువల పాలుగాదె యిటు పాంథులబాధ యొనర్ప దర్పకా! ౭౦

సీ॥ ఇది చక్రకటితటి యిట రాకు మకరాంక!
భీతిదంబగు నీదు బిరుదురీతి
కిది చంద్రబింబాస్య యిట రాకు నలినాస్త్ర!
సంకోచమొదవి నీ శరమువోవ
నిది చంపకసునాస యిట రాకు మధుపమౌ
ర్వీక! నీగుణముల వీఁక సెడఁగ
నిది సాంకవామోద యిట రాకు శుకవాహ
యహహ! నీ యెక్కుడుమహిమ దఱుఁగఁ
గంటి వింటి వజీర ముక్కంటివింటి
వంటి సిరులగు నీ మచ్చెకంటి సిరులు

మానకనూని మానినుల మానము నొంచితివౌర దక్షిణా
శానిల ! మందవృత్తులకు నక్కట భూరివిచారమున్నదే ! ౧౨

ఉ॥ హత్తుక ధూర్తుఁడౌ మదనుఁ డంచునుఁ బైఁగనకాఖ్యుఁ డెందును
న్మత్తుఁ డటంచుఁ బర్యయత మాతులుఁ డౌటను వచ్చెఁ జంద్రుఁడీ
విత్తతి రాక భీమగతి నేఁటికి మారుత ! ధర్మరాడ్డిశా
వృత్తినిఁ దంద్రిదౌ వరుస నెంచుక మామనటంచు వచ్చితో. ౧౩

కం॥ అని చరదనిలుం దూఱుచు
ననుచరుఁడై శంబరారి కాసవకరుఁడై
వనచరుఁడై కాననపత
దనుచరుఁడైనట్టి మధున కనియె నయమునన్. ౧౪

గీ॥ ఘనతరుల డాసి సుమనోవికాసివగుచు
సురభిచరితంబు గైకొని సరసగతిని
నరుతరస్ఫూర్తిఁ గాన్చెదు నో వసంత !
వనవిహృతి పాంథవేధ నీ కనఘ ! తగునె. ౧౫

ఉ॥ ఈ వనలక్ష్మి నీవెనయ నిందుఁడు నీకలపిందుఁడయ్యెనో
నీవలనం జనించుటను నీకగుమారుఁడు మారుఁడయ్యెనో
భావనధర్మపద్ధతిని బాంధవుఁ డయ్యెనొ మారుతంబు లే
కీవిధి వీరి మైత్రి గ్రహియింతె విచారివి నీవు మాధవా ! ౧౬

కం॥ కూడి ప్రద్యుమ్నుతోడఁ దద్గుణము గనియు
గంధవహయుక్తిఁ జాపల్యకలన గనియు
రాజసహితత వికృతినేర్పడితి మధుఁడ
యల రజోవ్యాప్తి తగువారినైనఁ జెఱుచు. ౧౭

గీ॥ పల్లవస్థితి ననురాగపరత నెసఁగి
కడులతాంగుల కుసుమసాంగత్యమెనసి
మధుసమాఖ్యలోనగు జాతివిధుర నీవు
మాననేర్తువె మానినీమానహృతిని. ౮౮

కం॥ మధుకరవృతిచే సుమతతి
మధు వొనరింపుచును మఱియు మదనుననుగవౌ
మధుఁడవు పురుషశ్రేష్ఠుల
మధురోష్ఠుల మది గరంచు మతి నీకరుదే ! ౮౯

క్య॥ శారికమా ! కలహంసకి
శోరకమా ! పికమ ! కిసలచోరకమా యో
కీరకమా ! భ్రమరకమా
మీఱక మా సకియ తరమె మీరకమానన్. ౯౦

కం॥ అని చైత్రాదుల నద్వగ
జనచైత్రుల దూఱి వారు సన్నిధి గనున
ట్లనురాగగతినిఁ దోచిన
ఘనరాగనిమగ్న యగుచుఁ గామిని యంతన్. ౯౧

కం॥ కీరమ్మునకున్ గూయిడు
శారమ్మునకుం బికోక్తిసారమ్మునకుం
గ్రూరమ్మగు మరుని శరా
సారమ్మున కలికి కలికి సైరణలేమిన్. ౯౨

కం॥ వెన్నెలచిచ్చున మారుని
క్రొన్ననగచ్చున విరాళిగొని వెలవెలనై

కన్నియ పరవశగా న
య్యన్నులు తన్నారిఁ జేరి యాదరణమునన్. ౯౩

కం॥ ఈ మానినిలో మానని
యా మానసజార్తి మాన నేమాడ్కి శమం
బే మందునఁ బొందింతుము
నే మందులు మని విచారనిహితాశయలై. ౯౪

సీ॥ కందర్పరసమునఁ గలికి కూష్మము హెచ్చె
నష్టమూర్తిహితాప్తి నందరమ్మ
చంద్రోదయమటన్న సతికిఁ గాఁక యెసంగె
మార్తాండయోగాశ మనుపరమ్మ
నవమాలినీవసంతమున శాంతిల దింతి
మధుసూదననియుక్తి మనుపరమ్మ
శీతప్రభంజనస్థితి లతాంగి చలించె
వాతభంజనిసిఁ గూర్పవలవరమ్మ

సతియు భావభవాతంకశంకఁ బూన
స్నేహగతిఁ గాఁచ నెవ్వారిచేత నోపు
నచ్యుతానంత గోవింద యని తలంచి
చేరి భవరోగవైద్యు భజింపరమ్మ. ౯౫

వ॥ మఱియును ౯౬

చ॥ మదవతికిన్ మధుస్థితి హిమద్యుతిభంగియు మోహదంబెకా
మదనుని బీజ మట్టిదయ మాటికి వీటికి గంధవాహవృ
ద్ధిదగి మతిభ్రమవ్యథనుఁ దెల్పు విషంబుగ నాభిగన్నెరల్
మొదలగువానిఁ బూన్పుటలు మోసమ యా తిలసూచనాసకున్. ౯౭

వ॥ అని తలంచి యంత ౯౮

చ॥ చివురు లరంటి జంటిపొరచిప్పలు పుప్పొడి తెప్పలెన్నఁ బొ
న్నవిరులు శైవలంబు సుమనఃస్తబకంబులు పద్మనాళముల్
నవళశిఖండపాళి నలినంబును గల్వలు చల్వ లీయన
య్యువిదకు సంగసంగతుల యోగ్యగతిన్ ఘటియించి రంగనల్. ౯౯

గీ॥ అటుల ననుఁగుకాంత కనుచారికలు గొంత
శీతలములు గూర్చి సేదఁదేర్చి
యుపచరింపఁ దేఱి యొకదారి మరుబారి
నందు నిందువదన కనిరి సఖులు. ౧౦౦

సీ॥ మకరకేతనుఁడన్న మదిఁ బెట్టనేటికే
మకరభేదనుఁడుండ మధురవాణి
క్షణదాచరుఁడటన్నఁ గడుఁ గలం కేటికే
క్షణదాటహరుఁడుండ జలదవేణి
చటులానిలమటన్నఁ జలియింపనేటికే
చక్రినామకుఁడుండ జలజపాణి
మధుసమయంబన్న మఱి భ్రాంతి యేటికే
యల మధుద్వేషుఁడుండ నలరుబోణి

సుకరశుకపిక శారికానికరముఖవి
హాయసములన్న వ్యర్థప్రయాస మేల
పతగనాథాంకుఁడుండ లోఁబడక యున్నె
విభునిఁ బ్రార్థింపు మిందిరావిభుని శుభుని. ౧౦౧

ఉ॥ ఆ హరికిం గుమారుఁడగు నంగన మారుఁడు చంద్రుఁడందమా
యా హరి చిత్తవృత్తిదగు నా హరి ప్రాణహితంబు మారుతం

బాహరికిన్ వసంతుఁడు శుభాంగవిభూతి నెసంగువాఁడు నేఁ
డాహరి ప్రేమ గల్గ భయమందఁగనేటికి నిన్ను బోఁటికిన్. ౧౦౨

కం॥ అని చెలులాడు ప్రియోక్తులఁ
దనదు ప్రియోక్తులను దోపఁ దరుణి ముదితగా
మన శుక మిసనుకరాగతిఁ
గని వచ్చు నటంచు మఱియుఁ గామినులనుచోన్. ౧౦౩

చ॥ తెలతెలవారవచ్చె శశితేకువలేకువగాంచి తారకల్
వెలవెలఁబార విచ్చెఁ దగుపీక్షలఁ బక్షులు వృక్షశాఖలం
బిలపిలఁజేరఁజొచ్చె రవిబింకము పొంకము నంకురింపఁగాఁ
గలకఁలూర హెచ్చె జిగికమ్మలు తమ్ముల కిచ్చె నత్తఱిన్. ౧౦౪

వ॥ అంత ౧౦౫

సీ॥ ఉభయదిక్కాంతాముఖోదారకర్పూర
కాశ్మీరతిలకపంకంబు లనఁగ
శైలద్వయీసాను సంకీర్ణపున్నాగ
కంకేళిసుమగుచ్ఛకంబు లనఁగ
నుత్తుంగనగశృంగయుగళీమిళచ్ఛిలా
ధాతుగైరికపళత్కాంతులనఁగ
సమయాధికారిపార్శ్వద్వంద్వసందీప్త
ధవళారుణాతపత్రంబు లనఁగ
నాథసమ్ముఖలగు వరుణాని శచియుఁ
గేలుగంటుల వజ్రాల కెంపుటాలఁ
బేర్చి తార్చిన రేకడబిళ్ళలనఁగ
నస్తగిరిఁ జంద్రుఁ డుదయాద్రి నర్కుఁ దలరె. ౧౦౬

కం॥ గగనాబ్ధి నడఁగు బుగ్గల
పగిది నుడుల్ సడలె దిశలు ప్రతిభాదశలం

దగియెఁ బ్రసరించె శిశిరా
శుగములు కోకముల కెసఁగె సుఖపాకంబుల్. ౧౦౭

సీ॥ నిడుదకన్నుల నింపు నిద్రమంపులు మీఱఁ
బలుగెఱల్ మోవుల పచ్చిదేఱ
పీడినతురుముల విరిసరంబులు జాఱ
మేతావిచెమట క్రొమ్మిసిమి యాఱఁ
దడఁబడునడల తత్తరము బిత్తరమూఱ
నెదలపైఁ గదలి పయ్యెదలు జాఱ
సురతంపుచిన్నెల సొంపులు వెలిపాఱ
మోముల బడలికల్ ముద్దుగాఱ

నప్పు డెవ్వరు సూతురో యను రయమునఁ
బట్టి సిరాల్కు చేగిండ్లుబడక యిండ్లు
వెడలివచ్చు విలాసినీతతి చూడ
ముచ్చటలొనర్చె రసికసమూహములకు. ౧౦౮

వ॥ అంత ౧౦౯

కం॥ ఆవేళకు సకులా రా
జీవాక్షి యొకింతఁ దెలిపెఁజెందిన మనకీ
దేవుఁ డినుండే హరి యని
భావించిరి మఱియు భద్రభావము గనుచున్. ౧౧౦

సీ॥ చెలి ననంగుఁడు దనవలెఁ జేయఁదలఁచెనో
యంతంతఁ గృశమయ్యె నంగలతిక
సతి సితాంశుఁడు నిజస్థితి జేయఁదలఁచెనో
ప్రబలె బంగరుమేనఁ బాండిమంబు

అనిలుఁ డంగనఁ దనయటు జేయఁదలఁచెనో
తెరువనక కెందేనిఁ దిరుగఁగోరు
మధు వాత్మవృత్తి ఖామనుఁ జేయఁదలఁచెనో
మదిలోన నేవేళ మఱపు హెచ్చె

వనవిహగరాజి సకిఁ దమవలెను జేయఁ
దలచెనో వనవాంఛ లోఁదలఁచు ననుచుఁ
గేళివనకేళి వలయుఁగాఁబోలు ననుచు
వనిత నెచ్చెలు లమ్మ రమ్మనుచుఁ బ్రీతి. ౧౧౧

చ॥ జిలుగుపయంట నంటి వలఁజిక్కిన జక్కవదంటనా విభా
నిల గుళించు నున్బనపు నిబ్బపు నిబ్బపు టుబ్బుగబ్బి గు
బ్బల పెనుముమ్మరమ్మునకు బాళికిఁ జాలక కౌనిటట్టు బి
ట్టులికిపడన్ వడంకఁ జను నుగ్మలిఁ దోడ్కొనిపోయి రయ్యెడన్. ౧౧౨

వ॥ ఇట్లు చని యవ్వనిత లనితరప్రచారంబగు నవ్వనసంచారంబున సతులగుటఁ దమకు వనదేవత లాచరించు నుచితోపచారంబుల గతుల నతులలతాప్రతానసీవితానంబులు వినూతన నికేతనంబులునుఁ గుసుమ విశేష విశీర్ణధరాగతసరాగ పరాగంబులు నూత్నంబులగు రత్న కంబళంబులును, మరుత్పరంపరలందరలు కప్పురంపుఁదెరలు దెరలును, నుపరితలపరీత ప్రసూనసంతానంబు వితానంబును, సమీప దీపిత నీపకళికలు దీపకళికలును, పరిసరస్యందిమరందరసప్రసారంబు పాద్య నీరంబును, పాటలకుటజకుట్మలావళిత పత్రపుటపాత్రిక లారాత్రికలును, పరిపాకపతిత శశికాంతఫల కాంతరఫలనికాయంబు లుపాయనంబులును, శుకముఖశకుంతకలకలంబు వందిబృందాకలనం బుగా నృపభవనంబు ననుకరించుచు నుపవనంబున విహరించు ౧౧౩

సీ॥ మాధవస్థితి యిది మాధవస్థితి యని
కలిసి వర్తిలు నొక్క కలికికొమ్మ
మాకందములు నివి మా కందము లటంచుఁ
గ్రీడించు మఱియొక కీరవాణి
మాధవళంబిది మాధవళ మటంచుఁ
బాడుచుఁ జను నొక్క భ్రమరచికుర
నారంగములు నివి నా రంగములటంచు
నాడు వేఱొక మయూరాభవేణి
మదను భావమునకు దాపు మరువమిదియు
మదనుభావమునకు దాపు మరువ మనుచు
నొక్క కలకంఠి యాస్వాద మొనరఁజేయుఁ
జెలులు విహరించుతఱి వనస్థలముఁ జేరి. ౧౧౪

మ॥ తమ బింబాధరసామ్య మొందు ననుచున్ ద్రాక్షాఫలచ్ఛాయలం
దమ వక్షోజసమంబులౌననుచు నంతం బాఱి జంబీరముల్
దమ చంచచ్చుబుకాప్తి నందుననుచుం దాలన్ రసాలంబులన్
రమణుల్ గోసిరి లో సహింపని మనోరాగంబు వే కన్పడన్. ౧౧౫

చ॥ సుకరగృహీతకాండమయి సొంపుగఁ బల్లవపాళి కొమ్మకొ
మ్మకు ఘటియింపసాగి ధృతిమై నలరందగి యంతటన్ ఫల
ప్రకరము నందుచుం జెలువు రంజిల నొక్క రసాలశాఖికై
యొక లతకూన దా సుఖనియుక్తిఁ జివుక్కునఁ బ్రాకె నత్తఱిన్. ౧౧౬

కం॥ సతులు విలాసకళారస
వతులు కుసుమతతులు గోసి వనసంగతులం
బతికై శరములు గొనియెడి
రతులో యన వెలసి రతనురమ్యాకృతులై. ౧౧౭

కం॥ ఖేలనమున సతులు లతాం
దోళనమున నెగయ సురవధూటులతోడన్
హేళనమునఁ దగఁ బదయు
క్ష్వేళనమునఁ గయ్యమునకుఁ గాల్ద్రువ్వుచుగతిన్. ౧౧౮

వ॥ అంత ౧౧౯

సీ॥ పదముఁ దంటకు ముదిత యశోకంబుఁ
దిలకించి చూడకు తిలక మతివ
చేరి భాషింపకు చెలి కర్ణికారంబు
సింధువారము నిశ్వసించ కబల
బాలరసాలంబుఁ గేల నంటగరాకు
నాతిరో సురపొన్న నవ్వఁబోకు
కలికి గండూషింపఁగవయకు వకుళంబు
కూర్పకు సందిటఁ గురవకంబు
చారయిది పాటఁబాడకు చంపకమిది
సఖిముఖం బెత్త కీవిట్లు సలిపితేని
తోనవిప్రసూనములొసంగు సూనశరుఁడు
బాణముల జేయునవె నిన్ను బాధసేయు. ౧౨౦

గీ॥ అనుచు నెచ్చెలి కెఱిగించి యటఁ జరించి
శయతతుల నేర్చి పుష్పాపచయ మొనర్చి
చెలువ లోకమంచి చల్లని కొలను గాంచి
యచటి కేతెంచి క్రీడింప నభిలషించి. ౧౨౧

కం॥ సారసముఖభావంబుల
సారసముఖు లపుడు కేళి సలిపిరి తత్కా-
సారమునను లసదమృతా
సారమునను సరసతరవిసారమున నొగిన్. ౧౨౨

గీ॥ ఆ భువనకల్పితక్రీడ నబ్జభవవి
కాసములు కేశవేశనంగతులఁ దగియె
నాభువనకల్పితక్రీడ నబ్జభవవి
కాసములు కేశవేశనంగతులఁ దగవె. ౧౨౩

కం॥ జలములు గ్రహించి మించిన
జలదములనఁ గొప్పు లచటి చంచలలన వా
రళికఫలకముల నలఁదిన
హాలదీనవదీప్త లలరె నా జలకేళిన్. ౧౨౪

సీ॥ చికురశైవాలంబు సుకరాక్షిమీనంబు
వదనపాణిపదాంకవారిజంబు
గళశంఖ మధరకోకనదప్రభాస్ఫూర్తి
రదమౌక్తికము భుజారసికబిసము
స్తనరథాంగము కటిసైకతంబు వళిత
రంగంబు నాభికా భమము రోమ
రాజిక్రమేందీవరము నూరువారిభ
కరము జానువరాటికాతలంబు
ప్రపదకమఠంబు గుల్ఫనీవారగర్భ
సురుచిరముగ నలంకారనిరతి నెఱపు
లీల నేకీభవింపుచుఁ గేళి సలిపె
సరసుల నెసంగి పద్మినీసముదయంబు. ౧౨౫

కం॥ అంబరవలగ్న లంతట
నంబరములు కటి ఘటించి యట విమలవిభా
దంబరములఁ బులుగడిగిన
శంబరహరు శరములన నెసంగుచు మఱియున్ ౧౨౬

కం॥ మనమొక దేవుని(గొలుతమె
వనితా! యన నా లతాంగి వారలతోడన్
మనకొక దేవు(డు గల(డే
మనసిజజనకుం(డె కాక మాన్యుం డనినన్. ౧౨౭

కం॥ లాలసమున మృదులాలస
బా సమీ ములు దోడుపడ(గేళివసిన్
బాలికను నిలిపి వలపుల
మూలమగు రసాలసాలమూలవితర్దిన్. ౧౨౮

సీ॥ హరి యని శౌరి సంప్రార్థింత మందమా
యది సమీరుని నామ మతివలార
యలవిఘుండని శౌరి నర్చింత మ(దమా
యది నిశాపతినామ మతివలార
ప్రద్యుమ్ను(డని శౌరి(బలుకుద మందమా
యది మన్మథుని నామ మతివలార
మాధవుండని శౌరి మది నెంతమందమా
యది వసంతుని నామ మతివలార

కాన ఫణిశాయిని నిశాటమానమథను
మదనహరసఖు మధువైరి మహి గణించి
యంచితస్థితి(గాంచి సేవించినంత
వీరి మదములు వదలు వేర్వేఱ ననుచు. ౧౨౯

ఉ॥ శ్రీరమణీయతం దనరి క్షీరపయోనిధి(బోని యొక్క కా
సారవిలాససీమ సితసైకతమై తెలిదీవి(బోని వి
స్తారసమేతశీతసికతామయవేదిక దివ్యకల్ప మం
దారతరుప్రతానసుమనః కమనీయత బొల్చునొక్కచోన్. ౧౩౦

కం॥ మణిగణకిరణగుణారుణ
ఫణిభోగఫణాళి నెనయు ప్రసవాస్తరణాం
గణమునఁ దృణఘృణియుతమగు
శణహరిణమృణాళనాళచత్వరవసతిన్ ౧౩౧

కం॥ జోకం గొజ్జగినీటం
జేకొని పుష్పాడియరుంగు జేసి యచట నా
శ్రీకాంతుని నొక తామర
రేకున లిఖియించి కస్తురింజలి చెలియల్. ౧౩౨

గీ॥ హరికి దాపల శ్రీదేవి నావహించి
చేరువ లిఖించి వారి కుమారు మారు
సరతిఁ బూజింపఁ గమ్మఁదెమ్మెరలు వీవ
ఝల్లరని క్రొవ్విరులు రాల సకియ లలరి ౧౩౩

కం॥ హరి పువ్వులు రాల్చెఁగదే
పరఁగు శుభంబింక మనకు బాలిక యనుచో
నరుదెంచి దివ్యకీరము
పరమానందంబుతోడ భద్రకు ననియెన్. ౧౩౪

కం॥ ఏ కథ సువసువ విని తాఁ
గేకయనాథుండు దృష్టకేతుఁడు నాతో
నో కాంతా! యింతక ము
న్నేకాంతముగాక పలికె నింతి వినంగన్. ౧౩౫

కం॥ ప్రాయపుసిరి మన భద్రా
తోయజముఖియందు వింత దోచెను సరిగా
నాయిక కనురూపంబగు
నాయకు నేర్పఱుపు కీరనాయక! యనుచున్ ౧౩౬

వ॥ అనిన నేనునుం గొంత విమర్శించినట్లుంటి యిట్లంటి. ౧౩౭

మ॥ ధరణీనాయక ! నాయకుండన యదూత్తంసంబె కాకన్యులె
వ్వరు మీరక్కమలాంశఁ గాంచనగునవ్వాల్గంటికిం గంటికిం
గర మానందమొసంగుఁ జూడ హరి శృంగారాంగముందుల్య మి
ర్వ్వరకున్నేనునుఁ జూచినాఁడ హరి మీరుంజూచినారే కదా ! ౧౩౮

కం॥ చతురతయు గభీరతయున్
ధృతియు మతియుఁ గులము బలము హితమున్నతమున్
రతిపతిఁ గేరు నొయారము
పతగధ్వజునందెకాక పరులకుఁ గలవే. ౧౩౯

చ॥ అది యటులుండెఁ జుట్టరికమా కడుదగ్గర లాఁతిజాగగా
దది వసుదేవుచెల్లెలు గదా శ్రుతకీర్తి భవద్వధూటి యి
మ్మదవతి మేనయత్త వనమాలికిఁ గావున మీర లిర్వురున్
ముదమునఁ గన్న కన్నియను ముఖ్యము శౌరికొసంగ భూవరా ! ౧౪౦

కం॥ మీ కేయరిగలఁ డాతఁడు
మీకేయరిబెట్టు చక్రిమిత్రత నదియుం
గాక మదిఁ దెలిసి చూచిన
నా కన్నియ కతనియంద యాసక్తి సుమీ ! ౧౪౧

గీ॥ మఱియుఁ గోరుచుండు మనభద్రమదిగదా
మాధవునకెనైన మంచిమగని
మఱియు గోరుచుండు మనభద్రమదిగదా
మాధవుండ కలుగ మంచిమగఁడు. ౧౪౨

కం॥ అన నృపుఁడనియెన్ హరి నే
వనిత వలచు నదియ మనకు వాంఛితమైనన్

వినఁగా నిది నృపధర్మం
బనఁగాఁ జాదింత మిల స్వయంవర మనఘా ! ౧౪౩

కం॥ అనినన్ మీ జననియు నే
ననుమోదిల్లితిమి నీకు నాశుభవార్తల్
వినిపింపవచ్చితన న
వ్వనితయుఁ బ్రీతిల్లి నిజనివాసముఁ జేరెన్. ౧౪౪

ఉ॥ అంతటఁ గేకయక్షితితలామరభర్త సువార్తగా జగం
బంతయు సంతసిల్లఁగ నిజాత్మజకైన స్వయంవరోత్సవం
బెంతయుఁ జాట సర్వధరణీశకుమార సభాంతరాళికిం
బ్రాంతజనాళిఁ బంచి చతురంతపరీతధరిత్రి నంతటన్. ౧౪౫

చ॥ పురము నలంకరించి తగు భూషణముల్ వసనంబులుండఁగా
నిరవుల నన్నపానముల నిష్టపదార్థము లెంతయే సుగం
ధరసము నాగవాసములు ద్రవ్య మనేకము వాద్యభేదముల్
దిరములుగా నొకొక్క విడిదిం బతి బూనిచె వచ్చువారికిన్. ౧౪౬

చం॥ పఱపుగఁ దోచు నొక్కపురబాహ్యతలోపవనాంతరంబునం
దిరుదెస జాలువాఱ పనులెంతయు వింతలుగా వెడల్పునై
కుఱుచలుగాక సొంపులొనఁగూడఁగ మంచెలు బూన్చె రాజు త
త్పరత స్వయంవరోచిత నృపాలకుమారులు కొల్వు గూడఁగన్. ౧౪౭

వ॥ ఇట్లనేకవిధంబులం గేకయేంద్రుండు నిజనందనోచిత
స్వయంవర మహోత్సవం బొనరించుచుం దత్సమయంబున. ౧౪౮

కం॥ ఆ రీతి వార్త లనిచిన
నా రాజసుతాస్వయంవరార్థము సకల

క్ష్మారమణకుమారకు లటఁ
జేరిరి కడు వింతవింతశృంగారములన్. ౧౪౯

కం॥ బంధులు ప్రియబంధులు నయ
సంధులు బహుసుగుణరత్నచయ సింధులు సం
బంధులగు దేశదేశపు
సంధులఁ గల రాజసుతులు సనుదేఱఁగన్. ౧౫౦

గీ॥ లేమ కుంతిచెల్లెలి తనూజయౌటను
వావిగనియుఁ గేకయావనీశు
వరుస దగునటంచు సిరిమదంబున దుష్ట
యుక్తి వచ్చె నా సుయోధనుండు. ౧౫౧

వ॥ తదనంతరంబున ౧౫౨

చం॥ హరిఁ గనుఁగొన్నకన్యకయు నన్యులఁగోర దవశ్యమా స్వయం
వరమున కమ్మురారియును వచ్చును మేనమఱందలీ సుధా
ధర తన కౌనటంచుఁ దమ తల్లికిఁ జెల్లెలిబిడ్డయైన సో
దరివిభవంబుఁ జూడఁజనెఁ దమ్ములతోడుత ధర్మసూతియున్. ౧౫౩

ఉ॥ వచ్చినరాజులందు బలవంతుఁడు రూపరి కౌరవేశ్వరుం
డిచ్చ వరించు నాన్నృపతినే చెలి యంచు మనంబునందుఁ బె
న్మచ్చటఁ దల్లి చెల్లెలితనూజ వివాహశుభంబుఁ జూడగా
వచ్చిరి దంతవక్త్రుఁడు నవార్యగతిన్ శిశుపాలుఁ డెంతయున్. ౧౫౪

కం॥ అందధికులు కురుపతియు ము
కుందుం డిందొకరి సకియ గోరు ననుమదిన్
విందాను విందు లరిగిరి
విందగు మాతృష్వసేయి విభవముఁ జూడన్. ౧౫౫

ఉ॥ ధీరుల నుగ్రసేనవసుదేవుల మాధవుఁడాదియౌ యదు
క్ష్మారమణాగ్రగణ్యులను మత్ప్రియబంధులఁ దోడితెమ్మనం
గీరము సేరి ద్వారవతిఁ గేకయుపంపు నెఱుంగఁజేసినన్
శౌరియు వృష్ణిభోజయదు సంతతిరాజుల తేర్వరించినన్. ౧౫౬

కం॥ హరి కా సతిపై మతిగల
వెర వెఱుఁగుట బంధుమిత్రవిధములను స్వయం
వరణేచ్ఛ దక్కి వచ్చిరి
హరితోడం గొలిచి యాదవాదినరేంద్రుల్. ౧౫౭

కం॥ అపు డాగతి విపులాకృతి
నృపు లాదృతి నేఁగుదేఱ నెదురుకొని కృత
స్వపురావృతిగాఁ గేకయ
విపులాపతి వారి నునిచి వేర్వేఱనంతన్. ౧౫౮

కం॥ మంచెలపై నృపనందన
పంచాస్త్రులనుంచి మఱియు బంధుజనుల క
య్యంచుల నుచ్చస్థలులీ
క్షింప నియోగించి దృష్టకేతుఁడు ప్రీతిన్ ౧౫౯

కం॥ మెఱుఁగునకు మెఱుఁగుబెట్టిన
నిజతనయం గ్రొత్త క్రొత్త శృంగారములం
బరగించి కేకయేంద్రుఁడు
కరుణారస మొలుకఁ జిలుకఁ గని యిట్లనియెన్. ౧౬౦

చ॥ అతిసుకృతోచితస్థలమునందు శుకద్విజజన్మ మంది భా
రతికడ వృద్ధిఁబొంది మఱి బ్రహ్మకథం గళలెల్లఁ జెంది య
చ్యుతుకృపఁ బేరునొంది సుగుణోన్నతిఁగన్న వివేకి నీవు మ
త్సుతకు హితుండవౌట శుభసూచితభాగ్యముగా ఖగాగ్రణీ ! ౧౬౧

కం॥ కావున మా వనజానన
కీ వనధిపరీతభూతలేశకుమార
శ్రీవిభవనామరూప
ప్రావీణ్యము లేర్పరింపు పతగకులేంద్రా ! ౧౬౨

గీ॥ అని నృపతి వల్క రాచిల్క నెనరుఁ జిల్క
మోముపై నవ్వు దొలఁక సమ్మోదపులక
తిలకితాంగంబుతోఁ జాల ధీవిశాల
ఫణితి సతిఁ గాంచి యిట్లనుఁ బ్రౌఢి మించి. ౧౬౩

కం॥ పురుషోత్తముఁడై సముఁడై
సరసుండై మరునిగురుఁడె సరి చెలువమునన్
ధర నీ విభుఁడనఁగాఁ దగి
గుఱియగు మంచివరు నేఱుకొమ్మా కొమ్మా ! ౧౬౪

కం॥ ఒకమాఱు రెండుమాఱులు
సకియ ! కలయవెదకి నీకు సరివచ్చిన భూ
రకుమారకుమెడ నిడు మని
శుక మొసఁగెం బారిజాతసుమహారంబున్. ౧౬౫

కం॥ అది మును హరి తనకొసఁగిన
యది గావున ముదిత ముదితయయ్యెను శుకమా
సుదతిని రథమున నిడుకొని
సదయత నృపసుతులఁజేరఁ జనుటయు నంతన్. ౧౬౬

కం॥ భద్రగతి నృపులు గాంచిరి
భద్రన్ మృదుగమనవిజితభద్రం దనుహా
రిద్రన్ హరిలక్షితహృ
న్ముద్రం బరిపూర్ణగుణసముద్ర ననిద్రన్. ౧౬౭

వ॥ ఇట్లు కనుంగొని తమ మనంబుల ౧౬౮

కం॥ నక్షత్రపుఁదునుకో తను
సాక్షాన్మోహినియొ మరుని సామ్రాజ్యకళా
నిక్షేపమొ లేక మనో
విక్షేపమొ కాక యిట్టి వెలఁదుక గలదే ! ౧౬౯

కం॥ అనుచున్ రాసుతు లా సతిఁ
గనుచుం దమిఁ బెనుచు కోరికల వివశములౌ
మనసుల నొాకరీతి ధృతిన్
మనుచుచు నిట్లుండి రంత మది ముద మొదవన్. ౧౭౦

సీ॥ వలపైనదానిఁ గల్వలతేని వలతేని
కులమానినుల నవ్వు చెలువుదానిఁ
గుదురైనదాని నిగ్గులపెంపుగల కెంపు
బలుసొంపుగల మోవికలిమిదాని
నొాఱపైనదానిఁ దొల్కరిమించు సరిమించు
సిరిసంచుగను మేనిమెఱుఁగుదాని
సొగసైనదాని మెచ్చులఁ దొల్కుఁ నెలతళ్కు
గళఁజిల్కు నగుమోముతెలివిదాని
మొలకనవ్వులదానిఁ జెన్నొలయు గబ్బి
గుబ్బపాలిండ్లగవ నీటు గులుకుదాని
రూపయౌవనములతీపుఁ జూపుదానిఁ
గేకయకుమారి భద్ర నీక్షించె శౌరి. ౧౭౧

కం॥ శుకము వచించుటకన్నన్
సుకరంబగు చిత్రపటముఁ జూచుటకన్నన్

శుకవాణిఁ గాంచి కనకాం
శుకుఁ డెంతయు నెమ్మనంబు నోద్యము నొందన్. ౧౭౨

చం॥ మలయుప్రమోదమూరి పలుమాటికిటు గూరిమిమోముదారియా
కలికికి వారిజారియనుకారి కుచప్రకటారి ప్రాయపుం
గలిమి కొటారిదేకద జగాజిగిపెడిపెటారి మారు చే
నలరుకటారి యంచు శకటారి నుతించు మిటారి మించుగన్. ౧౭౩

కం॥ అవురా యనుఁ గ్రొమ్మెఱుఁగుల
నవురా యను మేనితళుకు నవురా తొవరా
నవురా యను ముఖరుచి వా
నవురాయను నెఱుల సిరుల నవరణ సతికిన్. ౧౭౪

కం॥ చిలుకో పరువపుమరువపు
మొలకో మరుచేతిపూవుములికో మెఱుగుం
దళుకో జీవపుఁజిత్తరు
పలుకో యీ కలికిఁ దెలియఁబలుకం దరమే! ౧౭౫

కం॥ చికురములా హరినీలపు
నికరము లా యింపుసొంపు నింపు ముఖరమా
ముకురమ రదనాంశుకమా
శుక మాసింపనగు ఫలము సుమ్మీ చెలికిన్. ౧౭౬

గీ॥ ఈ సునాస జిగింబై డిజేసునాస
యీసురాగ కుచోన్నతియేసురాగ
మీసుమాలిని నఖపాళియాసుమాలి
యీసువాసిని మోమిందుటో సువాసి. ౧౭౭

కం॥ గిండ్లో సంపఁగి పూవుల
చెండ్లో మరుచేతి పుట్టచెండ్లో వలపౌ
నిండ్లో పసినిమ్మజగా
పండ్లో తెలియంగ బాల పాలిండ్లు భళీ ! ౧౭౮

చం॥ పగలొగిఁగాంచి తావికలభావము గైకొనెఁ గైరవంబు రా
జగతిని హెచ్చఁబూని జలజాతము గుందె విశేషమైన లీ
లఁ గనఁగఁబూని మీన మవలం జనె నీ సతి నేత్రసన్నిధిం
దగునె సుదృక్సమాప్తిఁ గుముదంబునుఁ బంకజమున్ విసారమున్ ౧౭౯

కం॥ సుదతీరుచిరాధరమా
సుధతీరు సుమా శుభాంగశుకరతఁ గను నా
మదనాగమసంపద యీ
మదనాగమనోజ్ఞయానమై సిరి దలపన్. ౧౮౦

గీ॥ ఇందునందుఁగందు పొందమ్మి విరియందు
ముందుముందు రజము ముకురమందుఁ
జెందు కసటుమందమంద మేమందమీ
మందగమన మోమునందు సమము. ౧౮౧

ఉ॥ కొనున కౌ నథంబు సరి కావిజగావిలసిల్లు మోవికిం
పొనఁగఁ బానకంబు సమమానన మా ననవిల్తుమేనమా
మేననమేననంగనకమేననమీనన కన్గవందగున్
వేనలి వేనలిన్ విరులవేయుసువే యువతీమతల్లికిన్. ౧౮౨

సీ॥ దొరసెఁబో యీ చాన గురుకుచద్వయమాన
రైవతకాద్రి దర్శనఫలంబు
నెనసెఁబో యీ రామ తనులత నంటఁగా
నారామలతలఁ జేనంటుఫలము

నలరెఁటో యీ బాల యధరంపురుచిఁ గ్రోల
సహకారఫలరసాస్వాదఫలము
కలిగెఁటో యీ కల్కి పలుకులాకర్ణింపఁ
జిలుకతో గోష్ఠిఁజేసిన ఫలంబు
తనరెఁటో దీని పరిణయోత్సవ మొనర్పఁ
దరుతతి గొనర్చు పరిణయోత్సవఫలంబు
మంచి శుభసూచకములు ఫలించకున్నె
యంచచేజేతనంచు వర్ణించి శౌరి. ౧౮౩

కం॥ చిలుక కొరులు నేర్పిన పలు
కలరి వినం బ్రియమొనర్చునట యీ చెలి కా
చిలుకే నేర్పినదట యా
పలుకులు వినఁ బ్రియము గాదె పలుమఱు జగతిన్. ౧౮౪

కం॥ అని మాధవుఁ డీవిధమునఁ
దన భావమువన్ గణించి తరుణిం గరుణిం
చినతీవిం గను వావిం
దన దేవిం గాఁగనెంచెఁ దగ నాలోనన్. ౧౮౫

వ॥ అంతఁ దనంత శుకశకుంతంబు విదితవృత్తాంతంబయ్యునుం గొంత వాగ్వినోదంబు సలిపెదంగదా యని యా రాజతనూజకు నా రాజతనూజుల యనురూపరూపనామవిభవంబులు వేఱువేఱ నేఱుపఱుపం దలంచి యుత్సాహంబుతో నిట్లనియె. ౧౮౬

సీ॥ కాళకరూశకురూశరాజులు వీర
లాశాంతవిఖ్యాతి నలరువారు
మాళవమాగధమత్స్యరాజులు వీర
లాదిమాభ్యుదయంబు నమరువారు

చోళనేపాళబంగాళరాజులు వీరు
పృథులశేఖరరూఢిఁ బెనుచువారు
గాంధారగజపతి గౌళరాజులు వీర
లసమాగ్రగస్ఫూర్తి నెసఁగువారు
శూరసేనసురాష్ట్రసువీరసుబల
సుప్రసిద్ధప్రభావయశోవిభూతి
సుముఖత నెసంగు రాజులు సుమ్ము వీరు
వీరిఁ గనుగొనుమా శరన్నీరజాక్షి! ౧౮౭

కం॥ కరహాటులు మరహాటులు
మెఱయఁగఁ గాంభోజభోజమిత్రసుమిత్రుల్
మఱి కొంకణచెంకణులన
వరుసం జంట దగుసిరులవారిం గంటే! ౧౮౮

కం॥ ప్రతివింధ్యున్ హృతమాంధ్యున్
ధృతినంద్యున్ నృపతివంద్యు దేవప్రస్థ
క్షితిపతి సేనాబిందుం
దతసేనాబృందుఁ గనుము తామరసాక్షీ! ౧౮౯

కం॥ మాహిష్మతీపురీపతి
హైహయుఁ డవ్యయసమృద్ధి నలరారు గుణ
గ్రాహి యగునీలాఖ్యను
దాహృతుఁ డీ భూపరమణి నరయుము రమణీ! ౧౯౦

కం॥ కుల్యున్ శుభగుణగణసా
కల్యుం గృతమద్ర విషయకల్యున్ ధృతనై
ర్మల్యున్ సురపతితుల్యున్
శల్యుం గను మహితహృదయశల్యుం దన్వీ! ౧౯౧

గీ॥ చారుభూరిక్రియాఢ్యుఁ బాంచాలుఁ జూడు
నవ్యమాధుర్యశాలిఁ బౌండ్రకునిఁ గనుము
సంగతఫలాతివిబుధుఁ గాళింగు సరయు
శివచంద్రుఁ గాశీశు నీక్షించు మబల! ౧౯౨

కం॥ అరయుము కమలాంశభవా
పరమ భీరగతి సింధుపతిఁ గురుభూతిన్
మఱియును ధరఁగల రాజుల
గరిమలు గను సహజభావకలనన్ లలనా! ౧౯౩

కం॥ కురుకులులు భూరిముఖ్యులు
గరిమం గను వీరి భరతఖండవిభుఁడీ
గురుమతి యని కురుపతి సో
దరయుతునిగఁ జూపి శుకము తరుణికి ననియెన్. ౧౯౪

గీ॥ హస్తిపురభర్త యీతండు నిస్తులమగు
నిస్తులప్రశస్తి నెసఁగు నో సింహమధ్య
భోగికేతనుఁ డత్యంతభోగి మఱియు
బాగుగాఁ జూడు మీ తేని బర్హివేణి! ౧౯౫

కం॥ అని వీర లాదియగు న
జ్జనపాలురఁ దెలిపి వారి సౌఖ్యాదులు చే
ర్కొననూఱకున్న సతిఁ గని
చని శుక మవల నొక నృపతిసభఁ గని యచటన్. ౧౯౬

గీ॥ ఏకశతసంఖ్య గల యదువృష్ణిభోజ
మధుదశార్హాదివంశసంభవులఁ జెప్పి

యవల బలకృతవర్మసాత్యకుల నెన్ని
యంతట శుకంబు హరిఁ జూపి యతివ కనియె. ౧౯౭

సీ॥ కలితసుధాంశురేఖాచాకచక్యంబు
నుదురుగాఁ గొనని నెన్నుదురువాని
శరదరవిందసుందరదళంబులకన్నఁ
దళతళాయించు నేత్రములవానిఁ
గళ లీను హరినీలఫలకమ్ముల హసించు
తళుకెక్కు చెక్కుటద్దములవాని
మదకాల్యకూటంబుమాడ్కి విస్తృతమై మ
హోన్నతశ్రీఁ బొల్చు నురమువాని

హారకేయూర మంజీరచారుకటక
మకుటకుండలనిగనిగల్ మలయువానిఁ
బ్రియగుణసహిష్ణు యాదవాన్వయచరిష్ణుఁ
గృష్ణు రోచిష్ణుఁ గనుము రాకేందువదన! ౧౯౮

కం॥ అనుచుం జెప్పియుఁ జెప్పక
మునుపే హరిఁ గనఁదలంచు ముదితయు ముదితం
గనఁదలఁచు హరియు నిరువురి
నెనరులు నేకీభవించి నెమ్మది పొదలన్. ౧౯౯

కం॥ ఇరువురు నిరువురి చూడ్కులఁ
జురచురఁ గన రాగశిఖలఁ జూపు శరములన్
మరుఁ డెంత భావవేదియొ
హరిహరి యెద గాఁడనేసె హరినిం దరుణిన్. ౨౦౦

వ॥ అంత ౨౦౧

గీ॥ మహి విరాజరాజమధ్యంబునను హేమ
దీప్తవాసు వాసుదేవుఁ గాఁగ
నెఱిగె నంత నంతరితగాఁగ విస్ఫూర్తి
హితఘకైక కైకయేంద్రతనయ. ౨౦౨

కం॥ మునుఁ గోర్కిఁగన్న చూడ్కులు
కనుఁజూడ్కులకన్న హృద్వికాసము హృదయం
బునకన్న మున్న భావము
జని శౌఢిం గలయఁదివురు సతి కవ్వేళన్. ౨౦౩

కం॥ కీరము సెప్పిన మాటలు
శ్రీరమణుం జూచు తనదు చిత్తముతేటల్
మాఱాకులెత్త నత్తఱి
మారాకుల యగుచు మగువ మదిలో ననియెన్. ౨౦౪

సీ॥ ఇతని యాకృతికెల్ల నెనగాక చంద్రుండు
నెమ్మోము తీరుగా నిలువఁబోలు
నితని లోచనముల కెనగాక పద్మముల్
పదములరేఖలై యొదుగఁబోలు
నితని దానప్రౌఢి కెనగాక కల్పశా
ఖులు కరంబులరీతి మెలఁగఁబోలు
నితని ధైర్యంబున కెనగాక హేమాద్రి
దరి తా నురఃస్ఫూర్తిఁ దనరఁబోలు
నౌర ! శృంగారరసములో సౌరు దీసి
నేర్పున నొనర్పఁబోలు నీనేత ధాత
లేక యేతాదృశవిలాసలీల గమనె
దానవారాతి మానినీసూనహేతి. ౨౦౫

వ॥ అదియునుంగాక ౨౦౬

సీ॥ ఈ రమేశు సురంబు గోరాడవలవదె
జటువుపాలి డ్ల నిబ్బరము మాన్ప
నీ విభానిధికిఁ గెమ్మోవి విందొనరింప
వలవదే మదిలోని వాంఛ మాన్ప
నీ మనోహరుని మో మీక్షింపవలవదే
తివురుకన్నుల తరితీపు మాన్ప
నీ శుభాకారు మే నెనయఁగావలవదే
మసలు ప్రాయంపుమున్మరము మాన్ప

రతులఁ దేలఁగవలదె యీ చతురచర్యఁ
గలసి చొక్కుచుఁ జొక్కించి కళల మించి
మనసుకన్నను దనియఁగా ననుచుఁ దలఁచు
వనిత హరిమీదఁ గడలేని వలపుఁ బూని. ౨౦౭

కం॥ వినమో కనమో గుణబల
ధనమోదాన్వితుల నృపతితనయుల వనితా
జనమోహనకరుఁడగు నీ
వనజోదరుఁ బోలఁగలరె వారెవ్వారున్. ౨౦౮

ఉ॥ కన్నులు పద్మపత్రరుచి గాంచు భళీ! నగుమోము చందమా
పున్నమ చందమామ పొరపొచ్చెము లెంచు భుజంబులా సిరుల్
చెన్నగు కల్పశాఖల హసించు భుజాంతరమా రమాభవం
బున్న హజారపుంజెలువు నొచ్చెములుంచుఁ గదమ్మ శౌరికిన్. ౨౦౯

ఉ॥ వచ్చినవాఁడు మాధవుఁ డవశ్యము నేనొనరించు భాగ్యముల్
హెచ్చుగదమ్మ కోరుకొని యీ విభుకౌగిటిలోన నిచ్చనే

నిచ్చకు వచ్చినట్టు సుఖియించగఁ గల్గెఁ గదమ్మ మున్న నే
నిచ్చినదాన నా హృదయ మిచ్చక మానక దానవారికిన్. ౨౦౦

కం॥ అవురా హరి నన్నేలిన
దవురా సౌఖ్యముల నొకటఁ దక్కువ లేకం
జివురాకుకటారిదొర
న్నవురా వివరింప శౌరి నవురా యనుచున్. ౨౦౧

కం॥ ఇటు లా కుటిలాలక యట
నిటలాంబకమిత్రు వికచనీరజనేత్రుం
బటులాలసఘటనావళ
చటులాశయ యగుచు వినుతి సలుపుచు మఱియున్. ౨౦౨

చ॥ మును హరిఁ గాంచి సిగ్గునను మో మరవాంచి భ్రమించి తేరొ్కనం
దన కుచమధ్యహారమణిదర్పణసీమ రమేశురూపముం
గని తనివారగా నితఁడకా విభుఁడంచుఁ దలంచునంతలోఁ
జని చెలు లామె కోరుకొను సైగఁ గనుంగొని తేరు డించినన్. ౨౦౩

చ॥ ఒసపఱి గబ్బిగుబ్బగవయుబ్బునఁ గొ నసియాడఁ గ్రొమ్ముడిం
దుసికి పిఱుందుపై సరులు తుంపెసలాడ బిరాన సిగ్గుతో
ముసిముసినవ్వు మోముపయి ముచ్చటలాడ రవందెమోతతో
గుసగుసలాడ నంచగమి గూడఁ జనెం జెలి శౌరిమోలకున్. ౨౧౪

వ॥ ఇట్లు చని ౨౧౫

కం॥ మిసమిసమను సిరు లెసఁగెడి
కిసలయవిసరము హసించు కేలన్ సకి య

య్యసమశరుఁ గన్న సామికిఁ
గుసుమముల సరమ్ము నఱుతఁ గూటిచి యంతన్. ౨౧౬

కం॥ దిగ్గున మఱలి పెనంగొను
సిగ్గున రథమెక్కి చనియెఁ జెలినగరికిగా
నగ్గజగామిని మైసిరి
నిగ్గులగల నృపులమనము నెరనెరబెట్టన్. ౨౧౭

కం॥ మాయలు వన్నెఁగదా నేఁ
డీ యాదవుఁ డనుచుఁ గనలి నృపతులలో నా
నాయోధనాథు లయ్యెడ
నాయోధనబుద్ధిఁ గదిసి రయ్యదువీరున్. ౨౧౮

కం॥ ఇది నృపధర్మము దానే
ముదితయుఁ గోరుకొనె హరియు ముఖ్యం డనుచుం
గదలిరి కొందఱు కొందఱు
గదిసి రనిం గనలు నిగుడఁగా హరితోడన్. ౨౧౯

కం॥ తరతమవృత్తియుఁ దెలియక
ధరఁ దమవృత్తియె విశేషతరమను మతిచే
నురగధ్వజు డురువడిగా
గరుడధ్వజుఁ దాకె యోధగణములతోడన్ ౨౨౦

గీ॥ అటుల హరిమీదఁ గురువిభుఁ డడర మగధ
పౌండ్రకకళింగ కాశికాపతులు మఱియుఁ
దోడుపడునట్టి రాజులు తోడ నడచి
రాతటి గజాశ్వరథభటవ్రాత మడరె. ౨౨౧

క॥ మఱియును శస్త్రాస్త్రగదా
శరముఖబహుసాధనములఁ జక్రధరుం డి
ట్టురువడిఁ బొదివిన భ్రుకుటీ
స్ఫురణ నొకించుక సరోషపూర్తి నతండున్. ౨౨౨

క॥ తన రథమున సంతర్దన
జనపతి సారథి నొనర్చి సాహాయ్యముగా
నని యదుకేకయు లడరిన
వనజాక్షుఁడు వారివారి వారించి వెసన్. ౨౨౩

క॥ ఆ యదుపతి మీ రెచటికిఁ
బోయెదరని కదిసి తద్రిపువ్రాతంబుం
జేయమ్ములఁ గాయంబుల
గాయమ్ము లొనర్చెఁ జెదరగా నుమ్మలికన్. ౨౨౪

క॥ హరి యీరీతి నొనర్చిన
కర మరుదుగ వారి వివిధఘనబల మెల్లన్
మరుదాశ్రయు హరిఁ దాకెను
హరిదావృతినంత నాతఁ డతిరయ మొలయన్. ౨౨౫

క॥ కోపమ్మునఁ జాపమ్మున
రోప మ్మొనఁగూర్చి వాని రూపడఁచి రణా
టోపమ్మున హరి వారల
చాపమ్ములు దునిమి విరథశస్త్రులఁ జేయన్. ౨౨౬

వ॥ ఇట్లు నిస్సాధనులైన యోధజనులం దలకడచి యురవణించిన ఘట
ప్రపంచంబు ఘటీపంచకంబునం బటాపంచలగుటం గాంచి కాంచన

పటుండు పంచజనోత్కటుండగుచుం బాంచజన్యారావంబు గావించె నయ్యెడ. ౨౨౭

కం॥ వైరులు మఱియుం బురికొని
తారందఱు పొదువఁ దివుర దామోదరునిన్
వీరలతో నేమని యదు
వీరుండొక చిత్రసమరవిరచనబుద్ధిన్. ౨౨౮

కం॥ నోవక పోవకయుండఁగ
జీవకళల్ నిలిపి విగతచేష్టులఁ జేయన్
భావించి యరుల హరియుఁ గృ
పావనధి నిజాయుధములఁ బనిచిన నవియున్. ౨౨౯

సీ॥ చక్ర మందరి కన్నిచక్రంబులై చుట్టి
యున్నచోటఁ జలింపకుండఁ జేయ
శంఖంబు బహుమంత్రశబ్దాళిఁ దనయందఁ
గమిచి నిశ్శబ్దంబుగా నొనర్ప
శార్ఙ్గంబు శస్త్రాస్త్రశరధనుర్ముఖముల
జత తనలో నుపసంహరింప
గదగదాముసలముద్గరపరిఘాదులఁ
దనచేతనె తిరోహితములఁజేయ

నందకము సైంధవధ్వజస్యందనాది
బంధనము లూడ్చి సడలింప బవరమునను
జేయునది లేక రిపులు నిశ్చేష్ట నిలువ
నంద ఘాశ్చర్యపడఁజేసె నచ్యుతుండు. ౨౩౦

కం॥ ఆ వేళల సంతర్దన
భూవిభుఁ డా హరిశరాసభూరివిలాస
ప్రావీణ్యమునకు మెచ్చుచు
భావమరందిపడఁ జూచె బావమఱందిన్. ౨౩౧

కం॥ అంతట హరి సంతర్దనుఁ
డెంతయు వేడుకొన బంధుహిత మరిధరణీ
కాంతుల విడిచె ధరాభర
మంతయుఁ దుదవారికతన నణిచెడివాఁడై. ౨౩౨

వ॥ ఇవ్విధంబున ౨౩౩

సీ॥ విముఖభావంబునఁ గమిచి విదర్భుల
నల విదేహుల విదేహులనొనర్చి
స్తుతిఘటించిన మాగధుల మాగధులఁ జేసి
పాండ్యుల దాక్షిణ్యపటిమ గాచి
పేర్చి పౌండ్రకులనుఁ దీర్చి పిప్పిరచించి
మత్స్యరాజివిసారమతి గణించి
మొగి నంగవిభులందుఁ దగరమ గ్రహియించి
పొదివి కాళింగునిఁ బుచ్చఁజేసి
సహిపుళిందులఁ గాననచరులఁ జేసి
రహిఁ గుళింగుల నిజపక్షరతులఁ జేసి
భీమయుక్తి నజాతారిధాముఁ డగుచు
మాధవుం డటు విజయసంపద వహించె ౨౩౪

కం॥ అంగభవుల తనయుగ్రత
కంగభవుల గారవించి యంతట మఱియున్

సంగరహితులగువారల
సంగరహితులుగఁ గలంచెఁ జక్రధరుఁ డనిన్. ౨౩౫

కం॥ మత్సరము వీడి వచ్చిన
మత్సరణి భజించువారి మన్నన గనుచున్
వత్సగతులఁ దను డాసిన
వత్సతతులఁ బ్రోచె భక్తవత్సలుఁ డంతన్. ౨౩౬

గీ॥ కైకయీభర్తయగునట్టి లోకభర్త
యాజిఁ బూనిచె నమరవీరారిజయము
కైకయీభర్తయగునట్టి లోకభర్త
యాజిఁ బూన్పడె యమరవీరారిజయము. ౨౩౭

కం॥ ఆ రాజీవాక్షుని దయ
నౌరా జీవావశిష్టులై నెలవులకున్
ఘోరాజిపరాజితులై
యా రాజతనూజు లరిగి రంతట నిచటన్. ౨౩౮

కం॥ కేకయపతి నిజతనుజకు
శ్రీకల్యాణోత్సవమ్ముఁ జేయుటకు హరిం
దోడ్కొని బంధులతోఁ జని
లోకోన్నతలగ్నమునను లోకఁబెన్నన్. ౨౩౯

కం॥ పురముసిరి మెఱయ శుభపరి
కర మాదరమున ఘటించి కరము నయమునం
బరిణయమునకగు విభవాం
బురసరణిన్ హరినిఁ బెండ్లికొడుకుం జేయన్. ౨౪౦

కం॥ హరిణవిలోచన లయ్యెడఁ
జరణమ్ముల వినమదమరసముదయమునదౌ
శిరసంటిన నెరపంటకు
శిరసంటిరి ముత్తియముల సేసలు సెలఁగన్. ౨౪౧

కం॥ మజ్జనమాడెను శౌరి న
మజ్జనతాపాపహారి మంగళవిధులన్
లజ్జావతీకరాబ్జమి
శజ్జాతిసుగంధగంధిలజలంబులచేన్. ౨౪౨

కం॥ హేమాంబరుఁడట నవ్య
క్షౌమాంబరధారి యగుచుఁ జపలాంచితమౌ
శ్యామాంబుదమన భూషా
స్తోమంబుల నలరి పెండ్లి సొంపలరారెన్. ౨౪౩

కం॥ ఆ సమయంబుల సకలవి
లాసమయంబులగు నిత్యలాలిత్యశుభో
ల్లాసంబులఁ గల్యాణా
వాసంబుల భద్ర కైదువలు సవరింపన్. ౨౪౪

సీ॥ సతికిని శిరసంటెఁ జంద్రరేఖాళిక
యోర్తుక సస్నేహయోగకలనఁ
గమలాంశజకుఁ జేసి రమ్యతాభిషేకంబు
హేమకుంభంబుల నిభగమనలు
సరసాంబరస్ఫూర్తి చంచలాక్షు లొసంగి
రెంతయే నీలాభ్రకుంతలకును
గనకాంగి కంగరాగములు గావించిరి
కాశ్మీరలాక్షాది గంధరచన

లక్షణోన్నతి బహువిధాలంకృతులను
నేర్పఱించిరి శుభసదాకృతికి సుదతి
కాలతాంగి విరులఁ బూన్చి రంచితాళు
లగరుధూపంబు లెసఁగె నయ్యచలకుచకు. ౨౪౫

కం॥ ఈ రీతి నచటివా రా
నారీతిలకము నొనర్చిన వధూవరులుం
జేరఁగ వివాహవేదిక
వారక శోభనవిశేషవాద్యము లొలసెన్. ౨౪౬

కం॥ ఆలోఁ జనవున హరితో
నాలోచనసేసి కీర మాలోలవినీ
లాలోకనానుమతిచే
నాలోకంబునకు మఱియు నరిగి రయమునన్. ౨౪౭

కం॥ శౌరికిఁ గేకయరాజకు
మారికిఁ బరిణయ మటంచు మదిరాదెలుపన్
శ్రీరమణికీరమణిఁ గని
యా రమణి నిజాంశజాత యని ప్రియమెసఁగన్. ౨౪౮

సీ॥ చిలుకపల్కులు గేళిసేయక శ్రీదేవి
మగనితోఁ జెప్పిన మఱియు హరియు
భార్యమాటంతయు బంగారుగా నెంచి
హేమగర్భునితోడ నెఱుకసేయఁ
దన రాణికి నజుండు వినిపింప నావాణి
యా వాణి ననురక్తి ననుకరింప
హరివిధుల్ గుణయుక్తి హరునకుఁ దెల్ప నా
తఁడు సర్వమంగళాదరణ దెలియ

నంత హరి యిందు నేనుందు నందు మీరు
రమణఁ బరిణయ మొనరించి రమ్మటన్న
నెమ్మనంబునఁ బమ్మిన సమ్మదమున
భవ్యమతి నియ్యకొనెఁ బద్మభవుఁడు భవుఁడు. ౨౪౯

గీ॥ వేడ్కఁ దమవెంట నంటి యా విబుధవిబుధ
కాంతులు సకాంతులుగ రాగ ఘనసురాగ
భూరికల్యాణసానులవారి మీఱి
శౌరికల్యాణదర్శనేచ్ఛలను జేరి. ౨౫౦

కం॥ వాణీశుండు శచీశక
పాణీశుం డాదిగాఁగ వచ్చిరి కల గీ
ర్వాణీశులెల్ల మును శ
ర్వాణీశులు నడువ హరివివాహముఁ జూడన్. ౨౫౧

కం॥ హరి వారి నెదుర్కొని రాఁ
బరివారముతోడ నంతఁ బరిణయవేళన్
సురవారనటుల నటనలు
మురవారభటుల్ సెలంగె మురవైరికడన్. ౨౫౨

కం॥ హరిహరి ముఖసుర లత్తఱి
హరిహరిణాక్షీవిలాస మరయు మనీషన్
సిరిమించు సూనవారిం
గురియించిరి దానవారిఁ గురియించి వేసన్. ౨౫౩

చ॥ తనకడ కిట్లు వచ్చిన విధాతను మాధిపతిన్ శచీపతిన్
ఘనతనయస్థితిన్ హితవికాసగతిం దనకన్న నున్నతిం
గని విడుదుల్ ఘటించె యదుకాంతుఁడు నైజవివాహవైఖరుల్
గొనకొన నంతఁ గేకయుఁడు కూకుదవైఖరిఁ జేరి యచ్చటన్. ౨౫౪

సీ॥ మేదిని కెనయైన వేదికఁ గావించి
దివికి దీటైన పందిలి ఘటించి
బ్రహ్మాండసమమైన పళ్లెరం బొనరించి
సూర్యచంద్రులవంటి జ్యోతులుంచి
తెలిదీవిసరిపదస్థలపాత్ర సవరించి
కనకాద్రికెన పీఠికల నమర్చి
శరదభ్రములచాలు దొరయు నుల్లెడ యెత్తి
తెరలు మాయకు సాటి తెర యొనర్చి

యాదిలక్ష్మిమహాదేవి హరి కొసంగు
క్షీరజలధీంద్రుఁ డనఁబోలి కేకయేంద్రుఁ
డాత్మనందన హరి కిచ్చునవసరమున
నఖిలకల్యాణవస్తువు లలవరించె. ౨౫౫

కం॥ వరునెదుట దంతకన్యా
వరణం బొనరించి మంచి వైభవమెసఁగం
దెర గట్టించిరి హరి మది
తెఱఁగెట్టిదొ మఱియు మరుఁడు తీవరపెట్టన్. ౨౫౬

కం॥ తెఱవం గని తెర యుంచుక
తెరవం గని భ్రమయు మెఱుఁగుతెఱఁగో యనుచున్
మురవారణుండు మదిలోఁ
దరువాత మనోజుఁడట్లు తరువానంగన్. ౨౫౭

కం॥ మనసూనఁ దెలియనైతిన్
నను సూనశరంబు గూర్చునాఁ డీ వనజా
నన యంచు నెంచు హరియా
ననయించున్ విలుతునంగననయించుఁజెలిన్. ౨౫౮

కం॥ చెలి శృంగారరసాంబుధి
నలముచు నోలాడఁదివురు హరి చూడ్కులకుం
గలశములయ్యెం గుచములు
పొలుపుగ నాధారగతులు భుజలతలయ్యెన్. ౨౫౯

కం॥ ఆఱుగురిఁ జెలుల నేలితి
వారొకరి రీతివారె వారక యనుచున్
మూరుగురుఁ డెంచు నాచెలి
యాఱుగురియగాఁగ మతి ననంతవిభూతిన్. ౨౬౦

కం॥ అవ్విధిఁ దలఁచుచు మాధవుఁ
డవ్వాంఛోర్మివశాశయనితి సతివౌ
నవ్వళు లూరులు నెంచుచు
నువ్విళులూరుచు వసించె నొగి నవ్వేళన్. ౨౬౧

చ॥ కన నపు డాభిముఖ్యగతిఁ గాంతకుచాంతరహారమధ్యవే
ష్టనమణిదర్పణంబునను శౌరి గనంబడఁ బొల్చె నెంతయేఁ
దనదు సురఃస్థలిన్ హరియుఁ దామరసాక్షి భరింప దీటుగాఁ
దనదు నురఃస్థలిం జెలియుఁ దామరసాక్షి భరించెనో యనన్. ౨౬౨

వ॥ అంత నవ్విధంబున నవ్వధూవరులు పరస్పరప్రేమంబులం
బ్రమోదించునవసరంబున. ౨౬౩

కం॥ తరుణమ్ములైన మురహరు
చరణమ్ములు గడిగి పుణ్యజలములఁ గనకా
భరణమ్ములచేఁ గన్యా
భరణమ్ము నలంకరించి భవ్యస్ఫురణన్. ౨౬౪

కం॥ ప్రేమమున దృష్టకేతు
క్ష్మామండలభర్త హరిసమర్పణబుద్ధిన్
దామోదరునకుఁ ద్రిజగ
ద్ధామోదరునకు నొసంగె తనయన్ సనయన్. ౨౬౫

కం॥ మంగళసూత్రము చెలికి భ్ర
మంగళమునఁ గట్టె చతురిమంగలిగి పత
త్త్రుంగవకేతనుఁ డజుఁడుం
బుంగవకేతనుఁడు వేలుపుంగవ లెన్నన్. ౨౬౬

కం॥ అంగన లయ్యెడ సొంపొల
యం గనఁ బాడి రల రఘుకులాధీశ్వరసీ
తాంగన లపూర్వపరిణయ
మంగళగీతికలు సర్వమంగళతోడన్. ౬౬౭

ఉ॥ అత్తఱి భద్రయున్ హరియు నాత్మఁ బరస్పరసమ్మదంబులుం
బొత్తులొనర్చుచుండ మునుమున్నుగ నొండొరుమీఱి దోయిలె
త్తెత్తి యిరుంగడం జెలువ లెత్తిన పాత్రల నించినించి వే
ముత్తెపుఁబ్రాలు వోసిరి సమున్నతి నొండొరు మౌళిసీమలన్. ౨౬౮

కం॥ సరసిజరాగములయ్యెన్
సరసిజముఖి రాగకాంతి సంబంధమునన్
హరినీలనిచయమయ్యెన్
హరినీలరుచిప్రసక్తి నమ్మౌక్తికముల్. ౨౬౯

కం॥ త్రిపదంబులచే సురలను
విపదంబుధిఁ దేల్చినట్టి విష్ణునిచే స

ప్తపదంబులు మెట్టించిరి
సుపదంబుగ నటవశిష్ఠసుదతిం గనియెన్. ౨౭౦

కం॥ నాలుగుదినాలు విప్రజ
నాలు విధానాలు భోజనాలును మేలిన్
వ్రేలిమి గలుగఁగ ముదముల
వ్రేలి మిగుల నవల నాగవ్రేలి మెరింపన్. ౨౭౧

కం॥ పైఁదలిరులొత్తుకరుణులఁ
బైదలి మ్రొక్కించప నాకబలి దీర్చినపై
నైదవదినమున మావలె
నైదువ గమ్మనుచుఁ బలికి రాదిమదేవుల్. ౨౭౨

కం॥ శిబికములు విడిచి కాంచన
శిబికారోహణ మొనర్పఁజేసి హాాయలుగా
నబలాబలానుజులతో
న బలారిపురంబు మెరవణం బొనరించెన్. ౨౭౩

గీ॥ అంతఁ గేకయమహిభర్త హరి కసంఖ్య
లరణము లొసంగి నేఁ జేయునట్టి పూర్వ
భాగ్య మద్భుతమని శౌరిఁ బ్రణుతిసేసి
యాత్మలో నమస్కార మాచరించె ౨౭౪

గీ॥ అపుడు బువ్వంబు లంరించి యలవరించి
ముఖ్యులకును యథోచితములు ఘటించి
కైకయవిభుండు మఱియు లోకైకవిభుల
భూరివిభుల సభక్తిగాఁ బూజ సేసె ౨౭౫

కం॥ హరి భద్రాన్వితుఁడై నం
బరమేశవిరించిముఖులు భద్రాన్వితులై
యరిగిరి గిరివైరియుఁ జనెఁ
బరివారముతోడ విశదభద్రాన్వితుఁడై. ౨౭౬

కం॥ ఆ విభుఁడు బంధుకోటికిఁ
గావించిన విభవమెన్నఁగా శక్యంబే
యా విద్వత్కవిముఖసం
భావనలె యన్న శక్యపడకుండంగన్. ౨౭౭

గీ॥ అంత వసుదేవుఁడాదియౌ యాదవులకు
విందులును వీడుకోలును వింతవింత
ప్రియములును జేసి పనిచెఁ గేకయవిభుండు
ముదిత శ్రుతకీర్తియును దాను విదితకీర్తి. ౨౭౮

కం॥ హరి మ్రొక్కఁదలఁప నవ్విభు
కర మొక్కటఁ బట్టి యెత్తి కౌఁగిటనిడి యీ
ధరఁ బ్రోవ నవతరించిన
పరమేశుఁడవీవు నీకు భక్తుఁడ సుమ్మీ! ౨౭౯

వ॥ అని ప్రియంబు సెప్పి యితోధికశుభంబులు మీకు సులభంబు లగునని వచియించి వేంచేయుండని పంచశరగురుంబంచి యా గుణాంబురాశి తలవాంచియున్న కూతుం గాంచి మ్రొక్కనం దీవించి ప్రేమరసాతిశయంబు హృదయంబున నిమిడించి యాఘ్రాణించి శిరంబు మూర్కొని మాయమ్మ పోయిరమ్మని పలికెనంతట. ౨౮౦

కం॥ తనకు మఱి మ్రొక్కి నిలిచిన
తనయ దయం గౌగిలించి తల మూర్కొని త

జనని కడు దీనముఖియై
కనుగవ నెనరొలుకఁ బలికె గద్గదగళయై. ౨౮౧

చ॥ కనినది మాత్రమే యొకటిగాదు సుమీ పిననాటనుండియున్
నెనరు వహించి పెంచి మతి నేఱిపి విద్యలుసెప్పి యెప్పుడున్
నిను నెడఁబాయకున్నయది నీదు ప్రయాణము విన్నవిన్ననై
కని పదమూదకుండు చిలుకంగని చెప్పగదమ్మ కొమ్మరో! ౨౮౨

క॥ ఇటులుండు రమ్మ పొమ్మని
చిటిచిటినెచ్చెలులతోడఁ జెప్పఁగదమ్మా
తటుకునవె తోడి తెత్తుము
కుటిలాలక కొడుకు నెత్తుకొని రావమ్మా! ౨౮౩

సీ॥ మేనమామ యటంచు మీఱక మా యన్న
వసుదేవునెడఁ బ్రీతి వదలకమ్మ
మేనత్త యని మందెమేళంబు సేయక
దేవకిమాటలోఁ దిరుగుమమ్మ
మేనబావని మేర మానియుండక బుద్ధి
బలదేవునెడ భక్తి మెలఁగుమమ్మ
తోటివారని కొంచెపాటుగాఁ జూడక
సవతులతో మైత్రి సలుపుమమ్మ
శౌరిమేనరికంబని చనవు గనక
విభుని దేవునిఁగాఁగ భావింపుమమ్మ
యుభయవంశంబులకు గుణోద్యుక్తియుక్త
పూర్తిఁదేవమ్మ మాయమ్మ పోయి రమ్మ. ౨౮౪

కం॥ అని బుజ్జగించి వెంటం
దనయు నియోగించి జనని తగనంపించన్
వనజాక్షియు వనజాక్షుఁడు
సని రా ద్వారకకు బంధుజనములతోడన్. ౨౮౫

వ॥ ఇట్లు చని పరిణయోచితాలంకారవతియగు ద్వారవతిం బ్రవేశించి
యందు. ౨౮౬

కం॥ తల్లియుఁ దండ్రియు మొదలుగఁ
దెల్లముగా గురుజనంబు దీవించంగా
నిల్లాండ్ర నాదరింపుచు
నిల్లాలుం దాను వెసఁగె నీశ్వరుఁ డంతన్. ౨౮౭

కం॥ ఆ రాత్రి శోభనంబని
యారాత్రిదినములు మంచివని బుధులనఁగా
నారాత్రివిధంబులుగా
నారాత్రిక లెత్త హరియు నభిహితలీలన్. ౨౮౮

కం॥ అత్తరువులఁ జిత్తరువులఁ
గ్రొత్తహరువులొలయు కేళికూటగృహములో
నత్తమిన త్తమిఁబొత్తమి
చిత్తజగురుఁడౌట మదినిఁ జిత్తరువుజుఁ డౌదవన్. ౨౮౯

చ॥ చికిలికడాని జీనిపని చిత్తరుపుత్తడులాడి కెంపుఘొం
దికలిడమానికెంపునునుదెట్టుల పట్టెలు పట్టుపట్టెయుం
జెకడపుగోళ్ళమెప్పుజిగి చిప్పిలుచప్పరమొప్పు శయ్యయం
దొకట ననంతభోగగతి నొందఁగ నందు ముకుందుఁడున్నెనడన్. ౨౯౦

పతికి విడెమిచ్చి వత్తుర మ్మతివ యనుచు
పొలఁతు లా యించుబోణిని బుజ్జగించి
కొన్నిచిన్నెల వగ గుసగుసలు దెలిపి
కోరి హరియున్నయెడకుఁ దోడ్కొనుచు నరిగి. ౨౯౧

కం॥ ఒక రొకరొకపని నెపముల
సకియ లరుగ రత్నభిత్తిసక్తి నిజకళల్
సకులె యని యుండు చెలివే
డ్కకుఁ గోర్కులు మీఱి శౌరి గనుఁగొన నింతిన్. ౨౯౨

సీ॥ కలికిమిటారి చిక్కని చొకాటపు గుబ్బ
లెదకు నాటకమున్న నెదకునాట
మగువ విసాళిసోయగపుఁ దీయనిమోవి
రుచులనందకమున్న రుచులనంద
చెలువ మేల్కళలూరు మొలకనవ్వులమోము
ముద్దు జూపకమున్న ముద్దుజూప
వెలఁది చిల్కుటొయారివలపువాల్జూపులు
కలికియ్యక మున్నగలియికీయఁ

దమిఁ బెనుచఁ జూచి చెలువుఁ డాతరుణిఁ దిగిచి
క్రుచ్చి కౌగిటఁజేర్ప నా కొలఁదులెంచఁ
బరవశంబులఁ దముఁదామె యెఱుఁగరైరి
యొరులెటులఁదెల్ప నవ్వధూవరుల సుఖము. ౨౯౩

కం॥ రమణుఁ డిటు పాన్పుఁ జేర్చిన
మమతన్ భ్రమతం బడంతి మదిముడి సడలం
గ్రమమునఁ దనంత నంతన్
బొమముడి రవికెముడి పోకముడియున్ సడలెన్. ౨౯౪

క॥ ఆ విభుఁడు గౌగిలించఁగ
మోవెనగఁ గళలునంట ముచ్చటెఱిఁగెఁబో
నావల సుఖ మింతంతని
భావింపఁగనేరదయ్యె భామిని యంతన్. ౨౯౫

వ॥ ఇవ్విధంబున ౨౯౬

సీ॥ సహజ నిత్యానంద సంధానశశికాంత
కాంతసౌధాంత రంగంబులందు
రమ్యధాతు విచిత్రరైవతాచలశృంగ
శృంగారకేళికా గృహములందు
ఘనతరామోద చందన నందనారామ
రామణీయకకుంజ సీమలందు
రతిరహస్యవిశేషరచనాభిముఖరత్న
రత్నాకరద్వీపరాజియందుఁ

బ్రమదమొప్పఁ గళాకలాపములు నేర్పి
భ్రమదలిర్ప నవోఢనుఁ బ్రౌఢఁజేసి
భావరసపేటి శౌరి భద్రావధూటి
మదన సామ్రాజ్యవిభవ సంపదలఁ దేల్చె ౨౯౭

క॥ ఆ భద్రతోడఁ గృష్ణుఁడు
శోభనవిధి నిటుల శశియు శోభయుసుమనో
వైభవము దావినా నవి
నాభావము దెలుప సుఖమునన్ వెలయుతఱిన్. ౨౯౮

క॥ చనుఁగొనగవ నలుపెక్కెను
గనుఁగొనఁగఁ గపోలపాళికలఁ దెలుపెక్కెన్

మనమునఁ గడు దలపెక్కెను
ఘనమున గురుకుచకు గర్భకళ సొలపెక్కెన్. ౨౯౯

కం॥ మించుగ వరదుని దయచే
కాంచీదేశంబు వృద్ధిగనె నా సతికిన్
మించుగ వరదుని దయచేఁ
గాంచీదేశంబు వృద్ధిగనుటది యరుదే! ౩౦౦

వ॥ అంత ౩౦౧

కం॥ సూనశరగురుని కృప నా
సూనశరీరిణికి నొక్క శుభలగ్నమునన్
సూనశరుం డితఁడో యన
సూనుఁడు భద్రజయుఁడనఁగ సునయుం డొదవెన్. ౩౦౨

కం॥ ఆ నందనుఁ డంతంతట
దైనందినబంధుకల్పితవిధానముచే
నా నందననందనుఁడు గడు
నానందమునంద బుద్ధి నభివృద్ధి గనెన్. ౩౦౩

కం॥ భద్రాసోదరుఁ డపుడు సు
భద్రాసోదరుఁడు పనుపఁ బటుగతిఁ బురికిన్
భద్రాద్యనుగతితో బల
భద్రాద్యనుమతినిఁ జనియె బహుమతి నిటులన్. ౩౦౪

వ॥ అప్పు డప్పుత్రోత్సవంబున నప్పురుషోత్తము నప్పరమకీర
సత్తమంబు విచిత్రంబుగా స్తోత్రంబు గావించె నవ్విధంబున, ౩౦౫

వృత్త కందగర్భితసీసము

సమదభాస్వద్దనుజన్మభేదనరణా
క్ష్మాభామినీపాలనాభవాప్త
వరదముఖ్యామరపారికాంక్షివినుతి
ప్రావీణ్యసౌఖ్య ప్రదావధాన
ఘనదయాపాంగయుగాయ గాహితహితా
జ్ఞాతాఖిలామ్నాయ నీతివేది
శరదనీకాశవిశాల నీలరుచిగా
త్రా కేశవా శ్రీవరా మురారి
యమితవిభవానుభావితశమవిలసిత
ధీరవర్తి సలలితకీర్తి ప్రమహిత
సకలభువనచయ విమలసవితృహృదయ
విహరి విశ్వమయ హరి పవిత్రమూర్తి. ౩౦౬

గర్భమత్తేభవృత్తము

మదభాస్వద్దనుజన్మ భేదనరణా క్ష్మాభామినీ పాలనా
రదముఖ్యామరపారికాంక్షి వినుతి ప్రావీణ్య సౌఖ్యప్రదా
సదయాపాంగయుగాయగాహితహితా జ్ఞాతాఖిలామ్నాయనీ
రదనీకాశవిశాలనీలరుచిగాత్రా కేశవా శ్రీవరా ! ౩౦౭

గర్భకందము

అమితవిభవానుభావిత
శమవిలసితధీరవర్తి సలలితకీర్తి

ప్రమహితసకలభువనచయ
విమలసవితృహృదయవిహారి విశ్వమయహరీ ! ౩౦౮

ద్విపద చౌపదిలాలి శోభాన మంగళహారతి సువ్వాల ధవళాది వివిధ భేదసీసము

శ్రీరంజితాకార శృంగారపూర వీ
రారిసంహార విద్యావిహార
కారుణ్యవిస్తార కాంతిప్రసారసా
రప్రియోదార శాంతిప్రచార
దీనార్థిమందార ధీరప్రకార దా
నావనోద్ధార ధర్మైకహార
మానాధ్యహంవీర మాన్యసంచర గా
నామృతాపారగణ్యాధికార

చారుకాంచనవాస చంచద్విలాస
సారసాంచితహాస శశ్వద్వికాస
వారిదాకృతిభాస భవ్యస్వదాస
సిరిసంగతవాస శ్రీశ్రీనివాస ! ౩౦౯

పాదభ్రమకందము

మారసమరామసరమా
సారావనరసవిభావి సరనవరాసా
హారి యరిధారియరిహా
భారతజయదపరధీర పదయజతరభా ! ౩౧౦

నిరోష్ఠ్య ద్వివిధకందము

కృష్ణా జయసంరక్షిత
కృష్ణా జయజలధర చయకృతఘనసశ్రీ
కృష్ణా జయనతహృన్నగ
కృష్ణా జయనరహరిహరిధృతగిరిశార్ఙ్గీ ! ౩౧౧

ద్వితీయకందము

జయసంరక్షితకృష్ణా
జయజలధరచయకృతఘనసశ్రీ కృష్ణా
జయనతహృన్నగకృష్ణా
జయనరహరి హరిధృతగిరిశార్ఙ్గీ కృష్ణా ! ౩౧౨

సోష్ఠ్యకందము

భూమావామాభవ్య
ప్రేమానుభవాభవాప్త పృథుభావిభవా
భౌమాభిగు ప్రభామా
స్తోమ వివాహోప్యభావ సుమనోభావ్యా ! ౩౧౩

నిరోష్ఠ్యసోష్ఠ్యసంకరము

రామా ! రావణముఖ్యవి
రామా ! నిర్మలగుణాభిరామా ! శ్రీసు

త్రామా కంపితభార్గవ
రామా ! కమలాభిజన్మరామా ! రామా ! ౩౦౪

అపంచ వర్గీయముక్త పదగ్రస్తము

సరసావంశీసురవా
సురవారాశంసిశౌర్యశూరా శరహా
శరహారిహారిస్వరయా
స్వరయావహాలీలయాస్యవశహా సరసా ! ౩౦౫

శుద్ధపంచవర్గీయము

పద్మాభవదచ్ఛందా
పద్మానందానుగతకృపా బృందపద
తృద్మాప్త బింబకుందా
పద్మజముఖకందధూతబంధ ముకుందా ! ౩౦౬

అచలజిహ్వాక

ఆభోగమహీభాగమ
హాభాగమహామహామహాభోగ మహా
మాభామావహబహుమహి
మా భామావహవిభావషమవముభావా ! ౩౦౭

అక్షరద్వయకందము

మిమ్మే మేమారేమా
మమ్మోము మతేమిమర్మమా మమ్మారా
ముమ్మాఱు రమారామా
రమ్మరమరమేర మీఱి రామ మురారీ ! ౩౧౮

సర్వతోభద్ర శ్లోకము

రమావాససవామార
మావతారరతావమా
వాతాదసాసాదతావా
సరసాననసారస ౩౧౯

ఈ శ్లోకానకు అర్థరూపముగా మత్తేభవృత్తము

సిరికావాసమధారుణీసహితుఁడా శీఘ్రంబ సర్వావతా
రరతా ప్రోవు ననున్ మరుద్గ్రసనదర్పఘ్నా యనల్పత్యాగ
మ్య రహిన్ మీఱనకారవాచ్య సరసాస్యాంభోజ యంచున్ రమా
వర మిమ్మెంచితి శ్లోకరూపముగ తేవన్ సర్వతోభద్రలోన్. ౩౨౦

కం॥ మంగళ మంగజకృతికిన్
మంగళ మంగజహరాది మంగళనుతికిన్
మంగళ మభంగవిహృతికి
మంగళమీ రంగపతికి మంగళమనుచున్. ౩౨౧

కం॥ శోభనమే విష్ణునకున్
శోభనమే భక్తభవనసుచరిష్ణునకున్
శోభనమే జిష్ణునకును
శోభనమే కృష్ణునకును శోభనమనుచున్. ౩౨౨

కం॥ శ్రీరమణీపతి నీగతి
హారమణీవితతిరీతి నభినవభాతిం
గీరమణి సారమనిమతి
గీరమణీయమగు వినుతిఁ గీర్తించి తగన్. ౩౨౩

కం॥ అంతట సతికి సుతోదయ
సంతోషము గాంచి శుకము సమ్మదమొదవం
గాంతామణి నీవును నీ
కాంతుఁడు సుఖముల మెలంగఁగంటి నటంచున్. ౩౨౪

కం॥ హరి యాజ్ఞ గాంచి భద్రా
వరవర్ణిని గారవించి వనజభవసభాం
తరమునకున్ ద్వారవతీ
పురమునకుం జిలుక వచ్చిపోవుచునుండెన్. ౩౨౫

ఇవ్విధంబున. ౩౨౬

సీ॥ అంభోజభవవచస్సంభావనాలబ్ధ
విగ్రహుం డాపద్వినిగ్రహుండు
దంభగోపావ విశ్వంభరాభారాప
హారకుం డాశ్రితోద్ధారకుండు
జంభారిశాత్రవాహంభావ సర్వస్వ
భంజనుం డమరైకరంజనుండు

సంభూతకారుణ్య కుంభినీసురభాగ్య
దాయకుం డిందిరానాయకుండు

విహితసితహయరథహయగ్రహణ వహన
సహనమహనీయతా హేతుశమితవిమత
శతశత సమీకపరిహృతక్షితిభరార్థ
కృతనరస్ఫూర్తి విలసిల్లెఁ గృష్ణమూర్తి ౩౨౭

వ॥ ఇట్లు నిరంతరానంత కల్యాణవిలాసవిభవానుభావుండగు నవ్వాసు
దేవుండు. ౩౨౮

సీ॥ పరిజనమ్ములలీల బలసి దేవతలైన
పనిబూని తనదైన పంపు సేయ
ధర్మంబు నాల్గుపాదములందు వర్తిల్లెఁ
బ్రజలెల్లఁ జల్లఁగా బ్రతుకుచుండ
సాత్యకిమొదలైన సకలయాదవకోటి
యఖిలంబునను దనయాజ్ఞ నడుప
శిష్టుల రక్షింప దుష్టుల శిక్షింప
విహరింప భూదేవి వేడ్కనంద

నలరి భద్రాకృతి నెసంగు నాదిలక్ష్మి
రుక్మిణీముఖ్యుల విధానరూఢిఁ గొలువ
నలువఁ గన్నయ్య ద్వారకానగరినుండి
లీల జగములనెల్లఁ బాలింపుచుండె. ౩౨౯

కం॥ ఈ చక్రపాణిపరిణయ
గోచరశుభకందమగు ముకుందవిలాసం

బాచక్రవాళమహియం
దాచంద్రార్కంబుగాఁగ నభివృద్ధియగున్ ౩౩౦

కం॥ అని శుకముని పలికిన విని
వనజాక్షుని భక్తిపారవశ్యమువలనన్
జనకనృపాలకుఁ డలరెన్
మనమున నానందవిభవమగ్నత మెఱయన్. ౩౩౧

మ॥ సమయస్వీకృతపార్థచిద్విరచనా సంధాన సంధానయా
గ్రిమలీలాపరిక్లృప్తసేవకసుధీ బృందావబృందావన
క్రమసంపాదిత మౌళిభాగశిఖిరంగద్వాల గద్వాలర
మ్యమహాపట్టణఖేలనాలసదమందామోద దామోదరా ! ౩౩౨

కం॥ వారణముఖ నిజయానా
ధోరణతాముఖ్యదాస్య ధూర్వహ సోమ
క్ష్మారమణ ! భరణదక్షా
శ్రీరమణ కృపకటాక్ష శ్రితజనరక్షా ! ౩౩౩

మంగళమహాశ్రీ

శ్రీధవసదావిబుధశేవధి సుధాధవళశీలవిధిశోభిత యశశ్శ్రీ
సాధువన మాధవసుసాధనగదారి దరసాధిత నిరంతర జయశ్రీ
భూధవసుధీనికర బోధకర సాధుతరభూషితవినిర్మల గుణశ్రీ
మాధవదయావనధి మందరగిరీంద్రధర మంజుతర మంగళ
మహాశ్రీ. ౩౩౪

కం॥ వరకేశవ దేవాంకిత
సరణిన్ గద్వాలసోమజనపతి భద్రా
పరిణయ కృతిఁ జేయించెను
స్థిరఁ బెద్దన సుకవిచేత శ్రీశ్రీజేయున్. 33౫

ఇది శ్రీమదుభయకవితా నిస్సహాయసాహితీవిహార
కాణాదాన్వయ తిమ్మనార్య కుమార వినయ
గుణధుర్య పెద్ద నార్యప్రణీతంబైన
భద్రాపరిణయోల్లాసంబగు
ముకుంద విలాసంబను
మహాప్రబంధంబునందు
తృతీయాశ్వాసము
సమాప్తము.

—o—

శేషబంధము



కందద్వయగర్భిత చంపకమాలిక

అతివిమలా యనంతసుకరా కమనీయ యశోవిహార క
ల్పిత సుమహారరీతిక నవీనమిలజ్జయతావధాని నం
ద్యతరవిభాతమాతత సదాసవవద్వరధామ జాలసం
గత నవనాయజాతవరగౌరవరక్షిత సోమభూవరా ! (1-291)

శైలబంధము

						శ్రీ						
					రు	గ	శా					
				డాం	చ	ద్వా	హా	శి				
			శ	త	లి	ల	ఖ	స	వ			
		లి	యా	దృ	త	కే	ళీ	దా	శ	ర		
	ర	శ	యా	ద	న	శ	ర	క	న	క	థి	
థి	శ్రి	తాం	బు	జ	భ	వ	యం	చి	త	వి	భ	వా

కం॥ శ్రీశా గరుడాంచద్వా

హా శివసఖలలితశీలి యాదృతకేళీ

దాశరథి కనకరశన ద

యాశరధి శ్రితాంబుజభవ యంచితవిభవా !

చక్రబంధము



శా॥ సత్యోపేత సుకేశి సోత్కర శమీసంవిద్విచార ప్రధీ
నిత్యోదంచిత శర్మమందిర సుపాణీనుత్యభా కృష్టమా
సత్యానాథనవస్వభూతి రసలక్ష్యాతీర్థ రీతీఖనీ
నీత్యుల్లాస విధాని తల్పసమకంధీ వశ్యమాభామినీ (2 - 279)

పుష్పగుచ్ఛబంధము



నరాదరా ! సురావనా ! సనాతనా ! ఘనాకృతీ !
పరావరా ! కరాహృతా భపాదపా ! కృపామతీ !
ధరామరాత్మ రాజితా ! సదాప్రదా ! ఓదాదృతీ !
స్మరాభిరామ ! రాధికాసమాగమా ! రమాపతీ ! 1-2-5
(14)

ఛత్రబంధము



దానవతనువభ జయజయ
సారశమ సమ్మ్రగమహిమ శరహాసరసా
సారసహార సుకరభా
భారక సురసాయ జయజ భవనుతవరదా ! 2-280

గోమూత్రికాబంధము



శ్రీరమారసాత్యగత్య సేవ్యభావ్యలక్షణా
సారదీప్త సారసాప్త సారసారి వీక్షణా
ధీరవారనుత్యసత్య దివ్యభవ్య రక్షణా
శైరదృప్త వీరగుప్త వారణారి రక్షణా. 2-281

సర్వతోభద్రబంధము

ర	మా	వా	స	స	వా	మా	ర
మా	వ	తా	ర	ర	తా	వ	మా
వా	తా	ద	సా	సా	ద	తా	వా
స	ర	సా	వ	వ	సా	ర	స
స	ర	సా	వ	వ	సా	ర	స
వా	తా	ద	సా	సా	ద	తా	వా
మా	వ	తా	ర	ర	తా	వ	మా
ర	మా	వా	స	స	వా	మా	ర

రమావాససవామార
మావతారరతావమా
వాతాదసాసాదతావా
సరసావర సారస. 3-319

పద్యానుక్రమణిక

అ

అంగనలకు హారిణిని 2–255
అంగనలయ్యెడ 3–667
అంగభవుల 3–235
అంచునంచ 1–273
అంతఁగేకయ 3–274
అంతఁదచ్చిర 2–190
అంతఁదనంత 1–180
అంతఁదనకెదురు 3–4
అంతటఁగేకయ 3–145
అంతట సతికి 3–324
అంతట హరి 3–292
అంత నయ్యాదవేంద్రు 1–277
అంతనారామ 2–227
అంత బలారి 1–196
అంత వసుదేవు 3–278
అందగ్రగణుండు 2–158
అందధికులు 3–155
అందలరు 1–109
అందుఁబెదసోమ 1–55
అందు నీయందు 3–30
అందుల నందమా 1–131
అందుల వీరుని 1–134
అందుల హారస్రజే 1–110
అందొక యుందు 1–280
అంబరవలగ్న 3–126
అంభోజభవ 3–327
అకట చతుర్ధ 3–74
అకట నీ 3–67
అకలుషపు 2–224
అక్క వైదర్భి 3–27
అచ్యుత భోజ 2–244
అచ్యుత మాధవా 1–260
అటఁజని కాంచె 1–267
అట దేవవల్లభు 1–282
అటులఁజనుచు 2–228
అటుల నసుఁగు 3–100
అటుల హరి 3–221
అట్టి తిరుమల 1–61
అట్టి పెదసోము 1–57
అట్టి పెదసోమ 1–49
అట్టి ముప్పిపల్లి 1–28
అడుగున పీఁటిన 2–97
అడుగుల వంక 3–23
అడ్డమేర్పడ 2–114
అతని గుణంబులు 3–20
అతనుతాపానల 2–161
అతిరమ్యత 1–140
అతివ మున్ను 2–83
అతివిమలా 1–291
అతిసుకృతా 3–161
అత్తరువుల 3–289
అత్తఱి భద్రయున్ 3–268
అది మును హరి 3–166

అది మొదలుగా 1-209
అది యటులుండె 3-140
అదియు నల్ప 2-42
అదియును హరి 2-17
అనఘవిదేహ 1-97
అన నృపుడనియెన్ 3-143
అని చరదనిలు 3-84
అని చూపిచూపి 1-235
అని చెలులాడు 2-103
అని చైత్రాదుల 3-91
అని తన కవితా 2-253
అనినన్ మీ 3-144
అనిన శుక 2-219
అని నృపతి 3-168
అని పలుమాఱున్ 3-72
అని బహుమతి 1-80
అని బుజ్జగించి 3-285
అని మఱియు 2-198
అని మాధవుఁడీ 3-185
అనిమిషకోటి 1-104
అని మీతో 2-162
అని యా వన 2-214
అని యీగతి 2-236
అఖిలా భవదీయ 3-80
అని వీరలాది 3-196
అని శుకతిలకము 3-85
అని శుకముని 3-331
అని హిమకరు 3-79
అనుచుఁగలఁగ 3-37
అనుచుఁజెప్పి 2-159
అనుచుఁదమి 3-32
అనుచుఁబ్రీతి 2-14
అనుచుం జెప్పియు 3-199
అనుచున్ 3-170
అనుచు నయమున 2-226
అనుచు నర్మోక్తిగా 2-259
అనుచు నెచ్చెలి 3-121
అనుచు వన 1-265
అనుచు విజయ 1-190
అనుచు విన్నప 1-202
అనుచు సుధా 2-189
అనురక్తి 1-44
అనువై నెమ్మది 2-98
అన్నియు నారోహణ 1-271
అన్నియు మాని 1-201
అపరంజి మెఱుఁగు 2-5
అపరంజి వన్నె 1-136
అపరాధినై తి 1-197
అపుడాగతి 3-158
అపుడు ద్విజ 2-59
అప్పుడు బువ్వంబు 3-275
అప్పుడొక నాడు 1-210
అప్పురిఁగల 1-116
అమలినదాన 1-46
అమితవిభవా 3-308
అమృత మీడందమా 2-106
అమృతరసంబులో 2-95
అమ్మమ్మ తావి 1-216
అమ్ములకుం జెలి 1-218
అయ్యా నీవెంత 2-185
అరయఁబసిండి 2-110
అరయుము 3-193
అరిదరకర 1-60
అల భోగ 1-10
అలర సన్మిత్ర 1-143
అలి విదియ 2-99

అలివేణుల 1-262
అవధరింపుము 2-2
అవధరింపుము 3-2
అవురా యను 2-174
అవురా హరి 3-211
అవ్వనజారి 2-59
అవ్విధిఁదలచుచు 3-261
అసమప్రభా 1-176
అసమానప్రకృతి 2-233
అళిరుచికొప్పు 1-229

ఆ

ఆంతరంగికుఁడ 3-62
ఆకడ నేనొక 2-132
ఆ కలికి 2-94
ఆ కాళిందీపతి 1-170
ఆ కుమారుని 2-61
ఆ కృష్ణుల 1-177
ఆ కేకయపురి 2-46
ఆ కైకయపురి 1-213
ఆగమభాగ 2-36
ఆ గహనాంతర 3-75
ఆ గుణవతిని 2-172
ఆ చెలువంబున 3-14
ఆ జననికి 2-58
ఆజనహర్త 2-179
ఆ జలజాత 2-19
ఆటలఁబాటల 2-87
ఆటలు పాటలు 1-117
ఆదివిష్ణువకు 1-80
ఆ దివ్యసభాంతర 1-187
ఆదృశేతు 2-47
ఆ దేవుడు 1-53
ఆ నందనుఁడంతట 3-303
ఆ నగవిశేష 1-268
ఆ ననమిల 2-209
ఆ నరేంద్రుఁడు 2-48
ఆ నెలయందు 1-148
ఆ పురమున 1-51
ఆ పురిపరిసర 1-107
ఆ బంగరయ్య 3 28
ఆ భద్రతోడ 3-293
ఆభువన కల్పిత 3-128
ఆభోగమహి 3-317
ఆ మధుదినమున 1-252
ఆ మధ్యాకృతి 2-210
ఆ మానవతి 1-83
ఆమోదాన్విత 1-183
ఆ యదుపతి 3-224
ఆ యూరంగాంచన 1-211
ఆయెడ నీగతి 3-39
ఆ రాజీవాతుని 3-268
ఆ రాత్రి 3-283
ఆరామవిలాస 2-111
ఆరీతి వార్త 3-149
ఆఱుగురి 3-260
ఆలోఁచనవున 3-247
ఆలోలక నీలాలక 1-94
ఆ వనముల 1-245
ఆ వనరాజోదర 1-194
ఆ విభుఁడు 2-295
ఆ విభు డు 2-277
ఆ విరులు 1-246
ఆవేళకు 3-110

ఆవేళల	3-231	ఆ సూక్ష్మము	2-143
ఆశుగమ్ముల	3-38	ఆ హరికింగుమారు	3-102
ఆ సమయంబున	2-63	ఆ హరిణాక్షి	2-168
ఆ సమయంబుల	3-214	ఆ హరిణాక్షుల	2-245
ఆసవఫల	1-281	ఆ హరిదేహ	1-156
ఆ సాహాయ్య	2-249	ఆహా రమేశ	3-13

ఇ

ఇంచుక	3-66	ఇది చక్రతటి	3-71
ఇతయును	2-188	ఇది నృపధర్మము	3-219
ఇందునందు	3-181	ఇది మదీయ	2-26
ఇందు సకల	1-32	ఇది యెయ్యదియో	2-7
ఇంద్రప్రస్థ	1-161	ఇది వసుదేవ	2-289
ఇంద్రప్రస్థ	1-171	ఇనడపరాశంజన	3-47
ఇటులంటు	2-275	ఇనుడు వచ్చు	2-77
ఇటులా కుటిలా	3-212	ఇరువురు	3-200
ఇటులుండరమ్మ	3-283	ఇవిగదా	1-154
ఇతని యాకృతి	3-205	ఇవి పారిజాతంబు	1-279

ఈ

ఈ చందంబున	2-3	ఈ రీతినచటి	
ఈ చక్రపాణి	3-330	ఈరీతి నాతండా	2-54
ఈ చిలుక ఫల	2-15	ఈరీతినిం దారుణ్య	2-86
ఈదాకం బోరాదు	1-276	ఈరీతి నీతి	1-160
ఈ మానిని	3-94	ఈరీతి శాంతి	2-3
ఈమాడ్కి	2-122	ఈ రైవతకాద్రి	2-134
ఈ ముష్టిపల్లి	1-87	ఈ లీలన్ బాలికపై	2-266
ఈ యందంబీ	2-127	ఈలీల నచట	1-290
ఈ యాదరణంబీ	2-280	ఈలీల సకల	2-73
ఈ రమేశ	3-207	ఈ వనలక్ష్మి	3-84
ఈరీతిం దేరు	1-166	ఈ వనితామణి	2-218
ఈరీతిన్ ద్వార	2-241	ఈవిధిని వయో	2-76

ఈవిధి వివిధ	1-264	ఈ సునాన	3-177
ఈ సతి	2-203		

ఉ

ఉభయ దిక్కాంతా	3-108	ఉన్నని మదిలోన	2-144
ఉర్వర వీర	1-17		

ఎ

ఎక్కడినుండి	2-276	ఎల్ల లోక	2-281
ఎన్నడు రామా	2-8	ఎల్లెడఁ జేర్కొను	2-131
ఎన్నడు హరి	3-56	ఎవ్వరెఱుఁగని	2-150
ఎల్లప్పుడు	1-16		

ఏ

ఏకదినంబు	2-24	ఏనాఁక	2-41
ఏకకత	3-197	ఏ పరమేశు	2-225
ఏతాదృశ	1-91	ఏమమూ మేమిట	2-151
ఏ దివ్యతర	2-158	ఏరాజవరు నేని	1-128
ఏ వాతి	1-4	ఏవగలఁ జిక్కి	2-212
ఏను తిరస్కృతుఁ లీవ	2-74	ఏవీధిఁ జూచిన	1-108
ఏను ప్రొద్దు	2-189		

ఐ

ఐనను నా	2-90

ఒ

ఒకటిగ మాకు	2-216	ఒక వేళ మర్త్యపై	2-2
ఒక దినమా	1-186	ఒక శుభదినంబున	2-5
ఒకపరి	1-89	ఒక హరి	2-2
ఒకమాటు	3-165	ఒనరు ముఖంబునన్	2-7
ఒక యేటఁ జిక్కి	1-219	ఒనపరి గబ్బిగుబ్బ	3-214
ఒక యోరగా	1-183	ఒనపరి మొలఁకై	2-69
ఒకరోకపని	3-292		

ఓ

ఓ కన్నియ 2-34

ఔ

ఔనౌనని యొకరి 2-278
ఔరా యీ రాజీవన 2-201

క

కంఠమునకు 1-147
కందనవోలు 1-42
కందర్పరన 3-95
కటితటుల్ 2-85
కదళీలల 1-158
కనినది మాత్రమే 2-282
కనకపురాణి 2-262
కవ నయోధ్యాంక 1-62
కమ్మలు పద్మ 2-209
కప్పింత దోవ 3-76
కమలంబు జెలి 2-211
కమలాయై 2-52
కరకల్పశాఖా 2-18
కరిపోటులు 3-188
కరిశిరోర్పిత 1-90
కరుణ సహాయ 1-173
కలరవంబుం 1-240
కలికి 2-221
కలికి చల్లని 3-31
కలికిమిటారి 3-293
కలితరుచి 1-272
కలిత సుధాంశు 2-197
కలుగుదురొక 2-257
కలువల విందు 3-49
కాంచి వ్రజాంగనా 2-6
కాకవుల వాక్కు 1-19
కాదివర్ణంబు 1-24
కానకకన్న 2-35
కామకళేనిక 1-168
కాలసమాదృతిన్ 3-81
కావున మా 3-162
కాశికరూశ 3-187
కాళింది త్రోవ 2-180
కీరము శౌరి 2-260
కీరము సెప్పిన 3-204
కీరమ్మునకున్ 3-92
కుందవిలాసము 1-133
కుంభకుచ 1-226
కురుకులు భూరి 2-194
కులుకుంజెక్కులు 1-127
కులుక్యన్ కుభ 3-191
కూడి ప్రద్యుమ్న 2-87
కృతిముఖమున 1-27
కృష్ణప్రభావాప్తి 2-123
కృష్ణా జయ 3-111
కేకయపతి 3-289
కేశవుండగు 1-141
కైకయీభర్త 3-237

కొమ్మా కొమ్మని	3-110	కానువకా	3-182
కోకిల కలకల	1-250	క్రొన్నెల జాడ	3-55
కోపమ్మునఁ	3-2[illegible]6	క్రొన్నెల మ్రుచ్చు	3-57

ఖ

ఖేలనమున	3-118		

గ

గగనాబ్ధిఁ బడఁగు	3-1[illegible]7	గిండ్లౌ సంపగి	3-178
గతి మత్తేభము	1-[illegible]25	గురుభూమి	1-47
గళమున శంఖ	2-129	గొల్లమిటారి	1-138

ఘ

ఘటియించెంగటి	2-73	ఘనదివ్య	2-16
ఘనతరుల	3-85	ఘనవయః	2-112

చ

చందురు రేకదంచు	1-111	చలువయు	1-193
చదలీ కదళీ	3-51	చూచిటు	2-200
చనుగొనగవ	3-2[illegible]9	చొచ్చి పెద	3-77
చలువ చెలువారు	1-2[illegible]6		

చ

చంచచ్చంచల	2-115	చతురతయు	3-139
చంచత్కువలయ	2-222	చతురాస్య	1-223
చంచత్సహస్ర	1-274	చమరీనికరవాల	1-270
చందనశైల	1-241	చారుభూరిక్రియా	3-192
చంద్రశాలల	1-108	చికిలికడాని	3-290
చక్రమందటికన్ని	3-231	చికురములా	3-176

చికురశ్రీ జాలంబు 3-125
చిగురాకుతీగి 2-81
చిన్నారి చూడ్కి 2-124
చిన్నారి చెలువంపు 1-255
చిలుత ప్రాయము 3-19
చిలుకగోరులు 3-184
చిలుక చెప్పినదైన 3-40
చిలుక పల్కులు 3-249
చిలుకల కంఠములను 1-286
చిలుకలు తేనె 2-193
చిలుకా చెలికాడ 3-5
చిలుకో వరువపు 3-175
చివురులరంటి 3-99
చెంగలువలు 1-130
చెలిఁదలఁచు 2-274
చెలి నఖములు 2-121
చెలినవంగుదు 3-111
చెలి నాతో 2-221
చెలి యీ బంతులు 1-129
చెలి శృంగార 3-259
చెలువైన కీచకమ్ముల 2-149
చేరఁగొల్వవచ్చు 2-234
చేరి మయుండు 1-182

జ

జవరాలి వెఱుల 2-208
జోకం గొజ్జగి 3-112
జోలల్ వాడుదు 2-66
జననినొక సవతి 2-271
జయసంరక్షిత 3-312
జలములు గ్రహించి 3-124
జిలుగు పయంట 3-112

జ

జనకుఁడు భువి 2-187

త

తగరమ్మా యిది 2-152
తగు శృంగంబుల 1-122
తనకడకిట్లు 3-254
తనకన్న వెనుక 2-116
తనకీర్తి పుత్రి 1-41
తనకుఁగల దివ్య 1-198
తనకును సమ్ముఖ 8-60
తనకు మఱి మ్రొక్కి 3-281
తన గౌరవావృత్తి 1-173
తన చిత్తమున 1-162
తన దివ్యచిత్త 1-266
తన మానస 1-71
తన రథమున 3-223
తన రథ్యహాయ 1-73
తనరన్ వ్యాకరణజ్ఞ 2-250
తనలోనుండు 1-101
తన శివాచార్యాళి 1-39
తను దేవతా 1-159
తను బింబాధర 3-115
తను మేనత్తను 1-212
తమ్ముల యుదర 2-206
తమ్ముల తేటిపురుల 2-120

తరతమవృత్తియు 3-220
తరుణమ్మునైన 3-264
తరుణీతమరుచి 2-113
తరుణీలావణ్య 2-171
తలఁచిన నస్తువుల్ 2-265
తల్లియుఁదండ్రియు 3-287
తామరసంబులు 2-207
తామేటి దారం 2-29
తారకములు గగన 3-43
తిరుమలరాయ 1-67
తిరుమలరాయ 1-69
తిరుమలరాయల 1-66
తిరుమలరాయ 1-77
తిలకించి తల్లి 2-72
తిలకించి యిటుల 2-215
తిలకుసుమంబు 2-104
తుంగంబన సుధ 3-50
తూచా తప్పక 2-75
తెఱవంగని 3-257
తెఱవ తళుక్కువన్ 3-22
తెలతెలవాఱ 3-104
తెలుపవే యిట 3-61
తొలిమినుకుల 2-28
తోరంబున 1-125
త్రివదంబులచే 3-270

ద

దనుజభేదన 1-5
దయ పర్వ 1-75
దళిత భర్త 1-81
దాత దయావిశిష్టుడు 1-79
దానవ మానవతి 1-157
దానిఁగైకొని 2-256
దాని సొగసువడకలు 1-222
దారవతను 2-280
తారుసఁత్న 1-124
దిగ్గున మఱలి 3-218
దినమను గ్రీష్మ 3-44
దివియరు మర 3-56
దీని కుచాలింగన 2-213
దీపములు ప్రమిత 3-48
దైవతవర 1-259
దొఱసెఁబోయీ 3-183
ద్యుమణి వడంగ 3-43
ద్వారక ద్వారకాంత 2-237
ద్వారక ప్రవేశ 1-199
ద్వారవతినుండి 2-155

ధ

ధరణీనాయక 3-138
ధర మధువైరి 1-249
ధారారీతి సమీర 1-128
ధీరుల మగ్రసేవ 3-156

న

నందనవనమున 1-207
నక్షత్రపుఁదునుకో 3-169
నను నందవరపురా 1-23
నన్నయభట్టు 1-15
నరహరి రూపము 1-152
నరాదరా 1-253
నరుఁడుండనేమి 1-181
నలుపెక్కి దట్టమై 2-89
నవనవస్యంద 2-93
నళినదళాక్షుని 1-137

నాకజపిన్నైక	2-32	నీ పదముల	2-165
నియతి ఘన జయుండు	1-179	నీవిందటిం బెండ్లాడితి	2-176
నా కలలో వచ్చిన	2-157	నీ సత్పథ సంచారత	2-195
నా కార్యవ్యాప్తి	2-30	నుదురై తే	3-23
నాటు సె చెటి	2-63	నూత్నముగ పరిఘు	1-103
నాలుగుదినాలు	2-171	నెఱిమీఱు నధర	2-91
నిండుజల్వాలు	1-248	నెఱి తెక్కగొనలు	1-244
నిఖిలజనాళి	1-9	నెలకున్ వెన్నెలకున్	2-202
నిజశౌర్యావలి	2-33	నేను సాంగశాస్త్ర .	2-169
నిడుదకన్నుల	2-108	నేనేమి యొసంగ	1-188
నిను వీడ్కొనియట	3-15	నేనేమి వారింగన	3-29
నీకథ సువసువ	3-135	నేమున్నిపడి	2-277
నీ కోరిక నే వెలుంగుదు	1-204	నోవక పోవక	3-229
నీ చెలువు డచ్చె	3-11		

ప

పంకజోదర	1-45	పలువింతలు గల	2-240
పంకజవాప్తి	2-101	పల్లవస్థితి	3-68
పగలొగిం గాంచి	3-179	పసిడి తాయెతల	1-253
పతికి విడెమిచ్చి	2-291	పాకనాటిమేటి	1-43
పదముల్ జంఘలు	2-232	పాటలు నేర్పును	2-147
పదములనంటకు	2-1 0	పారావత వారా	3-17
పద్మదృశ	1-233	పాలవారాశిలో	2-267
పద్మనిలయ	2-49	పావకశిఖ నను	1-189
పద్మాభవదచ్ఛందా	3-316	పిఱుదుండీవి	2-118
పద్మినులాసవ	1-247	పిలిచిననేమి	2-145
పనివారిపై నల్గి	2-148	పుష్పాడి తావున్	1-285
పరిజనమ్ముల	3-329	పురము నలంకరించి	3-143
పలుపుగందోచు	3-147	పురముల్ గోపురముల్	1-167
పలికి నిజాలు	2-156	పురము సిరిమెఱయ	3-240
పలుకులకితి	2-252	పురుషోత్తమాప్త	1-28
పలుకులు గమ్మని	3-21	పురుషోత్తముండై	3-164
పలుకులు సిలుకల	1-220	పూటల బూటలన్న	1-112
పలుమాఱు నలము	2-174	పూని ప్రచేతునిన్	3-82

పూవుల తీవులం జెలంగు 1-284
పెద్దనగా నెసంగి 1-37
పేరు వహించి 1-239
పైదలికలొత్తు 3-272
పొదలు దూరగ 1-287
ప్రతివింద్యున్ 3-189
ప్రమదోద్యద్బలమైన 1-163
ప్రయతి నగాగ్రవాస 2-109
ప్రాయపుసిరి 3-136
ప్రియమునగని 3-7
ప్రేమమునదృష్ట 3-265

బ

బంధులు ప్రియ 3-150
బంధువిరోధ 2-184
బంధువులొప్పి 2-177
బహువిహితా 1-263
బిరుసుందెలి 3-52
బెళుకు తళుకులు 2-102
బేడిసమీలు 2-125

భ

భంబుగదే 2-204
భద్రగతి నృపులు 3-167
భద్రనాగగమన 1-214
భద్రానోదరుడ 3-304
భవవంశోద్భవ 3-41
భారతిచేగల 2-10
భావపుంజిత్తరు 2-217
భుజశౌర్య 1-21
భువనజాత 2-105
భూదారుండును 1-85
భూమావామా 3-313
భూవర వైరము 2-186

మ

మంగళమంగజ 3-321
మంగళసూత్రము 3-268
మచెలపై నృప 3-168
మందారకుందా 2-160
మకరకేతునుడన్న 2-101
మజ్జననూడెను 3-242
మణిగణకిరణ 3-131
మతినీతి నల 1-72
మత్సరము వీడి 3-286
మదభాస్వద్దను 3-307
మదయుక్తుల 2-27
మదవతికిన్ 3-97
మధుకరవృత్తిచే 3-89
మధురసము 2-80
మధురిపునధరము 1-146
మనమొక్క దేవుని 3-127
మనసూనదెలియ 3-253
మనుజుల సంవత్సర 2-269
మయవిరచిత 1-206
మఱి జానువు 2-119
మఱియు గోఱునుండు 3-142
మఱియును దిన 3-45
మఱియును శస్త్రాస్త్ర 3-222
మలయు ప్రమోద 3-173
మలినతనంది 3-70
మల్లికావల్లి 1-133
మహితరసంబుల 1-261
మహివిరాజ 3-202
మాకంద మాకరంద 1-243

మా కన్నియకుంగూరిమి 2-220
మాతంబూతఁగ 1-164
మాధవస్థితి యిది 3-114
మాధవై శాస్త్రయ 2-194
మానిని వాతెర 2-107
మాయలు వన్నెగదా 3-218
మానసమురాము ?-310
మారా యిదిమేరా 3-64
మారుండనీకు 3-65
మారుని ఘోటకంబగుట 2-13
మాహిష్మతిపుర 3-190
మించుగ వరదుని 3-300
మిమ్ము చెమ్మఁదమ్ము 1-217
మిమ్మేమేమా 3-318
మిసమిసమను 3-216
మీకేయరి 3-141
మీ చిత్రపటముతో 2-140
మీ తాతయు 1-26
మీ రేఖాసౌభాగ్యము 2-185
మీవారిజముఖ 3-83
ముందా శమంతక 2-178
ముఖవై ఖరికి 2-123
ముడిచిన ద్వార 1-113
ముత్తెపుపాలగచ్చు 1-114
ముదమొదవఁబొదలు 3-18
ముముఁగోర్కిగన్న 3-263
మును నిముఁగని 2-197
మును హరి గాంచి 3-213
మున్నిజపూర్వ 1-120
మురభంజన 2-78
మృగమదము 2-205
మెఱుఁగునకు 3-160
మేదినికెవ్వరైన 3-255
మేనత్తకన్నె 1-232
మేనమామ యటంచు 3-234
మ్రొక్కితిననుమా 2-164

య

యమునవఘు 1-169
యాదవులన్ హరి 2-229
యుక్తులవన్నిట 2-142

ర

రతనాల దొంతి 1-230
రతిమనోహర 1-192
రతి వలచు 1-126
రదవంబులు 2-108
రమణముఖ 1-63
రమణుఁడిటు 3-294
రమణీయమణి 2-9
రమావాస 3-319
రమ్మనుమా 2-163
రమ్మా మానగరికి ?-173
రవిభాతమాతత 1-293
రసికాగ్రేసరుడౌ రా 2-235
రాజుల సమస్త 1-168
రాజహంసల 1-103
రామా రావణముఖ్య 3-314

ల

లక్కల సందున 2-199

ల

లలితముఖేందు 2-170
లక్షణముల శుభ 1-227
లక్ష్మీహృదయాది 2-50
లాలనమున 3-128
లేమ కుంతి చెల్లెలు 3-151
లోకవులనేర్పు 2-34
లోకావనమును 2-31

వ

వచ్చిన రాజులందు 3-154
వచ్చెవాఁడు మాధవుఁడు 3-210
వనజము వదనంబగుటను 1-144
వనమాలికడకు 1-258
వనరుహాలోక 3-12
వరకరుణాభి 1-78
వరకేశవదేవాంకిత 3-335
వరధర్మయుక్తి 1-12
వరపర్వ విస్ఫూర్తి 1-237
వరునెదుట దంత 3-256
వలపు రెట్టింప 3-6
వలపై వదాని 3-171
వసుదేవచిరభాగ్య 1-135
వసుధ శృంగార 1-234
వాణీకుండు శచీ 3-251
వాని కన్నులు 3-24
వారక నేనొకొక్క 2-183
వారణముఖ 3-333
వారినిధిన్ భూరి 3-16
విదియ చందురుఁడతి 2-100
విధి లిఖించి 2-103
వినంగనంగ 1-215
వినమో కనమో 3-208
వినుమొకవింత 2-138
వినుమో మాధవ 2-130
విమలా యనంత 1-292
విముఖభావంబున 3-234
విరహులపై వచ్చు 3-24
విలసితహర్మ్యశ్రీ 1-115
వివరింతు మతుల 1-14
విశ్వనుతశ్రుతి 1-8
వీరవ్రతునకు 1-40
వృషములఁగాచు 2-182
వెడలు తెఱుంగెఱుంగ 1-185
వెన్నెల చిమ్మున 3-98
వెలలేని మీ 2-187
వేడ్కఁదమవెంట 3-250
వైకుంఠనగరోప 2-12
వైరులు మఱి 3-228

శ

శత్రుబలచ్ఛిదా 1-119
శరణాగత రక్షకున్ 1-92
శారికమా 3-90
శిబికములు విడిచి 3-278

శిశువులకుంబశువులకున్	2-247
శుకబోధితార్థ	2-262
శుకమా వదన	2-192
శుకము వచించుట	3-172
శుభమైన విధి	2-39
శోభనమే విష్ణునకున్	3-322
శౌరికిఁగేకయ	3-248
శ్యామాకుల్	1-238
శ్రీకరంబు రమా	2-45
శ్రీకరకృష్ణ	3-1
శ్రీకలితరామ	1-13
శ్రీకలితాంకుడు	1-31
శ్రీకల్యాణోత్సవమున	2-167
శ్రీకాంత కొలువు	1-150
శ్రీకృత సన్నివేశము	2-44
శ్రీతిరుమల	1-65
శ్రీధవసదావిబుధ	3-334
శ్రీధారుణీపతుల్	1-52
శ్రీమహనీయముష్టి	1-63
శ్రీమహిళా	1-95
శ్రీమాంగల్యవతి	1-3
శ్రీముష్టిపల్లి	1-36
శ్రీముష్టిపల్లి	2-1
శ్రీమేల్ గూర్పు	1-1
శ్రీరంజితాకార	3-309
శ్రీరమణీ మదంశ	2-133
శ్రీరమణీపతి	3-323
శ్రీరమణీయతందనరి	3-130
శ్రీరమణీయతన్	1-25
శ్రీరమణీయమైన	1-100
శ్రీరమారసాత్య	2-281
శ్రీరాగరంజన	2-254
శ్రీరామామణి	1-82
శ్రీలలనాంశ	1-2
శ్రీవిభుని దేవి	2-56
శ్రీశా గరుడాంచద్వాహ	1-2?4
శ్రుతకీర్తి పేరఁదగు	2-58
శ్రుతకీర్తి సుత	2-67
శ్రుతిపదక్రమలీల	1-118

స

సంపూర్ణసంపత్పరంపరా	1-56
సతికని శిరసంచె	3-245
సతినితంబము	2-261
సతులు విలాసకళా	3-117
సత్యభాషా	1-59
సత్యోపేతసుకేశి	2-279
సద్వరోద్యపలరమ్య	1-60
సనకాదియోగీంద్ర	2-21
సనయతవంత	1-175
సత్రదశిఘన	1-288
సమదభాస్వద్దమ	3-306
సమయభిషగ్వరుండు	3-42
సమయస్వీకృత	3-332
సరసతమక్రమా	2-193
సరసస్ఫూర్తి	2-246
సరసాలంకృతి	2-248
సరసావంశి	3-315
సరసిజయుత	1-151
సరసిజరాగము	3-269
సరియె కద	2-82

సరిరాకన్ హరి	1-149	సుకరగృహీత	3-112
సరిరాక వదకు	2-117	సుకవులకొక	1-74
సల్లపనంబును	3-25	సుకృతరసోదయా	2-4
సవములు భూసురులకు	1-251	సుదతీరుచిరాధర	3-180
సవితృండాది	1-11	సుమనస్స్థితి	1-191
సహజనిత్యానంద	3-297	సుమములకేము	2-92
సహజన్యగ్రోధాంకము	3-78	సుముఖత శుభ	2-20
సాదివిహారత	2-37	సురమణిహిత	2-154
సారంగంబు హసించు	1-224	సురలు వేడగ	1-89
సారసముఖభావంబుల	3-122	సురపాల సమశీల	1-232
సితిగళుఁడు	3-68	సూన్యశరగురుని	3-302
సిరికావాసము	3-320	సోగమెఱుంగు	2-79
సిరికి వరుండు	1-139	సోదరసమ్మత	2-181
సిరిగాధిపుఁడిల	1-54	సోదరుఁడవు భయ	1-203
సిరి గుటించిన	1-88	సోమా సితగుణ	3-73
సిరుల గభీర	1-132	సోమునకును	1-84
సీరమునను	2-35	స్వామి మీదర్శనంబెట్లు	2-40
సుందరిద్యుతి	2-263	స్వామీ యీ మీ	1-229

హ

హత్తుక ధూర్తుఁడీ	3-83	హరిదాకెంచు	2-270
హరవరమేష్ఠి	2-242	హరి ధర్మాశ్రయము	1-102
హరిఁగనుగొన్న	3-153	హరినగరి వస్తు	1-200
హరికరపాద	1-156	హరినాభీకమలంబు	1-7
హరికాసతిపై	3-157	హరిపదావిర్భూతి	1-121
హరికి దాపల	3-133	హరి పువ్వులు	3-134
హరికిన్ జాంబవతీ	1-70	హరిపైఁ బంచాయుధములు	2-272
హరికిన్ సోదరి	1-6	హరి భద్రాన్వితు	3-26
హరి కులుకు	1-145	హరిమానసమున	2-191
హరిణవిలోచన లయ్యెడ	3-241	హరి మ్రొక్కఁదలఁప	3-279

హరి యని శౌరి	3-129
హరియాజ్ఞ	3-325
హరి యిపుడే	3-8
హరి యోగిరులన్	1-275
హరి యీరీతి	3-225
హరి వత్సరతిక	2-51
హరి వారి నెదుర్కొని	2-252
హరిహయముఖ	2-253
హస్తిపురకర్త	3-195
హితులం బురోహితుల	1-174
హీరసారసరాగ	1-165
హీరసుధానులేపములు	2-238
హెచ్చిన కూర్మి	1-242
హేమాంబరుండట	3-243
హేలినుతా కేళికృతా	1-93
హృదయమున మును	1-142
హృద్యానపద్య	1-278

క్ష

క్షితి మును	3-69

S94.8131 SCM
Acc No. 24198

సంకేత సూచి

ఆం. సం. సా.	ఆంధ్ర సంస్థానములు - సాహిత్య పోషణ
కాం. సం.	కాకతీయ సంచిక (1935)
గో. క. సం.	గోలకొండ కవుల సంచిక
ప్ర. ర.	ప్రబంధ రత్నావళి
ము. వి.	ముకుంద విలాసము
య. తా. రా.	యథాశ్లోక తాత్పర్య రామాయణము
వ. పు.	వరాహ పురాణము

సవరణలు

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
1	5	నీలసు	నీలను
2	9	ధరమౌ	ధర్మైన
5	8	శౌర్య	శౌర్య
5	18	ప్రసిద్ధి	ప్రసిద్ధి
7	10	రాము	పాము
9	11	ముష్ణి	ముష్టి
12	18	జెలఁగి	చెలఁగి
13	18	జెఁగి	నెలఁగి
16	22	విలానము	విలాసము
20	22	౩౪	౨౪
30	16	నవతం	నవతన్
31	15	దారు నరత్న	తారు సరత్న
45	1	సృక్కుస్రివ	స్రుక్కుస్రివ
53	10	నెలచేఁ జిక్కె	నెలకే చిక్కె
56	16	బోల్చె	పోల్చె
58	8	వచ్చెం	వచ్చెన్
66	6,7	వలయు కేళి	వలయుఁగేళి
66	6	సహాయది	సహాయ
71	2	సుర	సురా
71	3	వరా	పరా
73	4	ఎఱుకసే	ఎఱుకసేయ
77	12	కారణము	కారణములు
83	18	మనీషా	మనీష
84	14	బ్రద్మ	బద్మ
86	11	ధ్యాసినిఁ జూచి	ధ్యాసిని చూచి

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
90	11	చిరురాగు	చిగురాకు
94	2	సనతిన్	సతిన్
98	1	చంచ్యంచల	చంచచ్చంచల
98	8	క్రవైఖరి	చక్రవైఖరి
100	2	బోల్పి	బోల్ప
103	17	బూసు	బూను
104	4	మరుల్గ్కొనన్	మరుల్గొనన్
118	2	మద్యము	మధ్యము
121	20	డడభవు	డభవు
124	13	సుర్గప	సుపర్ణ
124	21	బెట్టిరా	బెట్టితా
125	21	నిం భ్రాత	నిన్ భ్రాత
126	2	మధూ	వధూ
129	20	ఈ లీలం	ఈ లీలన్
144	20	విరహులుపై	విరహులపై
155		ద్వితీయా	తృతీయా
165		ద్వితీయా	తృతీయా
167	8	నరేంద్రుల్	నరేంద్రుల్
167	23	క్పప	కృప
177	2	సురంబు	నురంబు
186	17	హరిహర	హరిహయ
188	15	సురః	నురః
189	22	౬౬౭	౨౬౭
190	20	యధోచిత	యథోచిత
192	19	చసవు	చనవు
198	11	సంచర	సంచార